ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
4-3-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 33 పేజీలు: 16 వెల: 6.50

జైలు బద్దలు కొట్టి 3వేల మంది పరార్
అధ్యక్ష రేసులో దూసుకుపోతున్న ట్రంప్
5లో

Government of India
మోదీ ప్రభుత్వ గ్యారెంటీ
అంటే అవినీతి అంతం అవడానికి గ్యారెంటీ
DBT ద్వారా రూ.32 లక్షల కోట్లకు పైగా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు బదిలీ
మన సంకల్పం వికసిత భారత్
మరింత సమాచారం కోసం స్కాన్ చేయండి


# సస్యవిప్లవం సాధిస్తున్నాం

- వ్యవసాయంలో అధిక దిగుబడుల కోసం 'ప్లాంట్ డాక్టర్' • వేలకోట్ల పెట్టుబడులతో సాగు అభివృద్ధి • ఆధునిక సేద్యపు విధానాలు అమలు
- ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం: సిఎం జగన్



**విజయవాడ,మార్చి 3 ,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అతిపెద్ద ఆర్థిక వనరుగా వ్యవసాయ రంగాన్ని తీర్చిదిద్దుతున్నట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. వ్యవసాయానికి సంబంధించి ఉత్పత్తిరంగంలో మంచి ఫలితాలు సాధించేందుకు ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఇప్పటికే ఈ ఆలోచనా విధానంలో వ్యవసాయ రంగంలో పలు క్రియాత్మక చర్యలు తీసుకున్నామన్నారు. పంటల సాగుకు ఈ ఉద్దేశం సహకరిస్తుందన్నారు. మట్టి నమునాలను సేకరించి పరీక్ష చేయడం. భూసార వృద్ధికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అత్యంత సేంద్రీయ విధానాన్ని తక్కువ పెట్టుబడితో నిర్వహించే దిశలో చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయం, ఆక్వా ఇతరరంశాలపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు. అమలు అంశాలపై సిఎం జగన్ ఆయారంగాల అధికారులతో తరచు నిర్వహించే సమీక్షల్లో భాగంగా పలు మార్గదర్శకాలు అందిస్తున్నారు. సీఎంవో,వ్యవసాయ పశుసంవర్ధకశాఖలను నుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి వ్యవసాయం, సంబంధిత ఆధార పరిశ్రమలపై ప్రత్యేక శ్రద్ధను పెట్టే విషయంలో ఆయా రంగానికి సంబంధించిన అధికార యంత్రాలు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుంది. ప్లాంట్ కాన్సెప్ట్ అంశంతో పాటుగా 127 కొత్త వైఎస్ఆర్ వ్యవసాయ పరీక్షా కేంద్రాల ఏర్పాటు చేసామన్నారు. వరికి సాగుబడికి సహకరిస్తునే ఇతర ప్రత్యామ్నయ పంటల సాగు చేసే రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు, చిరుధాన్యాలు, ఇతర ఆహార ఉత్పత్తి పంటల సాగుకు ప్రోత్సాహం ఉంటుందన్నారు. ఉద్యానరంగంలోని వివిధ పథకాల ద్వారా 17 లక్షల 27 వేల మంది రైతులకు లబ్ధి జరిగేలా 4,363 కోట్లు అందించామన్న విషయం దృష్టిలో ఉంచుకోవాలన్నారు. 2,356 మంది గ్రామ స్థాయి ఉద్యాన సహాయకులను రైతు భరోసా కేంద్రాల్లో నియమించినట్లు తెలిపారు.

జగనన్న పాల వెల్లువ ద్వారా అమూల్ సంస్థ సహకారంతో రూ.365 కోట్ల పెట్టుబడితో చిత్తూరు డెయిరీ పునరుద్ధరణ చేసిన విషయాన్ని గమనించాలన్నారు. దీని వలన 5వేల మందికి ప్రత్యక్షంగా, 2 లక్షల మందికి పరోక్షంగా ఉపాధి కల్గుతుంది. 340 సంచార పశు వైద్యశాలల సేవలను అందుబాటులోకి తెచ్చాం. వైఎస్ఆర్ మత్స్యకార భరోసా క్రింద 2 లక్షల43 వేల మంది మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని 4వేల నుండి 10 వేలకు పెంచాం. 20,034 మత్స్యకారుల పడవలకు వాడే డీజిల్,ఆయిల్‌పై సబ్సిడీని పెంచాం.10 ఫిషింగ్ హార్బర్‌ల నిర్మాణం చేపట్టాం. 2వేల ఫిష్ ఆంధ్రా రిటైల్ దుకాణాలు స్థాపించాం. 2 లక్షల 12 వేల హెక్టార్ల విస్తీర్ణాన్ని ఆక్వా కల్చర్ క్రింద తీసుకొచ్చాం.15 లక్షల 5 వేల మందికి కొత్త జీవనోపాధి అవకాశాలు కల్పించి, రాష్ట్రాన్ని దేశానికే ఆక్వా హబ్‌గా తీర్చిదిద్దామన్నారు. రాష్ట్రంలో ఇతర సంక్షేమ కార్యక్రమాల గురించి సీఎం జగన్ లేఖా రూప సందేశపత్రాలను ప్రజలకు పంపిస్తున్నారు. వార్డు/ గ్రామ వలంటీర్లు వీటిని ఇంటింటికి తిరిగి అందిస్తున్నారు. వీటిలో వైఎస్ఆర్ పెన్షన్‌లను మూడు వేలకు పెంచిన విషయాన్ని ప్రస్తావిస్తూ 66.35 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాం. పెన్షన్లకు ఐదేళ్ళలో 84,731 కోట్లు ఖర్చు చేశాం. 9260 వాహనాల ద్వారా ఇంటికే రేషన్ పంపిణీ వైఎస్ఆర్ భీమా క్రింద 650 కోట్లు ఖర్చు. ఇబిసి నేస్తం క్రింద రూ.1257 కోట్లుకుపైగా పంపిణీ, కళ్యాణమస్తు, షాదీ తోఫా క్రింద రూ.350 కోట్లకు పైగా పంపిణీ, కాపు నేస్తం క్రింద రూ.39.247 కోట్లకు పైగా పంపిణీ, నేతన్న నేస్తం క్రింద రూ.983 జాతీయ స్థాయిలో విద్యావిధానంలో అనుహ్య మార్పులను గత అయిదేళ్లలో తమ ప్రభుత్వం తీసుకుని వచ్చిందన్నారు.

తమ ప్రభుత్వ హయాంలో విద్యారంగంలో వచ్చిన మార్పులను గమనించాలన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో బోధన అమలు చేస్తున్నామని చెప్పారు. >>2



## 'వికసిత్ భారత్' లక్ష్యంగా
# కొత్త కార్యాచరణ
### చివరి కేబినెట్ భేటీలో మంత్రులతో ప్రధాని మోడీ
### గత ఐదేళ్ల సమావేశాలపై సమీక్ష

**న్యూఢిల్లీ, మార్చి 3:** ఎన్నికలు ముగిసిన వెంటనే వందరోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై ప్రధాని నరేంద్రమోడీ దృష్టిపెట్టారు. మంత్రులు, సీనియర్ అధికారులతో సుదీర్ఘంగా జరిపిన సమావేశంలో 2047నాటికి అభివృద్ధిచెందిన భారత్‌గా తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణపై చర్చలుజరిపారు. మోడీ రెండోసారి ప్రభుత్వంలో చిట్టచివరి కేబినెట్ సమావేశంగానే పేర్కొంటున్న ఈ భేటీలో ప్రధాని పలు అంశాలపై కేబినెట్ సహచరులతో సమగ్ర చర్చలు జరిపారు. వికసిత్‌భారత్ 2047 అనేది ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని మోడీ సూచించారు. ఈ ప్రణాళికలో పౌరులను స్వయం సమృద్ధి సాధికారత దిశగా తీర్చిదిద్దేందుకు అనువైన సుస్థిర ఆర్థికవ్యవస్థను నెలకొల్పాలని ఆయన అన్నారు. సాంకేతికత, కొత్తకొత్త సృజనాత్మక కృషితో ప్రపంచానికి భారత్ నాయకత్వం వహించేదిశగా తీర్చిదిద్దేప్రణాళికను అమలుచేయాల్సిన అవసరాన్ని మోడీ చెప్పారు.

విజన్ డాక్యుమెంట్‌గా పేర్కొంటున్న ఈ పత్రాన్ని రూపొందించేముందు 2700 సార్లు సమావేశాలు జరిగాయని, వివిధ మంత్రిత్వశాఖలపరంగా 2021 డిసెంబరునుంచి 2024 జనవరివరకూ కూడా సమావేశాలు జరిగినట్లు మోడీతెలిపారు. ప్రభుత్వం 450కిపైగా వచ్చిన సిఫారసు >>2



ఆదివారం జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌ను కలిసిన ఆరణి శ్రీనివాసులు

## చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి
# జనసేనలోకి జంప్
### శ్రీనివాసులపై సస్పెన్షన్ వేటు వేసిన వైఎస్సార్సీ

**చిత్తూరు, మార్చి 3 ప్రభాతవార్త:** చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలో అధికార వైఎస్సార్సీకి సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గట్టి షాక్ ఇచ్చారు. రాష్ట్ర జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌ను ఆయన స్వగృహంలో ఆదివారం చిత్తూరు సిట్టింగ్ వైఎస్సార్సీ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కలిసి తాను జనసేన పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. తాను ఒకటి రెండు రోజుల్లో అధికారికంగా జనసేన పార్టీలోకి చేరుతానని జనసేనాని పవన్ కల్యాణ్‌కు సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు.

ఆరణి శ్రీనివా సులు జనసేనాని పవన్ >>2

# రాష్ట్రం నుంచి పరారైన పోలియో

### 2008 తర్వాత ఒక్క కేసు నమోదు కాలేదు..
### 53.36 లక్షల మంది చిన్నారులకు 'చుక్కలు' లక్ష్యం
### మరో మూడు రోజులు పిల్లలకు 'చుక్కలు'
### రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనీ



ఆదివారం గుంటూరులో పోలియో చుక్కలు వేస్తున్న మంత్రి రజనీ

**అమరావతి, మార్చి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** సమష్టి కృషి వల్లే నేడు దేశంలో పోలియో రహిత సమాజాన్ని స్థాపించుకోగలిగామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ మంత్రి విడదల రజనీ అన్నారు. జాతీయ పోలియో నిర్మూలనా దినోత్సవం సందర్భంగా ఆదివారం దేశవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రానికి సంబంధించి గుంటూరు శ్రీనివాసరావు తోటలోని యూపిహెచ్‌సిలో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి రజనీ హాజరై అధికారికంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు.. అనంతరం మంత్రి రజనీ మాట్లాడారు.. 15 ఏళ్ల చరిత్రలో మన రాష్ట్రంలో ఒక్క పోలియో కేసుకూడా నమోదు కాలేదని, ఇది మన రాష్ట్రం సాధించిన విజయం అని అన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఎంతో చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం వల్లే ఈ ఘనత సాధించగలిగామని అన్నారు. 2008 తర్వాత ఒక్క పోలియో కేసు కూడ మన రాష్ట్రంలో నమోదు కాలేదని అన్నారు. పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 53.36 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు >>2

## నేటినుంచి టెన్త్ హాల్ టిక్కెట్లు
### 18 నుంచి పరీక్షలు

**విజయవాడ,మార్చి 3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పదో తరగతి పరీక్షల ఈ నెల 18 నుంచి 30వ తేది వరకు జరుగనున్నాయి. ఉదయం 9.30గంటలనుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఈ ఎగ్జామ్‌కు సంబంధించిన హాల్‌టిక్కెట్లు ఈనెల 4న అంటే సోమవారం విడుదల కానున్నాయి. సోమవారం మధ్యాహ్నం 12గంటల నుంచి పాఠశాలల లాగిన్‌తో పాటు విద్యార్ధులే నేరుగా డౌన్‌లౌడ్ చేసుకోవచ్చు. హాల్ టిక్కెట్లును డౌన్ లోడ్ చేసుకొనేందుకు విద్యార్ది పేరు, జిల్లా పేరు, పాఠశాలపేరు, పుట్టినతేది వివరాలను ఎంటర్ చేయాల్సి ఉంటుంది.

డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. బిఎస్ఇ.ఎపీ.ఐఎన్ (ఆంగ్లంలో) అనే వెబ్‌సైట్ ద్వారా విద్యార్ధులు హాల్ టిక్కెట్లును డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. వెబ్‌సైట్‌లోకి వెళ్ళిన తరువాత హోమ్ పేజీలో ఎపి ఎస్ఎస్‌సి(ఆంగ్లంలో) టికెట్లు డౌన్ లోడ్ లింకుపై క్లిక్ చేయాల్సి ఉంటుంది.

అక్కడ అడిగిన అన్ని వివరాలను ఎంటర్ చేసి సబ్మిట్ చేయాలి. హాల్ టిక్కెట్లును డౌన్‌లోడ్ చేసుకుని ప్రింటవుట్ తీసి భద్రపరుచుకోవాల్సి ఉంటుందని టెన్త్ పరీక్షల నిర్వాహణ విభాగం అధికారులు వెల్లడించారు.

## తెలుగువారి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన జగన్
### -చంద్రబాబు నాయుడు

**అమరావతి, మార్చి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికి ఎంత అవమానకరం.. ఎంత బాధాకరం.. ఎంత సిగ్గుచేటు ..అంటూ టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆదివారం ట్విట్టర్‌లో పోస్ట్‌చేశారు.. ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థకు గుండెకాయ >>2

## పలువురు ఐపిఎస్‌ల బదలీ

**విజయవాడ,మార్చి 3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పలువురు ఐపిఎస్‌లను ప్రభుత్వం బదలీ చేసింది. ఎన్నికల వేళ రాష్ట్రంలో ఉన్నత స్థాయి అధికార యంత్రాంగంలో పలు మార్పులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఎపి అంతరంగిక వ్యవహారాల శాఖ పరిధిలోని పలువురు ఐపిఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సిఐడి ఎస్పీగా మలికా గార్గ్, తిరుపతి ఏస్పీగా కృష్ణకాంత్ పటేల్‌ను, విజయవాడ శాంతి భద్రతలు(లా అండ్ ఆర్డర్) డిసిపిగా ఆధిరాజ్‌సింగ్, విజయనగరం ఐదో బెటాలియన్ కమాండెంట్‌గా గౌతమిశాలిని నియమించినట్లు ప్రభుత్వం పేర్కొంది.

# సెక్రటేరియట్ తాకట్టుకా?

### ప్రజల ఆస్తుల్ని తాకట్టుపెట్టే అధికారం జగన్‌కు ఎవరిచ్చారు?
### ఎన్నికల తర్వాత జగన్ లండన్ పారిపోతారు..
### టిడిపి-జనసేన కూటమిదే గెలుపు
### మీడియాతో మాజీ మంత్రి దేవినేని ఉమ



**అమరావతి, మార్చి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ ఎన్నికల తంతుపూర్తిచేసుకుని లండన్‌కు పారిపోయేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు.. ఆదివారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. జగన్ రూ.500 కోట్లు ఖర్చుచేసి విశాఖలోని రుషికొండను బొడిగుండు చేసి ఆ స్థానంలో ఓ గొప్ప ప్యాలెస్ నిర్మించుకున్నారన్నారు. కొద్దిరోజుల్లో వైజాగ్‌లో క్యాంప్ ఆఫీస్ పేరిట జగన్ ఆ ప్యాలెస్‌లో ఫ్యామిలీ పెట్టనున్నారని అన్నారు. జగన్ కుటుంబం రుషికొండ ప్యాలెస్‌కు త్వరలో వెళ్లబోతోందని అన్నారు. విజయవాడ నుంచి సింగపూర్ వెళ్లే విమానాన్ని వైజాగ్ నుంచి వెళ్లేలా మార్చారన్నారు. ఎన్నికల తంతు పూర్తిచేసుకుని విశాఖపట్నం రుషికొండ ప్యాలెస్ నుంచి సింగపూర్ విమానంలో జగన్‌రెడ్డి కుటుంబం లండన్ పారిపోబోతోందని అన్నారు.

**జగన్ అఘాయిత్యాలతో అమరావతి రైతులు అగచాట్లు:** జగన్ అఘాయిత్యాల వల్ల అమరావతి రైతులు కొంతమంది జైళ్లకెళ్లగా, మరికొంతమంది గుండె పోటుతో ప్రాణాలర్పించారని దేవినేని పేర్కొన్నారు.. ప్రభుత్వ భవనాల్ని, సచివాలయాన్ని తాకట్టుపెట్టే హక్కు జగన్‌కు ఎవరిచ్చారని ప్రశ్నించారు.. రాష్ట్రానికి 12 లక్షల కోట్లు అప్పు తెచ్చి, జగన్ ఏంచేశారు? అని నిలదీశారు.. చంద్రబాబు రూ.68 వేల కోట్లతో పెండింగ్ ప్రాజెక్టులను పరుగులెత్తించారని అన్నారు. చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును 72శాతం పూర్తిచేస్తే.. జగన్ అనేక ప్రాజెక్టులను పడకేయించారని అన్నారు. నిన్న విశాఖ ప్రభుత్వ కార్యాలయాలు, నేడు రాష్ట్ర సచివాలయం, రేపు ప్రైవేటు భూములు ఇలా తాకట్టు పెడ్తూ పోతునారని అన్నారు.

ఆర్టీసీ చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు, చెత్త పన్ను, విద్యుత్ చార్జీలతో జనం విలవిల లాడుతు న్నారని, సెంటు పట్టా పేరుతో >>2

# పొత్తులపై తేలని లెక్కలు!

### ఒంటరి పోటీకే ముఖ్య నేతలు మొగ్గు
### బిజెపి అధిష్ఠానంతో ముగిసిన చర్చలు

**విజయవాడ,మార్చి 3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ గత రెండు రోజులుగా విజయవాడలో నిర్వహిస్తున్న పార్టీ ముఖ్యనేతలు, జిల్లా కీలకనేతలతో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శివప్రకాష్ నిర్వహించిన వరుస సమావేశాలు ముగిసాయి. పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా ఆదేశాల మేరకు శివప్రకాశ్ పార్టీ కీలకనేతలతో బేటీ అయ్యారు. ఈ సమావేశంలో 125 మందికిపైగా నేతలతో శివప్రకాష్ వరుసగా బేటీలు నిర్వహించి, క్షేత్రస్థాయిలో పరిస్థితి ఆరా తీసారు. బిజెపి ఛీఫ్ పురందేశ్వరి, ఎంపి సిఎం రమేష్, విష్ణుకుమార్ రాజు, సత్యకుమార్‌లు, ఆదినారాయణరెడ్డిలతో ఇతర నాయకులతో తొలిరోజే శివప్రకాష్ విడివిడిగా భేటీలు నిర్వహించారు. క్షేత్రస్ధాయిలో పరిస్థితులు ఆరా తీసారు. ఈ సందర్భంగా విష్ణుకుమార్ రాజు పొత్తులుంటే మంచిదని, ఎలియన్స్‌లోనే తాను విశాఖ నార్త్‌లో గతంలో గెలిచానని, ఎంపీగా హరిబాబు గెలిచారని వాదించినట్లు సమాచారం. మొన్నటి దాకా పొత్తుపట్ల ఆసక్తి చూపిన పురందేశ్వరి చర్చలో కొంత మంది ఆమె జగన్‌ను తిట్టడానికి ఇచ్చిన ప్రాధాన్యత, బిజెపి భాగస్వామ్య ప్రభుత్వంలో చంద్రబాబు వ్యవహరించిన తీరుపై స్పందించకపోవడాన్ని శివప్రకాష్ ఎదుట తప్పుపట్టారంటున్నారు. భానుప్రకాశ్‌రెడ్డి తటస్దంగా వ్యవహరించారంటున్నారు. ఈ క్రమంలో ఆగ్రహించిన పురందేశ్వరి పొత్తుల విషయం అధిష్టానం తీసుకోవాలని, >>2




ఆదివారం హైదరాబాద్‌లో 'గవర్నర్‌పేట టు గవర్నర్ హౌస్' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న తెలంగాణ సిఎం రేవంత్

# జాతీయ రాజకీయాల్లో తగ్గుతున్న 'తెలుగు'

## కేంద్ర కేబినెట్‌లో తెలుగువాళ్లు తక్కువ

## జాతీయ స్థాయిలో మనం రెండో స్థానంలో ఉండాలి

## 'గవర్నర్‌పేట టు గవర్నర్ హౌస్' పుస్తకాన్ని ఆవిష్కరించిన తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి3:** జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర తగ్గిపోతోందన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. పార్ట్‌టైమ్ రాజకీయ నాయకులు రావడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని అభిప్రాయపడ్డారు. మర్రి చెన్నారెడ్డి హెచ్ఆర్‌డీలో ఆదివారంనాడు తమిళినాడు మాజీ గవర్నర్,మాజీ డిజిపి పిఎస్ రామ్మోహన్‌రావు రచించిన 'గవర్నర్‌పేట్ టు గవర్నర్ హౌస్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ పుస్తకం పొలిటికల్ సస్పెన్స్ థ్రిల్లర్ అవుతుందని భావిస్తున్నట్లు చెప్పారు. జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర కాలక్రమేణా తగ్గుతూ వస్తోందని, ఇది అందరం నిశితంగా గమనించాల్సిన అంశం అని పేర్కొన్నారు. నాడు నీలం సంజీవరెడ్డి, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, ఎన్టీఆర్ జాతీయ రాజకీయాలను శాసించారని, ఇది తెలుగువారిగా మనందరికీ గర్వకారణమన్నారు. ఆ తరం తర్వాత మళ్లీ జైపాల్‌రెడ్డి,వెంకయ్యనాయుడు ఒక స్థాయి వరకు నిలబెట్టే ప్రయత్నం చేశారన్నారు. ఎప్పుడైనా ఢిల్లీకి వెళ్తే... ఎవరిని కలవాలో,ఎవరు మనవాళ్లు ఉన్నారో తెలియని పరిస్థితి, మన ప్రాంతానికి సంబంధించిన అంశాన్ని జాతీయ స్థాయిలో ప్రస్తావించాలన్నా మాట్లాడే నేతలే కనిపించడం లేదన్నారు. రాను రాను... ఇది మన గుర్తింపు, గౌరవానికి సంబంధించిన అంశంగా మారుతుందేమో, ఫుల్ టైమ్ రాజకీయ నేతలు లేకపోవడమో... పార్ట్‌టైమ్ పాలిటిక్స్,ఫుల్‌టైమ్ బిజినెస్ చేసేవాళ్లు రాజకీయాల్లోకి రావడం వల్ల జరుగుతుందో తెలియదన్నారు. గతంలో నంద్యాలలో పీవీ పోటీ చేసినప్పుడు తెలుగువాడు ప్రధానిగా ఉండాలని ఎన్టీఆర్ పీవీపై తమ పార్టీ అభ్యర్థిని పోటీకి పెట్టకుండా ఏకగ్రీవం చేసే ప్రయత్నం చేశారన్నారు. రాజకీయాల్లో అప్పుడప్పుడు ఒక మంచి సంప్రదాయాన్ని పాటించడంలో తప్పులేదన్నారు. తమ ప్రభుత్వం కూడా అలాంటి మంచి సంప్రదాయాన్ని పాటిస్తుందని చెప్పారు. రాష్ట్రాలుగా విడిపోయినా మనుషులుగా మనం కలిసి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ రోజు జరుగుతున్న పరిణామాలు మన గుర్తింపునకు,దేశ రాజకీయాల్లో తెలుగు భాషకు,ఈ ప్రాంతం నుంచి వచ్చే నాయకులకు ఏ మాత్రం ప్రయోజనం కాదన్నారు. ఈ పరిణామాలను మేధావులు ప్రస్తావించాలి. మళ్లీ తెలుగువారంతా కలిసి ప్రయాణించాల్సిన అవసరముంది అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చెబుతోన్న 5 ట్రిలియన్ ఎకానమీలో తెలుగువారి పాత్ర ఉండాలి. దేశ రాజకీయాల్లో మన నిర్ణయం, ప్రభావం ఉండాలి అని పేర్కొన్నారు. జాతీయ రాజకీయాల్లో తెలుగువవారి పాత్ర కాలక్రమంగా తగ్గుతోందన్నారు. దేశంలో హిందీ తర్వాత ఎక్కువ మంద మాట్లాడే భాష తెలుగు, జాతీయ స్థాయిలో మన భాష రెండో స్థానంలో ఉన్నప్పుడు రాజకీయాల్లో కూడా అదే విధంగా ప్రభావం చూపించాలన్నారు.

# సస్యవిప్లవం సాధిస్తున్నాం

>> వెయ్యికి పైగా స్కూళ్ళల్లో సీబీఎస్ఈ సిలబస్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. బోధనలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని,ఐబీ విధానం,వినూత్న పద్దతులను అవలంభిస్తున్నామని చెప్పారు.
ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిచ్చామని వివరించారు. పేదరికం కారణంగా విద్యార్థులు చదు వుకు దూరం కాకూడదనే జఉద్దేశ్యజంతో జగనన్న విద్యాకానుక పథకాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ పథకంతో రాష్ట్రంలోని 47లక్షల మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతున్నార న్నారు. ఇందు కోసం రూ.3367 కోట్లు ఖర్చు చేసామని వివరించారు. మరో 34 లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు అందించేందుకు తమ ప్రభుత్వం సంకల్పించిందని చెప్పారు. జగనన్న విద్యాదీవెన పథకానికి రూ.11,901 కోట్లు,జగనన్న వసతి దీవెన పథకానికి రూ.4,267 కోట్లు వెచ్చించిట్లు తెలిపారు.ఈ పథకాలతో 52 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చూకూరిందన్నారు. స్కూళ్ళలో గతంలో విద్యార్థుల డ్రాపౌట్ 20.37 శాతంగా ఉండగా,తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, తీసుకున్న చర్యలతో ఇది 6.62 శాతానికి తగ్గిందన్నారు. ఇక విదేశీ విద్యాదీవెన క్రింద ఇప్పటి వరకు 1,858మంది విద్యార్థులు ప్రపంచం లోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో చదువుతు న్నారని పేర్కొన్నారు. చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులకు తగిన ఉద్యోగం సాధించుకునేలా వర్చువల్ ల్యాబ్‌లు ఏర్పాటుచేసి నైపుణ్య శిక్షణ అందించామన్నారు.

# పరారైన పోలియో

>> వేయటం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 37,465 కేంద్రాల ద్వారా పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నామని మంత్రి రజనీ తెలిపారు.

**4,5,6 తేదీల్లో కూడా పోలియో చుక్కలు:**
పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఈనెల 4,5,6 తేదీల్లో కూడా నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ మూడు రోజులు వైద్యసిబ్బంది ఇంటింటికీ వచ్చి సర్వేచేస్తారని తెలిపారు. ఎవరైనా పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులుంటే వారిని గుర్తించి పోలియో టీకాలు వేస్తారని మంత్రి తెలిపారు. 1,693 మొబైల్ టీమ్స్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు.
ఏకంగా 74,930 బృందా లను నియమించామని వెల్లడించారు. 1693 మొబైల్ టీమ్స్‌ను ఏర్పాటు చేశామని, రాష్ట్ర వ్యాప్తంగా బస్‌స్టేషన్లు, రైల్వేస్టేషన్లు, ఎయిర్ పోర్ట్‌లు, ముఖ్య కూడళ్లు, పర్యాటక ప్రాంతాల్లో పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 67.76 లక్షల డోసుల టీకా అందుబాటులో ఉందని తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు నగరపాలక సంస్థమేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, స్టేట్ నోడల్ అధికారి జె.విజయలక్ష్మి, డిఎంహెచ్ఒ డాక్టర్ విజయలక్ష్మి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి కెవి సుబ్బరాజు, ఎన్‌సిడి ప్రాజెక్టు అధికారి డాక్టర్ శ్రావణ్‌బాబు, డిపిఎంఒ డాక్టర్ రత్నమన్మోహన్, కార్పొరేటర్ గేదెల నాగరంగమణి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, మండల ఇన్‌చార్జిలు, వైఎస్సార్సీ అనుబంధ విభాగాల నాయకులు, బూత్‌కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ ఓకే

## సందిగ్ధంలో హమాస్!

**వాషింగ్టన్, మార్చి 3:** ఇజ్రాయెల్ -హమాస్ యుద్ధం కారణంగా గాజాలో పరిస్థితులు రోజు రోజుకు దిగజారుతున్నాయి. హమాస్ వద్ద బందీలుగా ఉన్నవారిని విడిపించాలని ఇజ్రాయెల్‌పై ఒత్తిడి పెరుగుతోంది. ఈ క్రమంలో కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ అంగీకరించినట్లు అమెరికా ఉన్నతాధికారి తెలిపారు. అయితే, తన వైఖరిని హమాస్ ఇంకా స్పష్టం చేయలేదన్నారు. 'బందీలను విడిచిపెట్టేందుకు అంగీకరిస్తే .. ఆరువారాల పాటు కాల్పుల విరమణ చేపట్టేందుకు ఇజ్రాయెల్ సిద్ధంగా ఉంది. ప్రస్తుతం బంతి హమాస్ కోర్టులో ఉంది. బందీల్లో వృద్ధులు, మహిళలు, గాయపడిన వారు, అనారోగ్యంతో బాధపడే వారు ఉన్నారు. వాళ్లను విడిచిపెట్టేందుకు హమాస్ అంగీకరిస్తే కాల్పులు విరమణ తక్షణం అమల్లోకి వస్తుంది' అని తెలిపారు. మార్చి 10 నుంచి రంజాన్ నెల ప్రారంభం కానున్న నేపథ్యంలో అంతకు ముందే.. ఇరువర్గాల మధ్య ఒప్పందం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. మరోవైపు యుద్ధం కారణంగా గాజాలో తీవ్రఆహార సంక్షోభం తలెత్తింది. మానవతా సాయం అందించే యుఎన్ ట్రక్కులపై దాడులు జరుగుతుండటంతో గాజా వాసులకు ఉపశమనం కలిగించేందుకు అమెరికా రంగంలోకి దిగింది. ఈ క్రమంలోనే జోర్డాన్ సమన్వయంతో ఆహార పొట్లాల పంపిణీ ప్రారంభించారు.



ఆదివారం పాట్నాలో 'జన్ విశ్వాస్ ర్యాలీ'లో రాహుల్‌తో పాటు పల్గొన్న ఆర్జేడి నేత తేజస్వి యాదవ్

# కొత్త కార్యాచరణ

>> లను సమీక్షించిందని, 15 విభిన్నరంగాల ప్రతినిధులతోకూడా సమావేశాలు నిర్వహించి వారిఅభిప్రాయాలను సేకరించినట్లు తెలిపారు. సుమారు గంటకుపైగా ప్రసంగించిన ప్రధాని సమావేశంలో కేబినెట్‌మంత్రులు, జూనియర్ మంత్రులతోసహా వివిధప్రభుత్వశాఖల అధికారులందరూ పాల్గొన్నారు. అంతేకాకుండా భావితరం టెక్నాలజీ అభివృద్ధిచేసేందుకుగాను లక్షకోట్ల నిధులను బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తున్నట్లు తెలిపారు. కొత్త సృజనాత్మక అన్వేషణలకు భారత్‌ను వేదికచేసే లక్ష్యంతోపనిచేయాలని అందుకోసమే భారీగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. అలాగే భారత్‌లో రానున్న కాలంలో వృద్ధతరం జనాభా సమస్యలపై ఫోకస్‌పెంచాలన్నారు. ఈ సవాళ్లను అధిగమించే ఆలోచనలు ముందుకు తీసుకురావాలన్నారు. వికసిత్‌భారత్ సెమినార్లను ప్రతి ప్రభుత్వశాఖ అజెండాల్లో చేర్చాలని, కార్యాచరణప్రణాళికలు రూపొందించాలని కోరారు. కార్పొరేట్ బిజినెస్ సంఘాలు సిఐఐ, ఫిక్కీ వంటి వాటినికూడా సమావేశాల్లో భాగస్వాములనుచేసి వారి ఆలోచనలు, కార్యాచరణలను కూడా పరిగణనలోనికి తీసుకోవాలని పేర్కొన్నారు. గడచిన 25 ఏళ్లలో తీసుకున్న నిర్ణయాలు, అలాగే పాతికేళ్లుగా మారుతూవస్తున్న ఆలోచనలను కూడా పరిశీలిం చా లని మంత్రులు అధికారులకు సూచించారు. ప్రగతిశీల ప్రభుత్వంలో చురుకైన సుపరిపాలన దిశగా ఫోకస్‌పెంచాలని మంత్రులు, అధికారులకు ప్రధానిమోడీ ఉద్బోధించారు.

## తాకట్టు పెట్టిన జగన్

>> లాంటి రాష్ట్ర సచివాలయాన్ని తాకట్టు పెట్టి అప్పుతేవడమా? అంటూ పేర్కొన్నారు. రూ.370 కోట్లకు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి కూర్చునే భవనాన్ని, ఒక పరిపాలనా కేంద్రాన్ని తాకట్టు పెట్టటం అంటే ఏంటో ఈ ముఖ్యమంత్రికి తెలుసా? అని పేర్కొన్నారు. నువ్వు తాకట్టు పెట్టింది కేవలం భవనాలను కాదు.. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని, నువ్వునాశం చేసింది సమున్నతమైన ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ని అనిపేర్కొన్నారు. ప్రజలారా.. అసమర్థ, అహంకార, విధ్వంస పాలనలో మనం ఏం కోల్పోతున్నామో ఆలోచించండి..అంటూ చంద్రబాబు ట్వీట్‌లో పేర్కొన్నారు.

# టైమ్స్‌స్క్వేర్‌లో గ్రెనేడ్ కలకలం

**న్యూయార్క్,మార్చి 3:** అమెరికా న్యూయార్క్ నగరంలోని ప్రఖ్యాత టైమ్‌స్క్వేర్‌వద్ద బాంబు కలకలం రేగింది. దీనితో పోలీసులు ఆప్రాంతం మొత్తం బ్లాక్‌చేసి బాంబు స్క్వాడ్‌తో తనిఖీలుచేపట్టారు. శనివారం టైమ్స్ స్క్వేర్‌నుంచి ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా పాలస్తీనా మద్దతుదారులు ఒకర్యాలీ తీసారు. ఈ ర్యాలీ సమయంలో అటుగా వచ్చిన అక్కడికివచ్చిన క్యాబ్‌డ్రైవర్‌ప్రయాణీకుడిని దించినవెంటనే తన కారువెనుక సీటులో గ్రేనేడ్‌ను గమనించాడు. దీనితో వెంటనే ఆతడు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. సమాచారం అందుకున్న క్యాబ్‌ఉన్నప్రదేశానికి వస్తున్న బాంబ్ స్క్వాడ్ ఎమర్జెన్సీ వాహనాన్ని ర్యాలీచేస్తున్న




వారు అడ్డుకున్నారు. దీనితో బాంబ్‌స్క్వాడ్ వాహనం గ్రెనేడ్ ఉన్న క్యాబ్‌వద్దకు వచ్చేసరికి ఆలశ్యం అయింది. చివరకు అక్కడకు చేరుకున్న పోలీసులుగ్రెనేడ్ నిర్వీర్యమైనదేనని తేల్చారు. బాంబు స్క్వాడ్ వాహనాన్ని అడ్డుకున్నవారికి జైలు తప్పదని పోలీసులు ట్వీట్‌చేసారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:03/03/24

DAY - SINGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 768785
2nd Prize Rs.7000/- 89924
3rd Prize Rs.3500/-
12881 20063 23119 38236 40249
54179 68295 90365 95669 97457
4th Prize Rs.200/-
0267 1490 1493 1983 2948 3908 7254
9288 9654 9693
5th Prize Rs.100/-
0342 1841 2184 2862 3258 3906 5057
5286 8293 8935
6th Prize Rs.50/-
0090 1796 3245 5084 6425 8122 9065
0099 2008 3265 5162 6461 8146 9124
0339 2262 3700 5285 6529 8245 9172
0346 2285 3981 5352 6583 8258 9509
0396 2344 4028 5373 6638 8334 9533
0498 2395 4043 5629 6694 8493 9592
0607 2591 4385 5662 6705 8556 9726
0762 2660 4450 5665 7277 8726 9740
1064 2761 4451 5675 7358 8732 9896
1066 2765 4537 5745 7614 8743 9903
1153 2833 4556 5965 7672 8778
1296 2873 4597 5997 7694 8794
1533 2966 4762 6151 7842 8881
1545 2995 4851 6190 7892 8928
1666 3073 4948 6357 7960 9022

DAY - KUIL SERIES Dr No:228
1st Prize Rs.100000/- 659924
2nd Prize Rs.7000/- 35307
3rd Prize Rs.3500/-
11001 28049 42288 45189 45288
48517 51676 82380 85500 94386
4th Prize Rs.200/-
0702 0747 3009 4243 5202 6065 7506
8005 8380 8750
5th Prize Rs.100/-
0219 0367 0661 1811 3029 3707 4157
7694 7750 7880
6th Prize Rs.50/-
0091 1935 3285 4201 5776 7350 8803
0361 2071 3371 4299 5828 7456 9149
0382 2101 3385 4454 5908 7507 9150
0403 2103 3391 4611 6403 7667 9198
0477 2325 3467 4815 6494 7685 9278
0604 2356 3622 4859 6752 7837 9556
1140 2442 3713 4898 6881 7844 9642
1197 2537 3732 4949 6884 7962 9851
1275 2728 3793 4989 7023 8083 9953
1302 2830 3803 5380 7089 8263 9971
1318 2844 3878 5553 7239 8362
1396 2892 3893 5556 7260 8385
1523 3001 4012 5562 7296 8487
1860 3003 4021 5567 7299 8551
1865 3251 4112 5660 7323 8553

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:03/03/24

DAY - ROSA SERIES Dr No:228
1st Prize Rs.100000/- 246442
2nd Prize Rs.7000/- 51620
3rd Prize Rs.3500/-
06598 36208 41151 52495 59318
68160 81977 88320 96670 99013
4th Prize Rs.200/-
0183 1328 2433 6181 6685 6996 7089
8429 9735 9952
5th Prize Rs.100/-
0195 0301 3343 4613 5317 5390 7920
9533 9798 9881
6th Prize Rs.50/-
0084 0938 2605 4544 6160 7423 8851
0108 0947 2703 4599 6175 7436 9129
0198 1015 2729 4756 6248 7532 9232
0239 1179 2912 4764 6290 7645 9306
0395 1242 2967 4888 6347 7834 9329
0405 1282 2997 5103 6522 7866 9520
0426 1788 3197 5292 6807 8056 9851
0437 1845 3228 5426 6826 8200 9949
0514 1911 3443 5439 6896 8276 9950
0590 2135 3596 5548 7014 8308 9998
0634 2247 3846 5623 7101 8339
0649 2267 3899 5688 7152 8436
0746 2300 4000 5983 7219 8589
0780 2416 4331 5989 7253 8701
0932 2476 4396 6139 7361 8825

DAY - DEAR SERIES Dr No:228
1st Prize Rs.100000/- 174583
2nd Prize Rs.7000/- 38849
3rd Prize Rs.3500/-
05156 14856 25569 26308 29115
50860 64316 70860 85826 93212
4th Prize Rs.200/-
0202 0378 1129 4736 5093 6694 9214
9705 9725 9861
5th Prize Rs.100/-
0315 1289 4022 6580 7147 7613 8042
8416 9209 9735
6th Prize Rs.50/-
0024 1383 3636 5685 6984 8063 9500
0084 1463 3746 5760 7042 8171 9595
0110 1555 3757 5899 7099 8186 9643
0361 1742 3856 6026 7140 8290 9652
0475 1797 3996 6083 7177 8308 9670
0551 2064 4025 6292 7223 8336 9687
0579 2201 4027 6297 7338 8893 9692
0584 2206 4230 6345 7451 8894 9716
0587 2842 4301 6524 7581 8909 9842
0626 2860 4452 6549 7690 9069 9965
0704 3128 4481 6556 7778 9138
0744 3188 4522 6616 7802 9194
0944 3251 4814 6852 7913 9287
1039 3383 5081 6953 7933 9356
1257 3618 5508 6960 7980 9384

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:03/03/24

DAY - THANGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 534626
2nd Prize Rs.7000/- 64994
3rd Prize Rs.3500/-
03052 13128 45032 53726 56348
68541 76138 90404 96307 96454
4th Prize Rs.200/-
0296 0485 2277 2863 3402 4518 4549
5277 7621 9535
5th Prize Rs.100/-
1395 2633 3086 3821 6265 7930 8064
8577 8769 9745
6th Prize Rs.50/-
0210 1779 3219 4993 6455 7821 9123
0227 1861 3309 5095 6568 7922 9138
0232 2056 3403 5257 6612 8112 9290
0344 2159 3455 5349 6675 8255 9344
0400 2161 3484 5563 6782 8287 9381
0549 2163 3496 5750 6785 8363 9457
0705 2263 3797 5754 6800 8466 9597
0710 2326 3816 5767 6860 8470 9700
0906 2330 3884 5881 6876 8507 9883
1006 2670 3959 5995 6965 8562 9892
1033 2685 3970 6095 7151 8604
1046 2758 4015 6166 7345 8703
1216 2779 4425 6179 7461 8779
1601 2968 4495 6255 7696 8807
1678 3036 4520 6295 7744 8914

DAY - VAIRAM SERIES Dr No:87
1st Prize Rs.50000/- 859839
2nd Prize Rs.7000/- 14538
3rd Prize Rs.3500/-
03203 32178 33625 39019 42153
43255 46636 48500 59799 62111
4th Prize Rs.200/-
0128 0143 1461 3213 5207 5510 6218
6238 7057 8995
5th Prize Rs.100/-
1779 2762 2948 6072 6807 7386 7965
9129 9365 9924
6th Prize Rs.50/-
0024 1783 3107 4120 5663 6914 8143
0027 1845 3142 4152 5736 6952 8788
0057 1888 3158 4188 5795 6976 8803
0587 1985 3180 4398 5866 7039 9082
0685 1993 3238 4553 6029 7262 9134
0687 2207 3241 4562 6124 7785 9292
0755 2357 3430 4692 6145 7836 9328
0772 2476 3488 4705 6168 7890 9482
0866 2529 3503 4805 6264 7954 9547
0979 2538 3663 4874 6518 7962 9834
1421 2614 3715 4933 6524 7969
1454 2709 3885 5073 6662 7987
1510 2716 3944 5367 6836 7999
1663 2743 4031 5480 6887 8064
1714 2840 4117 5601 6913 8095

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:03/03/24

DAY - NALLANERAM SERIES Dr No:228
1st Prize Rs.50000/- 485261
2nd Prize Rs.7000/- 82253
3rd Prize Rs.3500/-
08047 15128 20579 46705 57411
65100 67993 76207 78588 85655
4th Prize Rs.200/-
0569 0945 1105 1975 2615 2903 3977
4621 6827 8081
5th Prize Rs.100/-
0749 1586 3153 3552 3953 4894 5477
7780 9299 9844
6th Prize Rs.50/-
0024 2118 3215 4382 5723 7061 8868
0384 2135 3323 4402 6124 7393 9011
0524 2168 3458 4600 6128 7648 9409
0571 2461 3530 4630 6140 7712 9433
0659 2513 3603 4631 6183 7779 9473
0694 2684 3658 4663 6205 7969 9504
0737 2688 3732 4987 6221 8098 9673
0909 2689 3773 5213 6541 8197 9680
0996 2728 4009 5254 6582 8273 9703
1229 2772 4132 5271 6585 8301 9996
1259 2807 4215 5307 6616 8304
1366 2943 4266 5321 6667 8469
1503 2947 4333 5351 6692 8513
1930 2952 4349 5434 6718 8518
1983 3101 4356 5512 6778 8524

DAY - MANI SERIES Dr No:87
1st Prize Rs.50000/- 315158
2nd Prize Rs.7000/- 10285
3rd Prize Rs.3500/-
00632 05804 06455 10593 11886
28968 42494 60654 62327 86300
4th Prize Rs.200/-
1367 3230 3698 4386 4845 4846 4984
8460 9552 9576
5th Prize Rs.100/-
0422 2781 3069 3929 4003 4364 5315
6753 8246 9017
6th Prize Rs.50/-
0102 1634 2890 3638 5424 7037 8972
0181 1698 2897 3647 5541 7129 9106
0274 1762 2904 3825 5628 7247 9189
0384 1797 3033 3862 5720 7511 9245
0813 2068 3049 4131 5877 7889 9359
0851 2077 3086 4393 5878 7928 9493
0880 2091 3113 4409 5918 7999 9506
0995 2136 3187 4461 5973 8003 9711
1241 2184 3208 4539 6068 8147 9858
1305 2220 3250 4684 6098 8354 9961
1313 2341 3349 4736 6284 8455
1460 2445 3435 4999 6720 8597
1521 2532 3482 5029 6876 8600
1533 2590 3488 5248 6972 8705
1633 2680 3608 5345 6978 8853

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:03/03/24

DAY - KUMARAN SERIES Dr No:228
1st Prize Rs.50000/- 925565
2nd Prize Rs.7000/- 57110
3rd Prize Rs.3500/-
17460 26793 47854 50537 67091
73624 92512 95896 96661 98036
4th Prize Rs.200/-
0707 2342 4064 5318 5463 6897 7243
8729 8919 9326
5th Prize Rs.100/-
0164 0533 2412 2425 2684 3384 4119
4169 6139 6152
6th Prize Rs.50/-
0368 1525 2730 4416 5655 7139 8726
0393 1631 3018 4446 5669 7141 9243
0434 1697 3040 4450 5747 7169 9369
0568 1770 3059 4567 5844 7329 9379
0759 1810 3116 4580 6074 7623 9393
0778 1861 3148 4620 6318 7630 9450
0891 2147 3455 4911 6340 7747 9453
0933 2252 3504 4957 6368 7801 9719
0962 2283 3757 4993 6431 7973 9832
1011 2479 3829 5043 6525 8040 9975
1021 2496 3931 5206 6595 8353
1259 2547 3950 5325 6610 8358
1277 2550 4015 5528 6790 8365
1428 2554 4317 5587 6844 8429
1500 2638 4362 5634 6859 8609

DAY - VISHNU SERIES Dr No:228
1st Prize Rs.50000/- 965627
2nd Prize Rs.7000/- 53449
3rd Prize Rs.3500/-
07753 26395 56977 79776 80208
82124 84432 89100 91592 93259
4th Prize Rs.200/-
0252 1352 1996 2733 5093 6141 6455
6854 8778 9635
5th Prize Rs.100/-
3364 3410 3581 4089 6553 7024 7129
7197 7634 9976
6th Prize Rs.50/-
0134 1770 2997 4448 6108 7834 8940
0355 1819 3022 4715 6314 7854 8957
0460 1841 3030 4785 6318 7972 9022
0463 1867 3094 4889 6790 8160 9124
0481 1873 3218 5010 6892 8176 9165
0770 2116 3657 5263 7025 8353 9188
0805 2143 3664 5301 7062 8369 9304
0991 2202 3701 5339 7154 8460 9851
1013 2351 3846 5427 7266 8468 9894
1100 2385 4055 5651 7349 8595 9998
1114 2507 4288 5733 7371 8636
1234 2547 4303 5774 7398 8675
1257 2630 4327 6018 7464 8696
1313 2831 4399 6106 7683 8704
1737 2922 4446 6107 7710 8823

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:03/03/24

SWARNALAXMI SERIES Dr No:228
1st Prize Rs.50000/- 449112
2nd Prize Rs.7000/- 62606
3rd Prize Rs.3500/-
16481 27440 27691 38352 49600
62346 62925 73831 84461 95404
4th Prize Rs.200/-
0381 1465 1546 2797 4106 4748 7214
7405 8769 9178
5th Prize Rs.100/-
0857 1662 2547 3583 3662 4095 4692
5008 7224 8212
6th Prize Rs.50/-
0100 1945 4030 5300 6529 7579 9022
0344 2161 4080 5325 6553 7646 9148
0425 2206 4186 5422 6655 7766 9376
0664 2336 4321 5569 6680 7814 9513
0799 2698 4388 5683 6711 7891 9604
0892 2701 4395 5784 6780 8008 9608
0943 2737 4407 5803 6846 8071 9642
1310 2853 4511 5987 6994 8205 9784
1363 3302 4513 5992 7018 8397 9922
1444 3480 4537 5995 7185 8620 9968
1488 3648 4653 5998 7286 8659
1556 3652 4682 6207 7374 8684
1675 3653 4864 6316 7392 8702
1760 3833 4908 6329 7396 8704
1919 3838 5108 6370 7519 8849

DAY - LION SERIES Dr No:87
1st Prize Rs.50000/- 237956
2nd Prize Rs.7000/- 83307
3rd Prize Rs.3500/-
15419 26470 37436 48455 59425
61408 72781 83998 94477 94711
4th Prize Rs.200/-
0177 3164 4364 4530 4673 5298 6611
7131 8691 9771
5th Prize Rs.100/-
0924 1020 1167 4718 5027 5511 6050
6521 8474 9981
6th Prize Rs.50/-
0047 1276 3257 4034 5241 6562 8901
0082 1395 3264 4039 5249 6590 8917
0107 1453 3372 4200 5325 6655 8954
0285 1483 3387 4275 5378 6686 8993
0306 1497 3420 4330 5383 7039 9200
0435 1729 3525 4411 5423 7094 9251
0474 1859 3610 4492 5459 7440 9595
0490 2199 3687 4499 5671 8018 9653
0662 2269 3789 4536 5703 8161 9782
0668 2792 3809 4609 5976 8162 9993
0688 2891 3848 4666 6111 8245
0876 3017 3945 4771 6161 8321
0923 3087 3992 4950 6345 8359
0958 3145 3999 5170 6402 8378
1037 3218 4009 5204 6533 8668

# తేలని లెక్కలు!

>> తాను తటస్థంగా ఉంటానన్నట్లు చెబుతున్నారు. సోమువీర్రాజు వర్గ నాయకులు, విష్ణుకుమార్‌రెడ్డి వర్గీయులు పొత్తు పట్ల సుముఖం చూపలేదంటున్నారు.తాను ఢిల్లీ పెద్దలను ఎన్నడు ఏమీ అడగలేదని, ప్రాదేయపడనని పవన్ చేసిన వ్యాఖ్యలు కొందరు సమావేశంలో ప్రస్తావించారంటున్నారు.ఇటీవల హైదారాబాద్‌లో ఆంధ్రనేతలు జరిపిన సమావేశంలో కొందరు పార్టీ నాయకులు విజయవాడ,విశాఖ ఎంపీ సీట్లతో పాటు 11 పార్లమెంటు స్థానాలు, విజయవాడ సెంట్రల్‌తో పాటు 36 నుంచి 42 అసెంబ్లీ సీట్లు ఇస్తేనే పొత్తులోకి వెళ్లాలని శివప్రకాశ్‌కు చెప్పినట్లు సమాచారం.
బిజెపి పొత్తు జనసేన,తెలుగుదేశంలతో కుదిరేది లేని మరో వారంలో వెల్లడి చేస్తామని శివప్రకాశ్ బిజెఎ నేతలకు చెప్పినట్లు సమాచారం. విజయవాడలో రెండు రోజులు పొత్తులపై జరిపిన సమావేశంలో పురందేశ్వరి కేవలం తన సామాజిక వర్గ ప్రయోజనాలను కాపాడుకునే దిశలో వ్యవహరిస్తున్నట్లు పలువురు ఆరోపించినట్లు సమాచారం.

# సెక్రటేరియట్ తాకట్టుకా?

>> జగన్ రూ.7వేల కోట్లు లూఠీ చేసింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు పోలవరాన్ని 72శాతం పూర్తిచేయిస్తే, జగన్ ఏం చేశారని అన్నారు. జగన్ నాడు-నేడు పథకంలో రంగులు వేయటం, ప్రహరీ గోడ, మట్టి, ప్లాస్టింగ్ పనుల్లో లూఠీ చేశారన్నారు.

**సచివాలయాన్ని తాకట్టుపెట్టే హక్కు జగన్‌కు ఎవరిచ్చారు?**
ఎవరి ఆస్తులని సచివాలయాన్ని జగన్ తాకట్టు పెట్టారు? తాడేపల్లి ప్యాలెస్‌ను, హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్‌ను, ఇడుపులపాయలలోని ఎస్టేట్‌ను, కడపలోని ఎస్టేట్‌ని, మద్రాసు, కోయంబత్తూరు, సముద్ర తీరాన ఉన్న భవనాలు, బెంగళూరులోని భవనాలను తాకట్టు పెట్టాలి గానీ, ప్రజల ఆస్తులను తాకట్టు పెట్టటానికి జగన్‌కు అధికారం ఎవరిచ్చారు? అని ప్రశ్నించారు.. నవరత్నాల విడుదల సమయంలో మేనిఫెస్టోలో, పాదయాత్రలో జనాలకు ముద్దులు పెట్టేటపుడు ప్రభుత్వ భవనాలను తాకట్టు పెడతామని చెప్పలేదని, ఇటీవల వైజాగ్‌లో 24 ప్రభుత్వ ఆస్తుల, భవనాలు, కాలేజీలను తాకట్టుపెట్టి రూ.25వేలకోట్లు అప్పులు తెచ్చారన్నారు.

**కురుక్షేత్ర సంగ్రామం ఎపుడు జరిగినా టిడిపిదే గెలుపు:**
2024 కురుక్షేత్ర సంగ్రామం ఎపుడు జరిగినా తెలుగుదేశానిదే గెలుపు అని జగన్ దోపిడీ, అవినీతి కార్యక్రమాలకు త్వరలో ఫుల్‌స్టాప్ పడనుందని దేవినేని పేర్కొన్నారు. తెలుగుదేశం-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, చంద్రబాబు సిఎం అవుతారని అన్నారు.

# జనసేనలోకి జంప్

>> కల్యాణ్‌ను కలవడం, ఆయన ఆరణి శ్రీనివాసులను పార్టీలోకి సాదారంగా ఆహ్వానించడంతో వైఎస్సార్సీ అధిష్టానం సీరియస్ అయ్యింది. చిత్తూరు సిట్టింగ్ వైఎస్సార్సీ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుపై వైఎస్సార్సీ అధిష్టానం సస్పెన్షన్ వేటు వేసింది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్సీ తరపున పోటీ చేసి ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యేగా వున్న ఆరణి శ్రీనివాసులు మరోసారి చిత్తూరు నుండి 2024 ఎన్నికల్లో వైకాపా అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధమయ్యారు. అయితే వైఎస్సార్సీ అధిష్టానం ఆరణి శ్రీనివాసులుకు అభ్యర్థిత్వం కేటాయించకుండా రాష్ట్ర వైఎస్సార్సీ నాయకుడు ఎంసి విజయానందరెడ్డిని చిత్తూరు వైఎస్సార్సీ నియోజకవర్గ సమన్వయ కర్తగా నియమించింది. ఈ మేరకు ఎంసి విజయానందరెడ్డి చిత్తూరు నియోజకవర్గ పరిధిలో ఎన్నికల ప్రచారం ప్రారంభించి దూసుకువెళ్తున్నారు.
వైఎస్సార్సీ అధిష్టానం సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మరోసారి చిత్తూరు వైఎస్సార్సీ అభ్యర్థిత్వంకు ప్రత్యామ్నాయంగా రాజ్యసభకు నామినేట్ చేస్తామని హామీ ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయకుండా పార్టీ అధిష్టానం తనకు రాజ్యసభ సభ్యత్వం ఇస్తానని హామీ ఇవ్వడంతో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సంతృప్తి చెందారు. ఈ మేరకు వైఎస్సార్సీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీగా నియమితులైన ఎంసి విజయానందరెడ్డితో కలిసి కొన్ని రోజుల పాటు ప్రచారంలో సైతం పాల్గొన్నారు. అయితే అధిష్టానం సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు ఝులక్ ఇచ్చింది. రాజ్యసభ అభ్యర్థుల జాబితాలో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు చోటు లేకుండా చేసింది. ఈ మేరకు తనకు హామీ ఇచ్చిన రాజ్యసభ సభ్యత్వంపై వైఎస్సార్సీ అధిష్టానం మాట తప్పడంతో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గత కొన్ని రోజులుగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆదివారం జనసేనాని పవన్ కల్యాణ్‌ను కలిసి తనను వైఎస్సార్సీ అధిష్టానం మోసం చేసిందని, ఈ మేరకు జనసేన పార్టీలో చేసి సేవలు అందిస్తానని పేర్కొన్నారు. జనసేనాని పవన్ కల్యాణ్ చిత్తూరు సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. అయితే ఒకటి రెండు రోజుల్లో తాను అట్టహాసంగా పార్టీలో చేరుతానని జనసేనాని పవన్‌కల్యాణ్‌కు చెప్పి వెనుతిరిగారు. సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుతో పాటు జనసేనాని పవన్ కల్యాణ్‌ను కలిసిన వారిలో యాదమరి మండల సింగిల్‌విండో ఛైర్మన్ శివకుమార్ తదితరులు వున్నారు.

## వారం - వర్జ్యం

తేది: 04-03-2024,సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళ పక్షం
అష్టమి ఉ 8:50 , జ్యేష్ఠ సా 4:21
వ,రా 12:14 -1:48,
దు:మ 12:52 - 01:39,మ 3:14-4:01
శుభసమయం - లేదు,
రాహుకాలం - ఉ . 07:30-9:00 వరకు

## వార్తాఫలం

**మేషం**:పాత బాకీలు తీరుస్తారు సంగీతం ఆకర్షిస్తుంది. రాజకీయాలు అనుకూలం .

**వృషభ**:భూవివాదాలు తిరి లబ్ది పొందుతారు . రాజకీయాలు అనుకూలం .

**మిథునం**:చేపట్టిన కారిక్రమాలు సాధిస్తారు . ధన లాభం.

**కర్కాటకం**: :రాజకీయాలపై దృష్టి సాధిస్తారు . క్రయవిక్రయాలో లాభాలు పొందుతారు.

**సింహం**: సూటిగా నడుచుకుంటారు. కాంట్రాక్టులు లభిస్తాయి .

**కన్య**: కళల పట్ల ఆకర్షణ కలుగుతుంది. పోటీ పరీక్షల్లో విజయం .

**తుల** : పెళ్లికి ఘనంగా చేయగలుగుతారు . ఓర్పు అవసరం ధన లాభం .

**వృశ్చికం**:కాంట్రాక్టులు లభిస్తాయి. వాహనం కొనుగోలు.

**ధనుస్సు**: విద్య ఉద్యోగ అవకాశాలు కలిసివస్తాయి . వీసా లాభం.

**మకరం** :మీ ఉన్నతిని చూడలేని అధికారులు బదిలీ అవుతారు. ఆరోగ్యం బాగుంటుంది.

**కుంభం**:కుటుంభం క్షేమం కోసం ఆలోచిస్తారు. వాహన అమ్మకం.

**మీనం** :మంచి సంబంధం కుదురుతుంది రాజకీయంపై దృష్టి సాధిస్తారు

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో0, హైదరాబాద్

# నియంతృత్వ పోకడలకు నిదర్శనం సిఎం జగన్

## బిసిల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

### రేపల్లె టిడిపి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్



**అమరావతి, మార్చి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** పెత్తం దారీతనానికి, నియంతృత్వ పోకడలకు మారు రూపంగా నిలిచిన జగన్‌రెడ్డికి బలహీనవ ర్గాలంటేనే గిట్టదని, టిడిపి సీనియర్ నేత రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. గడచిన ఐదేళ్లలో ఒక్క రోజుకూడా బిసిలను పక్కన పెట్టుకోవటం కానీ, సామాజికంగా రాజకీ యంగా, ఆర్థికంగా ప్రోత్సహించిన దాఖలాలు గానీ లేవని అన్నారు. బిసిల నేతలకు అపా యింట్‌మెంట్ ఇవ్వరని అన్నారు. ఆకారణంగా అక్రమ కేసులతో వేధించటం, రాజ్యాంగబద్ధంగా ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకపోవటం లాంటి చర్యలు బిసిలపై జగన్‌రెడ్డికి ఉండే చిన్నచూపును బట్టబయలు చేస్తున్నాయని సత్యప్రసాద్ పేర్కొన్నారు. బిసిలు ఎక్కడ ఎక్కువ ఉంటే అక్కడ తన సొంత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు పెత్తనం అప్పజెప్పి అణగదొక్కుతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉండే బలహీనవర్గాల సంక్షేమాన్ని గాలికొదిలేసి సొంత వర్గానికి సంపద దోచిపెట్టడంపైనే జగన్‌రెడ్డి దృష్టిపెట్టారన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి అండగా ఉంటూ, ప్రభుత్వ అవినీతి అక్రమాలపై ధైర్యంగా పోరాడుతున్న బల హీనవర్గాలపై జగన్‌రెడ్డి కత్తికట్టారని దుయ్య బట్టారు. అక్రమ కేసుల, దాడులతో అణగదొ క్కుతున్నారని పేర్కొన్నారు.

**తాత రాజారెడ్డి హయాం నుంచి కొనసాగుతున్న బిసి విద్రోహ వైఖరి:** చేనేతవర్గానికి చెందిన జింకా వెంకట నరసయ్యను దారుణంగా హత్యచేసి, ఆయన బైరటీస్ గని ఆక్రమణతో ప్రారంభమైన జగన్ తాత రాజారెడ్డి పెత్తందారీ, దోపిడీ ప్రస్థానం అప్రతిహతంగా నేటికీ కొనసాగటం బిసిలు ఎన్నటికీ మరువలేరని ఎమ్మెల్యే అనగాని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు చంద్రబాబు 10శాతం పెంచగా, దానికి కోతపెట్టి 16,800 మంది బిసిలను రాజకీయ ప్రాతినిధ్యా నికి దూరం చేసిన ఘనత జగన్‌రెడ్డిదే అని అన్నారు. తోట చంద్రయ్య, కంచర్ల జల్లయ్య యాదవ్ వంటి ఎంతోమంది బిసిలు నిర్దాక్షిణ్యంగా హత్యకు గురైనా సిఎంగా ఉన్న జగన్‌రెడ్డి నోరు విప్పి ఖండించి, వాటిని ఆపటానికి ఎట్టి ప్రయ త్నం చేయలేదని అన్నారు. బిసిలు ఎక్కువగా ఉండే జిల్లాలన్నింటిపై పెత్తనం సాగించేందుకు తన కులం వారిని నియమించుకున్న సిఎంను వంచనకు గురైన బిసిలు ఎన్నటికీ నమ్మలేరని పేర్కొన్నారు. ఒకపుడు రాజప్రసాదాల్లోకి, దర్బా ర్లలోకి బలహీనవర్గాలకు ప్రవేశం ఉండేది కాదని, ఇపుడు అదే మాదిరిగా బిసి ఎమ్మెల్యేలు, మంత్రు లకు తాడేపల్లి ప్యాలెస్‌లోకి అడు గుపెట్టనీయ కుండా అవమానాలకు గురిచేశారని అన్నారు. బిసి సంఘాలు, బిసి నాయకులు అందరూ ఒక్క సారి ఆలోచించాలని, టిడిపితోనే బిసిల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే 'అనగాని' పేర్కొన్నారు.

# పార్ట్ టైం ఆర్ట్ క్రాఫ్ట్ వ్యాయామ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్‌తో పాటు ఇఎస్ఐ, ఇపీఎఫ్ అమలు చేయాలి

### ఎపి జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు

**సచివాలయం, మార్చి 3. ప్రభాతవార్త:** రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా పాఠశాల విద్యలో విధులు నిర్వహిస్తున్న పార్ట్ టైం ఆర్ట్ క్రాఫ్ట్ వ్యాయామ ఉపాధ్యాయులకు జీత భత్యాల్లో న్యాయం జరగాలంటే తక్షణమే ప్రభుత్వం మినిమం టైం స్కేల్ అమలు చేయాలని ఏపీ జేఏసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు అన్నారు. ఆదివారం విజయవాడలోని రెవిన్యూ ఉద్యోగుల సేవా సంఘ భవనంలో జరిగిన రాష్ట్ర స్థాయి సదస్సుకు ఏపీ జేఏసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామో దర్ రావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బొప్పరాజు మాట్లాడుతూ పేరుకి పార్ట్ టైం ఉపాధ్యాయులైనప్పటికి రెగ్యులర్ ఉపాధ్యా యులతో సామానంగా విధులు నిర్వహిస్తున్నా రన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న లక్షలాది మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కల్పించిన ఈఎస్ఐ, ఈపీఎఫ్‌లు కూడా వీరికి అమలు కావడం లేదని, తక్షణమే ప్రభుత్వం స్పందించి ఎంటిఎస్, ఈఎస్ఐ, ఈపీఎఫ్‌లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏపి సమగ్ర శిక్ష పరిధిలో పార్ట్ టైం ఆర్ట్ క్రాఫ్ట్ వ్యాయామ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న వారికి తక్షణమే ఎంటిఎస్ అమలు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ ఆర్ట్ వ్యాయామ ఉపాధ్యాయుల యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సైకం శివకుమారిరెడ్డి, శంకరరావు డిమాండ్ చేశారు. వృత్తి విద్య ఉపాధ్యాయులుగా పని చేస్తున్న మాకు వకేషనల్ ఉపాధ్యాయులుగా హోదా మార్పు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జనవరి 2024 నుండి సమగ్ర శిక్ష ఉద్యోగులకు 23 శాతం వేతనం పెరుగుదల చేసినందు కు ప్రభుత్వానికి ధన్య వాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఉద్యోగ సంఘ నాయకులు పారెలక్ష్మి, పొన్నూరు విజయ లక్ష్మి, పి.శ్రీదేవి, వాణి, వి.ఆర్లయ్య, బతి న రామకృష్ణ, నాగరాజారావు, ఎన్వి రమణ, జి.కామేష్‌తో పాటు తదితర నాయ కులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం



## 5,438మంది చిన్నారులకు పోలియో చుక్కలు

**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:**పోలియో రహిత సమాజాన్ని తీర్చిదిద్దేలా భారత వైద్య ఆరోగ్యశాఖ చేపట్టిన దేశవ్యాప్త పల్స్ పోలియో చుక్కలు 0-5చిన్నారులకు వేయించే కార్యక్రమం ఆదివారం తిరుమలలో విజయవంతంగా చేప ట్టారు. ఉదయం 6గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు తిరుమలలో 25కేంద్రాలలో ఈ పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఇతర ప్రాంతాల నుండి తిరుమలకు వచ్చిన భక్తులు వారి చిన్నా రులను గుర్తించి పోలియో చుక్కలు వేసేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, అశ్వినీ ఆస్పత్రి సివిల్ సర్జన్ డాక్టర్ కుసుమకుమారి సిబ్బంది భక్తులు, స్థానికులల్లో ఐదేళ్ళలోపు పిల్లలకు వేయించారు. ఉదయం ఈ కార్యక్రమాన్ని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆలయం వద్ద లాంఛనంగా ప్రారంభిం చారు.

ప్రతిచిన్నారి తల్లిదండ్రులు విధిగా పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు.







## శ్రీవారి సేవలో న్యాయమూర్తులు

**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో పలు వురు న్యాయమూర్తులు దర్శించుకున్నారు. తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ సాంబశివ రావు నాయుడు, మధ్యప్రదేశ్ హైకోర్టు జడ్జి జస్టీస్ వెంకటరమణ,ఎంపి గోరంట్లమాధవ్ కుటుంబంతో కలసి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. మహద్వారం వద్ద వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలి కారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అరాచకాలకు..అన్యాయాలకు ఇక చరమగీతం

## బిసివై అధినేత రామచంద్రయాదవ్



పుంగనూరులో ధర్మపోరాటసభలో మాట్లాడుతున్న రామచంద్రయాదవ్

**పుంగనూరు,మార్చి 3 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అరాచకాలు,అన్యాయాలకు చరమగీతం పాడేం దుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని,ఇందుకోసం తాను చేస్తున్న ధర్మపోరాటానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు మద్దతిచ్చి బిసివై పార్టీను అధికారంలోనికి తీసుకురావాలని ఆపార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్రయాదవ్ విజ్ఞప్తిచేశారు. ఆదివారం మధ్యాహ్నం మండలంలోని చదళ్ళ గ్రామంలో తన మామిడితోటలో ఆయన ధర్మపోరాటసభ నిర్వహించారు. గతంలో ఆయన మంత్రి పెద్దిరెడ్డి స్వంతమండలం సదుంలో,మరోసారి పుంగనూరు మండలంలో రైతుభేరీ,రైతు గర్జన వంటి కార్య క్రమాలకు అన్ని హంగులు ఏర్పాటు చేసుకు న్నప్పటికీ, రక్షణపరమైన ఆంక్షలతో పోలీసులు ఆసభలను అడ్డుకున్నారు. చివరికి ఆయన తన స్వంత భూమిలో ఆదివారం నిర్వహించిన సభకు పరిసర ప్రాంతాలనుంచి వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈదఫా ఎన్నికలలో తాను పుంగనూరు నుంచి మంత్రి పెద్దిరెడ్డిపై పోరాడుతానని, తప్పక విజయం సాధిస్తాన్నారు. రాష్ట్రంలో సిఎం జగన్మోహన్‌రెడ్డి, పుంగనూరులో మంత్రి పెద్దిరెడ్డి అరాచకాలకు అంతులేకుండాపోతోందని ఆరోపిం చారు. అన్యాయాలకు,అక్రమాలకు పాల్పడుతున్న రాష్ట్రవైకాపాను అధికారంలో నుంచి దించేందుకు తాను చేస్తున్న పోరాటం ఆగదన్నారు. కార్యక్రమంలో భాగంగా పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలకు బిసివై సిద్ధాంతాలను వివరిస్తూ పలు వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాలను మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆర్.హరినాథరెడ్డి,మాజీ కౌన్సిలర్ చనకంటి సాంబమూర్తిలు పర్యవేక్షించారు. పార్టీనాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీ మేధావులు ఏం సమాధానం చెబుతారు?: లోకేష్



**అమరావతి, మార్చి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** గత అయిదేళ్లుగా జగన్ తెస్తున్న అప్పులనుచూసి తలపండిన ఆర్థికవేత్తలకు సైతం మైండ్ బ్లాంక్ అవుతోందని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రాన్ని రూ. 12.5 లక్షల కోట్ల అప్పుల్లో ముంచిన జగన్‌రెడ్డి ఇపుడు ఏకంగా సెక్రటేరియట్‌ను తాకట్టుపెట్టారన్న వార్త చూసి ఉదయాన్నే షాక్‌కు గురయ్యానని పేర్కొ న్నారు. ఎపిని అప్పుల కుప్పగా మార్చి, మరో శ్రీలంకలా మార్చేస్తున్నారని అన్నారు. మేమంటే ఒంటికాలిపై లేచిన వైకాపా మేధావులు దీనికేం సమాధానం చెబుతారు? అని ప్రశ్నించారు. ఎపి సచివాలయాన్ని రూ.370 కోట్లకు తాకట్టుపెట్టిన జగన్ పనితనాన్ని చూశాక శ్రీలంకతో పోల్చటం ఏమాత్రం సరికాదని అనిపిస్తోందని అన్నారు.. ఎంత ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నా శ్రీలంక తమ పాలనాకేంద్రాన్ని తాకట్టుపెట్టలేదని అన్నా రు. ఇంతకంటే దిగజారుడు...అనుకున్న ప్రతి సారీ మరోమెట్టు దిగిపోతూ ఆంధ్రప్రదేశ్ పరు వును అంతర్జాతీయ స్థాయిలో మంటగలుపుతున్న ఈ ముఖ్యమంత్రిని ఏమనాలో? ఎవరితో పోల్చా లో? మాటలు రావటం లేదని, ప్రజలు మీరైనా చెప్పండి.. అంటూ లోకేష్ పేర్కొన్నారు.

## నేడు ఎర్రమంచిలో చంద్రబాబు 'రా..కదలిరా' సభ

**అమరావతి, మార్చి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** 'రా..కదలిరా'కార్యక్రమంలో భాగంగా టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు సోమవారం పెను కొండ నియోజకవర్గం ఎర్రమంచిలో పర్యటిం చనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు బహి రంగసభలో చంద్రబాబు ప్రసంగించనున్నారని పార్టీ అధిష్ఠానం తెలియజేసింది.

## నాణ్యమైన విద్య,వైద్యం అందించడంలో పిఇఎస్ అగ్రస్థానం

### 16వ స్నాతకోత్సవంలో చైర్మన్ డా॥ ఎంఆర్ దొరస్వామినాయుడు

**కుప్పం, మార్చి 3 ప్రభాతవార్త:** అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన వైద్య విద్య, ప్రజలకు ఆధు నాతన పద్ధతుల్లో వైద్య సేవలు అందించడంలో 

పిఇఎస్ వైద్య కళాశాల అగ్రస్థా నంలో ఉంటుందని పిఇఎస్ యూనివర్సిటీ చాన్సలర్, కర్ణాటక మాజీ ఎమ్మెల్సీ డా॥ ఎ ంఆర్ దొరస్వామి నాయుడు పేర్కొన్నారు. కుప్పం పిఇఎస్ వైద్య కళాశాలలో 16వ స్నాతకోత్సవం వేడుకలను నిర్వహిం చారు. ఈసందర్భంగా పిఇఎస్ వర్సిటీ చాన్స లర్ డా॥ దొరస్వామి నాయుడు మాట్లాడుతూ ఈ ఏడాది వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ విడుదల చేసిన ఫలితాల్లో పిఇఎస్ వైద్య కళాశాల రాష్ట్రం లోని ఇతర ప్రైవేట్ వైద్య కళాశాలలంటే మెరుగైన ఫలితాలను వర్సిటీ స్థాయిలో సాధించడం గర్వ కారణమన్నారు. వైద్య విద్యార్థులు ఉత్తమ ఫలి తాలతో కళాశాలకు మంచిపేరు తేవడం ఆన ందంగా ఉందన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బెంగళూరు నిమ్‌హాన్స్ ప్రొఫెసర్ డా॥ ప్రతిమ మూర్తి మాట్లాడుతూ కుప్పం లాంటి మారు మూల ప్రాంతంలో వైద్య కళాశాల, ఆస్పత్రి నిర్మించి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అత్యున్నత విద్యను అందించడం సామాన్య విషయం కాద న్నారు. మెడికల్ డైరెక్టర్ డా॥ కృష్ణమూర్తి మాట్లా డుతూ పట్టభద్రులైన విద్యార్థులను అభినం దించారు. డీన్, ప్రిన్సిపాల్ డా॥ హెచ్‌ఆర్ కృష్ణారావు మాట్లాడుతూ టెక్నాలజీని విని యోగించి వైద్య పరీక్షలు చేయడంలో భారతదేశం ఉన్నత స్థానంలో ఎదుగుతోందన్నారు. అందుకు తగిన విధంగా పిఇఎస్‌లో విద్యార్థులకు తగు శిక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 162మంది విద్యార్థులకు ఎంబిబిఎస్, 89మంది పిజి విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రతిభాపురస్కాలతో పాటు బంగారు పతకాలు అందించారు. కార్యక్రమంలో మెడికల్ సూపరిం టెండెంట్ డా॥ సుబ్రమణ్య, విభాగాధిపతులు, అధ్యాపకులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



## 20నుండి శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు

### పలు ఆర్జితసేవలు రద్దు

**తిరుమల,మార్చి 3 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి వేసవి తాపం నుండి ఉపశమనం కోసం సాయం సంధ్యవేళ ఐదురోజులు తెప్పలపై విహరించడం ఆనవాయితీ. ఈ ఏడాది మార్చి 20వతేదీ నుండి 24వతేదీ వరకు ఐదురోజులు జరిగే తెప్పోత్స వాల్లో రోజుకో ఉత్సవమూర్తి అలంకారంలో స్వామివారు తెప్పలపై అదిరోహించి పవిత్ర పుష్కరిణిలో విహరిస్తారు. ఐదురోజులు జరిగే తెప్పోత్సవాలులో మొదటిరోజు మార్చి 20వతేదీ బుధవారం సాయంత్రం సీతాలక్ష్మణసమేత శ్రీరా మచంద్రమూర్తిగా ఆలయం నుండి వెలుపలకు వచ్చి మాఢవీధుల్లో మంగళవాయిద్యాల నడుమ ఊరేగుతూ పుష్కరిణిలోని తెప్పపై వేంచేపు చేస్తారు. ఇక్కడ ఆలయ అర్చకులు,జియ్యంగార్లు కర్పూర హారతులిచ్చి భక్తుల గోవిందనా మస్మరణల మధ్య తెప్పను ముందుకు కదిలిస్తారు. తొలిరోజు మూడుచుట్లు పుష్కరిణిలో స్వామివారు తెప్పపై "లాహిరిలాహిరిలో"అంటూ విహరించి భక్తులను కటాక్షిస్తారు. రెండవరోజు మార్చి 21వతేదీ గురువారం సాయంత్రం రుక్మి ణీదేవి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులు తెప్పపై అధిరోహిస్తారు. రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు పుష్కరిణినీటిపై మూడుప్రదక్షి ణలు చేస్తారు. మూడవరోజు నుండి వరుసగా శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవ మూర్తులు తెప్పపై విహరిస్తారు. మూడవరోజు నాలుగు ప్రదక్షణలు, నాల్గవరోజు ఐదు చుట్లు, చివరిరోజు 24వతేదీ ఆదివారం సాయంత్రం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారు తెప్పపై వేంచేపుచేసి ఏడుచుట్లు పుష్కరిణిలో విహరిస్తూ భక్తులకు అభయమిస్తారు. ఈ సం దర్భంగా తిరుమల ఆలయంలో జరిగే ఆర్జితబ్ర హ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను టిటిడి రద్దుచేసింది. కాగా తిరుమలలో మార్చినెలలో జరగనున్న వార్షిక తెప్పోత్సవాలకు సంబంధించి ఇప్పటికే ఆన్‌లైన్‌లో టిక్కెట్లు జారీచేసింది. గృహ స్థభక్తులు ఆయా రోజుల్లో తిరుమలకు చేరుకుని ఈ తెప్పోత్సవాల్లో పాల్గొనే భాగ్యం కల్పించారు.

## బడుగు, బలహీనవర్గాల కోసం బాలయోగి ఎనలేని కృషి: చంద్రబాబు



జిఎంసి బాలయోగి (ఫైల్)

**అమరావతి, మార్చి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** ఒక సాధారణ దళిత రైతుకుటుంబంలో పుట్టి, దేశంలోనే అత్యున్నతమైన లోక్‌సభకు రెం డుసార్లు స్పీకర్‌గా పనిచేసిన ఘనతను సాధించిన తెలుగు తేజం జిఎంసి బాలయోగి అని టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు నివాళులర్పిం చారు. బాలయోగి వర్ధంతి సందర్భంగా చంద్ర బాబు ట్వీట్ చేశారు. బడుగు, బలహీనవర్గాల కోసం ఆయన అందించిన సేవలను, కోనసీమ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకుందామని చంద్రబాబు పేర్కొన్నారు.



అమలాపురంలో బాలయోగి సమాధి వద్ద నివాళులు అర్పిస్తున్న పలువురు ప్రముఖులు

## సంక్షేమమే ఊపిరిగా జీవించిన బాలయోగి..

### టీడీపీ నేత హరీష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 3, ప్రభాతవార్త :** దివంగత లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి 22వ వర్థంతి సందర్భంగా అమ లాపురం ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన తనయుడు, టీడీపీ అమలాపురం పార్లమెంటు ఇంచార్జ్ గంటి హరీష్ మాధుర్ బాలయోగి ఆధ్వర్యంలో జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చారు. స్మృతి స్థలం వద్ద పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను పలువురు ప్రముఖులు కొనియాడారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ తన చివరి శ్వాస వరకు కోనసీమ ప్రజల సంక్షేమమే ఊపి రిగా జీవించిన వ్యక్తి బాలయోగి అన్నారు. ఆది వారం ఆయన 22వ వర్థంతి సందర్భంగా తెలుగుదేశం, జనసేన నాయకులతో కలిసి అమలాపురంలోని బాలయోగి స్మృతి వద్దకు చేరుకుని పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సుమారు 500 మందికి పైగా సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం హరీష్ మాట్లాడుతూ కోనసీమ ప్రజా ప్రయోజనాలు, అభివృద్ధి కోసం నిరంతరం పరితపించిన వ్యక్తి బాలయోగి అని గుర్తు చేశారు. తన తండ్రి ఆశయాలను కొనసాగిస్తామని, రానున్న ఎన్నికల్లో అమలాపురం పార్లమెంటు నుంచి అఖండ మెజార్టీతో విజయం సాధించి, బాలయోగికి అంకితం చేస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఏపీఎస్ఆర్టీసీకి డిజిటల్ టెక్నాలజీ సభ అవార్డు

**విజయివాడ,మార్చి3, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎస్ ఆర్టీసీకి ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ విభాగంలో డిజి టల్ టెక్నాలాజీ సభ అవార్డు లభించింది. యాప్ ద్వారా నగదు రహిత లావాదేవీలు, బస్సుల్లోనే డిజిటల్ టిక్కెట్లు జారీ, బస్సులకు ట్రాకింగ్ విధానం తదితరంశాలను ఏపీఎస్ఆర్టీసీ అమలు చేస్తోంది. వీటికి ప్రయాణికుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ప్రయాణీకులకు అత్యంత సౌకర్యవంతంగా సేవలందిస్తున్నందుకు డిజిటలక్ష టెక్నాలాజీ సభ అవార్డు లభించింది. ఈ అవార్డు రావడం వరుసగా ఆరో పర్యాయం అని ఏపీ ఎస్ఆర్టీసీ అధికారులు స్పష్టం చేసారు. కొల్‌కత్తాలో జరిగిన కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ అధికారులు డిజిటల్ టెక్నాలాజీ సభ అవార్డు అందుకు న్నారు. ఎపీఎస్ఆర్టీసీ ఐటి విభాగం చీఫ్ ఇం జినీర్ సుధాకర్, డిప్యూటీ సీఈ శ్రీనివాసరావు ఈ అవార్డును అందుకున్నారు. సాంకేతికంగా ఎపీఎస్ఆర్టీసీ పలు సంస్కరణలను తీసుకుని వచ్చింది. ప్రయాణీకులకు టిక్కెట్టు కొనుగోలు అంశంలో సౌకర్యవంతంగా డిజిటల్ విధానాలను అమలు చేస్తోంది.

ఫోన్‌పే వంటి నెట్‌వర్కింగ్ విధానాలను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. దీనివలన నగదు రహిత సేవలు అందుబాటులో ఉండటం తో ప్రయాణికులు మంచి సదుపాయంగా అభిప్రాయపడుతున్నారు. టిక్కెట్ రిజర్వేషన్, బుకింగ్ వంటి విషయాల్లోను ఎపీఎస్ఆర్టీసీ వినూత్న సాంకేతిక సేవలను అందిస్తోంది.

## వైఎస్సార్సీకి ప్రజలు బుద్ధిచెప్పే రోజు దగ్గర్లోనే..

### బిసిల అభ్యున్నతే లక్ష్యంగా రేపు డిక్లరేషన్ విడుదల

### టిడిపి ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు వెల్లడి



**అమరావతి, మార్చి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** జగ న్‌రెడ్డి పాలనలో బిసిల అభివృద్ధి గాలికొది లేశారని, బిసిల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి బిసిలను మోసం చేశారని టిడిపి ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు పేర్కొన్నారు.. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. బిసిల అభివృద్ధి కోసం చంద్రబాబు 34 సంక్షేమ పథకాలు ఏర్పాటు చేస్తే, జగన్‌రెడ్డి వాటిని రద్దుచేశారన్నారు. బిసి సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లించినట్టు తెలిపారు.. స్థానిక సంస్థల్లో బిసిల కోసంచంద్రబాబు 34శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, జగన్‌రెడ్డి 16,800 పోస్టులు కోత విధించి బిసిల వెన్ను విరిచారన్నారు. ఇళ్ల పట్టా పేరుతో8వేల ఎకరాల బిసిల భూముల్ని దోచుకున్నారని అన్నారు.. వైకాపా ప్రభుత్వంలోని ఏ సామాజిక వర్గానికి పైసా ఖర్చుచేయలేదన్నారు. గత ఐదేళ్లలో బిసి లపై అనేక దాడులు, హత్యలు జరిగా యన్నారు. ఈ హత్యలన్నింటికీ జగన్‌రెడ్డి బాధ్యత వహించాలని అన్నారు. భవిష్యత్‌కు గ్యారెంటీ ద్వారా బిసిలకు రక్షణ చట్టం కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని గుర్తుచేవారు.. బిసిలకు చంద్రబాబుకు మధ్య ఉన్న అనుబంధం విడదీయరానిదన్నారు. బిసిల అభ్యున్నతే లక్ష్యంగా ఈ నెల 5న డిక్లరేషన్ ప్రకటిం చనున్నామని తెలిపారు. వైకాపా ప్రభుత్వం బిసి కులగణన, సామాజిక సాధికర బస్సుయాత్ర, సిద్ధం..అంటూ ప్రజలకు దగ్గరవ్వాలని ప్రయత్ని స్తోందని, కానీ ప్రజలు మీకు బుద్ధి చెప్పి, గద్దె దించే రోజుదగ్గర్లోనే ఉందన్నారు.

# కళాశాలల్లో అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** కళాశాల ల్లో అధ్యాపక పోస్టుల కోసం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ దరఖా స్తులను ఆహ్వానిస్తోంది. జూనియర్ కళాశాలు. డిగ్రీ కాలేజీలో అధ్యాపకుల పోస్టుల కోసం ఈ దరఖాస్తులను పంపవల సిందిగా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్(ఏపీపీఎస్సీ) రెండు విడి,విడి ప్రకటనల్లో కోరింది. అయితే ఈ కళాశాలన్ని తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోనివని వివరించింది. టీటీడీ పరిధిలోని ఈ కళాశాలల్లో అధ్యాపకుల పోస్టులు ఎన్ని భర్తీ చేస్తారు.ఏఏ బోధనంశంలో ఖాళీలు ఉన్నాయనే వివరాలను పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్‌లో వివరంగా పొందుపరిచారు. ఇక జూనియర్ లెక్చరర్‌ల పోస్టులకు ఈ నెల 5 నుంచి 25 వరకు, డిగ్రీ లెక్చరర్ పోస్టులకు ఈ నెల 7 నుంచి 27 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. టీటీడీ పరిధిలోని కళాశాలలో సుదీర్ఘకాలం నుంచి పలు పోస్టు ఖాళీ లుగా ఉన్నాయి. వీటికి సంబంధించిన వివరాలను ఏపీపీఎస్సీ గత ఏడాది డిసెంబరులోనే విడుదల చేసింది. తాజాగా ఇందుకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ తదిత రంశాలపై వివరాలు వెల్లడించింది. ఈ పోస్టులకు నిర్దేశిత గడువులోపు ఆన్‌లైన్ దరఖాస్తులను ఏపీపీఎస్సీ స్వీకరిస్తుంది.

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
ఇ-వేలం ప్రకటన
No. PSO(C)II/25/e-auction/2023-24 తేది: 01.03.2024
ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే అనే ప్రాతిపదికన ఉప్పల్ & కరీంనగర్ నందు గల పనికి రాని వాహనాలు/బస్ బాడీస్/మెటీరియల్ / టైర్లు/ టైర్ మెటీరియల్ మొదలగు వాటి ఇ-వేలం M/s NCDEX e Markets Ltd. Hyd వారిచే దిగువ తెలిపిన తేదీలలో నిర్వహించబడును. 1) ఉప్పల్ (HZ/UPL): 20.03.2024. 2) కరీంనగర్ (KRMR): 27.03.2024. ఇతర వివరములకు www.neml.in (ఫోన్‌నెం. 8121156977 & 7569819838) మరియు TSRTC website https://tsrtc.telangana.gov.in(Tenders) ను చూడగలరు.
DIPR.No.11218-PP/CL/Advt/1/2023-24 తేది: 02.03.2024 సం/-. చీఫ్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్.

4-3Pg3exHMNWJQE.qxdO/P:4-3Pg3exHMNWJQE.qxd 1/1/02 6:11 AM Page 1

వార్త

విద్యకు మించిన శక్తివంతమైనదేదీ లేదు, అందుకే విద్యావంతుడు అజేయుడు.

-మాక్సింగోర్కీ

# భాషాభివృద్ధిపై ఇకనైనా శ్రద్ధ వహించాలి

**మొదటగా చేయవలసింది సాహిత్య, భాషా సంఘాలను అర్హులతో భర్తీ చేయడం. గతంలో మాదిరిగా లాబీయింగ్ చేసుకున్న అనామకులకు కట్టబెట్టకూడదు. ఆయా రంగాలలో సేవలు అందించిన వారినేఆయా పదవులలో నియమించాలి తప్ప లాబీయింగ్ చేసుకున్న వారికికాదు. ఆయా రంగాలలో వారు చేసిన సేవలను పరిశీలించిన తరువాతనే ఎంపికలు చేయాలి. కీలకమైన పదవులలో ఉత్తములను నియమించినప్పుడు కవులు, రచయితలు సంతోషిస్తారు. వారి మద్దతు ప్రభుత్వానికి ఉంటుంది. ప్రభుత్వ చర్యల పట్ల నైతికత ఉంటుంది. ఇది మా ప్రభుత్వం అనే భావన ఏర్పడుతుంది.**



డా. గంటా జలంధర్‌రెడ్డి

తెలుగు భాషాభివృద్ధి కోసం, అధికార భాషగా చేయడం కోసంఅధికార భాషా సంఘం కృషి చేస్తుందని ఎవరైనా ఆశిస్తారు. అది అత్యాశ కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత భాషాభివృద్ధి కోసం మరింత కృషి సాగుతుందని తెలంగాణ వాదులు, భాషాభిమానులు ఎంతగానో ఆశపడ్డారు. కానీ వారికి గత తొమ్మిదేళ్లలో నిరాశే మిగిలింది. తెలంగాణలో భాషాభివృద్ధికి కృషి సాగుతుందని, ఆ ప్రభావం తమ మీద కూడా ఉంటుందని ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగు భాషాభిమానులు ఎంతో మంది సంతోషించారు. కానీ వారి సంతోషం ఎంతోకాలం నిలువ లేదు. తెలంగాణ ఏర్పడటం వల్ల భాషకు వచ్చిన లోటేమి లేదని ఇంతకాలం ఉమ్మడి రాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణలో సాగుతుందని తాము ఆశ పడుతున్నామని కొందరు ఆంధ్ర మిత్రులు అన్నారు. ఏపిలోని తెలుగు భాషాభిమానులు కూడా తెలంగాణపై ఇంతగా ఆశలు పెట్టుకోవడానికి కారణం ఉంది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ఉవ్వెత్తున సాగిందనేది ప్రపంచం అంతటికీ తెలిసిందే. తెలంగాణ సాధన ఉద్యమంలో భాగంగా అనేక ఉద్యమాలు అంతర్లీనంగా సాగాయి. అందులో ప్రధానమైనది భాషా సంస్కృతీ పరిరక్షణ. తెలంగాణ భాష, సంస్కృతి పరిరక్షణ భావనలు రాష్ట్ర సాధన ఉద్యమానికి జవజీవాలను అందించాయి. ఈ క్రమంలోఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం అనివార్యంగా తెలంగాణ భాషా సంస్కృతుల పరిరక్షణకు, అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని చాలా మంది భావించారు. తెలంగాణ భాషాభివృద్ధికి తీసుకునే చర్యల వల్ల అంతిమంగా తెలుగు భాషాభివృద్ధికే దోహదపడుతుందని, ఇతర రాష్ట్రాలకు చెందిన వారు సోదర భావనతో ఆలోచించారు. అది తమ పాలకులకు కూడా ప్రేరణ కలిగిస్తుందని అనుకున్నారు. తెలంగాణ వాడుక భాషలో ఉండే వైవిధ్యాన్ని తాము గౌరవిస్తున్నామనీ, వారు తమ భాషాభిమానాన్ని చాటుకోవడంలో తప్పులేదని భావించారు. రాష్ట్రాలుగా విడిపోదాం, ప్రజలుగా కలిసి ఉందాం అని నినదించిన వారి మనోగతమిది. ఎవరం ఎవరికి వ్యతిరేకం కాదని, తెలంగాణ వారి భాషాభిమానాన్ని తాము గౌరవిస్తున్నామనిచాలా మంది మిత్రులు స్పష్టం చేశారు. తెలంగాణలో భాషా సంస్కృతులకు మంచికాలం వచ్చిందనే అభిప్రాయం బలంగా ఏర్పడింది. పక్క రాష్ట్రంలోనే తెలంగాణ రాష్ట్రంపట్ల ఇంతగా ఆశలు నెలకొంటే, ఇక తెలంగాణ సాహితీలోకం సంగతి చెప్పనవసరం లేదు. తెలంగాణ వారిలో కొత్తగా ఏర్పడిన రాష్ట్రం పట్ల ఎన్నో ఆకాంక్షలు నెలకొన్నాయి. తమ భాషా సంస్కృతుల పరిరక్షణ కోసం ఎంతో కృషి జరుగుతుందని వారు భావించారు.తెలంగాణ ఉద్యమంలో కవులు, రచయితలు పోషించిన పాత్ర ప్రశంసనీయమైనది. ఉద్యమకాలంలో భారీఎత్తున సాహిత్య సృష్టి జరిగింది. కవులు, కళాకారులు ఎన్నో పుస్తకాలను, సిడిలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. తెలంగాణ పాట నలుదిశలా మారుమోగింది. తెలంగాణ భాషా వధూటి గజ్జెకట్టి నాట్యం చేసింది. ఇంతటి సాహితీ, సాంస్కృతిక ఉద్యమాన్ని రాజకీయంగా ఉపయోగించుకున్న నాయకులు అధికారంలోకి వచ్చిన తరువాత కొంతలో కొంతయినా భాషా సంస్కృతులకు మేలు చేస్తారని భాషాభిమానులు భావించారు. కానీ ఏమాత్రం భాషా సాహిత్యాలతో సంబంధంలేని వారిని చైర్‌పర్సన్ పదవిలో నియమించడం, కవులు, రచయితలను, సాహిత్యాభిమానులను దిగ్భ్రాంతికి గురి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా విద్యావంతులు, మేధావులలో ఈ విషయం చర్చనీయాంశం అయింది. ఈ అవమానాలను జీర్ణించుకోలేక పోయారు. ఉమ్మడి రాష్ట్రంలో సి. నారాయణరెడ్డి, పాకాల




యశోదారెడ్డి వంటి నిష్ణాతులు అధికార భాషా సంఘం అధ్యక్షులుగా పనిచేశారు. కానీ టిఆర్ఎస్ పాలనలో ఆ పదవి ప్రతిష్ట దిగజారిపోయింది. ఇదొక అవమానకర దశగా చరిత్రలో మిగిలిపోయింది. తమది పక్కా రాజకీయ పార్టీ అని ప్రకటించిన కెసిఆర్, ఆ తరువాత కాలంలో పార్టీ పేరులోని తెలంగాణను కూడా గాలికి వదిలి బిఆర్ఎస్‌గా మార్చుకున్నారు. అది వారి ఇష్టం. కానీ ప్రభుత్వ నిర్ణయాల ద్వారా తెలంగాణలో భాషాభిమానం ఉన్నవారిని కలత పరచడం ఆమోదనీయం కాదు. రాష్ట్రంలో ప్రభుత్వ పాలన ప్రజల ఆకాంక్షలతో సంబంధం లేకుండా సాగింది. లాబీయిస్టులు ఏది కోరుకుంటే అదే సాగింది. ఈ లాబీయింగ్ సంస్కృతి చివరికి భాషా సాహిత్య రంగాలను కూడా వదిలి పెట్టలేదు. కొందరు వ్యక్తులు ఈ రంగాలను తమ జాగీరుగా మార్చుకున్నారు. నాటి ముఖ్యమంత్రి కూడా ఈకొందరు భజనపరులకు భాషా సంస్కృతులకు గుత్తకు అప్పగించారు. దీంతో అనామకులను అందలం ఎక్కించడం మొదలైంది. కవులు, రచయితలు చూస్తుండగానే అనామకులు అధికార భాషా సంఘంలో చక్రం తిప్పడం మొదలైంది. సౌజన్య శీలుడు, సాహితీవేత్త అయిన నందిని సిధారెడ్డిని సాహిత్య అకాడమీ చైర్మన్‌గా నియమించినప్పుడు సాహితీవేత్తలు ఎంతో సంబురపడ్డారు. సిధారెడ్డి ఏనుగు నరసింహారెడ్డి గార్లు తమ పరిధిలో చేయగలిగినంత చేశారు. కానీ గత ప్రభుత్వంలో లాబీయిస్టుల పెత్తనం బలంగా ఉంది. ఈ విషయం గమనించినప్పటికీ సిధారెడ్డి వంటి ఉత్తములు మౌనంగా తమవంతు పని తమ పరిధిలో చేయగలిగినది చేసుకుంటూపోయారు. ఆ తరువాత రెండవ పర్యాయం పదవీ బాధ్యతలు చేపట్టడంపట్ల విముఖత ప్రదర్శించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం మనది అనుకునే పరిస్థితులు లేవని సాహితీవేత్తలకు, భాషాభిమానులకు అర్థమైంది. కొందరు సిఎంఓలో పనిచేసినవారు, బిఆర్ఎస్ అధిష్టానానికి దగ్గరగా ఉన్నవారు సాహితీవేత్తలుగా, కళాకారులుగా చెలామణి అవుతూనే, కోట్ల రూపాయలు పోగు చేసుకోవడం ఏ రాష్ట్రంలోనూ దేశ చరిత్రలో జరిగి ఉండదు. భాషాభివృద్ధి జరగకపోగా, అంతకుమించి అవినీతి విలయతాండవం ఆడింది. ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణ కూడా రాజకీయ ప్రయోజనాల కోసమేనని తెలుపడానికి ఎక్కువ కాలం పట్టలేదు. ముఖ్యమంత్రి భాషాభిమాని అయితే, అధికార భాషా సంఘం అధ్యక్షపదవిని అనామకులకు కట్టబెట్టడం ఏమిటి అనే ప్రశ్న తలెత్తింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కవులు, కళాకారులు తీవ్ర అవమానాలకు గురయ్యారు. లాబీయిస్టులను మంచి చేసుకున్నవారు మాత్రం లబ్ధిపొందారు. అంతా ఉభయతారకంగా సాగింది. సాహిత్యం, భాష పేరుతో సాగిన అక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా మేధావులు గమనించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడింది. ఎక్కడికక్కడ జాగీరులు అప్పగించే సంప్రదాయం స్థానంలో మళ్లీ ప్రజాస్వామ్యం పాలన మొదలైంది. ప్రజాభిప్రాయం గౌరవించాలనే భావన మొదలైంది. దీంతో సాహితీవేత్తలు, భాషాభిమానులలో మళ్లీ కొత్తఆశలు మొలకెత్తుతున్నాయి. తెలంగాణ తల్లి విగ్రహం, రాష్ట్ర ప్రభుత్వ లోగో మొదలుకొని ప్రతి అంశాన్ని సమీక్షించడం గమనిస్తున్నాం. ఈ నేపథ్యంలో భాషాసాహిత్య రంగాలపై రాష్ట్ర ప్రభుత్వం విస్తృతస్థాయి చర్చ జరుపుతుందని భావించవచ్చు. పలు అంశాలపై నిర్ణయాలు తీసుకునే ముందు భాషావేత్తలు, సాహితీవేత్తలతో చర్చలు జరపాలి. మొదటగా చేయవలసింది సాహిత్య, భాషా సంఘాలను అర్హులతో భర్తీ చేయడం. గతంలో మాదిరిగా లాబీయింగ్ చేసుకున్న అనామకులకు కట్టబెట్టకూడదు. ఆయా రంగాలలో సేవలు అందించిన వారినే ఆయా పదవులలో నియమించాలి తప్ప లాబీయింగ్ చేసుకున్న వారికి కాదు. ఆయా రంగాలలో వారు చేసిన సేవలను పరిశీలించిన తరువాతనే ఎంపికలు చేయాలి. కీలకమైన పదవులలో ఉత్తములను నియమించినప్పుడు కవులు, రచయితలు సంతోషిస్తారు. వారి మద్దతు ప్రభుత్వానికి ఉంటుంది. ప్రభుత్వ చర్యల పట్ల నైతికత ఉంటుంది. ఇది మా ప్రభుత్వం అనే భావన ఏర్పడుతుంది. సాహిత్యం, భాషా సంఘాలలో అనర్హులను లాబీయిస్టులు చెప్పిన వారిని నియమించుకుంటే వారు కోట్లాది రూపాయలను పోగు చేసుకోవడంపైనే దృష్టిపెడతారు తప్ప భాషాభివృద్ధిపై కాదు. అందువల్ల మొదటగా అర్హులైన వారిని ఆయా పదవులలో నియమించాలి. ఆ తరువాత వారి సారథ్యంలో సాహిత్యాభివృద్ధికి, భాషాభివృద్ధికి ఏయే చర్యలు తీసుకోవాలనేది చర్చజరపాలి. కవులు, రచయితలు మనోభావాలను ప్రభుత్వం గౌరవిస్తే తరతరాలుగా ఆ గొప్పదనం నిలిచి ఉంటుంది. సాహిత్యం, భాషా పరిరక్షణ, అభివృద్ధి దిశగా కొత్త ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ●

**(రచయిత: అధ్యక్షులు తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి)**

# 'అణు' బూచిని చూపిస్తున్న పుతిన్

ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రారంభించి మూడో సంవత్సరంలోకి ప్రవేశిస్తున్నా రష్యా యుద్ధకాండ ఎక్కడా తగ్గడంలేదు. నాటో ప్రమేయం ఉన్నంతవరకూ యుద్ధం కొనసాగుతూనే ఉంటుందన్న పుతిన్ హెచ్చరికలను పాశ్చాత్యదేశాలు సైతం తీవ్రంగానే పరిగణిస్తున్నాయి. ఇప్పుడు కొత్తగా పుతిన్ అణుయుద్ధం హెచ్చరికలు కూడా చేస్తుండటంతో ప్రపంచ దేశాలు ఇలాంటి పరిణామాలను తీవ్రంగానే పరిగణిస్తున్నాయి. నాటోప్రమేయాన్ని సుతరాము ఇష్టపడని పుతిన్ ఇలాంటి పరిగణామాలు అణుయుద్ధానికి దారితీయవచ్చని, నాగరికతలు అంతమైపోవచ్చని ఆ పరిస్థితిని మీరు తీసుకురావద్దని చేస్తున్న పుతిన్ హెచ్చరికలు అటు అమెరికా, ఇటు ఫ్రాన్స్, బ్రిటన్ వంటి దేశాలను కూడా కలవరపెడుతున్నాయి. వీటికంతటికి ప్రధానకారణం ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్‌మాక్రాన్ ఉక్రెయిన్‌కు యుద్ధసాయంగా నాటో ఆయుధ సరఫరా కూడా చేయాల్సిన అవసరం ఉత్పన్నం అవుతున్నదని చేసిన హెచ్చరికలేనని అందరూ భావిస్తున్నారు.మరోవైపు ఉక్రెయిన్‌లో కూడా అమెరికా పంపించే సాయం నిలిచిపోవడంతో ఉక్రెయిన్ సతమతం అవుతోంది. 60 బిలియన్ డాలర్ల సైనిక ఆయుధసాయం బిల్లు అమెరికా చట్టసభల్లో ఆమోదం పొందకుండా నిలిచిపోవడంతో ఉక్రెయిన్‌కు సైనిక పటిమ తగ్గుతుండటం ఆపై రష్యా సేనలు కూడా దూసుకువస్తున్నాయి. ఉక్రెయిన్‌లోని కీలకప్రాంతాలన్నింటినీ తమ ఆధీనంలోకి తెచ్చుకోవడంతో ఉక్రెయిన్ ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. ఈక్రమంలో పుతిన్ చేసిన అణుయుద్ధం హెచ్చరికలు ప్రపంచదేశాలనుమరింత ఆందోళనలోకి నెట్టివేసాయి. రష్యాసైన్యానికి ఇప్పటికే భారీ కంటెయినర్లలో ఉత్తరకొరియా నుంచి క్షిపణులు వార్‌హెడ్‌ల వంటి అత్యాధునిక ఆయుధాలు చేరుతున్నాయని దక్షిణకొరియా ఇప్పటికే ప్రకటించింది. వాస్తవానికి నాటో స్థావరాలు యూరోపియన్ దేశాల్లో మరింత విస్తరిస్తున్నాయి. ఇప్పుడు తూర్పువైపునకు విస్తరణ ప్రణాళికలు చేపడుతున్న నాటోకు రష్యానుంచి యుద్ధభయం ఉన్న చిన్నదేశాలు అన్నీ వచ్చి చేరుతున్నాయి. నాటో సభ్యత్వం తీసుకుంటే ఆదేశానికి కొంతవరకు అయిన భరోసా ఏర్పడుతుందన్న ధీమా ఉండటంవల్లనే చిన్నచిన్న దేశాలు నాటోసభ్యత్వం తీసుకుంటున్నాయి. ఇప్పుడు పుతిన్‌కు అదే నచ్చని విధంగాఉంది. నాటోలో చేరేందుకు ఉక్రెయిన్ దరఖాస్తు చేయడం, ఒకప్పటి రష్యాలోని అంతర్భాగంగా ఉన్న ఉక్రెయిన్ ఎప్పటికీ తమదేనని పుతిన్ చేస్తున్న వాదనలే ప్రపంచదేశాలు మరీముఖ్యంగా అగ్రరాజ్యాలు వ్యతిరేకిస్తున్నాయి. అందువల్లనే నాటో సైనిక సాయం అనివార్యం అవుతుందని పేర్కొంటున్నాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్‌మాక్రాన్ అయితే మరో అడుగు ముందుకేసి ఉక్రెయిన్‌కు నాటో దళాలను పంపే అవకాశాలు అన్నింటినీ పరిశీలిస్తామని ప్రకటించారు. అయితే అమెరికా, యుకె, జర్మనీ వంటి దేశాలు ఈ వ్యాఖ్యలను ఖండించాయి. ఉక్రెయిన్‌కు ప్రస్తుతం ఆయుధాల కొరత పట్టిపీడిస్తోంది.ఇప్పటివరకూ 31వేల మందికి పైగ సైనికులు మృతిచెందిన సంగతి తెలిసిందే. ఆయుధ సరఫరాను పెంచాలని పాశ్చాత్య దేశాలను కోరుతున్న జెలెన్‌స్కీకి నాటోనుంచి అంతంత మాత్రంగానే సరఫరా అందుతున్న సంగతి కూడా పాశ్చాత్యదేశాలకు తెలియంది కాదు.అందువల్లనే ఫ్రాన్స్ అధ్యక్షుడు నర్మగర్భంగా అన్ని అవకాశాలు పరిశీలిస్తామని సంకేతాలిచ్చారు. యుద్ధతంత్రంలో ఆరితేరిన నిపుణుడు అయిన పుతిన్ వెంటనే పసిగట్టి అలా అయితే అణుయుద్ధప్రమాదాలు పొంచి ఉంటాయని, ఆ వాతావరణాన్ని నాటో కూటమి స్వయంగా కల్పిస్తోందని వెల్లడించారు. ఒకవేళ నాటో సైనికదళాలు అంటూ వస్తే ఇక రష్యా, నాటో కూటమి మధ్య ప్రత్యక్ష యుద్ధంగానే మారుతుందన్న పుతిన్ వ్యాఖ్యలు ప్రపంచానికి మరోసారి అణుముప్పును తెచ్చిపెడుతున్నాయన్న హెచ్చరికలు అందిస్తోంది. ఫ్రాన్స్ నాటో ప్రకటన వచ్చిన తర్వాత చేసిన పుతిన్ తొలి వార్షికప్రసంగం రెండుగంటలకుపైగా కొనసాగింది.తన ప్రసంగంలో సింహభాగంనాటో ప్రకటనలకే కేటాయిం చారు. అంతేకాకుండా ఈనెల్లోనే మూడురోజులపాటు జరిగే అధ్యక్ష ఎన్నికల్లో తన ఓటు బ్యాంకును పరిరక్షించు కునేందుకు సైతం ఈప్రసంగం చేసినట్లు తెలుస్తోంది.ఇప్పటికే రాజ్యాంగ సవరణలద్వారా సుదీర్ఘకాలం పుతిన్అధ్యక్షపదవిలో కొనసాతున్నారు. ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తే 2036వరకూ అధ్య క్షుడుగా కొనసాగే వెసులుబాటు కూడా పుతిన్ చేసుకున్నారు. జోసెఫ్ స్టాలిన్ తర్వాత రష్యాను అత్యధిక కాలం పాలించిన నేతల్లో పుతిన్ రెండోనాయకుడిగా ఇప్పటికే రికార్డులకెక్కారు. పదవీ కాంక్ష, సామ్రాజ్య విస్తరణల్లో చైనాకు తీసిపోని పుతిన్ ఎన్నికలకోసం అణువణువూ ధారపోస్తున్నట్లు తెలుస్తోంది. మరోపక్క నాటోసైనిక సాయం కట్టడి చేసేందుకు కూడా ఇప్పుడు ఈఅణుముప్పు వాదనను తెరపైకి తెచ్చారు.ఒపక్క ఇతర అగ్రరాజ్యాలు ఫ్రాన్స్ ప్రకటనను పట్టించుకోకపోయినా పుతిన్‌మాత్రం తీవ్రంగా పరిగణిస్తున్నట్లు కనిపిస్తోంది. ఎందుకంటే ఇప్పుడు ఉక్రెయిన్‌లో ఆయుధ కొరత పరిస్థితులుపుతిన్‌కు స్పష్టంగా తెలుసు.నాటోసాయం నిరాఘాటంగా కొనసాగించాలన్న నిర్ణయానికివస్తే పుతిన్ అణ్వాయుధ ప్రయోగానికి కూడా వెనుకాడబోనని ఈ ప్రసంగం ద్వారాస్పష్టం చేసినట్లయింది.ఇలాంటి విపత్కర పరిస్థితులనుంచి ప్రపంచాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యతకూడా ఇప్పుడు ప్రధానదేశాలదే.అగ్రరాజ్యాలు,పెద్దన్నపాత్రలో ఉన్నదేశాలు పుతిన్‌హెచ్చరికలపై స్పందన ఎలా ఉంటుందనేది కాలమే చెప్పాలి.

తొందరపడి నిర్ణయాలకు రావడం అనే వ్యాయామాన్ని మాత్రమే మూర్ఖులు చేస్తుంటారు.



విలియం కాంటన్

యుద్ధానికి సన్నద్ధులుగా ఉండటమే శాంతిని కాపాడగల ఉత్తమ మార్గం.



జార్జి వాషింగ్టన్

# నిబంధనోల్లంఘనలతో పెరుగుతున్న ప్రమాదాలు

చిలగాని జనార్ధన్

ఇటీవల హైదరాబాద్ ఓఆర్ఆర్‌పై జరిగిన ప్రమాదంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత మృతికి గల కారణాలపై విస్తృత స్థాయి చర్చ జరిగింది. దీనిపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం స్పందించి విఐపిల డ్రైవర్లకు ఫిట్‌నెస్ టెస్టులు నిర్వహిస్తామని ప్రకటించారు కూడా. మంత్రి నిర్ణయం మంచిదైనా కేవలం వీఐపీ డ్రైవర్లకే ఫిట్‌నెస్ ఉండాలా, మిగతా డ్రైవర్లకు పెద్దగా అక్కర్లేదా అనే ప్రశ్న తలెత్తుతుంది. సంవత్సరం క్రితం వరకే తెలంగాణలో కోటిన్నర వాహనాలున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ఇందులో 20 లక్షల వరకు సొంత కార్లు, మరోలక్షన్నర వరకు క్యాబ్‌లు ఉన్నాయి. వీటి ద్వారా దూర ప్రాంతాలకు ప్రయాణిస్తుంటూ ఉంటారు. వీరందరికీ దశల వారీగా ఫిట్‌నెస్ టెస్టులు పెట్టి నిర్ధారించాల్సి ఉంది. పెరుగుతున్న వాహనాలు, స్పీడ్ లిమిట్, ట్రాఫిక్ నిబంధనలు తదితర అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇవేమీ రాష్ట్రంలో ఎక్కడా జరగడంలేదు. టీఎస్ ఆర్టీసీలో రోడ్డు భద్రతా వారోత్సవాలు నామ మాత్రంగా నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ కొంత ఫలితాల్ని ఇస్తున్నాయి. ఆర్టీసీ డ్రైవర్లలో ఫిట్‌నెస్ ఉన్నప్పటికీ, మిగతా ప్రైవేటు, ఇతర వాహన దారులు, డ్రైవర్లకు భద్రతా పరమైన అంశాలపై ఎలాంటి చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం లేదు. ఆర్‌టీఏ ఆఫీసుల్లో సామర్థ్యం పరీక్ష చేయకుండానే కొందరికి డ్రైవింగ్ లైసెన్స్ ఇస్తున్నట్లు ఆరోపణలున్నాయి. దీన్నివల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. పెరుగుతున్న వాహనాల వినియోగం వల్ల రోడ్లపై ట్రాఫిక్ సమస్యలూ తలెత్తుతున్నాయి. ఏమరుపాటుగా డ్రైవింగ్ సరిగా రాని పరిస్థితుల్లో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్లు స్పష్టమౌతుంది.జాతీయ రహదారులపై అతివేగాన్ని నిరోధించేందుకు



స్పీడ్‌గన్, ఫైన్లు లేకపోవడం కూడా మితిమీరిన వేగాన్ని నిరోధించని పరిస్థితులు నెలకొన్నాయి. తెలంగాణవ్యాప్తంగా లక్షా పదివేలకు పైగా కిలోమీటర్ల మేర జాతీయ రహదారులున్నాయి.హైదరాబాద్ చుట్టూ 158 కిలో మీటర్ల మేర ఔటర్ రింగ్ రోడ్ ఉంది. నేషనల్ హైవేల పైనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నట్లు క్రైమ్ రిపోర్ట్ చెబుతుంది. జాతీయ, రాష్ట్ర రహదారులపై మొత్తం గత సంవత్సరంలో 2,312 రోడ్డు ప్రమాదాలు జరిగినట్లు పోలీసుశాఖ లెక్కలు చెబుతున్నాయి.2022 కంటే 2023లో 14.5 శాతం రోడ్డు ప్రమాదాలు పెరిగాయట, ఓవర్ స్పీడ్, నిర్లక్ష్యం కారణంగానే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నట్లు పోలీసు అధికారులు చెబుతున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న దాఖలాలు కనబడడం లేదు. నేషనల్ హైవే పై వాహనాలకు పన్నులు వసూలు చేస్తున్న ఏజెన్సీ నిబంధనల మేరకు వాహన దారులకు సేవలు అందించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయి. ఇందులో ప్రధానంగా అంబులెన్స్ సౌకర్యం,ఫస్ట్ఎయిడ్ బాక్స్ లు కనబడటం లేదు. టాక్స్ వసూలుపై ఉన్న శ్రద్ధ సౌకర్యాల కల్పనలో ఏజెన్సీ చూపించడం లేదనే విమర్శలున్నాయి. రోడ్డు ప్రమాదాలు, నివారణ చర్యలు సంబంధిత అధికారులు ఏజెన్సీలతో సమీక్షలు కూడా జరగడం లేదు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ఆదర్శంగా ఉండాల్సిన ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, వీఐపీలు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. దీంతో అనేక సార్లు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి ప్రధాన కారణం సీటు బెల్ట్ పెట్టుకోకపోవడమే ప్రధాన కారణమని తేలింది.ఎమ్మెల్యే,ఎంపి మంత్రులు ఎవరైనా సరే నిబంధనలు అందరూ పాటించాల్సి ఉంది. వీఐపీలు నిబంధనలు పాటిస్తూ ప్రజలు పాటించేలా సందేశాన్ని ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రమాదాల నివారణలో ప్రభుత్వ యంత్రాంగం, వాహనదారులు, ఏజెన్సీలు ఇలా అన్ని వర్గాలూ సమన్వయంతో చిత్తశుద్ధిగా బాధ్యతాయుతంగా కృషి చేస్తే ఫలితాలు ఉండే ఛాన్స్ ఉంది. ఆ దిశగా కృషి జరగాల్సిన అవసరం ఉంది. ●

# ప్రజావాక్కు



## అధికార వ్యామోహం

దేశానికి స్వాతంత్య్రం వచ్చి ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకోవాలనే దృఢసంకల్పంతో పోరాటాలుచేశారు. చివరికి తాను అనుకున్నది సాధించారు. గాంధీలానే ఎంతో మంది సంఘసంస్కర్తలు, సమాజసేవకులు, సేవాగుణం గలవారు జాతి శ్రేయస్సుకోసం, పదిమందికి మంచి జరగాలనే సంకల్పంతో పనిచేసి విజయం సాధించారు. నిస్వార్థంగా పనిచేసినందువల్లనే వారు గతించి దశాబ్దాలు గడుస్తున్నా ప్రజలు వారిని గుర్తుపెట్టుకొని ఇప్పటికీ స్మరిస్తున్నారు. అయితే ఈ మధ్య కొందరు రాజకీయ నాయకులుఒక వ్యక్తికోసం అధికారంకోసం పనిచేస్తూ సంకల్పం అనేపదాన్ని ఉపయోగిస్తున్నారు. ఇదిచాలా తప్పు. సంకల్పంఅనే పదంపవిత్రమైనది.దానికిభంగం కలిగించరాదు.

-మిథునం,హైదరాబాద్

## జాగ్రత్తలు తీసుకోవాలి

**కాసేపు** విసిగించకుండా ఉంటారని కొంతమంది పిల్లల చేతికి ఫోన్‌ఇస్తున్నారు.సాంకేతికత అబ్బుతుందని, చదువు, పరిజ్ఞానంపెంచుకుంటారని పిల్లలు ఎంతసేపు ఫోన్ చూస్తున్నా మరి కొంతమంది ఏంపట్టించుకోకుండా ఊరుకుంటున్నారు. అతి ఏదైనా ప్రమాదమే అని ఎన్నో అధ్యయనాలు చెబుతున్నాయి. పిల్లల చేతికి ఫోన్ ఇస్తే వాళ్ల భవిష్యత్తు దెబ్బతింటుంది. చెడుప్రభావం కలిగిస్తుంది. కమ్యూనికేషన్, సమస్య పరిష్కార నైపుణ్యాల్లో లోపాలు వస్తాయి. చుట్టూ ఉన్న వాళ్లతో గడపటానికి ఇష్టపడకుండా తయారవుతారు. ఆ సాంకేతికత ఒత్తిడి వల్ల ఊబకాయం, నిద్రలేమి లాంటి ఎన్నో తీవ్ర ప్రభావాలు కలుగుతాయి. సాంకేతికత నేర్చుకోవటం మంచిదే అయినా దానికి బానిస మాత్రం కాకూడదు. పిల్లలు ఏం చూస్తున్నారో గమనించాలి. అవసరమైన మేరకే వాడేలా పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలి.

- మా.శ్రీ.రాజు, పాల్వంచ

## పర్యాటకాన్ని అభివృద్ధి చేయండి

**తెలంగాణ** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం ఎంతో మంది నవాబులు,రాజులుపరిపాలించిన చారిత్రక నేపథ్యం కలిగిననగరం మన భాగ్యనగరం.చార్మినార్, సాలార్‌జంగ్ మ్యూజియం, గోల్కొండ కోట, పబ్లిక్ గార్డెన్, మక్కామసీద్, టూమ్స్, ట్యాంక్‌బండ్ ఇలా ఎన్నో పర్యాటక స్థలాలున్నాయి. కొన్ని పేరుమోసిన దేవాలయాలు ఉన్నాయి. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలి.

-ఎస్.రవిశంకర్, హైదరాబాద్

## గతమెంతో ఘనం

**ఉమ్మడి** ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నోవిజయాలు సాధించాయి. ప్రజలకు ఎనలేని సేవలు అందించాయి. విజయాలతోపాటు ఈ పార్టీలు లెక్కలేనన్ని పరాజయాలను మూటగట్టుకున్నాయి. కొన్ని సంవత్సరాల పాటు అధికారానికి దూరమై అజ్ఞాతవాసం గడిపాయి. అయితే దశాబ్దకాలం తరువాత తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చింది. అదృష్టం ఉంటే కేంద్రంలోను అధికారంలోకి వస్తుంది.ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశంపార్టీ కూడా పుంజుకున్నట్టు అనిపిస్తోంది. 2024 శాసనసభ ఎన్నికలలో ఆ పార్టీ గెలిచి అధికార పీఠాన్ని అధిష్టించే సూచనలు కనిపిస్తున్నాయి. మరి ఈ పార్టీలకు కాలంకలిసివస్తుందా? పూర్వవైభవం సాధిస్తుందా? ఈ ప్రశ్నలకు కాలమే సమాధానం చెబుతుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## సామాన్యులకు అందని రైల్వే సేవలు

**వేల కోట్ల** రూపాయలతో వందల రైల్వేస్టేషన్లు ఆధునీకరించి ప్రయాణీకులకు అద్వితీయ సేవలందించేందుకు పూనుకున్నట్లు రైల్వేశాఖ తెలియచేస్తుంది.ఇప్పటికే పలుస్టేషన్లు మూసివేశారు. మధ్యతరగతి ప్రయాణికులు పయనించే పలు ప్యాసింజర్ రైళ్లురద్దు చేశారు. ఎక్స్‌ప్రెస్ సూపర్ ఫాస్ట్ రైళ్లలో జనరల్ బోగీలు కేవలం రెండు, లేదా మూడు మాత్రమే ఉండటంతో సుదూర ప్రాంతాలకు నిలబడి, వ్రేలాడుతూ ఉన్నారు. గంటల కొద్దీ ప్రయాణించే దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. ఇలా అన్ని రకాలుగా ప్రయాణికులను దూరం చేస్తూ రైల్వేస్టేషన్లు ఆధునీకరించడం ఎవరికొరకు?సామాన్యులకు ఆమడదూరంలో ఉన్నాయనేదది వాస్తవం. పాసింజర్ రైళ్ల జనరల్ బోగీలు పెంపు, వృద్ధులకు రాయితీ పునరుద్ధరణ తదితర సేవలు పెంచితే ప్రయాణీకులు ఆకర్షితులవుతారు.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

## రైతుల డిమాండ్లు తీర్చాలి

**ఢిల్లీలో** రైతులు చేస్తున్నది న్యాయమైన పోరాటం. వాళ్లేమి గొంతెమ్మ కోరికలు కోరడం లేదు. ప్రభుత్వం ప్రతిపాదించిన 23 పంటలకు పెట్టుబడి కూలీల ఖర్చులు, కుటుంబ సభ్యుల కష్టం కూడా కలిపి దానికి యాభై శాతం పెంచి ఇవ్వాలి అంతే కాని రైతులను కాల్చి చంపడం ఏమిటి? దానితోపాటు రైతులు, వ్యాపారులకు మధ్య దళారీ వ్యవస్థ లేకుండా చూడాలి. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలి.

-భారత అవినాష్, జనగామ

# డబ్ల్యు.టి.ఒ నుండి భారత్ వైదొలగాలి!

జె.జె.సి.పి.బాబూరావు

నేడు ఐరోపాలో అనేక దేశాల రైతులు విభిన్న రూపాలలో ప్రతిఘటనా పోరాటాలు నిర్వహిస్తున్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యు.టి.ఓ) ధనిక దేశాలకు కొమ్ముకాస్తూ కార్పొరేట్ల వాణిజ్యప్రయోజనాలకు పెద్దపీట వేస్తున్న తరుణంలో ముఖ్యంగా భారతదేశంలో గత కొన్ని సంవత్సరాలుగా పంటలకు కనీస మద్దతు ధరకు (ఎం.ఎస్.పి) చట్టబద్ధత కల్పించడంతోపాటు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రైతాంగం ప్రాణాలు పణంగా పెట్టి ఉద్యమిస్తూనే ఉంది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు రైతుల ప్రయోజనాలను హరించే విధంగా ఉండడం గమనార్హం. వ్యవసాయ సబ్సిడీలకు సంబంధించి 2008లో ఏర్పడిన ప్రతిష్ఠంభన నేటికీ కొనసాగుతుండడం గమనార్హం. గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోకపోవడంతో ముఖ్యంగామరోసారి గత రెండువారాలుగా పంజాబ్, హర్యానా సరిహద్దుల్లోని రైతులు నిరవధిక ఆందోళనలు కొనసాగిస్తూనే ఉన్నారు. పంట ధరల గ్యారెంటీలపై పరిమితులు విధించడం తద్వారా రైతుల సంక్షేమం, పురోగతికి అడ్డుగా ఉన్న 'ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటిఒ) ఒప్పందాల నుంచి భారతదేశం వైదొలగాలి. క్విట్ డబ్ల్యూటిఒ అని రైతులు ప్రధానంగా పోరాటాలు నిర్వహిస్తూనే ఉన్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థ 13వ మంత్రిత్వస్థాయి సమావేశాలు అబుదాబి (యు.ఎ.ఇ)లో కొనసాగాయి. ఈ సమావేశాలు ప్రారంభమైన ఫిబ్రవరి 26వ తేదీని క్విట్ డబ్ల్యూటిఒ దేగాను సంయుక్త కిసాన్ మోర్చా ప్రకటించడం గమనార్హం. ఈ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు రైతులు ఆరోజు దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై ట్రాక్టర్ పరేడ్లు నిర్వహించి డబ్ల్యూటిఒ దిష్టి బొమ్మలను దహనం చేశారు. ముఖ్యంగా పంజాబ్ సరిహద్దుల్లోని గ్రామాలలో, శంభు, ఖనౌరి వద్ద రైతులు తమ ట్రాక్టర్ ర్యాలీలను నిర్వహించారు. డబ్ల్యూటిఒ దిష్టి బొమ్మతోపాటు కేంద్ర, హర్యానా ప్రభుత్వాల దిష్టిబొమ్మలకు శవయాత్రని నిర్వహించి ప్రధాన రోడ్ల కూడళ్లలో దహనం చేసి క్విట్ డబ్ల్యూటిఒ డిమాండ్‌తో పెద్దఎత్తున నిరసనలు చేయడం చారిత్రక పోరాటంగా నిలిచింది. ప్రభుత్వం ఒకపక్క వ్యవసాయరంగంలో బడా కంపెనీలను ప్రోత్సహిస్తూనే మరో




పక్క రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ధనిక దోపిడీదారుల లాభార్జన కోసం కపట నాటకాలు ఆడదాన్ని రైతాంగం ఏమాత్రం క్షమించదు. వ్యవసాయరంగాన్ని బహుళజాతి కంపెనీలకు తాకట్టు పెడుతూ దేశంలోని బడా కార్పొరేట్లకు అప్పగించే దిశగా కేంద్ర ప్రభుత్వం కుటీల పన్నాగాలకు పాల్పడడంలో అత్యుత్సాహాన్ని ప్రదర్శించడం అర్థరహితం. దేశంలో వ్యవసాయ రంగానికి, ప్రజాపంపిణీ వ్యవస్థకు సబ్సిడీలు తగ్గించడం, విదేశీ వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతుల సుంకాలను తగ్గించడం మొదలైన విషమ షరతులు వ్యవసాయ రంగాన్ని తిరోగమన దిశలో పయనింపచేస్తాయి అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. భారతదేశ ప్రజల అవసరాలకు తగిన వ్యవసాయ ఉత్పత్తులు పండించకుండా పశ్చిమ దేశాలు అడ్డుకుంటున్నాయనే విమర్శలు తరచుగా వినిపిస్తున్నాయి. సంపన్న దేశాలు 'అభివృద్ధి చెందుతున్న దేశాలకు వ్యవసాయ సబ్సిడీలు తగ్గించాలి అని గగ్గోలు పెట్టడం ఏమాత్రం సహేతుకం కాదు. నిజానికి వ్యవసాయరంగంలో సబ్సిడీలు తగ్గించడం మూలంగా ఆయా శ్రామిక ప్రజల జీవితాలు మరింత దుర్భర స్థితులలోకి నెట్టివేయబడటం విచారకరం. కేంద్ర బడ్జెట్‌లోను ప్రజాపంపిణీ వ్యవస్థకు సగం కేటాయింపులు తగ్గించడం మూలంగా వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలోకి పడిపోయే ప్రమాదం పొంచి ఉంది. అబుదాబిలో జరుగుతున్న డబ్ల్యూటిఒ సదస్సులో భారత ప్రభుత్వం సంపన్న దేశాల షరతులను అంగీకరించకపోవడమే మంచిది. కాని భారత ప్రభుత్వం సంపన్నదేశాల ఒత్తిళ్లకు తలొగ్గి వారి షరతులను శిరసావహించేందుకు సిద్ధడడం విచారకరం.ప్రపంచ వాణిజ్య సంస్థ సమావేశంలో సంపన్నదేశాలు తెచ్చే ఒత్తిళ్లకు భారతదేశం తలొగ్గకుండా డబ్ల్యూటిఒ ఒప్పందాల నుండి వ్యవసాయరంగాన్ని బయటకు తీసుకువచ్చే విధంగావ్యవహరించాల్సిన అవసరం ఉంది. దేశంలోని సంపన్న దేశాల అధినేతలు, కార్పొరేట్ శక్తులు కలిసి అంతిమంగా భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల వ్యవసాయ రంగాలను సర్వనాశనం చేయనుండడాన్ని తీవ్రంగా ప్రతిఘటించాల్సిన అవసరం ఉంది. అలా ప్రతిఘటించని పక్షంలో వాణిజ్య సంస్థతో భారతదేశం చేసుకోనున్న ఒప్పందాలవల్ల వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడడం ఖాయం అని చెప్పవచ్చు. అందువల్ల ఆయా అభివృద్ధి చెందుతున్న దేశాలు ఐక్యంగా వ్యవసాయ రంగాన్ని సర్వనాశనం చేసే డబ్ల్యూటిఒ విషమ షరతులను ఐక్యంగా తిప్పికొట్టాలి. అంతిమంగా రైతాంగాన్ని దెబ్బతీసే ప్రపంచ వాణిజ్య సంస్థ నుండి భారతదేశం వైదొలగి వ్యవసాయ రంగాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# 33 మంది సిట్టింగ్‌లను పక్కనపెట్టిన బిజెపి



## విద్వేష వ్యాఖ్యలుచేసిన వారికి టిక్కెట్లు నో!

### ప్రగ్యాఠాకూర్, రమేష్‌బిదురి,పర్వేష్ సాహిబ్‌సింగ్ వర్మలు ఔట్

**న్యూఢిల్లీ, మార్చి 3:** కేంద్రంలో మరోసారి అధికారమే లక్ష్యంగా బిజెపి ముందుకు సాగుతోంది. సుదీర్ఘ తర్జనబర్జనల అనంతరం 195 మందితో తొలిజాబితాను ప్రకటించిన బిజెపి వాటిలో ప్రధాని మోడీ మంత్రివర్గంలోని 34 మందికి మరోసారి ఛాన్స్ ఇచ్చింది. అయితే మొదటి జాబితాలో 33 మంది సిట్టింగ్‌లకు టికెట్లు నిరాకరించింది. వారిలో మాజీమంత్రి హర్షవర్ధన్‌తో పాటు ఎప్పుడూ వివాదాల్లో ఉండే సాధ్వి ప్రగ్యాఠాకూర్, ప్రస్తుత మంత్రులు మీనాక్షి లేఖి, జాన్ బర్లాకూడా ఉన్నారు. ఢిల్లీలో ప్రకటించిన ఐదు స్థానాల్లో నలుగురు సిట్టింగ్‌లకు ఛాన్స్ ఇవ్వలేదు. అదేవిధంగా అస్సాంలో 11 సీట్లకు అభ్యర్థులనుప్రకటించగా ఐదుగురు కొత్తవారున్నారు. ఇక ఛత్తీస్‌ఘడ్‌లో నలుగురు, గుజరాత్‌లో ఐదుగురు, జార్ఖండ్‌లో ఇద్దరు, మధ్యప్రదేశ్‌లో ఏడుగురు చొప్పున టికెట్లు రానివారున్నారు. అంతేకాకుండా విద్వేషపూరిత ప్రసంగాలు చేసినవారిలో పర్వేష్ సాహిబ్‌సింగ్ వర్మ, రమేష్ బిధూరివంటి వారికికూడా టికెట్లు రాలేదు. ప్రగ్యాఠాకూర్ స్థానాన్ని అలోక్‌శర్మతో భర్తీచేసింది. గడచిన ఐదేళ్లుగా ప్రగ్యాఠాకూర్ అనేక వివాదాలతోనే నడిచింది. జైలుకు వెళ్లిన ఆమె ఆరోగ్యకారణాలపై బెయిల్‌మీద ఉన్నారు. కబడ్డా ఆడటం, గర్బానైట్స్‌లో పాల్గొనడం వంటి వివాదాలు ఉన్నాయి.

మహాత్మాగాంధీపై కాల్పులు జరిపిన నాథూరామ్ గాడ్సే కూడా దేశభక్తుడేనని చేసిన వ్యాఖ్యలు వివాదం అయ్యాయి. 2008 ముంబయి దాడుల్లో చనిపోయిన ముంబయి ఎటిఎస్‌ఛీఫ్ హేమంత్‌కర్కరేపైనా వివాదాస్పద వ్యాఖ్యలు చేసారు. నాశాపాలవల్లనే ఆతడు చనిపోయాడని ప్రక టించి వివాదాలు కొనితెచ్చుకుంది. అంతేకాకుండా తన నియోజకవర్గంలో ఆమె చురుకుగా పనిచేయడంలేదన్న పార్టీ నివేదికలున్నాయి. ఇక పశ్చిమఢిల్లీ ఎంపి పర్వేష్‌సాహిబ్ సింగ్‌వర్మ రెండుసార్లు ఎంపి మాజీ సిఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు. ఇటీవల ఆతడు చేసిన వ్యాఖ్యలపై పార్టీకి చేటుతెచ్చేవిధంగా మారాయి. అందువల్ల ఈసారి ఆతడిని పక్కనపెట్టారు. షహీన్‌బాగ్ నిరసనల్లో వర్మ వివాదాస్పద వ్యాఖ్యలుచేసారు. అలాగే దక్షిణ ఢిల్లీఎంపి రమేష్‌బిదూరి కూడా వివాదాస్పదంగా మారారు. అమ్రోహా ఎంపి డ్యానిష్ ఆలీపై ఆయన విద్వేష పూరిత వ్యాఖ్యలుచేసారని పార్టీ గుర్తించి పక్కనపెట్టింది. అలాగే మరో ప్రముఖ నాయకులు మీనాక్షి లేఖి, హర్షవర్ధన్‌లకు కూడా టికెట్లు ఇవ్వలేదు. ఢిల్లీ స్థానాల్లో సుష్మాస్వరాజ్ కుమార్తె న్యాయవాది బాన్సురి కూడా ఈసారి న్యూఢిల్లీ స్థానంనుంచి పోటీచేస్తోంది. గెలుపుగుర్రాలే ప్రధానంగా ఎంపికచేసినట్లు పార్టీ చెపుతోంది. ఇపుడున్న సిట్టింగ్ ఎంపిల్లో చాలామంది తమతమ నియోజక వర్గాల్లో పూర్తి వ్యతిరేకత ఎదుర్కొంటున్నందువల్లనే వీరిని పక్కనపెట్టినట్లు బిజెపి హైకమాండ్ చెపుతోంది. బిజెపి ప్రకటించిన తొలిజాబితాలో 33 మంది సిట్టింగ్‌లకు నిరాశే ఎదురయింది. కేవలం మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్, విమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియాలను మాత్రమే ఎంపికచేసింది.



## రాజకీయాలనుంచి తప్పుకుంటున్నా..

### కేంద్ర మాజీ మంత్రి హర్షవర్ధన్

**న్యూఢిల్లీ, మార్చి 3:** కేంద్రమాజీ మంత్రి, సీనియర్ బిజెపి నాయకుడు హర్షవర్ధన్ తానుక్రియాశీలక రాజకీయాలనుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. బిజెపి తొలిజాబితాలోనే ఆయనకు టికెట్ నిరాకరించింది. ఆయన నియోజకవర్గం ఢిల్లీలోని చాందినిచౌక్‌నుంచి గతంలో పోటీచేసి కేంద్ర మంత్రిగా కొనసాగారు. తొలిజాబితాలోనే తనకు టికెట్‌భంగంకలిగించిందని హైకమాండ్‌పై ఆయన గుర్రుగా ఉన్నారు. 30 ఏళ్లపాటు ఎన్నికల రంగంలోను, ప్రత్యక్ష రాజకీయాల్లో చురుకుగా పనిచేసిన తాను ఇకపై రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఒక వైద్యవిద్యార్థిగా రాజకీయాల్లోకి వచ్చిన ఆయన తర్వాత ప్రముఖ రాజకీయ వేత్తగా ఎదిగారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగాను, రెండుపర్యాయాలు ఎంపిగాను ఇదే నియోజకవర్గంనుంచి హర్షవర్ధన్ ఎన్నికయ్యారు. కేంద్ర ఆరోగ్య శాఖమంత్రిగాను, పర్యావరణశాఖ మంత్రిగా కూడా పనిచేసారు. రాజకీయాలనుంచి వైదొలిగి తాను ఇఎన్టీ సర్జన్‌గానే మళ్లీ తన పాత వృత్తిని చేపట్టనున్నట్లు తెలిపారు. తూర్పుఢిల్లీలోని కృష్ణనగర్‌లో ఉన్న తన క్లినిక్‌లో యథావిధిగాప్రాక్టీసు చేస్తానన్నారు. అవసరార్థులకు, నిరుపేదలకు సేవలుచేయడమే తన లక్ష్యమని, కాన్పూర్‌లోని జిఎస్‌విఎం మెడికల్‌కళాశాలలో ఉన్నప్పటినుంచి అదే లక్ష్యంతో కొనసాగానన్నారు. ఆనాటి ఆర్‌ఎస్‌ఎస్ నాయకత్వం మద్దతుతో తాను క్రియాశీలక రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ఇప్పటికే బిజెపి నుంచి క్రికెటర్ గౌతమ్ గంభీర్, మాజీ మంత్రి యశ్వంత్‌సిన్హాలు తప్పుకుంటున్నట్లు ప్రకటించారు.ఆ జాబితాలో హర్షవర్ధన్‌కూడా చేరారు.



## సంపన్నులకు అనుకూలంగా రైల్వే విధానాలు

### -కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ, మార్చి 3:** ధనవంతులను దృష్టిలో ఉంచుకొనే భారతీయ రైల్వేలో విధానాలను కేంద్ర సర్కారు రూపొందిస్తున్నదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. వివిధ ఛార్జీల పేరిట టిక్కెట్లు ధరలను పెంచడమే కాకుండా, ఎసి బోగీలను గణనీయంగా పెంచుతూ సాధారణ ప్రయాణికులకు రైల్వేలను దూరం చేస్తున్నారని దుయ్యబట్టారు. భారతీయ రైల్వే విధానాలను వ్యతిరేకిస్తూ ఎక్స్ వేదికగా రాహుల్‌గాంధీ మండిపడ్డారు. 'డైనమిక్ చార్జీల పేరిట దోచుకోవడం, పెరుగుతోన్న క్యాన్సలేషన్ రుసుం, ప్లాట్‌ఫామ్ టికెట్ల ధరల పెంపు, ఇతర పేర్లతో టికెట్లపై యేటా 10 శాతం పెంచుతున్నారు. పేదలు అడుగుపెట్టలేని ఉన్నత వర్గం రైలును చూపించి ప్రజలను మభ్యపెడుతున్నారు. వయోవృద్ధులకు ఇచ్చే మినహాయింపులను వెనక్కి తీసుకోవడం ద్వారా గడిచిన మూడేళ్లలో ప్రభుత్వం రూ. 3,700 కోట్ల ఆదాయం పొందింది. కార్మికులు, రైతులే కాకుండా విద్యార్థులు ప్రయాణించే జనరల్ బోగీలను తగ్గిస్తూ ఎసి కోచ్‌లను గణనీయంగా పెంచుతున్నారు. పేదలు, మధ్యతరగతి ప్రయాణికులకు రైల్వేల్లో ప్రాధాన్యత లేకుండా పోయింది' అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు.

ఇటువంటి దోపిడీలను దాచేందుకే రైల్వేకు ప్రత్యేక బడ్జెట్ ముగింపు పలికారని రాహుల్ గాంధీ ఆరోపించారు. కేవలం సంపన్నులను దృష్టిలో పెట్టుకునే రైల్వే విధానాలను రూపొందిస్తున్నారని అన్నారు. ఇలా చేయడం రైల్వేపై ఆధారపడే కోట్ల మంది ప్రజలను మోసగించడమేనని ఆయన దుయ్యబట్టారు.

## నమోయాప్‌తో బిజెపికి ప్రధానిమోడీ రెండువేలు విరాళం



**న్యూఢిల్లీ, మార్చి 3:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ భారతీయ జనతాపార్టీకి రెండువేల రూపాయలు విరాళంగా ఇచ్చారు. నమో యాప్‌ద్వారా ఈ విరాళాన్ని ప్రధాని బిజెపికి పార్టీ నిధిగా అందచేసారు. నమో యాప్‌ద్వారా డొనేషన్ ఫర్ నేషన్ బిల్డింగ్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈపేమెంట్‌కు సంబంధించిన స్లిప్‌ను జతచేసి షేర్‌చేసారు. బిజెపికి దోహదపడటం వికసిత్ భారత్ నిర్మాణంకోసం మన ప్రయత్నాలను బలోపేతంచేయడం సంతోషంగా ఉందని నమో యాప్‌ద్వారా ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలని ప్రధానిమోడీ తన సోషల్‌మీడియా హ్యాండిల్ ఎక్స్‌లో ట్వీట్ చేసారు. ఈనెల ఒకటవ తేదీనుంచి బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఈ విరాళ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన కూడా రూ.1000 విరాళాన్ని పార్టీకి అందించారు. ఎన్నికల సంఘం ప్రకటించిన వివరాలప్రకారం 2022-23లో బిజెపికి 719 కోట్లు సేకరించినట్లు తెలిపింది. అలాగే 2021-22తో పోలిస్తే 17శాతం అధికంగా వచ్చాయి. అలాగే కాంగ్రెస్ పార్టీ 2022-23లో ఏడాదికి 79 కోట్లు, 2021-22లో 95.4కోట్లు విరాళాలు సేకరించినట్లు వెల్లడించింది.

## అధ్యక్ష రేసులో దూసుకుపోతున్న ట్రంప్

**వాషింగ్టన్, మార్చి 3:** రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దూసుకుపోతున్నారు. తాజాగా జరిగిన మిస్సోరి, మిచిగన్, ఐదహో ప్రైమరీ ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. దీనితో అధ్యక్ష అభ్యర్థిత్వంకోసం జరిగిన అన్ని రాష్ట్రాల ఎన్నికల్లో ట్రంప్ ముందంజలో ఉన్నారు. ట్రంప్ అభ్యర్థిత్వం దాదాపుగా ఖరారయినట్లే. మంగళవారం జరిగే సూపర్‌ట్యూస్‌డేలో డెమొక్రటిక్, రిపబ్లికన్ మద్దతుదారులు అధ్యక్షఅభ్యర్థిని ఎన్నుకోనున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్, రిపబ్లికన్ పార్టీలతరపున పోటీచేసే అభ్యర్థిని ఎన్నుకునేందుకు నిర్వహించే ఓటింగ్ ప్రక్రియ. ఈరోజు అన్ని రాష్ట్రాల్లోని పార్టీలప్రతినిధులు ఓటింగ్‌లో పాల్గొంటారు. రిపబ్లికన్ పార్టీకి మొత్తం 2429 మందిప్రతినిధులు ఉండగా అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీపడే వ్యక్తికి 1215 మంది మద్దతు అవసరం ఇక డెమొక్రటిక్ పార్టీకి 3979 మంది ఉన్నారు. వీరిలో 1439 మంది మద్దతును అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీపడే వ్యక్తికి లభించాలి. ఇప్పటివరకూ జరిగిన ప్రాథమిక ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా ట్రంప్‌నకు 244 మందిప్రతినిధుల మద్దతు లభించగా మరో పోటీదారు నిక్కీ హేలికి కేవలం 24 మంది మాత్రమే మద్దతు తెలిపారు. మంగళవారం జరిగే ఓటింగ్‌లో ట్రంప్‌నకు 874 ఓట్లు అవసరం, మరోవైపు డెమొక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా బైడెన్ దక్షిణ కరోలినాలో 95శాతం, మిచిగాన్‌లో 80శాతంఓట్లు గెలుపొందినట్లు స్థానికంగా వెల్లడయింది. మంగళవారం మరో 15 రాష్ట్రాల్లో ఎన్నికలు ఇదేవిధంగా జరుగుతాయి. వీటిలో మెజార్టీ స్థానాలు గెలిచి



నట్లయితే వచ్చే జులైలో ఆయనను రిపబ్లికన్‌పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా అధికారికంగా ప్రకటిస్తారు. దీనితో ఈఏడాది నవంబరులో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ప్రెసిడెంట్‌జోబైడెన్‌లమధ్య తీవ్రస్థాయిలో పోటీ ఉంటుందని తెలుస్తోంది.

## రెండోసారి పాక్ ప్రధానిగా షెహబాజ్‌షరీఫ్



**ఇస్లామాబాద్, మార్చి 3:** పాకిస్థాన్ ముస్లింలీగ్ నవాజ్ పార్టీ అధ్యక్షుడు షెహబాజ్‌షరీఫ్ వరుసగా రెండోసారి పాకిస్థాన్ ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు. 72 ఏళ్ల షరీఫ్ పాకిస్థాన్ పార్లమెంటులో నిర్వహించిన బలపరీక్షలో 201 మంది సభ్యుల మద్దతు లభించింది. ప్రధాని అయ్యేందుకు 169మంది సభ్యుల మద్దతు అవసరం కాగా ఆయనకు అంతకంటే ఎక్కువ మంది మద్దతుపలికారు. అనేక వివాదాల మధ్య పాకిస్థాన్‌లో సార్వత్రిక ఎన్నికలునిర్వహించారు. ఫిబ్రవరి ఎనిమిదవ తేదీ పాక్ జాతీయ అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో పిఎంఎల్ఎన్ పిపిపి కూటమి విజయం సాధించింది. ప్రధాని నియామకం కోసం ఇవాళ పాక్ పార్లమెంటులో ఓటింగ్ జరిగింది. అందులో అత్యధికులు షెహబాజ్ షరీఫ్ నాయకత్వాన్ని బలపరిచారు. ఈ ఓటింగ్‌లో ఇమ్రాన్‌ఖాన్ పార్టీ అభ్యర్థి ఉమర్ ఆయూబ్‌ఖాన్‌కు కేవలం 92 మంది సభ్యుల మద్దతు లభించింది.

పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీలో మొత్తం సీట్ల సంఖ్య 336. ఇటీవలి ఎన్నికల్లో షెహబాజ్ సోదరుడు పాక్ మాజీప్రధాని నవాజ్‌షరీఫ్‌కూడా గెలిచినప్పటికీ కూటమి మాత్రం ప్రధానిగా షెహబాజ్ అభ్యర్థిత్వాన్ని బలపరిచింది. సోమవారం అధ్యక్షభవనంలో దేశ 33వ ప్రధానమంత్రిగా షెహబాజ్ ప్రమాణస్వీకారంచేస్తారు. 2022 ఏప్రిల్‌లో ఇమ్రాన్‌ఖాన్ పదవీచ్యుతుడైన అనంతరం మొదటిసారి ప్రధాని బాధ్యతలు చేపట్టిన షరీఫ్ గత ఏడాది ఆగస్టువరకూ సంకీర్ణ సర్కారుకు సారథ్యం వహించిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 8న సార్వత్రిక ఎన్నికలు నిర్వహించారు.

## మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాది పాక్‌లో అనుమానాస్పద మృతి

**ఇస్లామాబాద్, మార్చి 3:** పాకిస్థాన్‌లోని మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల్లో ఒకడయిన షేక్ జమీల్ ఉర్ రెహ్మన్ ఖైబర్ ప్రావిన్స్‌లోని ఆబొట్టాబాద్ సమీపంలో అనుమానాస్పద స్థితిలో మరణించాడు. యునైటెడ్ జీహాద్ కౌన్సిల్‌కు ఆతడు స్వయం ప్రకటిత ప్రధాన కార్యదర్శి. పాక్‌లోని ఉగ్రగ్రూప్‌లను ఇది సమన్వయంచేసుకుని కాశ్మీర్‌లో దాడులు నిర్వహిస్తుంది. 1990ల్లో ప్రారంభించిన తెహ్రీక్ ఉల్ ముజాహిద్దీన్ అనే సంస్థకు ఛీఫ్‌గా కూడా ఉన్నాడు. 2019లో దీనిపై కేంద్రం నిషేధం విధించింది. హిజ్బుల్, లష్కరేసంస్థలకు ఇది సహకరిస్తోందని ప్రభుత్వం తెలిపింది. 2022లో భారత హోంశాఖ రహ్మాన్‌ను ఉగ్రవాదిగా ప్రకటించింది. ఆతడి స్వస్థలం కాశ్మీర్‌లోని పుల్వామా. కొన్నేళ్లక్రితం సరిహద్దులు దాటి పాక్‌కు పరారయ్యాడు. ఆదేశ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ఐఎస్ఐ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తున్నాడు. తాజాగా ఇతడి మరణంతో కాశ్మీర్‌లోని ఉగ్రకార్యకలాపాలు మందగిస్తాయని భద్రతారంగనిపుణులు అంచనా వేస్తున్నారు. ముంబయి పేలుళ్ల సూత్రధారి లష్కరే తాయిబా సీనియర్ కమాండర్ అజామ్ మృతి తర్వాత ఈ అనుమానాస్పద మృతి జరిగింది. మల్కాన్‌వాలాలో అజామ్‌కు అంత్య



క్రియలు నిర్వహించినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. 26/11 పేలుళ్లతోపాటు 2006లో ముంబయి రైలు పేలుళ్ల వెనక కూడా ఆతడి హస్తంఉంది. ఈఘటనలో 188 మందిప్రాణాలు కోల్పోయారు. 800 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. 2008 ముంబయి తాజ్ హోటల్‌లో దాడులకు పాల్పడిన ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చాడనే కారణంగా అమెరికా అతడిని మోస్ట్ వాంటెడ్ టెర్రిస్టు జాబితాలో చేర్చింది. 2023 డిసెంబరులో లష్కరే కమాండర్ అడ్నాన్ అహ్మద్ అకా అబూ హంజాను కరాచిలో కాల్చిచంపారు. నవంబరులో అదే గ్రూప్‌నకు చెందిన అక్రమ్ ఘఢాజీని ఖైబర్ ప్రావిన్స్‌లో హత్యచేసారు. సంజ్వాన్‌దాడి సూత్రధారి ఖ్వాజా షహీద్ ఇదేవిధంగాప్రాణాలు కోల్పోయాడు.

## డార్లింగ్ అని పిలవడం లైంగిక వేధింపే!

### కోల్‌కతా హైకోర్టు వెల్లడి



**కోల్‌కత్తా, మార్చి 3:** పరిచయం లేని మహిళలను డార్లింగ్ అని పిలవడం కూడా లైంగిక వేధింపేనని కలకత్తా హైకోర్టు వెల్లడించింది. డార్లింగ్ అనేపదం లైంగిక అర్థాన్ని కలిగి ఉందని, పరిచయం లేని మహిళను అలా పిలవడంకూడా వేధింపుల కిందకే వస్తుందని తెలిపింది. జనక్‌రామ్ అనే వ్యక్తి దాఖలుచేసిన పిటిషన్‌పై శుక్రవారం విచారణజరిపిన కలకత్తా హైకోర్టు ఈ వ్యాఖ్యలుచేసింది. సెక్షన్354ఎ(1)(4)ప్రకారం డార్లింగ్‌అని పిలవడం అభ్యంతరకరమని జస్టిస్ జైసేన్‌గుప్తా నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. అసలు సంగతిలోకి వస్తే 2015 అక్టోబరు 21న అండమాన్‌లోని మాయాబందర్‌పోలీస్ స్టేషన్‌పరిధిలో పోలీసు సిబ్బంది తనిఖీలుచేపట్టారు. ఈ సందర్భంగా జనక్‌రామ్ అనేవ్యక్తి ఒక లేడీ కానిస్టేబుల్‌ను ఉద్దేశించి డార్లింగ్ అని పిలిచాడు. డార్లింగ్ చలానాలు ఇవ్వడానికి వచ్చావా అంటూ వ్యాఖ్యలుచేసాడు. దీనిపై మండిపడిన లేడీకానిస్టేబుల్ ఆతడిపై కేసు పెట్టింది. ఈకేసును విచారించిన కోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. నైట్ డ్యూటీలో ఉన్న లేడీ కానిస్టేబుల్‌ను పట్టుకుని తాగిన మత్తులో ఇలాంటి వ్యాఖ్యలుచేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టింది. అనంతరం జనక్‌రామ్‌కు మూడునెలలు జైలుశిక్ష విధిస్తున్నట్లు ప్రకటించింది. కోర్టు విధించిన జైలు శిక్షను సవాల్‌చేస్తూ జనక్‌రామ్ పైకోర్టును ఆశ్రయించాడు. 2023 ఏప్రిల్‌లో జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ 2023 నవంబరులో అదనపు జిల్లాజడ్జికూడా జనక్‌రామ్‌ను దోషిగా తేల్చారు. దీనితో జనక్‌రామ్ కలకత్తా హైకోర్టును ఆశ్రయించగా జనక్‌రామ్‌పై దిగువకోర్టులు ఇచ్చిన తీర్పుతో కలకత్తా హైకోర్టు ఏకీభవించింది. అయితే మూడునెలల జైలుశిక్షను నెలకు తగ్గిస్తూ తీర్పు చెప్పింది. అయితే హైకోర్టు తీర్పుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. హెచ్చరించి వదిలేస్తే సరిపోయేదని కొందరు పోస్టులు పెట్టారు. విధుల్లో ఉన్న లేడీ కానిస్టేబుల్‌ను అలా అమర్యాదగా పిలవడం తప్పేనని కానీ వార్నింగ్‌ఇస్తే సరిపోయేదని అంటున్నారు. అయితే జనక్‌రామ్ ఆపరిస్థితుల్లో ఆపదాన్ని వాడటం తప్పని, నైట్‌డ్యూటీలో ఉన్న లేడీకానిస్టేబుల్‌ను తాగిన మత్తులో డార్లింగ్ అని పిలవడం లైంగిక వేధింపేనని చెపుతున్నారు.

## న్యూఢిల్లీలో అక్రమ ఫామ్‌హౌస్ కూల్చివేత

### దీని విలువ రూ. 400 కోట్లు!

**న్యూఢిల్లీ, మార్చి 3:** ఉత్తరప్రదేశ్ లిక్కర్ కింగ్‌కు చెందిన వందల కోట్ల రూపాయల విలువైన అక్రమ ఫామ్‌హౌస్‌ను అధికారులు కూల్చేశారు. ఈ ఘటన ఢిల్లీ పరిధిలో చోటుచేసుకుంది. స్థానిక ఛత్రపూర్ ప్రాంతంలోని లిక్కర్ వ్యాపారి పాంటీ చద్దా కుటుంబానికి చెందిన ఓ ఫామ్ హౌస్ ఉంది. దీని విలువ రూ. 400 కోట్లుపైమాటే. ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ సిబ్బంది శుక్రవారం, శనివారం సామాగ్రితో తరలివచ్చి దీనిని పూర్తిగా నేలమట్టం చేశారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించినట్లు చెప్పారు. ప్రస్తుతం ఇది చద్దా కుమారుడు మన్‌ప్రీత్ అలియాస్ మాంటీ కబ్జాలో ఉంది. పాంటీ, అతడి చిన్న తమ్ముడు హర్దీప్ మధ్య ఇదే ఫామ్‌హౌస్‌లో గొడవ జరిగింది. ఆ సమయంలో హర్దీప్ తుపాకీతో కాల్చి అతడిని చంపాడు. తర్వాత చద్దా అంగరక్షకుడు హర్దీప్‌ను కాల్చేశాడు.

'ప్రభుత్వ భూముల్లో నిర్మించిన అక్రమ కట్టడాల కూల్చివేత కొనసాగుతోంది. ఈ క్రమంలో ప్రముఖ లిక్కర్ వ్యాపారి పాంటీ చద్దా అలియాస్ గురుదీప్ సింగ్ నిర్మించిన ఫామ్‌హౌస్‌ను కూల్చివేశాం.

ఇది దాదాపు ఛత్రపూర్‌లో 10 ఎకరాలకుపైగా భూమిలో విస్తరించి ఉంది. దీని విలువ రూ. 400 కోట్లు' అని డిడిఎ అధికారులు వెల్లడించారు. శుక్రవారంనాడు ఐదు ఎకరాలను స్వాధీనం చేసుకోగా.. శనివారం ప్రధాన భవనాన్ని కూల్చివేసి మిగిలిన భూమిని ఆధీనంలోకి తీసుకొన్నట్లు తెలిపారు దీనిలో గార్డెన్, ఔట్‌హౌస్, ప్రధాన భవనం ఉన్నాయి. మరోవైపు ఈ చర్యలపై చద్దాకు చెందిన వేవ్ గ్రూప్ స్పందించలేదు. ఈ సంస్థ ఉత్తరప్రదేశ్‌లో లిక్కర్, రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో ఉంది.

## కాశీ తర్వాత గోరఖ్‌పూర్ స్థానమే కీలకం

### బిజెపి ఎంపి రవికిషన్



**గోరఖ్‌పూర్, మార్చి 3:** సినీనటుడు, బిజెపి ఎంపి రవికిషన్ ప్రధాని నరేంద్రమోడీకి కృతజ్ఞతలు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో గోరఖ్‌పూర్ నుంచి పోటీ చేయడానికి తనకు పార్టీ మరోసారి అవకాశమిచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ 'నేను అగ్ర నాయకత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెప్పాలనుకుంటున్నాను. కాశీ తర్వాత అత్యంత కీలకమైన స్థానం గోరఖ్‌పూర్ నుంచి నాకు రెండోసారి పోటీ చేయడానికి అవకాశమిచ్చింది. ఈ నమ్మకాన్ని నేను నిలబెట్టు కుంటాను. బిజెపి 400 సీట్లు గెలుస్తుంది. గోరఖ్‌పూర్ సీటు చరిత్ర సృష్టిస్తుంది.' అని తెలిపారు.

కాగా, బిజెపి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే 195 అభ్యర్థులతో మొదటి జాబితాను శనివారం విడుదల చేసింది. వారణాసి నుంచి ప్రధాని మోడీ పోటీ చేయనుండగా, గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి అమిత్‌షా బరిలోకి దిగనున్నారు. ప్రముఖ భోజ్‌పురి నటుడు రవి కిషన్, యోగి ఆదిత్యనాథ్ కంచుకోట గోరఖ్‌పూర్ నుంచి రెండోసారి పోటీ చేయనున్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఆయన 3 లక్షల ఓట్ల ఆధిక్యంతో ఎస్పీ అభ్యర్థి రాంభూల్ నిషాద్‌పై గెలుపొందారు.

బిజెపి తొలి జాబితాలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ఈశాన్య ఢిల్లీ నుంచి లోక్‌సభ సభ్యుడు మనోజ్‌తివారీని పోటీలో నిలబెట్టింది. కేంద్రమంత్రి మీనాక్షిలేఖి స్థానంలో దివంగత బిజెపి నాయకురాలు సుష్మాస్వరాజ్ కుమార్తె బసురి స్వరాజ్‌ను న్యూఢిల్లీ అభ్యర్థిగా ప్రకటించారు. మధ్యప్రదేశ్ మాజీ సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్ విదిశ నుంచి పోటీ చేయనున్నారు. సర్బానంద సోనోవాల్ డిబ్రూగడ్ నుంచి పోటీ చేయనుండగా, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కోటా నుంచి బరిలోకి దిగనున్నారు. రాజస్థాన్‌లోని అల్వార్ నుంచి భూపేందర్ యాదవ్, పోర్‌బందర్ నుంచి మన్‌సుఖ్ మాండవీయ, రాజ్‌కోట్ (గుజరాత్) నుంచి పురుషోత్తమ్ రూపాలా, తిరువనంతపురం నుంచి రాజీవ్ చంద్రశేఖర్‌లను పోటీకి దింపింది. జోధ్‌పూర్‌లో గజేంద్ర షెకావత్, అమేథీలో స్మృతిఇరానీ, ఆగ్రాలో ఎస్పీ సింగ్ బఘేల్, ముజఫర్‌నగర్‌లో సంజీవ్‌బల్యాన్, ఖేరీలో అజయ్‌మిశ్రా తేని, బికనేర్‌లో అర్జున్‌రామ్‌మేఘ్వాల్, ఫతేహ్‌పూర్‌లో సాధ్వి నిరంజన్ జ్యోతి, సిట్టింగ్ స్థానాల నుంచి కేంద్రమంత్రులుగా బరిలోకి దిగుతున్నారు.

**ఇండియా కూటమికి మరో ఎదురుదెబ్బ**

జయంత్ చౌదరికి చెందిన రాష్ట్రీయ లోక్‌దళ్ (ఆర్‌ఎల్‌ఎస్) శనివారం ఎన్డీఎ కూటమిలో అధికారికంగా చేరింది. ఆయన ఢిల్లీలో కేంద్రహోం మంత్రి అమిత్‌షాతో సమావేశమయ్యారు. అనంతరం ఎక్స్ ఖాతాలో ఎన్డీఎలో చేరినట్టుగా ప్రకటించారు. ఆర్‌ఎల్‌ఎస్ పార్టీ ఇండియా కూటమిలో భాగం. చౌదరి బిజెపితో పొత్తు పెట్టుకోవడంతో ప్రతిపక్ష ఇండియా కూటమి ఐక్యతకు మరో ఎదురుదెబ్బ తగిలింది.

## హైతీ జైలు బద్దలుకొట్టి మూడువేలమంది పరార్

### ఉద్రిక్తంగా మారిన రాజధాని పోర్టావుప్రిన్స్

**పోర్టావుప్రిన్స్, మార్చి 3:** హైతీ రాజధాని పోర్ట్‌ఆవు ప్రిన్స్ రణరంగాన్ని తలపిస్తోంది. తీవ్రమైన నేరాలుచేసినవారిని బంధించే జైలును బద్దలు కొట్టుకుని వందలమంది ఖైదీలు తప్పించుకున్నారు. ఆదేశ పోలీస్ యూనియన్లు సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్టుచేసాయి. రాజధానిలో ఉన్న అందరు అధికారులు తక్షణమే కార్లు, ఆయుధాలు తీసుకుని జైలును అదుపుచేయడానికి రావాలని అభ్యర్థించింది. దాడిచేసేవారు పూర్తిగా విజయం సాధిస్తే సుమారు మూడు వేలమంది నేరగాళ్లు పట్టణంలోకి వస్తారు. ఎవరినీ వదిలిపెట్టరు అని పోలీస్‌శాఖ వెల్లడించింది. కెన్యాతో ఒక రక్షణ ఒప్పందంచేసుకోడానికి ప్రధాని ఏరియల్ హెన్రీ ఇటీవల కెన్యా పర్యటనకు వెళ్లిన సమయంలోదేశ రాజధానిలో నేరగాళ్ల ముఠాలు ఒక్కసారిగా రెచ్చిపోయాయి. పోలీస్ స్టేషన్లు, అంతర్జాతీయ విమానాశ్రయాలు, జైళ్లను వీరు లక్ష్యంగాచేసుకుని దాడులు మొదలుపెట్టారు. ఈ నేపథ్యంలో అమెరికా విమానయానసంస్థలు సర్వీసులను రద్దుచేసాయి. ఇదేసమయంలో దేశంలోనే అత్యంత తీవ్రమైన నేరగాళ్లను ఉంచే పోర్ట్ అప్రిన్స్ జైలుపై దాడులు మొదలయ్యాయి. ఆజైలులోనే దేశాధ్యక్షుడి హంతకులతోపాటు 18 మంది కొలంబియా వాసులు కూడా ఉన్నారు. దీని సామర్థ్యం 3900 కాగా ఇప్పటికే 11,778 మంది ఖైదీలున్నారు. ఈనేపథ్యంలో జైలుపై శనివారం దుండగులు దాడినిర్వహించారు. దీనితో బాజ్-5 ముఠా హస్తం ఉన్నట్లు భావిస్తున్నారు.

జైలుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరోవైపు కెన్యాతో ఒప్పందం అమలులోకి వస్తే ఆదేశ దళాలు హైతీ రక్షణకు సాయం చేస్తాయి. దీనిపై ఓ నేరగాళ్లముఠా నాయకుడు జిమ్మీ చెరిజియర్ అలియాస్ బార్బెక్యూప్రధాని హెన్రీని పదవి నుంచి దిగిపోయేటట్లుచేస్తామన్నారు. పోలీసులు సైన్యమే ప్రధానిని అరెస్టుచేయాలని డిమాండ్ చేశాడు. జిమ్మీ గతంలోపోలీస్ అధికారిగాపని చేసాడు. ఆతర్వాత గ్యాంగులతో సంబంధాలు పెట్టుకుని నేరగాడిగా మారాడు. ఆతడిపై అమెరికా, ఐక్యరాజ్యసమితి ఆంక్షలున్నాయి.

## టికెట్ ఇచ్చినా పోటీచేయలేనన్న అసన్‌సోల్ బిజెపి అభ్యర్థి

**కోల్‌కత్తా, మార్చి 3:** భారతీయజనతాపార్టీ విడుదలచేసిన 195 మంది అభ్యర్థుల తొలి జాబితాపరంగా హైకమాండ్‌కు నిరసనలు, ఆగ్రహావేశాలు ఎదురవుతున్నాయి. బిజెపికి మరుసటిరోజే ఊహించని షాక్ తగులుతోంది. భోజ్‌పురి గాయకుడు, నటుడు పవన్‌సింగ్ వెనకడుగు వేసారు. తాను పశ్చిమబెంగాల్‌లోని అసన్‌సోల్ లోక్‌సభస్థానంనుంచి ఎన్నికల్లో పోటీ చేయలేనని ఎక్స్‌వేదికగా ప్రకటించాడు. తనపై ఎంతో నమ్మకంతో అసన్‌సోల్ అభ్యర్థిగా ప్రకటించినందుకు బిజెపి హైకమాండ్‌కు ధనయవాదాలని అయితే కొన్ని కారణాలవల్ల తాను ఈ ఎన్నికల్లో పోటీచేయలేనని ఆయన వెల్లడించారు. ఇందుకుబలమైన కారణాలే ఉన్నాయని తెలుస్తోంది. ఆయనకు టికెట్ వచ్చిందన్న సమాచారంతో వెంటనే బెంగాలీలనుంచి తీవ్రస్థాయిలో అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. పవన్ డిస్కోగ్రఫీలో బెంగాలీ మహిళలన్ని కించపరిచే పాటలు ఎన్నో ఉన్నాయని ఆయన పాటల్లో మహిళల్ని ఎంతో అసభ్యంగా చూపిస్తారని, అలాంటి వ్యక్తికి ఎంపి సీటు ఎలా ఇస్తారని విమర్శలు వచ్చాయి. పవన్‌పై ఉన్న వ్యతిరేకత పార్టీపైనే ప్రభావం చూపించవచ్చని బిజెపి తెలిపింది.

4-3pg6exHMNWJQE.qxd:4-3pg6exHMNWJQE.qxd 1/1/02 6:25 AM Page 1



# పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

## రాజ్‌భవన్ ఆవరణలో పోలియో చుక్కల శిబిరాన్ని ప్రారంభించిన గవర్నర్ నజీర్

**విజయవాడ,మార్చి 3,ప్రభాతవార్తప్రతినిధి:** పసి పిల్లల ఆరోగ్య విషయంలో తల్లిదండ్రులు అత్యంత బాధ్యతగా వ్యవహరించాలని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ స్పష్టం చేసారు.వారిలో ప్రాణాంతక వ్యాధులు ప్రబలకుండా నిర్దేశించిన అన్ని టీకాలను వేయించాలని సూచించారు. ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వీటిని నిర్దేశిత క్రమంలో ఉచితంగా అందిస్తోందని తెలిపారు.పిల్లల్లో పోలియో అత్యంత ఇబ్బందికరమైన సమస్య అన్నారు.ఈ వ్యాధి నియంత్రణకు అప్పుడే పుట్టిన బిడ్డనుంచి అయిదేళ్ళలోపు పిల్లలకు చుక్కల మందు అందించాలన్నారు. జాతీయ ఇమ్యూనైజెషన్ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్,తన సతీమణి సమీరా నజీర్‌తో కలసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని(పల్స్ పోలియో) ప్రారంభించారు. పలువురు శిశువులకు,పిల్లలకు ఆయన తన సతీమణితో కలిసి చుక్కల మందు వేసారు.ఈ సందర్భంగా పిల్లల ఆరోగ్యం విషయంలో అశ్రద్ద పనికిరాదన్నారు.పిల్లలకు పుట్టిన వెంటనే వైద్యుల సూచనను అనుసరించి పోలియో చుక్కల మందును అందివ్వాలన్నారు." నిండు జీవితానికి రెండు చుక్కలు నినాదం ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు,పోలియో చుక్కల ప్రయోజనాన్ని పిల్లల తల్లిదండ్రులకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అయిదేళ్ళ లోపు గుర్తించిన పిల్లలకు కచ్చితం పోలియో చుక్కల మందును అందించేందుకు ఆరోగ్యసిబ్బంది ఒక ప్రణాళికతో వ్యవహరించాలన్నారు. తల్లిదండ్రులు అయిదేళ్ళలోపు తమ పిల్లలను చుక్కల మందు శిబిరానికి వారిని తీసుకుని వెళ్ళి పోలియో డ్రాప్స్ అందించాలన్నారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఇక ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా పోలియో- ఆదివారం(పల్స్ పోలియో) కార్యక్ర మాన్ని నిర్వహించారు.ఈ రోజు బూత్‌లవారిగా శిబిరాలు నిర్వహించి అయిదేళ్ళలోపు పిల్లలకు చుక్కల మందును అందజేసారు.



జాతీయ ఇమ్యూనైజెషన్ దినోత్సవం సందర్భంగా పిల్లలకు పోలియో చుక్కల మందు అందిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

రాష్ట్రంలోని 53,35,519 మంది అయిదేళ్ళలోపు పిల్లలకు పోలియో చుక్కలను వేయడానికి ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ లక్ష్య నిర్దేశనం చేసుకుంది.ఇందు కోసం 37,465 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ జె,నివాస్ పల్స్ పోలియో ప్రారంభ కార్యక్రమంలో వివరించారు.తమ కార్య చరణను అనుసరించి తొలిరోజునే 90శాతంకుపై గానే అయిదేళ్ళ పిల్లలకు పోలియో చుక్కల మందును అందించే కార్యక్రమం పూర్తి అయ్యే అవకాశాలున్నాయన్నారు.నిర్దేశిత కేంద్రాల్లో నేడు చుక్కల మందు వేయించుకోవ డానికి రాని పిల్లలకు గ్రామీణ ప్రాంతాల్లో ఈ నెల 4, 5 తేదిల్లోను, పట్టణ ప్రాంతాల్లో 6న పట్టణ ప్రాంతాల్లో వైద్యసిబ్బంది ఇంటింటికి వెళ్ళి పోలియో చుక్కలు అందిస్తారన్నారు.

# ఎన్నికల్లో వైఎస్సార్సీ, టిడిపిలను సాగనంపాలి

### సీపీఐ రాష్ట్రకార్యదర్శి రామకృష్ణ

**అనంతపురం మార్చి 3ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో టిడిపి అదినేత చంద్రబాబునాయుడు,సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ని చూస్తే జాలేస్తోంది వీరుఇద్దరూ రాష్ట్రంలో ఒకరినొకరు పోటీపడుతూ కేంద్రంలో అదికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వనికి దాసోహం అంటున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామక్రిష్ణ అన్నారు.ఆదివారం అనంతపురంలో జరిగిన విలేకర్లసమావేశంలో సిపిఐ నేతలు జగదీష్,జాఫర్ తోకలసి ఆయన మాట్లడారు. భవిష్యత్‌లో జరగనున్న పార్లమెంట్,అసెంబ్లీ ఎన్నికల నేపద్యంలో నోటిఫికేషన్ రాకమునుపే అదికారపార్టీలు తాయిలాలతో ఓటర్లను ప్రభావితం చేసే పనిలోపడ్డారని విమర్శించారు. ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయకముందే అధికారంలో ఉన్న పార్టీల అభ్యర్థులు కుక్కర్లు, దుస్తులు, అదిక మొత్తంలో డబ్బులు పంపిణీ చేస్తున్నరని ధ్వజమెత్తారు.ప్రధాని నరేంద్రమోది భారతదేశరాజకీయ వ్యవస్థలకున్న విలువలను దిగజార్చుతున్నాడని ఘాటుగా వ్యాఖ్యానించారు.ప్రతిపక్ష పార్టీల పట్ల మోది పక్కా బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఏకరువు పెట్టారు.ఇప్పటివరకు దేశానికి 13 మంది ప్రధానమంత్రులు మారారని అయితే మోడీ లాంటి అసమర్ధ ప్రధాని మరెవ్వరూ లేరని అగ్రహం వ్యక్తంచేశారు. ప్రతిపక్ష పార్టీలన్ని అవినీతి పార్టీలని చెపుకు తిరిగే ప్రధాని మోడీ ఎన్డీయే కూటమిలో ఎవరు చేరినా వారిని పునీతుల్లా చూస్తున్నాడని మండిపడ్డారు. 12 కేస్సుల్లో ముద్దాయిగా ఉంటూ బెయిల్ పై ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వారి దయాదాక్షిణ్యాలపై బతుకుతున్నాడని ఘాటైన వ్యాఖ్యలుచేశారు.బీజెపీ పదేళ్ళ పాలనలో జగన్ ఏనాడు వారిని విబేదించిన సందర్బలు లేవని గుర్తుచేశారు.మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును 53 రోజులు జైలుకు పంపేలా చేసింది బిజెపి నేతలేనని చెప్పుకొచ్చారు.చంద్రబాబును చక్రబందంలో ఇరికించారని మోడీ బ్లాక్ మెయిల్ రాజకీయాలు స్పష్టంగా కనిపిస్తోందిని అగ్రహంవ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు అరెస్టు సూత్రదారి మోదీ అయితే పాత్రదారి వైఎస్‌జగన్ అని స్పష్టం చేశారు.రాష్టంలో వైసీపీ,టిడిపిలకు ప్రజాబలం ఉండికూడ కేంద్రం చేతిలో కీలుబొమ్మల్లా తయారైయారని ఎద్దేవా చేశారు.ఎవరు ఎవరితో పొత్తుపెట్టుకున్నారో ఇప్పటికీ స్పష్టతలేదన్నారు. 175 అసెంబ్లీ,25లోక్‌సభ స్థానాలకు అభ్యర్తులను తయారుచేస్తున్నామని ఇప్పటికి 14 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేశామని చెప్పడం జాలేస్తుందన్నారు.జగన్,చంద్రబాబు ఆంధ్ర పౌరుషాన్ని తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని డీల్లీవీదులో మంటగలుపుతున్నారు. మోడీ మూడవ సారి అదికారంలోకి వచ్చి హ్యాట్రిక్ పిఎంగా ఉండాలని యోచిస్తున్నాడు.వందరోజుల్లో ధరలు తగ్గిస్తామని నిరుద్యోగులకు సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని నల్లధనాన్ని వెలికితీసి పేదోడికి పంచుతామని ప్రగలాఫలు పలికిన మోదీ ఏ ఒక్కటీ నెరవేర్చిన పాపాన పోలేదు.బ్యాకుంల నుండి 10లక్షల కోట్లురూపాయలు కార్పొరేటు కంపెనీలకు ధారదత్తం చేశారు.అందులో 28 మంది గుజరాత్ వారని వారంతా విదేశాలకు వెళ్లిపోగా ఒక్కరుమాత్రం బెంగుళూరులో ఉన్నారన్నారు.ఇలాంటి దుర్మార్గమైన బీజేపీ ప్రభుత్వన్ని గద్దెదింపడానికి ప్రజలందరు మాతో కలసిరావాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి నారాయణస్వామి, మల్లికార్జున, కార్యవర్గసభ్యులు తదితిరులు పాల్గొన్నారు.

# శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన దక్షిణ కైలాసం

### ఆకట్టుకుంటున్న అలంకరణలు

**శ్రీకాళహస్తి, మార్చి 3 ప్రభాతవార్త:** దక్షిణకైలాసంగా పేరుపొందిన శ్రీకాళహస్తి పట్టణంలో మహాశివ రాత్రి ఉత్సవాలకు అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఆలయంలో విద్యుత్ దీపాలు ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేకంగా తెప్పించిన బెంగళూరు పూలతో చేసిన అలంకరణలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. స్వామివారి గర్భాలయం, దక్షిణా మూర్తి వద్ద అలంకరణ, ఆలయప్రధాన ద్వారం వద్ద ఉన్న ధ్వజస్తంభానికి పూలసొబగులు ఆకట్టుకోగా, నాలుగుమాడావీధుల్లో అరటితోరణాలతో చక్కగా ముస్తాబుచేశారు. ఇక భక్తకన్నప్పకొండ, నాలుగుమాడావీధుల్లో ఉన్న చలువ పందిళ్ళు, నవయుగ రాజగోపురం ప్రాంతాల్లో నవభారత్‌యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓంకారనాథ జెండాలు రెపరెపలాడుతూ శ్రీకాళహస్తికి వచ్చే భక్తులకు, పట్టణ ప్రజలకు ఆధ్యాత్మిక భావన పెంపొందిస్తు న్నాయి. శివరాత్రి సందర్భంగా పట్టణంలో పండగ వాతావరణం చోటు చేసుకుంది. నాలుగుమాడావీధుల్లో విద్యుత్ దీపాల కాంతుల శోభాయమానంగా మారింది. ఇక నాలుగు కూడళ్ళలో పెళ్ళి పందిళ్ళు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయి. శ్రీకాళహస్తిలో శివ రాత్రికి ఇంటింటా పండగ వాతావరణం చోటు చేసుకుంది.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆకట్టుకుంటున్న లైటింగ్‌లు

**సాంస్కృతిక కార్యక్రమాలపై భక్తుల్లో అసంతృప్తి:** శ్రీకాళహస్తీశ్వరాలయం ప్రతి ఏడాది నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చేవారు.అయితే ఈ ఏడాది సాంస్కృతిక వేదికను పట్టణ నడిబొడ్డులోని రాజగోపురం వద్దకు మార్చి మంచిపేరు తెచ్చుకున్నారు. అయితే స్టేజి అలంకరణల్లో ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యం కొట్టవచ్చినట్లు కనబడింది. ఈ ఏడాది శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రముఖులు, సెలబ్రటీలు లేక పోవటంతో విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ప్రతి ఏడాది సాంస్కృతిక కార్యక్రమా లను సెలబ్రెటి ద్వారా ప్రారంభించేవారు. కానీ ఈ ఏడాది ఎవ్వరూ లేరు.గత ఏడాది ధర్మకర్తల మండలి ఉండటంతో కొత్త వైవిధ్యం కనబడింది. కానీ ఈ ఏడాది సరిగ్గా శివరాత్రి బ్రహ్మోత్సవాలకే వారి పదవి కాలంపూర్తి కావటంతో ఇంజనీరింగ్ అధికారుల ఇష్టారాజ్యంగా మారింది.సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ మొక్కుబడిగామారగా గతంలో కన్నా ప్రదర్శనలకు 540 దరఖాస్తులు రాగా ప్రతి ఏడాది 150కి మాత్రమే అనుమతించేవారు.కానీ ఈ ఏడాది ఐదురోజుల పాటు రౌండ్‌ద క్లాక్ కార్యక్రమూలు ఏర్పాటు చేసి సుమారు 275 ప్రదర్శనలకు అవకాశంకల్పించారు.ఇప్పటికే శాఖల మధ్య సమన్వయం స్పష్టంగా కనబడుతుంది. దేవస్థానం మా ఉత్సవాలు మా ఇష్టం అన్నట్లు వ్యవహారిస్తున్నారనే అసంతృప్తి చోటు చేసుకుంది.





## రామచంద్రపురం టీడీపీ, జనసేనలో అసమ్మతి సెగలు

### కష్టపడ్డవారికే టిక్కెట్టు కేటాయించాలని డిమాండ్

### సుభాష్ ఓ దళిత ద్రోహి అన్న దళిత నాయకులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 3, ప్రభాతవార్త :** రామచంద్రపురం టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా వాసంశెట్టి సుభాష్‌కు టిక్కెట్టు ఇస్తే సహించబోమని ఆ పార్టీల నాయకులు మండిపడ్డారు. రామచంద్రపురం నియోజకవర్గ టీడీపీ విస్తృత సమావేశం ఆదివారం రామచంద్ర పురంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్‌కు టిక్కెట్టు ఇవ్వవద్దని టీడీపీ అభిమాని ఒకరు ఒంటిపై పెట్రోల్ పోసుకోవడంతో ఒక్క సారిగా అక్కడ ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. సుభాష్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు పట్టుకుని టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. టీడీపీ, జనసేన కార్యకర్తలు కుర్చీలు, ప్లకార్డులకు పెట్రోల్‌పోసి నిప్పుపెట్టారు. టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యంకు లేదా జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, కాదా వెంకట రమణ, రేవు శ్రీను, లేకుంటే మరెవరైనా స్థానిక నేతలకే టిక్కెట్టు కేటాయించాలని, లేకుంటే టీడీపీ నుంచి కానీ జనసేన నుంచి కానీ సహకరించేది లేదని తేల్చిచెపా ్పరు. ఇదిలా ఉంటే మరి కొందరు టీడీపీలో ఉన్న దళిత నేతలు మీడియా సమావేశం పెట్టి వాసంశెట్టి సుభాష్ దళిత ద్రోహి అంటూ మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీలో ఉన్న కుటుంబ సభ్యులను ఎవ్వరినీ కలువకుండా ఏకపక్షంగా సుభాష్ చేస్తున్నాడని, ఓ రౌడీషీటరు అయిన వాసంశెట్టి సుభాష్‌కు టిక్కెట్టు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. లేకుంటే మూకమ్మడిగా పార్టీకు రాజీనామా చేస్తామని హెచ్చరించారు.

# భక్త కన్నప్ప ధ్వజారోహణతో శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలకు శ్రీకారం



శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్త కన్నప్ప గ్రామోత్సవం

**శ్రీకాళహస్తి, మార్చి 3 ప్రభాతవార్త:** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తూ పూజలందుకున్న దివ్య క్షేత్రం శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలు ఆదివారం భక్తుడు కన్నప్ప ధ్వజారోహణంతో ప్రారంభమయ్యాయి.ఈ మేరకు ఏర్పాట్లకు సంబంధించి స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్‌వి నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. గతంలో కన్నా భిన్నంగా భక్తుల మనోభావాలకు అనుగుణంగా విజయవంతంగా నిర్వహించుటకు విధి నిర్వహణకు కొత్త అయినా ఇఓ ఏర్పాట్లు సమీక్షించారు.. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలను బడ్జెట్‌తో ముడిపెట్టక నిర్వహించనున్నట్లు ప్రకటించారు.ఈ మేరకు ఏర్పాట్లను చేపట్టారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా మహాశివరాత్రి రోజు భక్తులకు సుదర్శనంతో సంతృప్తి పరచుటకు చర్యలు తీసుకుంటామని ఇఓ వివరించారు. సాధారణంగా ఏ ఆలయంలో అయినా బ్రహ్మోత్సవాలు అంటే పది రోజుల పాటు నిర్వహించటం జరుగుతోందని అయితే శ్రీకాళహ స్తీశ్వరాలయంలో 13రోజుల పాటు నిర్వహించటం సంప్రదాయమని వివరించారు. మొదటి ఉత్సవాన్ని భక్తజన వల్లభుడు భోళాశంకరుడు వాయులింగేశ్వరుడు 'భక్తకన్నప్ప' ధ్వజారోహణానికి ఇవ్వటం గమనించదగ్గ విషయం అన్నారు. స్థానిక నాయకులు,భక్తుల సూచనల మేరకు ఏర్పాట్లు చేసామన్నారు.గత ఏడాది రెండు లక్షల మంది భక్తులు వచ్చినట్లు అంచనా కట్టారని ఈ ఏడాది మూడు లక్షల మంది వస్తారని అంచనా వేసి ఈ మేరకు ఏర్పాట్లు చేసామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు సాదాసీదాగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమయ్యాయి.

**యాత్రికులకు బస సదుపాయం, ఉచిత భోజన సదుపాయం:** ఉత్సవాల సందర్భంగా ప్రతి రోజూ ఐదు వేల మంది భక్తులకు అన్నదానంలో అవకాశం కల్పించుటకు చర్యలు తీసుకున్నామని శివరాత్రి జనజాగరణ రోజు పదివేల మందికి అన్నదానం నిర్వహించుటకు ఏర్పాట్లు చేసామన్నారు. వచ్చే యాత్రికులకు బస సదుపాయం కల్పించామన్నారు. తాత్కాలిక స్నానఘట్టాలను సువర్ణముఖి నదిలో ఏర్పాటు చేసామన్నారు.

**కన్నుల పండువగా భక్త కన్నప్ప ధ్వజారోహణం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం సాయంత్రం బ్రహ్మోత్సవాలకు అంకురార్పరణ జరిగింది. మొదటి పూజలు భోళాశంకరుడు తన భక్తుడు తిన్నడు అనే భక్తకన్నప్పకు ప్రసాదించారు.ఈ నేపధ్యంలో సాయంత్రం భక్తకన్నప్ప కొండపై శాస్త్రోక్తంగా పూజలుజరిపి ధ్వజారోహణ కార్యక్రమాల్ని జరిపారు. భక్తకన్నప్ప విగ్రహాన్ని కన్నులు మిరుమిట్లు గొల్పునట్లు ముస్తాబు చేసి కొండపైకి తీసుకెళ్ళారు. అక్కడి ఆలయం వద్ద ప్రతిష్టించి ఆలయప్రధానార్చకులు డాక్టర్ ఎస్‌ఎంకె స్వామినాథన్ గురుకుల్ కలశస్థాపన చేయగా వేదపండితులు వేదమంత్రాల్ని పఠిస్తుండగా శాస్త్రోక్తంగా పూజలు జరిపారు.అనంతరం ధ్వజస్థంభంపై వస్త్రాన్ని అధిరోహించారు.ఈ కార్యక్రమాల్లో హర హర మహాదేవ శంభోశంకరా అంటూ నినాదాలు చేస్తూ ధ్వజారోహణ జరిపారు.ఈ పూజలతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిగింది. అనంతరం భక్తకన్నప్పను పట్టణంలో ఊరేగింపు జరిపారు.ఈ కార్యక్రమాల్లో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తనయ బియ్యపు పవిత్రారెడ్డి వైకాపా నాయకులు ఇఓ ఎస్‌వి. నాగేశ్వరరావు, డెప్యూటీ ఇఓ ఏకాంబరం, ఎఇఓలు ధనపాల్, హేమామాలిని, ఉత్సవాల ఇన్‌చార్జి లోకేష్‌రెడ్డి, ప్రోటోకాల్ ఇన్‌చార్జి నాగభూషణం, ఆలయ ఇన్స్పెక్టర్ హరి యాదవ్ తదితరులు హాజరయ్యారు.సోమవారం ఉదయం ఆలయంలో శ్రీకాళహస్తీశ్వరుని ధ్వజారోహణ జరుగుతుందని ఆలయ అధికారులు తెలిపారు.



శ్రీశైల ఆలయంలో ఇంద్రకీలాద్రి ఈవో, చైర్మన్ మరియు సిబ్బంది

## శ్రీశైల భ్రమరాంబమల్లన్నకు పట్టువస్త్ర సమర్పణ

**ఇంద్రకీలాద్రి, మార్చి 3, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం నుండి ఆనవాయితీగా ప్రతి సంవత్సరం లాగానే ఆదివారం ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఈవో కెవిస్ రామారావు, పాలక మండలి సభ్యులు మరియు అర్చక బృందం శ్రీశైల భ్రమరాంబ మల్లిఖార్జున స్వామివార్లకు పట్టు వస్త్ర సమర్పణకు చేరుకోగా, శ్రీశైల దేవస్థాన అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించి, శ్రీశైల భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి వారల దర్శనం అనంతరం వేద పండితులచే వేదాశీర్వచనం అందచేసి, స్వామి అమ్మవార్ల చిత్రపటము, శేషవస్త్రము మరియు ప్రసాదములు అందచేశారు.

**సూర్యారాధన:** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో లోక కళ్యాణార్థం సౌరం, ఆదిత్య హృదయం, అరుణపారాయణ, సూర్య నమస్కారములతో ఆలయార్చకులు సూర్యారాధన నిర్వహించి, భక్తులకు ప్రసాదము అందచేశారు. అలాగే చండీ హోమం, లక్ష కుంకుమార్చన తదితర ఆర్జిత సేవలు యధావిధిగా నిర్వహించారు. భక్తులు అత్యధికసంఖ్యలో పాల్గొన్నారు.

# 11,062 పోస్టులకు నేటి నుంచి డిఎస్‌సి దరఖాస్తుల స్వీకరణ

### ఏప్రిల్ 3 తుది గడువు

### గతంలో దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ చేసుకోవాల్సిన అవసరం లేదు

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని నిరుద్యోగులకు రాష్ట్ర సర్కార్ గత నెల 29న జారీ చేసిన మెగా డీఎస్సీకి దరఖాస్తులను నేటి(సోమవారం) నుంచి స్వీకరించనున్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లోనే స్వీకరిస్తారు. ఇప్పటికే గత డీఎస్సీలో దరఖాస్తు చేసుకున్న వారు మరోసారి దరఖాస్తు చేసుకోవల్సిన అవసరం లేదని అధికారులు నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు. మెగాడీఎస్సీ పేరుతో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత గురువారం జారీ చేశారు. గత బీఆర్ఎస్ సర్కార్ జారీ చేసిన 5089 ఉపాధ్యాయ పోస్టుల డీఎస్సీ నోటిఫికేషన్‌ను బుధవారం రద్దు చేసి.. గురువారం కొత్తగా 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్‌ను స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జారీ చేశారు. గతంలో 5089 ఉపాధ్యాయ పోస్టులకు గత ఏడాది సెప్టెంబర్ 6న నోటిఫికేషన్ నంబర్ 20/ఆర్‌సీ-1/ టీఆర్‌టీ/ డీఎస్సీ /2023ని జారీ చేసింది. అదనంగా ఆర్థిక శాఖ అనుమతించిన పోస్టులను కలిపి 11,062 ఉపాధ్యాయ పోస్టులకు కొత్తగా గురువారం (ఫిబ్రవరి 29) నోటిఫికేషన్ నంబర్ 24/ఆర్‌సీ-1/టీఆర్‌టీ/డీఎస్సీ/2024ని జారీ చేసింది. ఇందుకు సంబంధించి నేటి నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఏప్రిల్ 2 వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించగా.. ఏప్రిల్ 3 వరకు దరఖాస్తులను అప్‌లోడ్ చేయడానికి అనుమతి ఇచ్చారు. గత డీఎస్సీకి దరఖాస్తు చేసుకున్న వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు.

**46 యేళ్ల వరకు వయోపరిమితి..**

జులై 1, 2023 నాటికి 18 సంవత్సరాల నుంచి 46 సంవత్సరాల వయస్సు వారు అర్హులుగా పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇడబ్ల్యుఎస్ వారికి 5 సంవత్సరాలు, ఎక్స్ సర్వీస్‌మెన్‌లకు 3 సంవత్సరాలు, ప్రభుత్వ ఉద్యోగులకు రెగ్యులర్ సర్వీస్‌కాలం ఆధారంగా 5 సంవత్సరాల వరకు, దివ్యాంగులకు 10 సంవత్సరాల వరకు సడలింపును ఇచ్చారు. పరీక్ష ఫీజును రూ. 1000గా నిర్ణయించారు. అదనంగా పరీక్షను రాయాలనుకునే వారు ప్రతిపేపర్‌కు రూ. 1000 అదనంగా చెల్లించాల్సి ఉంటుందని నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు. 11,062 పోస్టుల్లో స్కూల్‌అసిస్టెంట్ 2,629 పోస్టులు ఉండగా.. 6,508 సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) పోస్టులు, లాంగ్వేజ్‌పండిట్ పోస్టులు 727, (పిఇటి) 182 పోస్టులు ఉన్నాయి.





మహరాజ మండప తులాభారం ప్రక్కన పోలియో చుక్కల కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు

# కిసాన్ సమ్మాన్‌లో పెరిగిన రైతులు

### కొత్తగా 90 లక్షల మంది చేరిక

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకంలో కొత్తగా మరో 90 లక్షల మంది లబ్దిదారులు చేరారు. ఈ మేరకు వీటి వివరాలను కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా గత మూడున్నర నెలల్లో 90 లక్షల మంది లబ్దిదారులు కొత్తగా పీఎం కిసాన్ పథకంలో చేరారని తెలిపింది. కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు గత ఏడాది నవంబరు 15వ తేదీ నుండి వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను కేంద్రం ప్రారంభించింది. ఇందులో భాగంగానే 2.60 లక్షల గ్రామ పంచాయితీల పరిధిలో 90 లక్షల మంది రైతులు చేరారని వెల్లడించింది. పీఎం కిసాన్ సమ్మాన్ పథకాన్ని 2019 ఫిబ్రవరి 2వ తేదీన కేంద్రం అమల్లోకి తీసుకొచ్చింది. ఏటా అర్హులైన ఒక్కో రైతుకు 6 వేల రూపాయల చొప్పున మూడు విడతలుగా ఈ మొత్తాన్ని రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది. 16వ విడత నిధులను తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల క్రితం విడుదల చేశారు. మొత్తంగా 11 కోట్ల మందికి పైగా రైతుల బ్యాంకు ఖాతాల్లో ఈ నగదును జమ చేశారు. ఈ పథకం కింద ఇప్పటి వరకూ 3 లక్షల కోట్ల రూపాయలను పంపిణీ చేసినట్లు వ్యవసాయ మంత్రిత్వ శాఖ పేర్కొంది.

# విశాఖలో సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన



8లో

# పాడేరులో ఘనంగా సిద్ధం సభ



12లో




విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

26

వార్త

సోమవారం, 4 మార్చి, 2024




## అయ్యన్న గళానికి భయపడి.. వైసీపీ అధికారం కోల్పోతారని భావించి..

**కనీసం సౌకర్యాలు లేని ఇళ్లను లబ్దిదారులకు కట్టబెట్టిన ఎమ్మెల్యే -టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్**



విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త

టిడ్కో ఇళ్ళు బాధితులకు అండగా అయ్యన్న పాత్రుడు వున్న నాలుగేళ్ళుగా తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో అయ్యన్న పాత్రుడు అధ్యక్షతన బాధితులతో కలిసి వరుస నిరసనలు చేశాం అని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం హాయాంలో కేవలం 15నెలల్లో సమారు 80శాతం పూర్తి చేసిన టిడ్కో ఇళ్ల నిర్మాణాలను గత ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు. ఎన్నికల ముందు ఉచితంగా ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చి ఇళ్ళు ఇవ్వకపోయినా ఒక్కో లబ్దిదారునికి బ్యాంక్ లో 70వేలు వడ్డీ భారం వైసీపీ ప్రభుత్వం మోపింది. టిడ్కో ఇల్లు రాక, అద్దె కు ఉంటున్న ఇంటికి డబ్బులు కట్టుకోలేక బ్యాంక్ ఈఎంఐలు కట్టలేక మిగతా 8లో

# తగ్గేదేలే....

**మెట్టు దిగని కొణతాల, దాడి -ఆసక్తికరంగా మారిన దేశం, జనసేన పొత్తు -గెలుపుపై ప్రభావం చూపుతుందనే ఆందోళన**



12లో

## ఫ్లోటింగ్ బ్రిడ్జి మరల తెగిపోయింది

**టీ జంక్షన్ వ్యూపాయింట్ బ్రిడ్జి నుంచి విడిపోయింది**



8లో

## విశాఖలో కిడ్నాప్ కలకలం

10లో

## వయోశ్రీ పథకంలో రూ.12వేల ఉపకరణాలు పొందండి

**ఎంపీ జీవీఎల్ సహకారంతో వయోశ్రీ యోజన కార్యక్రమం**



8లో

## గిరిజనుల అభివృద్ధిని విస్మరించిన పార్టీలకు ఓటు వెయ్యవద్దు

**వైసిపి కంచుకోటగా గిరిజన ప్రాంతాలు -గిరి సంక్షేమానికి పెద్దపీఠ -రేగం మత్స్యలింగంను అత్యధిక మెజార్టీతో గెలిపించండి -ఉత్తరాంధ్ర వైసిపి రీజనల్ కో-ఆర్డినేటర్-వైవి సుబ్బారెడ్డి**



8లో

## చిన్నారులకు పోలియో చుక్కలు వేయిచడం తల్లిదండ్రుల బాధ్యత

**జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ-సతీమణితో కలిసి తన కుమార్తెకు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో-పోలియో చుక్కలు వేయించిన కమిషనర్**



8లో

## పోలియో మహమ్మారిని పారద్రోలండి...

**పోలియో చుక్కలు వేసిన కె కె రాజు**



8లో

## పోలియో డ్రాప్స్ వేసిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

**పోలియోపై విజయం సాధించండి..! -నిండు జీవితానికి రెండు చుక్కలు..!**



8లో

## అత్యధిక మెజారిటీతో వైఎస్‌జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతాం..

**ఎన్నికల ప్రచారం ప్రారంభించిన ఎంపీ అభ్యర్థి ఝాన్సీ,ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు**



8లో



## నిన్న మొన్నటి వరకు ప్రభుత్వ భవనాలు తాకట్టు పెట్టేశారు..

8లో

**ఇప్పుడు ఏకంగా రాష్ట్ర సచివాలయంనే తాకట్టు పెట్టడం ఏంటి..? -టీడీపీ మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా**

## విశాఖ స్టీల్‌ప్లాంట్ అంశాన్ని రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలో పెట్టాలి

**మహాపాదయాత్రలో ఉక్కు కార్మికుల డిమాండ్** 12లో

## విద్యుత్ తీగలు తగిలి లారీ దగ్ధం

10లో

## యలమంచిలిలో పోటీకి టీడీపీ, జనసేన వెనుకంజ

**పోటీకి భయపడుతున్నారు: ఎమ్మెల్యే కన్నబాబురాజు**



8లో

## విశ్వహిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడిగా యార్లగడ్డ



విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త

ప్రపంచ వ్యాప్తంగా హిందీ వినియోగం, ప్రచారంలో అగ్రభాగాన వున్న సంస్థ విశ్వహిందీ పరిషత్ ఈ సంస్థ ప్రపంచంలోని వివిధ దేశాలలో భారతీయ సంస్కృతిని హిందీ భాష ద్వారా వ్యాప్తి చేయడానికి కృషి చేస్తున్నది భారతదేశంలో అన్ని ప్రాంతీయ భాషలతో సమన్వయం చేసి హిందీ శబ్ధశక్తిని పెంచడం తద్వారా వ్యాప్తి చేయాడానికి కృషి చేస్తున్నది భారతదేశంలో అన్ని ప్రాంతీయభాషలతో సమన్వయం చేసి హిందీ శబ్ధశక్తిని పెంచడం తద్వారా భాషపరంగా జాతీయ సమైరక్యతను సాదించడం ఈ సంస్థ ప్రధాన లక్ష్యం ఈ లక్ష్యాలను నెరవేర్చడానికి సుదీర్ఘ కాలంగా హిందీ యేతర ప్రాంతీయ దైనప్పటికి తెలుగు హిందీ భాషల వ్యాప్తికి విశేషమైన కృషిచేస్తున్న ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌ను మిగతా 8లో

## పోలియో మహమ్మారిని పారద్రోలండి...

**పోలియో చుక్కలను వేసిన రొంగలి జగన్నాథం**



8లో

## ఫోటోషూట్ అని పిలిచి చంపేశారు



**హైటెక్నాలజీ కెమెరాల కోసమే హత్య -మృతదేహాన్ని కోనసీమ జిల్లా మూలస్థానంలో పాతిపెట్టిన వైనం -ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన -మృతుడు మధురవాడ బక్కనపాలెం వాసి -ఇద్దరు నిందితుల అరెస్ట్ -మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సీపీ రవిశంకర్**

10లో

## పోలియో డ్రాప్స్ వేసిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని 5సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పని సరిగా వేయించాలని పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తెలిపారు. మండలంలోని తారువ గ్రామం పోలియో డ్రాప్స్ వేశారు. ఆదివారం రాష్ట్రం వ్యాప్తంగా 37,921పోలియో బూత్‌లు ఏర్పాటు చేసి గ్రామీణ, పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లోను అన్ని వార్డులు విలేజీ సచివాలయాల్లోనూ వేయడం జరిగుతుందని తెలిపారు. వీటితో పాటు అన్ని బస్సు రైల్వే స్టేషన్లలో ప్రత్యేక బృందాలతో పల్స్ పోలియో చుక్కలను వేయడం జరుగుతుందన్నారు అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ల లోపు పోలియో చుక్కలను వేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో వేస్తున్న పోలియో చుక్కలు తీసుకున్నప్పటికీ మరల ఈ పల్స్ పోలియో రోజున కూడా ఖచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులను కోరారు. మార్చి 3న పోలియో బూత్‌లలో వాక్సిన్ వేసుకొని చిన్నారులను గుర్తించి వారికి 4, 5 తేదీల్లో అంతటా పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని వివరించారు. వైద్య బృందాలు పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసి మరింత మెరుగైన సేవలు అందించాలని మంత్రి సూచన చేశారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు వేయిచడం తల్లిదండ్రుల బాధ్యత

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త

పోలియో రహిత దేశమే లక్ష్యంగా పోలియో దినం సందర్భంగా పోలియో చుక్కలు వేయంచడం ప్రతి తల్లిదండ్రుల భాద్యత అని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మ తెలిపారు. ఆదివారం స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం సమీపంలో అర్బన్ ప్రైమరీ సెంటర్ నందు ఆయన తన సతీమణితో కలిసి తన కుమార్తెకు పోలియో చుక్కలు వేయించి పలువురు చిన్నారులకు స్వయంగా తను పోలియో చుక్కలు వేసి అందరికీ స్ఫూర్తినిస్తూ ఆదర్శంగా నిలిచారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మార్చి 3వ తేదీ పోలియో దినం సందర్భంగా జోన్ 3, 24వ వార్డులో గల స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం సమీపంలో ఉన్న అర్బన్ ప్రేమరీ హెల్త్ సెంటర్ నందు తన వంతు బాధ్యతగా తన కుమార్తెకు పోలియో చుక్కలు వేయించడం జరుగిందని అన్నారు. పోలియో సంభవించకుండా ముందస్తు జాగ్రత్తగా దేశవ్యాప్తంగా చేపట్టిన పోలియో చుక్కలను పోలియో దినం నాడు ప్రతి తల్లిదండ్రులు ఐదు సంవత్సరాలులోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించుకొని పిల్లల ఆరోగ్య పరిరక్షణకు బాధ్యత వహించాలని అన్నారు. విశాఖ నగరంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించేందుకు 885 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు, పోలియో బూత్ ఏర్పాట్లు జరగగా 3252వాలంటీర్లు సేవలదించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. అనంతరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో పలువురు చిన్నారులకు స్వయంగా కమిషనర్ పోలియో చుక్కలు వేస ఈ అవకాశాన్ని బాద్యతగా వినియోగించుకున్న తల్లిదండ్రులను అభినందించారు. ఈకార్యక్రమంలో 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, జీవీఎంసీ ప్రధాన వైద్యాదికారి డాక్టర్ నరేష్‌కుమార్ ఎన్ యు హెచ్ ఎం కోఆర్డినేటర్ శశిభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త

విశాఖలో మంగళవారం జరిగే పలు కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హాజరుకున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం సీఎం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ తలశిలరఘురామ్‌తో కలిసి ఏపీ ప్రభుత్వ సలహాదారుడు స్కిల్ ట్రైనింగ్ జాబ్ ఫెయిర్ గాది శ్రీధర్‌రెడ్డి ఏర్పాట్లును పరిశీలించారు. పీఎం పాలెంలో ది కాస్కేడింగ్ స్కిల్ పారిడిగం భవిత, రాడిసన్ బ్లూలో జరిగే డెవలప్మెంట్ డైలాగ్ ఆన్ విల్లింగ్ ఆఫ్ విజన్ విశాఖ కార్యక్రమం ఏర్పాట్లు పరిశీలించి ఆయా శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ ఎండీ సీఈవో డాక్టర్ వి వినోద్‌కుమార్, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ సి నాగరాణి, ఈడి దినేష్‌కుమార్, సీడాప్ సీఈవో ఎం కె వి శ్రీనివాసులు స్టేట్ మిషన్ మేనేజర్లు డిఎస్‌డి వోలు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో మహమ్మారిని పారద్రోలండి...

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 24వ వార్డు రేసపువానిపాలెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో , 54వ వారద్దు సూర్యనగర్-2 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 5సంవత్సరాలు లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి ఆద్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ 5సవంత్సరం లోపు ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేయించి పోలియో మహమ్మరిని పారద్రోలాలని కోరారు. ఈ విషయం లో ఆరోగ్య శాఖా ధికారులు కూడా ఎక్కువగా ప్రచారం ప్రజలకు అవగాహన కలిగించాలని కోరారు. ఈకార్యక్రమంలో డిఎంహెచ్‌ఓ జగదీష్, స్టాండింగ్ కమిటీ సభ్యులు చల్లా రజిని, 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వయో శ్రీ పథకంలో రూ.12వేల ఖరీదు గల ఉపకరణములు పొందండి

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు సహకారంతో వయో శ్రీ యోజన కార్యక్రమం కైలాసపురం డిఎల్‌బి గ్రౌండ్స్‌లో జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన జీవీఎల్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా విచ్చేసిన వయో శ్రీలను వ్యక్తిగతంగా కలిసి ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు ప్రసంగిస్తూ వయో పథకంలో లబ్ధిదారులకు రూ. 12వేల ఖరీదు గల ఉపకరణములు లభిస్తాయని అర్హులైన అందరూ పేరును నమోదు చేసుకోవాలని కోరారు. గౌరవ అతిథిగా మాజీ శాసనసభ్యులు పి విష్ణుకుమార్‌రాజు ప్రసంగిస్తూ 2017లో ప్రారంభించబడిన వయో శ్రీ పథకము జీవీఎల్ విశాఖలో పున : ప్రారంభించారని అన్నారు. ఈ పథకం ద్వారా వయోవృద్ధులకు ప్రధాని మోడీ బాసటగా నిలుస్తారని అన్నారు. డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ప్రసంగిస్తూ ఇది ఒక మహత్తర సేవా కార్యక్రమము అని వృద్ధులను ఆదరిస్తూ ఆనందము కలిగిన జీవి ఎల్ తలపెట్టిన వయో శ్రీ పథకమునకు సమాజంలోని ప్రతి ఒక్కరూ చేయూత నివ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో చెరువు రామకోటయ్య ప్రభుత్వం వయోవృద్ధులు దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి జే మాధవి కార్యక్రమ కోఆర్డినేటర్ రూపాకుల రవికుమార్, అలీమ్ కోప్రతినిధులు అంకిత్, సోమనాథ్ అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విశ్వహిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడిగా యార్లగడ్డ

7వ పేజీ తరువాయి..

జాతీయ అధ్యక్షుడిగా నియమించారు. ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఈ పదవిలో రెండు సంవత్సరాలు వుంటారు. ప్రపంచవ్యాప్తంగా పర్యటించి వివిధ దేశాలలో ఈ సంస్థ లక్ష్యాలను విజయవంతంగా నిర్వహిస్తారన్న నమ్మకంతో యార్లగడ్డను జాతీయ అధ్యక్షుడిగా నియమించడానికి సంస్థ కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది.

## ఫ్లోటింగ్ బ్రిడ్జి మరల తెగిపోయింది

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త

విశాఖ ఆర్కే బీచ్‌లో ఏర్పాటు చేసిన ఫ్లోటింగ్ బ్రిడ్జి మరల తెగిపోయింది. టీ జంక్షన్ వ్యూ పాయింట్ బ్రిడ్జి నుంచి విడిపోయి దూరంగా కొట్టుకుపోయింది. దానిని పట్టుకోవాలని లైఫ్‌గార్డు ప్రయత్నం చేశారు. పర్యాటకులకు అందుబాటులో తీసుకురాకముందే దానికి టీ జంక్షన్ వ్యూ పాయింట్ అలల ఉధృతికి కొట్టుకుపోయింది. సోషల్ మీడియాలో వైరల్ అయింది. అధికారులు దీనిని ఖండించారు. మాక్ డ్రిల్‌లో భాగంగా దానిని తామే దూరంగా తీసుకువెళ్లి లంగరు వేశామంటూ తెలిపారు. కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ఉన్నతాధికారులు తెలిపారు. ఇప్పటివరకు దానిని అందుబాటులోకి తేలేదు ప్రాజెక్టును ఏర్పాటు చేసిన సంస్థ రోజు దానిని పై ఖసరత్తు చేస్తున్నారు. ఈఫ్లోటింగ్ బ్రిడ్జిని ఎలాగైనా ప్రారంభించాలని అధికారులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఏం జరుగుతుందో చూడాలి అని ప్రజలు ఆలోచిస్తున్నారు.

## అయ్యన్న గళానికి భయపడి...వైసీపీ అధికారం కోల్పోతారని భావించి

7వ పేజీ తరువాయి..

లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల నెలరోజుల ముందు రాజకీయ లబ్ధికోసం త్రాగునీరు కరెంటు, మురుగుదొడ్డు, రోడ్లు వంటి కనీస సౌకర్యాలు లేకుండా అసంపూర్తిగా ఉన్న ఇళ్ల ను లబ్ధిదారులకు ఇంటి తాళాలు ఇచ్చి చేతులెత్తేసిన వైసీపీ ప్రభుత్వం 46రోజుల్లో వైసీపీ ప్రభుత్వం ఇంటికి పోవడం కాయం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యం అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా పూర్తి సౌకర్యాలతో లబ్ధిదారులకు టిడ్కో ఇల్లు ఇవ్వడం ఖాయం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అత్యధిక మెజారిటీతో వైఎస్‌జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతాం..

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారాన్ని ఆదివారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విశాఖ పార్లమెంట్ అభ్యర్థిని బొత్స ఝాన్సీ, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు ఘనంగా ప్రారంభించారు. ముందుగా డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మండల పార్టీ అధ్యక్షులు అల్లు శంకరరావు, సమన్వయంతో జీవీఎంసీ 49వ వార్డు ఎన్‌జీఓఎస్ కోలనీ వద్ద శ్రీ ఆరోగ్య దైవం శ్రీ వైభవ వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేసి అనంతరం 46వ వార్డు మధుసూదననగర్ ఆర్చ్ వద్ద నుంచి డిప్యూటీ మేయర్ మండల పార్టీ అధ్యక్షులు కటుమూరి సతీష్ సమన్వయంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించగా కప్పూరి నగర్ శాంతిపురం తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజల జీవనం చిగురించిందన్నారు. అభివృద్ధి సంక్షేమంతో పేద మధ్యతరగతి ప్రజల ఇబ్బందులు తొలగాయని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రానికి అదే దైవం కొనసాగాలంటే మళ్లీ సీఎం జగన్మోహన్‌రెడ్డి ని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్నికల్లో అధిక మెజారిటీతో గెలిపించి జగన్‌కి కృతజ్ఞతలు తెలుపుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్డీ ఏ చైర్మన్ సనపల చంద్రమౌళి మాజీ ఎమ్మెల్యే యస్ ఏ రెహ్మాన్ రాష్ట్ర నాయకులు రొంగలి జగన్నాథం ఫుడ్ రవిరాజు, బొడ్డేటి కాశీవిశ్వనాథం,భరణికాన రామారావు, గుంటూరు నరసింహ మూర్తి భాగం జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ కంపా హనుక్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రెహన, కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు, కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల అభివృద్ధిని విస్మరించిన పార్టీలకు ఓటు వెయ్యవద్దు

అరకులోయ, మార్చి 3, ప్రభాతవార్త:



టిడిపి ప్రభుత్వం గిరిజనాభివృద్ధిని, గిరి ప్రాంతాల అభివృద్ధిని విస్మరించిందని దీనిని ఆదివాసీలంతా దృష్టిలో పెట్టుకుని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీతో సహా ఆ పార్టీతో జత కట్టిన పార్టీలను ఓడించాలని ఉత్తరాంధ్ర వైసిపి రీజనల్ కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం స్థానిక టూరిజం శాఖకు చెందిన హరితా వేలి రిసార్ట్స్ (పున్నమి) ప్రాంగణంలో వైసిపి అరకు నియోజకవర్గం సమన్వయకర్త రేగం మత్స్యలింగం ఆద్వర్యంలో సిద్ధం సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా రాజ్యసభ సభ్యులు, ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డితో పాటు డిప్యూటి రీజనల్ కో ఆర్డినేటర్ గుడివాడ అమర్నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిద్దం సభలో వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ గిరిజనులను విస్మరించిన టిడిపితో పాటు ఆ పార్టీతో జత కట్టిన పార్టీలను గిరిజనులందరూ ఓడించాలన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయంలో కనీసం గిరిజన మంత్రిని కూడా నియమించలేదని చెప్పారు. గత ప్రభుత్వాల్లో గిరిజన ప్రాంతాల జీవన ప్రమాణాలు ఏ విదంగా ఉన్నాయి, నేడు జగనన్న పాలనలో వీరి జీవన ప్రామాణాలు ఏ విదంగా ఉన్నాయోనన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. గిరిజన సంక్షేమానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పెద్ద పీఠ వేసారని చెప్పారు. వైసిపి అదికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామి ప్రకరాం జిఓ నెంబర్ 97ను రద్దు చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసారు. గిరిజనులకు వైద్యం అందుబాటులో ఉండేది కాదని, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పాడేరులో సుమారు 500 కోట్ల రూపాయిలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మిస్తున్నారని తెలిపారు. గిరిజనులు తమ సమస్యలను ఉన్నతాదికారులకు చెప్పుకోవాలంటే వందల కిలోమీటర్లు దూరం ప్రయాణించాల్సి వచ్చేదని, కాని నేడు గిరిజన ప్రాంతాన్ని రెండు జిల్లాలుగా చేసి పరిపానను అందుబాటులోకి తీసుకు వచ్చిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. సంక్షేమ పాలనను నిరంతరం అందిస్తున్న సిఎంకు గిరిజనులంతా అండగా ఉండాలని విజ్ఞప్తి చేసారు. పార్టీకి సేవ చేసిన వారికి ఎప్పుడూ గుర్తింపు వుంటుందని, అందుకు నిదర్శనమే ప్రస్తుత అరకు నియోజకవర్గం సమన్వయకర్త రేగం మత్స్యలింగం అని అన్నారు. ఈ ఎన్నికల్లో మత్స్యలింగంను అత్యదిక మెజార్టీతో గెలిపించాలని వైవి సుబ్బారెడ్డి కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటి రీజనల్ కో ఆర్డినేటర్, ఏఎస్ఆర్ జిల్లా ఇంచార్జి, మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావడం చారిత్రక అవసరమని అన్నారు. విశాఖ, దెందులూరు, రాప్తాడు సిద్దం సభలకు వచ్చిన జన ప్రభంజనం చూస్తే పార్టీకి ఉన్న బలం ఏమిటో ప్రతి పక్షాలకు అర్దమై ఉంటుంద న్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై ఉన్న ప్రజాభిమానానికి ఈ సభలే నిదర్శనమని తెలిపారు. జగన్ ఎవరికి భయపడరని, ప్రజలే జగనన్న బలమని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో వైసిపి అభ్యర్దులను గెలిపించిన గిరిజనులను జగన్మోహన్ రెడ్డి ఎప్పటికి మరవురని, గిరిజనులంటే ఎంతో ఇష్టమని, అందుకు సిఎం పుట్టిన రోజు వేడుకలు గిరిజన ప్రాంతంలో జరిగిందని తెలిపారు. కాగా హుదూద్ సమయంలో తీవ్రంగా దెబ్బతిన్న మన్యం ప్రాంతాన్ని పరిశీలించడానికి జగన్మోహన్ రెడ్డి వచ్చారని, అయితే అప్పటికే రాత్రి కావడంతో జగనన్నను చూసేందుకు గిరిజనులు టార్చ్‌లైట్‌లు వేసుకుని మరీ వచ్చారంటే ఆయన పట్ల ఈ ప్రాంత వాసులకు ఉండే మమకారం అర్థం అవుతుందని చెప్పారు. గిరిజనులకు ఎల్లవేలలా బాసటగా నిలుస్తున్న జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేయాల్సిన భాద్యత మీ అందరి పైనా ఉందని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అదికారంలోకి వచ్చాక ఆరువేల కోట్ల రూపాయిలతో అరకు నియోజకవర్గం అభివృద్ధి చేసారన్నారు. ప్రతి గడపను తాను సందర్శించానని, ప్రతి ఒక్కరూ జగనన్నను గుండెల్లో దాచుకుని అభిమానించడం చేసానన్నారు. జగన్మోహన్ రెడ్డిని శాశ్వత ముఖ్యమంత్రిగా చూడాలన్నదే తమ కోరిక అని అన్నారు. ఐకమత్యంతో అరకు సమన్వయకర్త రేగం మత్స్యలింగం గెలుపుకు కృషి చేస్తామని, ఆ భాద్యత తాను తీసుకుంటానని చెప్పారు. పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైసిపి పాలనలో గిరిజన ప్రాంతంలో అన్ని సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. జగనన్న సిఎం అయ్యాక పాలన విధానంలో విప్లవాత్మక మార్పులు తీసుకువాచ్చరని చెప్పారు. తామంతా వైయస్ కుటుంబ సభ్యులు మని గర్వంగా చెప్పుకుం టున్నామన్నారు.అరకు నియోజకవర్గం పరిశీలకులు శోభా హైమావతీ దేవి మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ళు సిఎం జగనన్న తమను కన్న బిడ్డలుగా చూసుకున్నారని, దానికి ప్రతీగా తిరిగి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేసారు. సభాధ్యక్షత వహించిన రేగం మత్స్యలింగం మాట్లాడుతూ పార్టీ జెండా ఉంటేనే దాని కింద మనందరం ఉంటామని, లేకుంటే మనకు విలువ ఉండదని, ఎన్నికల్లో ప్రతి ఒక్కరినీ కలుపుకుని విజయం సాదిస్తామని చెప్పారు. అంతకు ముందు సిద్దం సభలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి ప్రముఖులు పూలమాలలు వేసి ఘన నివాలులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా రవిబాబు, జెడ్పీచైర్మన్ సుభద్ర, మాజీ మంత్రి పి బాలరాజు, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, ఏపి ఎస్టీ కమీసన్ సభ్యురాలు జంపరంగి లిల్లీ, తడబారికి సురేష్, జెడ్పీటిసి శెట్టి రోషిణి, ఎంపిపి ఉషారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ కిల్లో రాజా రమేష్ బోస్, ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎలమంచిలిలో పోటీకి టీడీపీ, జనసేన వెనుకంజ

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త

ఎలమంచిలి నియోజకవర్గం తనపై పోటీకి టీడీపీ జనసేన పార్టీలనేతలు భయపడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే కన్నబాబురాజు అన్నారు అచ్చుతాపురంలో జగనన్న ఇళ్ల పట్టాలు పంపిణీలో సంచలన వ్యాఖ్యలు చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాయలం వద్ద జగనన్న ఇళ్ల స్థలాల పట్టాలను డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్‌వర్మ (తేజ)తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలమంచిలిలో తనయుడు సుకుమార్ వర్మకు పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని సీఎంని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు ఎలమంచిలి నియోజకవర్గంలో వైసీపీకి 40వేలు మెజార్టీ వస్తుందని సర్వే చెపుతున్నాయన్నారు. అభివృద్ధి సంక్షేమం చూసి వైసీపీకి ఓటేయ్యాలని పిలుపునిచ్చారు అన్ని వర్గాలు ప్రజలకు మంచి చేసిన జగన్ ను మరోసారి దీవించి రాను ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు కుమార్ ఎంపీపీ కోన సంధ్య వైసీపీ నాయకులు కొన బుజ్జి, దేశం శెట్టి శంకరరావు డిఎస్ఎన్ రాజు విమలనాయుడు, చేపల వెంకటరమణ, ఉమ్మడి జగన్ పంచదార్ల పైడిరాజు పీళ్లా సతీష్, పిన్నంరాజు వాసు లాలం శ్రీను, గొర్లె నూకరాజు, పీలానర్సింగ్‌రావు అడిగర్ల దేముడు, తోట వెంకటేశ్, పంచదార్ల పైడిరాజు, కొమ్మోజి ఈశ్వరరావు టింకు గంగిరెడ్డి రాము, మోటూరు సంజీవి బలిరెడ్డి శ్రీను పాల్గొన్నారు.

## పోలియో మహమ్మరిని పారద్రోలండి...

విశాఖపట్నం, మార్చి3, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 49వ వార్డు మురళీనగర్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో 5సంవత్సరాలులోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా వైయస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి యలమంచిలి నియోజకవర్గం పరిశీలకులు రొంగలి సగన్నాధం పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈసందర్భంగా రొంగలి జగన్నాధం మాట్లాడుతూ 5సంవత్సరాలు లోపు ప్రతీ బిడ్డకు పోలియో చుక్కలు వేయించి పోలియో మహమ్మరిని పారద్రోలాలని కోరారు.

## నిన్న మొన్నటి వరకు..

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త

అప్పుల ఊబిలో మునిగిపోయిన శ్రీలంక కూడా తమ పాలనా కేంద్రాన్ని తాకట్టు పెట్టలేదు..కానీ ఇది ఒక జగనన్నకు మాత్రమే సాధ్యమని మరోసారి నిరూపించారు... మళ్లీ ఇంకో అవకాశం ఇస్తే శ్రీహరికోట సాగర్ డా ్యం, శ్రీశైలం డ్యాం, పోలవరం డ్యాంలు కూడా తాకట్టు పెట్టేస్తారేమో అని టీడీపీ నాయకులు మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు టిట్టర్ వేదికగా స్పందించారు. మూడు రాజధానులంటూ మూడు ముక్కలాటకు తెరలేపి..రాష్ట్రాన్ని ఒక్క రాజధాని కూడా లేకుండా చేసి చివరికి ఉన్న రాజధానిలోని రాష్ట్ర సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టేశారు. నిన్న విశాఖలో 13ప్రభుత్వ ఆస్తులు భవనాలు కాలేజీలు తాకట్టుపెట్టి రూ. 25వేల కోట్లు అపు ్ప తెచ్చారు. మద్యం తాకట్టుపెట్టి రూ. 48వేల కోట్లు అప్పు తెచ్చారు. ఆర్అండ్ బీ ఆస్తులు తాకట్టు పెట్టి రూ. 7వేల కోట్లు అప్పు చేశారు. కానీ రోడ్లు వేయలేదు. టిడ్కో ఇళ్లు తాకట్టు పెట్టి రూ. 10వేల కోట్లు అప్పు తెచ్చారు. ఆ టిడ్కో ఇళ్లు కూడా పూర్తి చేయలేదు. చెత్త పన్నుతో సహా రకరకాల పను ్నలతో రూ. లక్షల కోట్లు బాదారు ఇలా ధరలు పన్నులు ఛార్జీలు అప్పులు బాదుడుతో ఇప్పటికే ఒక్కో కుటుంబంపై రూ. 8లక్షల భారం మోపారు. ఇప్పుడు మరో రూ. 370కోట్ల అప్పు కోసం రాష్ట్ర సచివాలయం సముదాయాన్ని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకును తాకట్టు పెట్టి రాష్ట్ర ప్రతిష్ఠ మంటకలిపారు. ఈ 58నెలల కాలంలో రూ. 12 లక్షల కోట్లు అప్పు తెచ్చారు. సంక్షేమ పథకాలను రూ. 2లక్షల కోట్లు పోగా మిగిలిన లక్షల కోట్లు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. రేపు మన ప్రయివేటు ఆస్తుల్ని భూముల్ని తాకట్టుపెట్టి లక్షల కోట్లు అప్పు తెచ్చుకోని లూటీ చేసే ప్రమాదంకూడా పొంచి ఉంది రాష్ట్ర ప్రజలందరూ ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది రాష్ట్రాన్ని తాకట్టాంధ్రప్రదేశ్ గా మార్చిన ఈ ఆరాచక ప్రభుత్వాన్ని మీ ఓటు అనే ఆయుధంతో తరిమికొట్టాలి అని పిలుపు నిచ్చారు.

## నేవీ ఆధ్వర్యంలో వ్యాయామం

విశాఖసిటీ, మార్చి 4 ప్రభాతవార్త



ఐఎన్ఎస్ కిల్లాన్, కేడి లెకిర్ సంయుక్తంగా సముద్రంలో వ్యాయామాలు చేపట్టాయి. నడిసముద్రంలో గనేరీ ఫైరింగ్, సీమాన్‌షిప్ పరిణామాలు, సముద్ర పడవలు, హెలికాప్టర్ సముద్ర గస్తీ ఎయిర్‌క్రాఫ్ట్ క్యాక్రమంలో చురుగ్గాపాల్గొన్నాయి.

## అంగరంగ వైభవంగా కళాభారతి వ్యవస్థాపక దినం

విశాఖసిటీ, మార్చి 4 ప్రభాతవార్త



విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం పితాపురం కాలనీలోని కళాభారతి ఆడిటోరియంలో కళాభారతి వ్యవస్థాపకులు సుసర్ల భగవత్ శంకరశాస్త్రి పేరిట వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర వ్వహించారు. తొలుత వర్ధమాన యువ కళాకారులకు ప్రతిభా పురస్కారాలు నిర్వాహకులు అందజేశారు. ఆర్.మహతి (గాత్రం) , అలేఖ్య ఆకెళ్ళ (గాత్రం), పంతుల సాకేత్ (వయోలిన్),ఇరుగు మంజూష(నృత్యం) ,ఎమ్ కృష్ణసాయి (మృదంగం) పరుస్కారాల్ని అందుకున్నారు. అనంతరం అన్నమయ్య ,భక్త రామదాసుల సంకీర్తన అమృతాన్ని చైతన్యసోదరులు వీనుల విందుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి విఎండి ఏ అధ్యక్షుడు మంతెన సత్యనారాయణ రాజు అధ్యక్షత వహించగా,ముఖ్యతిధిగా ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ పూర్వచైర్మన్ చెరువు రామకోటయ్య, ఆత్మీయ అతిథిగా సుసర్ల రామ్‌గోపాల్ పాల్గొని కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు. కార్యదర్శి జి.ఆర్.కె.ప్రసాద్ సంధాన కర్తగా వ్యవహరించారు.

## 12వ వార్డులో పారిశుద్ధ్య లోపం

### రోడ్డుపైనే ప్రవహిస్తున్న మురుగునీరు...పొంచి ఉన్న వ్యాధుల భయం

ఆరిలోవ, మార్చి 3, ప్రభాతవార్త



స్థానిక 12వ వార్డు పరిధిలోగల పెదగదిలి, సాలిపేటలో డ్రైనేజీ వ్యవస్థ అద్వానంగా తయారైయింది. ఓ భవన నిర్మాణం కారణంగా ప్రధాన కాలువ పూర్తిగా మూసివేయడంతో రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తోంది. దీంతో దుర్వాసనకు ముక్కుమూసుకొని వాహనచోదకులు, పాదచారులు రాకపోకలు సాగిస్తున్నారు. స్థానికులు ఇళ్ల నుంచి బయటకు రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలువలో చెత్త చెదారాలను సకాలంలో తొలగించకపోవడంతో సమస్యలు అధికమవుతున్నాయి. కాలువలో మురుగునీరు, చెత్తలతో నిండిపోవడంతో తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతుండడంతో రోగాల బారిన పడతామని స్థానికులు భయందోళన చెందుతున్నారు. వెంటనే శానిటరీ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## టీడీపీ, జనసేన పార్టీల గెలుపే ధ్యేయంగా పని చేయాలి

### -గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త



టీడీపీ జనసేన పార్టీల గెలుపే ధ్యేయంగా పనిచేయాలని గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ కోరారు. మండల కేంద్రమైన మునగపాక లో టీడీపీ కార్యాలయంలో ఎలమంచిలి నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఆదివారం గ్రామసభ నిర్వహించారు. ఆయన దాడి శివ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు మినీమహానాడు లో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మరింత లబ్ది చేకూరుతుందని అన్నారు. నిరుద్యోగులకు నెలకు నిరుద్యోగ భృతి కింద 3వేల రూపాయలు అర్థిక సాయం అందిస్తారని అన్నారు. జిల్లా పరిధిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తారని అన్నారు. ఈ ససూపర్ సిక్స్ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని ఆయన అన్నారు రాబోవు ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబునాయుడు పట్టం కట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు కర్రి సాయికృష్ణ యలమంచిలి తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్, యూనిట్ ఇంచార్జి విల్లూరి నర్సింగరావు కాండ్రేగుల పరదేశీనాయుడు బూత్ కన్వీనర్స్ ఆడారి లక్ష్మణరావు పెంటకోట శ్రీరామ్‌మూర్తి, పూసర్ల సత్యనారాయణ, పెన్నాడ నర్సింగరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, టెక్కలి పరుశురాం ఆడారి తాతయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టెక్ విసన్ ఫెస్ట్...అవార్డుల బహుకరణ

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త



టెక్ విసన్ సాఫ్ట్ వేర్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ 2009లో స్థాపించారు. ఈసంవత్సరం తో సంస్థకు 15సంవత్సరాలు పూర్తియింది ఈసందర్బంగా ఓర్జా అనే ఫెస్ట్ కార్యక్రమం నగరంలో ప్రముఖ హోటల్ నందు నిర్వహించారు. ఈసంస్థ ను ముగ్గురు అన్నదమ్ములు స్టార్ట్ చేశారు. ఈసంస్థ ఇంకా అభివృద్ధి కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని పలవురు వక్తలు పేర్కొన్నారు. మా ప్రభుత్వం నుంచి ఈ సంస్థకు ఎటు వంటి సాయం కావాలన్నా ఇవ్వడానికి మేము రెడీగా ఉన్నాము అని నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా ఫణీంద్రశర్మ, గీత సౌజన్య నాగిరెడ్డి, గాదం లావణ్య, గుర్రా సాయి పవన్‌కళ్యాణ్ , సయ్యద్ ఆసీస్, మోని, సాయి, జ్యోస్న, ఇమ్రాన్ షేక్, కుప్పిలి బిందు లకు అవార్డులు బహుకరించారు టీడీపీ యువనేత ఆడారి కిశోర్‌కుమార్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వానికి భారత్ ప్రతీక అన్నారు. పది వేల మంది సభ్యులు ప్రస్తుతం వుండగా మరో ఐదేళ్లలో లక్షమందికి ఉపాధి కల్పిస్తారు అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గణబాబు కుమారు మాట్లాడుతూ విశాఖ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అసోసియేట్ డైరెక్టర్ హేమంత్ మాట్లాడుతూ అమెరికా, కెనడా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, వంట దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తుందన్నారు. దేశంలో కోవిడ్ సమయంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారన్నారు. సిబ్బదికి సూచనలు , సలహాలు ఇచ్చేందుకు గనాఉ ఊర్జా వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము అన్నారు. ఈకార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## అవంతి గెలుపుకై మేము సిద్ధం...

### -మాబూతు సంసిద్ధం అంటున్న వైసీపీ సైన్యం

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండలం అన న్నవరం బూత్ లెవెల్ ఏజెంట్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా రాబోయే ఎన్నికల్లో భీమిలి లో వైసీపీ గెలుపుకై మీరంతా సిద్ధం అని అడుగుగా క్యాడర్ మొత్తం సంసిద్ధం అని ముక్త కంఠంతో పలికారు. జగన్ రావాలి, అవంతి అంటూ నినాదాలతో హోరెత్తించారు అనంతరం ముత్తంశెట్టి శ్రీనివాసరావు గ్రామ వార్డు స్థాయి బూత్ ఏజెంట్ లతో మాట్లాడి విది విధానాలు పై అవగాహన కల్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో భాగంగా అవంతి బూత్ ప్రెసిడెంట్ లు ఏజెంట్ లతో మాట్లాడుతూ ఈ నాలుగున్నర ఏళ్లలో కులం మతం ప్రాంతం పారీ టచూడకుండా ఎలాంటివి వివక్ష చూపకుండా పైసా కూడా లంచం లేకుండా సచివాలయం వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరకు సంక్షేమ పథకాలు అమలు చేయడం తో పాటు మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి ని చేసి చూశామని మనకంటూ ఉన్నది దేవుడి దయ ప్రజాబలం కనుక మనం ప్రజలకు అయితే మంచి సేవలు అందించడం జరుగుతుంది. కానీ వాటిని ప్రజలకు ప్రచారం చేసుకోలేకపోతున్నారు కనుక ప్రతీ గడపలో ఏదో ఒక పథకం అందించాం కనుక ప్రజల మధ్యకు మీరే క్యాంపెయినర్లు లా వెళ్లి వారికి మనం చేసిన మంచితో పాటు మరల వైసీపీ ప్రభుత్వం రాకపోయినా జగనన్న సీఎం కాకపోయినా భీమిలిలో ఎమ్మెల్యే రాకపోయినా గత ప్రభుత్వాలు పాలనలో ఉన్న లంచాలు పార్టీ చూసి పథకాలు అమలు చేసే విధానం ప్రభుత్వం అధికారులు కార్యాలయాలు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితి వస్తుందని వాలంటీర్ వ్యవస్థను తీసేస్తారని వివరించి మళ్ళీ జగనన్న అందించే సుపరిపాలన కావాలంటే మళ్లీ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి భీమిలిలో వైసీపీ న గెలిపించాలని ప్రతీ ఒక్కరు బాధ్యతతో పని చేయాలని పిలుపునిస్తూ అనంతరం అవంతి ఏర్పాటు చేసిన ఆత్మీయ విందును ఆయన ప్రారంభం నుంచి చివరి వరకు అందరికీ వడ్డించారు ఈ కార్యక్రమంలో భీమిలి మండలం జీవీఎంసీ భీమిలి జోన్ 1, 2, 3, 4 వార్డు వైసీపీ శ్రేణులు బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.



# పీవీ జీవితం ప్రయోగశాల వంటిది

## రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త



మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రజ్ఞాశాలిని ఆయన జీవిత చరిత్ర ప్రస్తుత భావితరాలకు మరింతగా తెలియాలని తెలంగాణ, ఏపీ రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన పేరిట స్మారక భవనాలు నిర్మించాలని ఇందుకు వైజాగ్ బ్రాహ్మిణ్ వెల్ఫేర్ సొసైటీ కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు కోరారు. పీవీ నరసింహారావు కేంద్ర ప్రభ్యుం భారతరత్న పురస్కారం ప్రకటించిన నేపథ్యంలో ఆదివారం ఒక ప్రముఖ హోటల్ నందు వైజాగ్ బ్రాహ్మిణ్ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ పి వి నారయణ అధ్యక్షతన నిర్వహించిన నాలుగు మంచి మాటలు కార్యక్రమంలో జీవీఎల్ మాట్లాడుతూ పివి నరసింహారావు జీవితం ఒక ప్రయోగశాల వంటిదని కేంద్ర ప్రభుత్వం లో ఆయన నిర్వహించిన శాఖలు ఇంకెవరూ చేపట్టలేదని ఈనాటి తరానికి ఆయన చరిత్ర తెలియజేయాలి ్సన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతదేశం హిందు దేశం అయినప్పటికి లౌకిక భావాలు కలిగిన పీవీనరసింహారావు ఈ దేశ ప్రధానిగా ఆర్థిక సంస్కరణలు అమలు చేసి దేశాన్ని సమోన్నతమైన స్థానంలో నిలిపారని కొనియాడారు. మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ పీవీ మహోన్నతమైన వ్యక్తిని భారతజాతికి ఆరాధ్య దైవం అన్నారు. 800ఎకరాలు దళితులకు ధారాదత్తం చేసి భూసంస్కరణలు అమలుచేసి చరితార్థుడయ్యారని పేరొ ్కన్నారు. ఈనేపథ్యంలో న్యాయవాది కె వి రామూర్తి మాట్లాడుతూ తెలుగు జాతి ముద్దుబిడ్డ పివి అన్నారు. సెంచురియాన్ యూనివర్సిటీ కులపతి ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ దేశంలో సంస్కరణలు అమలు చేసి మూడు బిలియన్ డాలర్లను పోగేసిన ఆర్థిక శాస్త్రవేత్త పివీ అన్నారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్సీ గిడుగు రుద్రరాజు, సుధాకర్ యువనేత ద్రోణం రాజు శ్రీవాత్సవ, కేజీహెచ్ డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ ఐ వాణి ప్రసంగించారు. ఈసందర్భంగ్లఆ వైజాగ్ బ్రాహ్మణ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కావూరి చరణ్‌కుమార్, కన్వీనర్ పి వి నారాయనలు పి వి మనుమడు ఎన్వీ సుభాష్: కు జా ్రపికను జీవీఎల్ చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో వైజాగ్ బ్రహ్మణ్ వెల్ఫేర్ సొసైటీ ప్రతనిధులు న్యాయవాది నరసింహా మూర్తి, హనుమంతరావు, నందూరి సుబ్రహ్మణ్యం అరుణ్‌కుమార్ నాగభూషణం రామభద్రుడు, శర్మ రామకృష్ణ, కార్పొరేటర్ రాపర్తి కన్నా తదితరులు పాల్గొన్నారు. ముందుగా వీపీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# ఎల్వీ ప్రసాద్ వ్యవస్థాపకులు డా.ఎన్.రావుకు 'వరల్డ్ ఐకాన్ 21 పురస్కారం'

ఆరిలోవ, మార్చి 3, ప్రభాతవార్త



ఇటీవల ఇండోనేషయా బాలి నగరంలో నిర్వహించిన 39వ ఆసియా ఫసిఫిక్ అకాడమీ ఆఫ్ ఆప్తమాలజీ సదస్సు నందు ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రతిభావంతులైన 23 మంది నేత్ర వైద్య నిపుణులు వరల్డ్ ఐకాన్ 21 అవార్డుతో సత్కరించారు. ఈ అరుదైన గౌరవ పురస్కారంతో ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ గుళ్ళపల్లి ఎన్. రావును సత్కరించారు. ఈ పురస్కారాల ఎంపిక ప్రక్రియలో డాక్టర్ ఎన్. రావు 10వ స్థానంలో నిలిచారు. 21వ శతాబ్దంలో నేత్ర సంరక్షణ రంగంలో కనపరచిన అసాధారణమైన ఉత్తమ కృషి ఫలితమే ఆయనను ఈ పురస్కారాలకు 10వ స్థానంలో నిలబెట్టినది. ఈ పురస్కారంనకు ఎంపికైన మొదటి మరియు ఏకైక భారతీయుడు డాక్టర్ ఎన్.రావు.

# నేడు ఐడిల్ గంధర్వ లోగో ఆవిష్కరణ

జగదాంబ, మార్చి 3, ప్రభాతవార్త



ఘంటసాల గ్లోబల్ ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ టి.శరత్చంద్ర సారథ్యంలో ఆదివారం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఐడిల్ గంధర్వ పేరిట గాయనీ, గాయకుల ఎంపిక జరిగింది. ఈ కార్యక్రమాన్ని శ్రీకనక మహాలక్ష్మి దేవస్థానం మాజీ చైర్మన్ వంకాయల సన్యాసిరాజు, అమెరికా వాస్తవ్యులు జి.రాము, ఎన్నారై కె.సుధారాణి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. 10 సంవత్సరాల నుండి90 సంవత్సరాల వరకు గాయనీ, గాయకులు పాల్గొని గాత్రధారణ చేసారు. ఉత్తరాంధ్రకు ఆరు జిల్లాలకు చెందిన గాయనీ, గాయకులు పాల్గొన్నారు. అందులో కొందరిని ఎంపిక చేయడం జరిగింది. అతి త్వరలో ఘంటసాల యొక్క గాన మాధుర్యాన్ని కీర్తిస్తూ ప్రసార మాద్యమాల ద్వారా 140 ఎపిసోడ్లతో ప్రేక్షకుల చెంతకు ఈ కార్యక్రమం చేరుతుందని డాక్టర్ టి.శరత్చంద్ర తెలిపారు. కార్యక్రమంలో రామోజీ ఫిలింసిటీ ఉపాధ్యక్షులు వి.రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయుల సుబ్రమణ్యశర్మ, ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, జె.ఫృధ్వీరాజ్, మెలోడి సత్యనారాయణ, కందర్పరాధ, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు. రేపు 4వ తేదీ సాయంత్రం 6 గంటలకు అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఉత్తరాంధ్ర ఘంటసాల స్మారకపీఠ వ్యవస్థాపకులు డాక్టర్ టి.శరత్చంద్ర సారథ్యం లో ఐడియల్ గంధర్వలోగోను సినీ నటులు సుమన్ ఆవిష్కరిస్తారు. అనంతరం స్వరాభిషేకం, పాడుతా తీయగా గాయనీ గాయకులతో టి.శరత్చంద్ర బృందంచే సినీ సంగీత విభావరి జరుగుతుందన్నారు. న ప్రముఖ మిమిక్రీ కళాకారుడు శివారెడ్డిచే ధ్వన్యనుకరణ , కళారాధకులు , కళాపోషకులు అమెరికా వాస్తవ్యులు జి.రాముకి జీవిత సాఫల్యపురస్కారం సుమన్ చేతుల మీదుగా అందచేస్తామన్నారు. కళాభిమానులు సంగీతాభిఆనులు విశాఖపట్నం యావన్మంది పాలొగని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఘంటసాల గ్లోబల్ ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు టి.శరత్చంద్ర కోరారు.

# ఘనంగా డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త




విశాఖలోని డాక్టర లంకపల్లి బుల్లయ్య కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా ఫౌండర్ ప్రెసిడెంట్ కె జయభారత్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల 50ఏళ్ల తరువాత ఇంత అభివృద్ధిగా కాలేజీని చూడడటం సంతోషంగా వుందన్నారు. ఎందరికో ఉపాధి అవకాశాలు దక్కించుకునేల కాలేజీ యాజమాన్యం కృషి చేయడం ఆనందంగా ఉందన్నారు. మరో 50ఏళ్ళు ఇలానే ఉన్నత విద్య అవకాశాలు తమ విద్యార్థులు అందుకునేలా తమ అధ్యాపక బృందం కృషి చేయాలని కోరారు. కళాశాల కరస్పాండెంట్ డా. జి మధు కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ఉపాది అవకాశాల దృషాత్య ఆధునిక నైపుణ్యాలతో పాటు పారిశ్రామిక నైపుణ్య శిక్షణను అందించే ప్రయత్నంలో భాగంగా కొన్ని కంపెనీలతో తమ కళాశాల భాగస్వామ్యం కలిగి ఉన్నట్లు ఆయన తెలిపారు కళాశాల విద్యార్థులకు చదవుతోపాటు ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను ప్రోత్సహించడం ద్వారా విద్యార్థులకు అద్భుతమైన అనుభూతిని కలిగిసు ్తన్నట్లు తెలిపారు. ఆనంతరం మాజీ ఉపముఖ్యమంత్రి కళాశాల పూర్వ విద్యార్థి ధర్మాన క్రిష్ణ దాస్ మాట్లాడుతూ ఈ స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఎంతగానో సంతోషంగా వుందన్నారు. కాలేజీ సమయంలో గడిపిన క్షణులు అన్ని గుర్తుకొస్తున్నాయని ఈ కళాశాల ద్వారా ఎంతోమంది ఉన్నత శిఖరాలున అధిరోహించారని తెలిపారు.

# 9వ వార్డులో టీడీపీ ఓటరు నమోదు కార్యక్రమం

ఆరిలోవ, మార్చి 3, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు ఆదేశాలు మేరకు 9వ వార్డు ఇంచార్జు బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో హనుమంతవాక జంక్షన్‌లో ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓటర్ వెరిఫికేషన్, ఓటరు నమోదు ఫామ్ - 6, ఓటరు షిఫ్టింగ్ ఫామ్-8, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఒమ్మి పోలరావు, బాదరు బాలరాజు, శీరపు సూరిబాబు, నల్ల ఈశ్వరరావు, బట్టన రాంబాబు, కర్రి వీరుబాబు, అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.

# రెల్లి కులస్తులకు ఎమ్మెల్యే సీటు కేటాయించాలి

జగదాంబ, మార్చి 3, ప్రభాతవార్త




ప్రముఖ న్యాయవాది ఎర్రంశెట్టి శ్రీనివాసరావు కాంగ్రెస్‌పార్టీ పాయక రావుపేట ఎమ్మెల్యే టిక్కెట్ కోసం విజయ వాడ ఆంధ్రరత్నభవన్‌లో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు ఎర్రంశెట్టిశ్రీనివాస రావు పాయకరావుపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే సీటు ఎస్సీ రెల్లికులానికి చెందిన తమకు కేటాయించాలని కోరారు. వృత్తిరీత్యా న్యాయవాదిగా కొనసాగుతూ కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధికి గత 18 సంవత్సరాలుగా కృషిచేస్తున్నానని, రెల్లికులానికి ఏదైనా న్యాయం చేయాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలియచేస్తూ ఎమ్మెల్యే సీటుకోసం దరఖాస్తు చేసారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గొంపగోవిందరాజు, మహిళా నాయకురాలు లక్ష్మి పాల్గొన్నారు.

# నేడే కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త



స్థానిక డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జరగబోయే జాబ్ మేళాకు సంబంధించిన గోడ పత్రికను కళాశాల విద్యా కమిషనర్ డాక్టర పోలా భాస్కర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర ఐ విజయబాబు ప్రసంగిస్తూ డిగ్రీ తృతీయ సంవత్సరం చదవుతున్న విద్యార్థులు డిగ్రీ పూర్తి చేసుకుకున్న నిరుద్యోగయువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా నందు అనేక కంపెనీలు పాల్గొంటున్నాయని ఆసక్తి గల యువతీ యువకులు డాక్టర్ విఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కు నాలుగు మార్చి ఉదయం 9గంటలకు వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా కళాశాల జెకెసి కోఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈకార ్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి జయ, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. పూర్తి వివరములకు ఈ క్రింద నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం 8978058406, 8555895556 లను సంప్రదించాలని కోరారు.

# రాజ్యాంగంపై వ్యతిరేకత తగదు

## -భీమ్‌సేన వార్ సదసస్సులో వక్తలు

జగదాంబ, మార్చి 3, ప్రభాతవార్త



భారత రాజ్యాంగంపై వ్యతిరేకత తగదనిప్రముఖ రచయిత గుంటూరు లక్ష్మీనరసయ్య మండిపడ్డారు. నగరంలోని ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో ఆదివారం జరిగిన భీమ్‌సేనవార్ సదసుసకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. 'భారతరాజ్యాం గం-అవగాహన ఉద్దేశపూర్వక వక్రీకరణలు' అనే అంశంపై ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తే కులనిర్మూలన పోరాటాలను వ్యతిరేకించినట్టేనని ఆయన అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రజలకు అనేక హక్కులు, అవకాశాలు కల్పించిందన్నారు. గుజరాత్ ముస్లింపై దాడిచేసిన కేసులో శిక్షపడి తిరిగి విడుదలైన వారిని మళ్ళీ జైలుకు పంపించిన ఘనత రాజ్యాంగానిదేనన్నారు. రాజ్యాంగంపై విప్లవ కమ్యూనిస్టులు చేస్తున్న విమర్శలు అర్థరహితమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, పేదలు, విద్యాఉద్యోగపరంగా అభివృద్ధి సాధిస్తున్నారంటే దానికి రాజ్యాంగమే కారణమన్నారు. కుల, వర్గ, లింగ పీడనల వ్యతిరేక పోరాటాల ఫలితాలు రాజ్యాంగంలో ఉన్నాయన్నారు. మనువాదులు రాజ్యాంగాన్ని మార్చివేసే కుట్రసాగిస్తునా ్నరన్నారు. విజయవాడలో అంబేద్కర్ ఫోటో గ్యాలరీ-ప్రత్యేకతలు అంశంపై ఎయు ప్రొఫెసర్ పిఇ.సత్యపాల్ మాట్లాడుతూ విజయవాడలో స్థాపించిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ స్మృతి వనంలో అనేక చారిత్రక విషయాలు చోటుచేసుకున్నాయన్నారు. సౌత్ ఇండియాలోని చారిత్రక అ:వాలు ఎన్నో అక్కడ మ్యూజియంలో రూపిందించామని తెలిపారు. కొలంబియా యూనివర్సిటీలో డా.బిఆర్.అంబేద్కర్ చదువుకున్నప్పుడు నాటి ఫోటోలు, ఆయన సంతకాలు, అనేక చారిత్రక విషయాలు, అంబేద్కర్ జరిపిన కృషి ఫోటోల రూపంలో విజయవాడ మ్యూజియంలో రూపొందించారన్నారు. సభాధ్యక్షతవహించిన భీమ్‌సేనవార్ అధ్యక్షుడు కె.చిన్నారావు మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా అనేక హకు ్కలు, రిజర్వేషన్లు కల్పించడంవల్ల అణగారిన ప్రజలు అభివృద్ధి సాధిస్తున్నారన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి నిరంతరం రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందన్నారు. గౌరవ అధ్యక్షుడుఎస్ఆర్ మేవన మాట్లాడుతూ హైదరాబాద్‌లో జరిగిన 29వ విప్లవ రచయితల సంఘం (విరసం) మహాసభలో రాజ్యాంగ వ్యతిరేకతను ప్రదర్శించడం సబబుకాదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి డా.వసంతరాజేంద్రప్రసాద్, మధుకుంచే, వై.బాలకృష్ణ, ఓంకార్, ప్రసాద్, గుడివాడ అప్పారావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 14వ జాతీయ బాడీ లిఫ్టింగ్ పోటీల్లో ఏపి జట్టుకు ఓవరాల్ ఛాంపియన్‌షిప్

జగదాంబ, మార్చి 3, ప్రభాతవార్త



బీహార్ రాష్ట్రం పాట్నాలో ఆదివారం ముగిసిన 14వ జాతీయబాడీలిఫ్టింగ్ పోటీల్లో 87 పాయింట్లు ఓవరాల్ ఛాంపియన్సిఫ్ ఆంధ్రప్రదేశ్ జట్టుసాధించింది. సీనియర్స్ విభాగంలో ఎం.సింహాచలం, జి.యుగంధర్, ఎం.వరప్రసాద్ బంగారు పతకాలు సాధించారు. బి.ఆనందరావు, జి.మోహన్, కె.అశోక్, ఎం.సింహాచలం రచితపతకాలు సాధించారు. కె.మణికంఠ, ఎం.ప్రేమ్‌చంద్, ఎం.సురేంద్ర, కె.హేమంత్‌సాయి, బి.రమేష్, జి.తరున్‌తేజ్‌కాంస్యపతకాలు సాధించారు, మాస్టర్ విభాగంలో బి.ఆంనదరావు బంగారుపతకం. ఎం.సింహాచలం రజితపతకం కైవసం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ జట్టు జాతీయబోర్డు లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ ఓవరాల టైటిల్ సాధించడం ఇది రెండోసారి. 2016లోవిశాఖపట్నంలో జరిగిన ఎనిమిదో జాతీయబాడీ లిఫ్టింగ్ పోటీల్లో మన ఆంధ్రప్రదేశ్‌జట్టు మొట్టమొదటిసారిగా ఓవరాల్‌ఛాంపియన్‌షిప్‌ను సాధించింది. ఈ పోటీలకు నగరానికి చెందిన కిలానిగణేష్ పాల్గొన్నారు. ఈ పోటీల్లో 15 మంది పోటీదారులతో కూడిన ఆంధ్రప్రదేశ్ జట్టు పాల్గొంది. విజేతలకు ఆంధ్రరాష్ట్ర బాడీ లిఫ్ట్ సంఘం ప్రెసిడెంట్ ఎస్.ఎస్.శివశంకర్ అభినందనలు తెలిపారు.

# ప్రజాపోరు రథాన్ని ప్రారంభించిన రవీంద్ర మేడపాటి

జగదాంబ, మార్చి 3, ప్రభాతవార్త

విశాఖ పార్లమెంట్ జిల్లా ఎస్.కోట నియోజకవర్గంలో వారాది చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజాపోరు యాత్ర రథాన్ని ప్రారంభించిన పార్లమెంటు జిల్లా అధ్యక్షులురవీంద్ర మేడపాటి ఈకార్యక్రమంలోవిశాఖ జిల్లా ప్రధానకార్యదర్శి శృంగవరపు కోట నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీరంగం ధానేష్, జిల్లానాయకులు వసంతవర్మ, నియోజకవర్గ కన్వీనర్ ఎలమంచిలిప్రసాద్, కో కన్వీనర్ చొక్కాఉల అప్పారావు, ఇజల్లా ఉపాధ్యఓఉలుచొక్కాకుల జగదీశ్వరి, ములగపాక త్రినాధరావు, గోకడ మహేష్, గోవింద్, గణేష్ మొదలగువారు పాల్గొన్నారు. రవీంద్రేమడపాటి మాట్లాడుతూ రాష్ట్రవ్యాపతంగా భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాపోరు యాత్రకార్యక్రమంలో భాగంగా శృగవరపుకోట నియోజవర్గ రథాన్ని ప్రారంభించడం జరిగిందనినియోజకవర్గంలో వాడవాడకు వెళ్లి బిజెపి చేస్తున్న అభివృద్ధి గురించి కరపత్రాలు పంపిణిచేసిప్రజల్లో అవగాహన కల్పించి రానున్న ఎన్నికల్లో పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని, రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు అన్ని కూడా కేంద్రప్రభుత్వాన్ని నిధులతోనే జరుగుతున్నాయని కేంద్రం నిధులు ఇస్తు అభిశిద్ధిచేస్తున్నప్పుడు వేరే ఏ పార్టీకి ఎందుకు ఓట్లువేయాలని రానున్న ఎన్నికల్లో కమలం ఉర్తుకు ఓటువేసి బిజెపిని గెలిపించాలని తెలియచేసారు.



# మహిళా దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న కెకె రాజు

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త




ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు త్రీ స్టార్స్ వనిత వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్‌చైర మ్‌న్ కె కె రాజు పాల్గొన్నారు. స్టాండింగ్ కమిటీ సభ్యులు చల్లా రజిని తో కలిసి పాల్గొన్నారు. అనంతరం కె కె రాజు మహిళలుకు నూతన వస్త్రాలు అందజేశారు. కాయిత వెంకటలక్ష్మీ, రత్నాకర్ రవణమ్మ, శ్రీనివాస్, లాయర్ ప్రసాద్, నాగరాఉ. దిలీప్ శ్రీను, త్రీ స్టార్స్ వనిత వాకర్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# డాక్‌యార్డ్ ఉద్యోగులు అభినందనీయులు

## సమిష్టిగా ముందుకు సాగితేనే సమస్యలు పరిష్కారం -కేటీబీ కళాక్షేత్రం రెండో అంతస్తు ప్రారంభం

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త



రక్షణ రంగంలోసేవలు అందిస్తూ దేశాభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న నావెల్ డాక్ యార్డ్ ఉద్యోగులు అత్యంత అభినందనీయులని మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమె ్మల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కొనియాడార. ఆదివారం ఇక్కడ కాకాని నగర్‌లో నేవల్ డాక్‌యార్డ్ కేటిబి అసోసియేషన్ కళాక్షేత్రంలో నూతనంగా నిర్మించిన రెండో అంతస్తును ముత్తంశెట్టి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులంతా సొంతంగా విరాళాలు సమకూర్చుకొని అతిపెద్ద భవనం నిర్మించుకోవడం ఎంతో ప్రశంసనీయమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఆధారపడకుండా ఉదోయగులే సొంతంగా సంఘం భవనం నిర్ ్మించుకోవడం దానిని వివిధ రకాల సమావేశాలు, సభలు, శుభకార్యాలకు ఉపయోగించుకోవడం వల్ల ఉద్యోగులు వారి కుటుంబాలకు ఎంతో సౌలభ్యం ం కలుగుతుందన్నారు. డిప్యూట ఈమేయర్ జియ్యాని శ్రీధర్ మాట్లాడుతూ డాక్ యార్డ్ ఉద్యోగుల సంక్షేమము కోసం తన వంతు సహకారం అందిస్తామన్నారు. ఈకళాక్షేత్రము తొలి అంతస్థును సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు తన సొంత నిధులతో పూర్తి చేయగా, రెండో అంతస్థు నిర్మాణానికి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఐదు లక్షలు విరాళంగా అందజేశారు. టీడీపీ ఎమ్మెల్సీ వేపాడు చిరంజీవి రావు మరో రెండు లక్షలు అందజేయగా డాక్‌యార్డ్ సంఘం అధ్యక్షుడు బత్తుల చిరంజీవి తన తల్లిదండ్రుల పేరిట మరో రెండు లక్షలు ఖర్చు చేశారు. జీవీఎంసీ స్థాడింగ్ కౌన్సిల్ సభ్యులు కొడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్, తమ వంతు ఏసీలు విరాళంగా అందజేశారు. పలువురు దాతల సహకారంతో ఈరెండు అంతస్థుల భవన నిర్మాణం పూర్తి చేసినట్లు సంఘం అధ్యక్షులు గంట్ల శ్రీనిబాబు తెలిపాఉరు. త్వరలోమరిన్ని హంగులు సమకూరుస్తామన్నారు. డాక్ యార్డ్ కేటీడీ సంఘం మరింత పటిష్టం చేస్తామన్నారు. అనంతరం అతిధులు అందరినీ కూడా ఘనంగా సత్కరించారు. సంఘం అధ్యక్షులు బత్తుల చిరంజీవి కార్యదర్శి విజనగిరి బాస్కరరావు, ఉద్యోగ సంఘం సీనియర్ నాయకులు బి ఎస్ ప్రకాష్ రావు ఎస్ రమణ, పి రవికుమార్, అప్పలరాజు, కిషోర్ జి శ్రీనివాస్ గంగ రాజు, నాగార్జున, శ్రీను, వెంకటేశ్, ఎం రామా రావు రాజకుమార్, ఎం ఈశ్వరరావు, పెంటిబాబు, హరీష్ నారాయణ యోగిత, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపి పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ కాన్ఫరెన్స్‌లో అవార్డు అందుకున్న వడ్డాది వెంకటరావు

జగదాంబ, మార్చి 3, ప్రభాతవార్త



న్యాయవిభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచిన పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌సకి ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్‌ప్రాసిక్యూటర్స్ కాన్ఫరెన్స‌లో అవార్డులు అందచేసారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా జిల్లా కోర్టుస్థాయి నుండి ముగ్గురికి మేజిస్ట్రేట్ కోర్టు స్థాయిలో మరో ముగ్గురికి అవార్డులు అందచేసారు. శనివారం గుంటూరు మెడికల్ కాలేజీలో జరిగిన కాన్ఫరెన్స‌లో విశాఖ ఉమ్మడి జిల్లాలో జిల్లాస్థాయి కోర్టు నుండి అత్తుత్తమ ప్రతిభ కనిపించిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వడ్డాది వెంకటరావుకు కమాండెంట్ సర్టిఫికేట్ ను ఎపి డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ జె.సుదర్శన్ రెడ్డి, ఎపి హైకోర్టు అడిసనల్ అడ్వకేట్ జ్యూడిషియల్ సుబ్రహ్మణ్యం శ్రీరామ్ ప్రదానం చేసారు. అనకాపల్లికి చెందిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వడ్డాది వెంకటరావుకు ఈ అవార్డు దక్కడంతో పోలీసు ఉన్నతాధికారులు, బార్ అసోసియేషన్ సెక్రటరీ సురా శ్రీనివాస్, పలువురున్యాయవాదులు అభినందనలు తెలిపారు.

# చింతూరులో వైభవంగా అమ్మవారి 25వ వార్షికోత్సవం

## శబరి జలాలతో అమ్మవారికి జాభిశేఖం -భక్తులచే ప్రత్యేక పూజలు అందుకున్న అమ్మవారు

చింతూరు డిశంబర్ 03 ప్రభాతవార్త



చింతూరు శబరి ఒడ్డున కొలువై ఉన్న కనక దుర్గ అమ్మవారి 25వ వార్షికోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామున నుంచే చింతూరుతో పాటు చుట్టు ప్రక్క గ్రామాల భక్తులు అమ్మవారికి ఆలయానికి తరలివచ్చి శబరి నది నుండి బిందెలతో నీళ్ళను తెచ్చి అమ్మవారికి జలాభిశేఖం చేసి మొక్కులు తీర్చు కున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా వేలమంది భక్తులు అమ్మవారి ఆలయానికి విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గోన్నారు. అమ్మవారిని దర్శించేకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం రాత్రి అమ్మవారిని ఊరేగింపు ఉత్సవాన్ని నిర్వహించారు. భక్తులు అమ్మవారి దర్శించుకోని పూజలు నిర్వహించారు.

# రోడ్డు ప్రమాదంలో 'టెట్' అభ్యర్థులకు గాయాలు

కొయ్యూరు, మార్చి3, ప్రభాతవార్త



టెట్‌పరీక్ష రాసేందుకై మండలం నుండి విశాఖపట్నం బయలుదేరిన ఇద్దరు అభ్యర్థులు రోడ్డుప్రమాదానికి గురై చికిత్సకై ఆసుపత్రిలో చేరిన సంఘటన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని రావణాపల్లి పంచాయితీకి చెందిన పాడి విజయ ఆనంద్, నడిగెట్ట రాజశేఖర్ అనే ఇద్దరు యువకులు టెట్‌పరీక్షలు రాసేనిమిత్తం ఆదివారం ద్విచక్రవాహ నంపై విశాఖపట్నం బయలుదేరి వెళ్తుండగా, చోద్యం దగ్గరలో ఎదురుగా వస్తున్న షిఫ్ట్‌కారును ఢీకొట్ట డంతో తీవ్రగాయాలపాలయ్యారు. దీనితో క్షతగాత్రులను నర్సీపట్నం అక్షయ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ కాకూరు చంద్రరావు, మాజీఎంపి చైర్మన్ దుచ్చరిచిట్టిబాబు, ఐటిడిపి ఇన్‌ఛార్జి కురుజుశ్రీనుబాబు ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు.

# 'సెల్‌టవర్' గోతుల్లోపడి దుక్కిటెద్దులు మృతి..!

## రైతులకు బిఎస్ఎన్ఎల్ నష్టపరిహారం చెల్లించాలి

కొయ్యూరు, మార్చి3, ప్రభాతవార్త



మండలంలోని మారుమూల బూదరాళ్లపంచాయితీ, కన్నవరం గ్రామంలో బిఎస్ఎన్ఎల్ సెల్‌టవర్ నిర్మాణం కొరకు ఫైబర్‌లైన్ కనక్షన్‌కోసం రోడ్డుప్రక్కగా తవ్వేసి ఉంచినగోతుల్లో రెండు దుక్కిటెద్దులు పడి మృత్యువాడ పడ్డాయి. గ్రామానికిచెందిన మర్రికోటేశ్వర్రావు, పాంగి మహేష్‌లకు చెందిన రెండుదుక్కిటెద్దులు ఈ గోతుల్లోపడి చనిపోగా, మరొక ఎద్దు ప్రాణాలతో బయటపడింది. మృతి చెందిన ఎద్దులు ఒక్కోటి రూ.30వేల విలువచేస్తుందని, ఎద్దులు మృతిచెందడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు కావున వారికి బిఎస్ఎన్ఎల్ శాఖాధికారులు నష్టపరిహారం చెల్లించాలని సర్పంచ్ సాగినముత్యాలమ్మ, వార్డుమెంబరు సాగిన సంజీవ్ కోరారు. అంతేగాక ఇటువంటి సంఘటనలు పునరావృతంకాకుండా సంభంధిత అధికారులు నివారణా చర్యలు చేపట్టాలని వారు కోరారు.

## చొంపి గ్రామంలో కృష్ణకుమారికి ఘన సత్కారం



అరకులోయ, మార్చి 3, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గిరిజన గ్రామాల్లో విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కమిడి కృష్ణకుమారిని ఆదివారం మండలం లోని చొంపి గ్రామానికి చెందిన మహిళలు ఘనంగా సత్కరించారు. సిబిటిఎంఐ చైర్మన్ టి.అలెగ్జాండర్ సహాయంతో చొంపి గ్రామానికి చెందిన 30 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ లను అందించి జీవనోపాధి కల్పించడంలో కృష్ణకుమారి కీలక పాత్ర వహించారు. అలాగే శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు కూడా ప్రధానం చేయించారు. దీంతో గ్రామస్తులు కృష్ణకుమారిని ఘనంగా సత్కరించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. భవిష్యత్తులో కూడా అందరి సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని కృష్ణ కుమారి తెలియజేశారు. ఉచిత కుట్టు మిషన్‌లు ద్వారా మహిళలు జీవనోపాధి పొందాలని కోరారు. సిబిటిఎంఐ చైర్మన్ అలెగ్జాండర్‌కు ఈ సందర్భంగా కృష్ణకుమారి తన కృతజ్ఞతలు తెలిపారు.

## పోలియో చుక్కల పంపిణీ విజయవంతం

### 98% చుక్కల పంపిణ : డా.శ్యామ్‌కుమార్



గొలుగొండ, మార్చి 3, ప్రభాతవార్త

మండలంలో ఆదివారం నిర్వహించిన పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం 98% పూర్తయిందని వైద్యాధికారి డాక్టర్ శ్యాం కుమార్ తెలిపారు. అన్ని గ్రామ సచివాలయాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు తోపాటు ప్రాముఖ్యత కలిగిన ప్రతి ప్రదేశంలో కూడా పోలియో చుక్కల పంపిణీ నిర్వహించినట్లు తెలిపారు. చీడిగుమ్మలలో జడ్పీటిసి స్వర్ణ వెంకటగిరి బాబు, ఏఎల్ పురంలో ఎంపీపీ గజ్జల మణికుమారి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు ఏఎల్ పురం సర్పంచ్ లోచుల సుజాతతోపాటు పలువురు సర్పంచులు పోలియో చుక్కల పంపిణీ చేశారు. పీహెచ్‌సీల పరిధిలోగల డాక్టర్లు గాయిత్రి, కీర్తి, మధుసూదన్, ధనుంజయ్ తమ పరిధిలో పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు చుక్కలు వేసి పర్యవేక్షించారు. అలాగే అన్ని కేంద్రాల్లో కూడా స్వచ్ఛందంగా పిల్లల తల్లిదండ్రులు ముందుకు వచ్చి తమ పిల్లలను పంపిణీ కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కలు వేయించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, సచివాలయ సిబ్బందితోపాటు సంబంధిత డిపార్ట్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం



గాజువాక, మార్చి 3,ప్రభాతవార్త

గాజువాక హౌస్కూల్ రోడ్డు నవత దగ్గర అమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధిగా శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, గౌరవ అతిధిగా బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. మెడికవర్ హాస్పటల్ డాక్టర్ రాహుల్ పాల్గొని రోగులకు బీపి, సుగర్, కేన్సర్, కంటి, దంత, చెవి సంబంధిత పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అమ్మ ట్రస్ట్ సేవలను కొనియాడారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అమ్మ బాస్కర్, అయ్యలనాయుడు, నాయకులు గూటూరు శంకరరావు, పల్లా చినతల్లి, బొత్స దిలీప్, రాజా తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు



గాజువాక, మార్చి 3, ప్రభాతవార్త

గాజువాక పాతకర్నవానిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో ఆదివారం పిల్లలకు పల్స్ పోలియో పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధిగా బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని ప్రారంభించారు. నరసింగరావు మాట్లాడుతూ పసి పిల్లల నిండు జీవితానికి రెండు పల్స్ పోలియో చుక్కలు అవసరమని అన్నారు. 0–5 సం.ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ పూర్ణకుమారి, మెడికల్ డిపార్టుమెంటు నుండి శిరీష, వాలంటీర్లు లలిత, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వినాయక సీతారామ లక్ష్మణ హనుమాన్ శ్రీకృష్ణ మందిరాలు ప్రారంభోత్సవం



గాజువాక, మార్చి 3,ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా అనకాపల్లి మండలం పాపియ్య సంతపాలెం గ్రామంలో వినాయక, సీతారామ లక్ష్మణ హనుమాన్, శ్రీకృష్ణ, మందిరాలు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పూజాకార్యక్రమంలో జీవీఎంసీ 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు, గ్రామ సర్పంచి అన్నం అప్పారావు, మాజీ సర్పంచ్ గంగిరెడ్ల గోవింద, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముల్లేటి మోహన్ రావు, కుర్రి రమణ, సేనాపతి తాతబాబు, అరిగా భీమనాయుడు, నారంశెట్టి సన్నిబాబు, నారంశెట్టి మహేష్, గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు పరిరక్షణ మహా పాదయాత్రకు వైఎస్ఆర్సిపి నాయకులు సంఘీభావం



గాజువాక, మార్చి 3,ప్రభాతవార్త

విశాఖ ఉక్కు కర్మాగారంలో కేంద్ర ప్రభుత్వం (100%) పెట్టుబడులు ఉపసంహరణ (ప్రైవేటీకరణ) నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్ష పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కూర్మన్నపాలెం వద్దగల విశాఖ ఉక్కు పరిరక్షణ దీక్షా శిబిరం నుండి విశాఖ నగర జీవీఎంసీ ఎదురుగా గల దీక్ష శిబిరం వరకు మహా పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసిపి ఇన్చార్జ్ ఉరుకూటి చందు, 87వ వార్డు వైసీపీ సీనియర్ నాయకులు పాల్గొని మహా పాదయాత్రకు సంఘీభావం తెలియజేశారు. ఎమ్మెల్యే, ఇన్చార్జి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ ప్రభుత్వం అండగా ఉందని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేలా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకునే బాధ్యత తమపై ఉన్నదని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్ర మంలో 87 వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ప్రగడ వేణుబాబు, దుగ్గపు దానప్పలు, మార్పు శేషు, బొండా గోవిందరాజులు, వి సన్యాసిరావు, దాకా సత్తిబాబు, సుబ్బయ్య, కెవి నారాయణ, ప్రగడ శంకర్రావు, పూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు

### పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదో వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత -ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన కార్పొరేటర్



పీఎం పాలెం, మార్చి 3, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఐదో వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత వార్డులో గల యూ పీహెచ్‌సి, అంగనవాడి కేంద్రాల్లో జరుగుతున్న పల్స్ పోలియో కార్య క్రమంకు ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ చిన్నా రులకు పోలియో చుక్కలు క్రమం తప్పకుండా వేయించాలని, తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్య విషయంలో చాలా బాధ్యతగ ఉండాలని, చిన్నారులకు వేయించాల్సిన పోలియో చుక్కలు మరియు టీకాలు సరైన సమయంలో వేయించాలని అలా వేయించడం వలన పిల్లలు పూర్తి ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. మార్చ్ 3 తారీకున పొరపాటున కానీ వివిధ కారణాల చేతన కానీ పోలియో చుక్కలు వేయించ లేకపోతే మార్చ్ 5న కూడా అంగన్వాడి కేంద్రాల్లో మరియు ప్రైమరీ హెల్త్ సెంటర్లలో పోలియో చుక్కలు వేయించివచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, సచివాలయ ఆరోగ్య కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఏటికొప్పాక గ్రామంలో పల్స్ పోలియో



యలమంచిలి, మార్చి 3, ప్రభాతవార్త

యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో జడ్పీటిసి సేనాపతి సంధ్యారాణి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా జడ్పీటిసి సేనాపతి సంధ్యారాణి మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు లోపు పిల్లలందరూ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించుకోవాలని ఒకవేళ తల్లిదండ్రులు పోలియో సెంటర్లకు తీసుకురాలేని పక్షంలో వైద్యాధికారులు వారి ఇంటి వద్దకు వెళ్లి పోలియో చుక్కలు వేసి పోలియో వ్యాధి మీద సంపూర్ణ నివారణ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల వైద్య రంగం పట్ల ఎంతో శ్రద్ధ చూపుతుందని ప్రజలకు చేస్తున్న మేలు మర్చిపోకూడదని ఆమె అన్నారు. ఎంపీపీ స్కూల్ చైర్మన్ మల్లేటి ప్రసాద్ ఎక్స్ చైర్మన్ అంజూరి నాగేశ్వరరావు జెడ్‌పిహెచ్ స్కూల్ ఎక్స్ చైర్మన్ నాగిరెడ్డి సత్యనారాయణ వైఎస్సార్సీపి నాయకులు ఏఎన్ఎం కుమారి ఆశా వర్కర్లు వాలంటీర్లు పాల్గొన్నారు.

## లైన్ కొత్తూరు గ్రామంలో పల్స్ పోలియో



యలమంచిలి, మార్చి 3, ప్రభాతవార్త

యలమంచిలి మండలం లైన్ కొత్తూరు గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎంపీపీ బోధపు గోవిందు ప్రారంభించారు. ఈ సందర్భంగా బోధపు గోవిందు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైన్ కొత్తూరు సర్పంచ్ ఏఎన్ఎం వర్కర్లు ఆశా వర్కర్లు వాలంటీర్లు పాల్గొన్నారు.

## చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు పోలియో చుక్కలు : జిల్లా కలెక్టర్ విజయ సునీత



పాడేరు, మార్చి3, ప్రభాతవార్త

చిన్నారు ఉజ్వల భవిషత్తుకు పోలియో చుక్కలు దోహద పడతాయని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత, ఐటిడిఏ పి.ఓ వి.అభిషేక్ స్పష్టం చేసారు. చింతల వీధి సబ్ సెంటర్‌లో జిల్లా కలెక్టర్, పాత పాడేరు అంగన్వాడీ కేంద్రంలో ఐటిడిఏ, పి.ఓ చిన్నారులకు ఆదివారం పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1 లక్ష 23 వేల మందికి పోలియో చుక్కలు వేయడానికి లక్ష్యంగా నిర్దేశించడం జరిగింద న్నారు. ఐదేళ్లలోపు చిన్నారులందరకి శతశాతం పోలియో చుక్కల కార్య క్రమ లక్ష్యాలను పూర్తి చేయాలని చెప్పారు. వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికులు, ఇటుకుల బట్టీలలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ భాషా, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.సాధన, ఐసిడి ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలల్లో మెనూ పక్కాగా అమలు చేయండి

### ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ -విద్యార్థుల ఆరోగ్యపై ప్రత్యేక శ్రద్ధ -ప్రతీ విద్యార్థి డిగ్రీ వరకు చదువు కోవాలి : ఐటిడిఏ పిఓ వి.అభిషేక్



పాడేరు, మార్చి3, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ప్రతీ గిరిజన విద్యార్థి కనీసం డిగ్రీ వరకుకు చదువుకోవాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ స్పష్టం చేసారు. చదువు మంచి భవిష్యత్తును అందిస్తుందని విద్యార్థిను లకు వివరించారు. ఆదివారం కందమామిడి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. వంటగదిని సందర్శించి మెనూను, వండుతున్న ఆహార పదార్థాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థునులకు మధ్యాహ్నం బిర్యాని వడ్డించారు. పది విద్యార్థులకు సైన్సు పాఠ్యాంశాలు బోధించారు. ఆయన మాట్లాడతూ ఆశ్రమ పాఠశాలల్లో ప్రభుత్వ నిర్దేశిం చిన మెనూను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవా లని స్పష్టం చేశారు. విద్యార్థులకు చిన్న పాటి ఆరోగ్య సమస్య వచ్చినా వెంటనే ఆసుపత్రికి తీసుకుని వెళ్లి తగిన విధం గా వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. 21 ఏళ్లకు డిగ్రీ పూర్తి చేస్తారని డిగ్రీ పూర్తి చేసే వరకు వివాహం చేసుకో కూడదని సూచించారు. పది పూర్తి చేసి ఇంటికి వెళితే తలిదండ్రులకు ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయడానికి ప్రయత్నిస్తారని బాల్యం దశలో వివాహం చేస్తే వ్యతిరేకించి దగ్గరలోని సచివాలయం మహిళా పోలీసులు, లేదా ప్రభుత్వ అధికారులకు సమాచారం అందించాలని సూచిం చారు. ప్రభుత్వం మగ పిల్లలకు ఆడ పిల్లలకు పెళ్లి వయస్సును 21 ఏళ్లగా నిర్దేశించిందని పేర్కొన్నారు. విద్యార్థులకు అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. ఆశ్రమ పాఠశాలకు హాజరు కాని విద్యార్థుల గురించి ఆరా తీసారు. పాఠశాలల్లో డ్రాపౌట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. చదువుతోనే పైకి ఎదుగుతారని తలిదండ్రులకు వివరించి విద్యార్థులను పాఠశాలలకు తీసుకుని రావాలన్నారు.

## విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం



ఎస్.రాయవరం, మార్చి 3, ప్రభాతవార్త

మండలంలోని కొరుప్రోలు గ్రామంలో పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కర్రి సూర్యవేణి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి 5సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అయేషా షేక్ మాట్లాడుతూ ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని 190 మంది పసిపిల్లలకు పోలియో చుక్కలు వేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రత్తిపాటి సత్యన్నారాయణ, ఏఎన్ఎం లక్ష్మి, ఆశా కార్యకర్తలు శ్రీలక్ష్మి, సత్యవేణి, పాల్గొన్నారు.

## ధర్మవరం అగ్రహారంలో పోలియో చుక్కలు



నక్కపల్లి, మార్చి 3, ప్రభాతవార్త

పోలియో చుక్కలు కార్యక్రమంలో భాగంగా ఎస్.రాయవరం మండలం ధర్మవరం అగ్రహారం గ్రామంలో ఆదివారం జరిగిన పోలియో చుక్కలు కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పల రాజు, గ్రామ సర్పంచ్ కలిగట్ల రత్నం, ఉప సర్పంచ్ కలిగట్ల మాణిక్యం, ఏఎన్ కె..దాలియమ్మ, వైద్య సిబ్బంది జీ.ప్రమీల కుమారి, అంగన్వాడీ టీచర్ వై.లక్ష్మి, ఆశా కార్యకర్త కె.రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు : డిప్యూటీ డి.ఎం అండ్ హెచ్.ఓ పుల్లయ్య



ఎటపాక, మార్చి 3, ప్రభాతవార్త

పిల్లల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు ముఖ్యమని చింతూరు డిప్యూటీ డిఎం. అండ్ హెచ్.ఓ డా.పుల్లయ్య అన్నారు. వారి ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం పురస్కరించుకొని నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలి యో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల్ని పోలియో మహమ్మారి నుంచి కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ పోలియో చుక్కలను విధిగా తల్లిదండ్రులు తమ ఐదు సంవత్సరాల పిల్లకు వేయించి పోలియో మహమ్మారిని దూరం చేయాలని సూచించారు. డా.ప్రత్యూష పి.హెచ్.ఎన్ అరుంధతి మెడికల్ సిబ్బంది సంధ్య ప్రభావతి పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు వేసిన సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ



ఎటపాక, మార్చి 3, ప్రభాతవార్త

మండల పరిధిలోని పురుషోత్త పట్నం గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ బుద్ధా ఆదినారాయణ ఐదు సం. లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పిల్లలకు పోలియో వ్యాధి రాకుండా నిండు జీవితానికి రెండు చుక్కలు చాలా ముఖ్యం అని అన్నారు. ప్రతి రైల్వే స్టేషన్ బస్టాండ్ స్టేషన్ అంగన్వాడి కేంద్రాలు అలాగే పబ్లిక్ ప్రదేశాల్లో నిర్వహించే పోలియో చుక్కలు కార్యక్రమాన్ని పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఉప సర్పంచ్ సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి అంగన్వాడీ సిబ్బంది ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తగిలి లారీ దగ్ధం



(విశాఖక్రైమ్ - ప్రభాతవార్త)

విద్యుత్ తీగలు తగిలి లారీ దగ్ధమైన ఘటన ఆదివారం పెందుర్తి పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే పెందుర్తి రూరల్ పరిధిలోని 77వ వార్డు పిట్టవానిపాలెం రైల్వే లైన్ సమీపంలో లోడుతో ఉన్న లారీ వెళ్తుండగా విద్యుత్ తీగల తగిలాయి. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి లారీ కాలిపోయింది. ఈ సంఘటనలో లారీ డ్రైవర్ చేయి కాలిపోయినట్టు స్థానికులు చెప్తున్నారు. లారీలో భారీగా లోడ్ వేయటం వలన లారీ వెళ్తుండగా పైన ఉన్న విద్యుత్ లైన్ తగిలి సంఘటన జరిగినట్టు తెలుస్తోంది. ఎన్టిపిసికి చెందిన లారీగా పోలీసులు గుర్తించారు. సంఘటనలో లారీ ముందు భాగం, కింద టైర్ల భాగం పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకున్నారు. పెందుర్తి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## విశాఖలో కిడ్నాప్ కలకలం

### కిడ్నాపర్ల చెర నుండి తన భర్తను రక్షించమంటూ పోలీసులను ఆశ్రయించిన మహిళ

(విశాఖక్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో మరో కిడ్నాప్ కలకలం చోటుచేసుకొంది..కిడ్నాపర్ల చెర నుండి తన భర్తను రక్షించమంటూ ఓ మహిక ఆదివారం పిఎంపాలెం పోలీసులను ఆశ్రయించింది. కానీ పోలీస్ స్టేషన్లో అధికారులు అందుబాటులో లేరని తర్వాత రమ్మని ఫిర్యాదురాలను అక్కడ సిబ్బంది పంపించేయంతో దిక్కుతోచని స్థితిలోకి వెళ్ళింది. ఫిర్యాదులో పేర్కొన్న అంశాలు ఇలా ఉన్నాయి. లక్ష్మీ ప్రసన్న అపార్ట్మెంట్, టీచర్స్ కాలనీ, ఫ్లాట్ నెంబర్ 102లో నివాసం ఉంటున్న ఐ.మహేష్ కుమార్‌ను శ్రీకాకుళం చెందిన నక్కా రామకృష్ణ ఉమామహేశులు ఆదివారం ఉదయం ఏడు గంటలకు కారులో వచ్చి బలవంతంగా ఎత్తుకెళ్లినట్టు భార్య ఐ.సంతోషి లక్ష్మీ ఫిర్యాదులో తెలిపింది. కారు వ్యవహారంలో మధ్యవర్తిగా ఉన్న తన భర్త ప్రమేయం లేకుండా చక్రవర్తి, సుధాకర్‌లకు డబ్బులు ఇచ్చారని పేర్కొంది. ఈ మేరకు మధ్యవర్తిగా ఉన్నందుకు తమను అనేక ఇబ్బందులు పెడితున్నారని తెలిపింది. హఠాత్తుగా వచ్చి తన భర్తను బలవంతంగా కారులో ఎక్కించుకొని వెళ్లిపోయారని తర్వాత తన భర్త ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చిందని ఆమె తెలిపింది. అనంతరం కిడ్నాపర్లు తనకు ఫోన్ చేసి డబ్బులు ఇస్తేనే విడిచిపెడతామనని చెప్పినట్టు ఫిర్యాదులో పేర్కొంది. కిడ్నాపర్ల చెర నుండి తన భర్తను రక్షించాలని వేడుకొంది. వేరే కేసులో పిఎంపాలెం పోలీసులు బిజీగా ఉండడంతో ఫిర్యాదును పక్కన పెట్టేసారని తన భర్తను కాపాడాలని ఆవేదన వ్యక్తం చేసింది.

## ప్రత్యేక హెూదా కాంగ్రెస్‌తోనే సాధ్యం : డీసీసీ ఉపాధ్యక్షుడు ఆదిమూర్తి



మునగపాక, మార్చి 3, ప్రభాతవార్త

రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పాల మరశెట్టి ఆదిమూర్తి అన్నారు. మండలంలో నాగులా పల్లి గ్రామంలో ఆదివారం జరిగిన ఎలమంచిలి నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనను గెలిపిస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెూదా తీసుకువస్తానని చెప్పి ముఖ్యమంత్రి జగన్ ప్రజలను మోసం చేశారని అన్నారు. షర్మిల పీసీసీ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మంచి ఊపు వచ్చిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకువస్తే ప్రత్యేక హెూదాపై రాహుల్ గాంధీ తొలి సంతకం చేస్తారని అన్నారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ గెలుపుకు కృషి చేసి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని అన్నారు. అనంతరం డీసీసీ ఉపాధ్యక్షునిగా పదవీ బాధ్యతలు స్వీకరిం చిన ఆదిమూర్తిని పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యవర్గ సభ్యుడు కూండ్రపు అప్పారావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు తనకాల అనంతరావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాహుల్, మండల పార్టీ అధ్యక్షుడు టెక్కలి వెంకటరావు, డీసీసీ ప్రధాన కార్యదర్శి రావి రామ సత్యం, యలమంచిలి పట్టణ పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ విజయ సునీత



రంపచోడవరం, మార్చి 3, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు చేసి మెరుగైన వైద్య సేవలు అందించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలిం చడం జరిగింది. ప్రతి వార్డులో రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. భోజన, వైద్య సదుపాయాలు ఎలా అందుతున్నాయో రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెరుగైన వైద్య సేవలు అందించాలని, రెండు పూటలా ఆరోగ్యకరమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు.

## చింతూరులో జాతీయ పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతం



చింతూరు, మార్చి 3, ప్రభాతవార్త

జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం చింతూరు డివిజన్ పరిధిలోని 13,537 మంది జీరో టూ 5సం.ల లోపు పిల్లలలో 13,317 మందికి అనగా 98% పోలియో చుక్కలు వేయడం జరిగిందని జిల్లా ఉప వైద్య, ఆరోగ్య శాఖధికారి ఐటీడీఏ చింతూరు వారు తెలియ చేసినారు.వారు మాట్లాడుతూ కావూరి చైతన్య ప్రాజెక్ట్ అధికారి చింతూరు వారి ఆదేశాలతో డివిజన్ పరిధిలో నిర్వహించిన బూతు స్థాయి కార్యాక్ర మం పూర్తిగా విజయవంతం మైనదని ఇందులకు సహకరించిన వైద్యాధి కారులకు రూట్ సూపర్‌వైజర్స్‌కు బూతు స్థాయిలో పని చేసినవారందరికి ఇతర శాఖల అధికారులకు ప్రజాప్రతినిధులకు, పత్రికా ప్రతినిధులకు ధన్యవాదములు తెలిపారు. రేపు ఎల్లుండి నిబంధనల ప్రకారం గృహ సందర్శన చేసి, పోలియో చుక్కలు వేయని పిల్లలు ఉంటే వారికి చుక్కలు వేసి, గృహాలలోని పిల్లల వివరాలను బట్టి ఎక్స్ లేదా పిమార్క్ వేయాలని సూచించినారు.

## ఫోటోషూట్ అని పిలిచి చంపేశారు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

లక్షలాది రూపాయలు విలువజేసే కెమెరా కోసం ఓ ప్రాణాన్ని బలిగొన్నారు. ఫోటోషూట్ ఈవెట్స్ చేసుకొని యువకుడ్ని అతి దారుణంగా చంపేశారు. ఫోటోషూట్ అని కోనసీమ జిల్లాకు రప్పించి హతమార్చి మృతదేహాన్ని పాతిపెట్టేశారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పిఎంపాలెం పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సమయంలో ఈ కేసులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆదివారం మీడియా సమావేశంలో విశాఖ సీపీ రవిశంకర్ వివరాలను తెలిపారు. నగరంలోని మధురవాడ బక్కన్నపాలెం ప్రాంతానికి చెందిన పోతిన సాయి కుమార్(23) పెళ్లి వేడుకలకు వీడియోలు, ఫొటోలు చిత్రీకరణ చేస్తుంటాడు. ఆన్‌లైన్ ద్వారా బుకింగ్‌లు తీసుకొని స్థానిక ప్రాంతాలతో పాటు దూర ప్రాంతాలకు కూడా ఈవెంట్‌లకు వెళ్తూ కుటుంబంతో జీవనం సాగిస్తుండేవాడు.డా.బీఆర్ అంబేడ్కర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం ప్రాంతానికి చెందిన ఇద్దరు యువకులైన షణ్ముఖ తేజ, మరో యువకుడు పది రోజుల ఫొటోషూట్ ఉన్నట్లు చెప్పి ఫిబ్రవరి 26న సాయికుమార్‌ను పిలిచారు. దీంతో తన వద్ద ఉన్న సుమారు రూ.10 లక్షల విలువైన కెమెరా సామగ్రితో అతడు బయలు దేరి వెళ్లాడు. ఫొటోషూట్‌కు వెళ్లె ముందు పెళ్లి వేడుకలో ఫొటోల చిత్రీకరణకు రావులపాలెం వెళ్తున్నట్లు తల్లిదండ్రులకు చెప్పాడు. సాయికుమార్ విశాఖలో రైలు ఎక్కి రాజమహేంద్రవరంలో దిగారు. అనం తరం ఇద్దరు యువకులు కారులో వచ్చి ఫోటోగ్రాఫర్‌ను తీసుకెళ్లారు. ఆ ఇద్దరికి కెమెరా సామగ్రి మీద కన్ను పడింది. దీంతో రావులపాలెం సమీపంలో ఇద్దరు వ్యక్తులు అతడిని హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని పూడ్చిపెట్టారు. అనంతరం కెమెరా, సామగ్రిని నిందితులు పరారైయ్యారు. మూడు రోజులు గా కుమారుడి ఆచూకీ తెలియకపోవడంతో సాయికుమార్ తల్లిదండ్రులు గత నెల 29వ తేదీన విశాఖ లోని పీఎం పాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకున్న పోలీసులు దర్యా ప్తు చేపట్టారు. మృతుడి ఫోన్ కాల్‌డేటా ఆధారంగా నిందితుల్లో ఒకరైన షణ్ముఖ తేజను పోలీసులు అదు పులోకి తీసుకుని విచారించారు. కెమెరా, సామగ్రి కోసమే సాయి కుమార్‌ను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధరణకు వచ్చారు. అనంతరం మరో యువకుడిని పోలీసులు అదుపులో తీసుకున్నారు. ప్రస్తుతానికి సాయి కుమారు హత్య కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు విశాఖ సీపీ రవిశంకర్ తెలిపారు.

## ల్యాంగ్ గ్రాబింగ్ నేరస్థులపై నిఘా

### ఒంటరి మహిళలే లక్ష్యంగా భూకబ్జాలు, దోపీడీలు -నేరస్తులపై కేసులతో పాటు నగర బహిష్కరణే -సైబర్ నేరాల్లో రూ.కోట్లలో బాధితులు నష్టపోతున్నారు -ఫిబ్రవరిలో జరిగిన 86 దొంగతనాల్లో 49 కేసులను ఛేదించాం -రూ. కోటీ 42 వేల 51లు రికవరీ.. 60 మంది నేరస్తులు అరెస్ట్ -నాకబంధీలో భారీ ఎత్తున గంజాయి, లిక్కర్, నగదు స్వాధీనం -1155 మొబైల్ ఫోన్లు రికవరీ.. బాధితులకు అప్పగింత -రికవరీ మేళాలో పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఒంటరి మహిళలే లక్ష్యంగా నేరస్తులు భూకబ్జాలు, దోపీడీలకు పాల్పడుతున్నారని విశాఖ నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ అన్నారు. ఆదివారం ఉదయం పోలీస్ సమావేశ మందిరం రికవరీ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ స్పందన, దయాల్ యువర్ సీపీ కార్యక్రమాల్లో ఎక్కువగా భూకబ్జాలకు సంబంధించిన ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. కొన్ని నేరాల్లో కొంత మంది అధికారులు భూకబ్జాదారులు వున్నారని, తప్పుడు ధృవపత్రాలతో ఒక ముఠాగా ఏర్పడి నేరాలకు పాల్పపడుతున్నారన్నారు. అటువంటి వారిపై కేసులు నమోదు చేసి చట్టపరంగా శిక్షించి, నగర బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. విశాఖ నగరంలో చాల వరకు సీసీ టీవీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి అపార్ట్మెంట్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌లలో సీసీ టీవీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈనెల 6న భూకబ్జాలపై నగర పరిధిలోని పోలీస్ స్టేషన్లలో ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. సైబర్ నేరాల్లో బాధితులు రూ.కోట్లలో నష్టపోతున్నారని తెలిపారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడితే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.ఎంతో ఆధునిక టెక్నలజె కలిగిన సాఫ్ట్ వేర్‌ను సైబర్ క్రైమ్‌సెల్‌కు అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు తెలిపారు. దానికి పోర్ట్ ట్రస్ట్ సుమారు రూ.కోటి సిఎస్సార్ ఫండ్స్ అందించినట్టు తెలిపారు. ఎన్బిడబ్ల్యు వారెంట్లలో నేరస్తులను అరెస్ట్ చేసేందుకు 10 బృందాల్లో 30 మంది పోలీస్ అధికారులు పనిచేస్తున్నట్టు చెప్పారు. ఎంతో ప్రతిష్టాత్మక మైన మిలాన్‌ను చక్కగా నిర్వహించామన్నారు. నగరంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ఎప్పటికప్పుడు అవగాహనా సదస్సులను నిర్వహిస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నామన్నారు. నేరాలను అరికట్టడానికి కారులకు బ్లాక్ ఫిల్మ్ తొలగించడానికి ప్రత్యేక డ్రైవ్ చేయబోతున్నట్టు చెప్పారు. విశాఖలో ఫిబ్రవరి నెలలో 86 దొంగతనాలు చోటు చేసుకున్నాయని, ఈ కేసులలో రూ.కోటీ 50 లక్షల 48 వేల 239 ల విలువ గల వాటిని దోచుకుని వెళ్ళారని తెలిపారు. వీటిలో 86 కేసులలో 49 కేసులనీ చేదించామని, రూ. కోట 42 వేల 51లు రికవరీ చేశామని వెల్లడించారు. కాగా 60 మంది నేరస్తులను అరెస్ట్ చేశామన్నారు. వివిధ ఆర్థిక నేరాల్లో 5 గురిని అరెస్ట్ చేశామని చెప్పారు. నగర వ్యాప్తంగా ఫిబ్రవరి 7న 1200 మంది పోలీసులతో రాత్రి 10గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు నాకబంధీ చేపట్టినట్టు తెలిపారు. నాకబంధీ పెట్టడంతో భారీ ఎత్తున అక్రమంగా తరలిస్తున్న గంజాయి, లిక్కర్, నగదు స్వాధీ నం చేసుకున్నామన్నారు. తద్వారా 14.47 కేజిల బంగారం, 13.31 కేజిల వెండి గుర్తించి స్వాధీనం చేసుకొన్నామన్నారు. అలాగే 56 లక్షల రూపాయల విలువ గల 376 మొబైల్ ఫోన్లు రికవరీ చేశామని, ఇప్పటి వరకు 1155 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అప్పగించామని వెల్లడించారు.



శిల్పారామం, విశాఖపట్నం నందు ఆదివారం వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్యాలయం, విశాఖపట్నం వారిచే శాస్త్రీయ, జానపద నృత్యాలు ప్రదర్శించబడినవని పరిపాలన అధికారి, టి.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. (పీఎం పాలెం-ప్రభాతవార్త)

# నిండుజీవితానికి రెండు 'పోలియో చుక్కలు'..!

## కొయ్యూరులో విజయవంతం -కుమార్తెకు చుక్కలు వేయించుకున్న ఎంపి మాధవి

కొయ్యూరు, మార్చి3, ప్రభాతవార్త



నిండుజీవితానికి రెండు పోలియో చుక్కలు చాలని, పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం వలన పోలియోరహిత సమాజాన్ని నిర్మించవచ్చునని అరకుఎంపి గొడ్డేటిమాధవి, కొయ్యూరు తహశీల్దార్ రాజేశ్వర్రావు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఆదివారం మండలంలోని రాజేంద్రపాలెం, డౌనూరు, కంఠారం, యు.చీడిపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారులు డా.సంపత్‌బాబు, డా.మనోజ్, డా.ప్రసాద్, డా.లలిత, డా.ముజీబాబేగం, డా. భాగ్యలక్ష్మి, డా.జయప్రకాష్, డా.హేమంత్ అలాగే వైద్యసిబ్బంది, ఆశావర్కర్లు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తల సహకారంతో పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతంగా సాగింది. మండలకేంద్రంలోని రాజేంద్రపాలెం వారపుసంతలో తహశీల్దార్ రాజేశ్వర్రావు, రెవెన్యూసిబ్బంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయగా, రాజేంద్రపాలెం ఆరోగ్యకేంద్రంలో సర్పంచ్ పీటాసింహాచలం, యు.చీడిపాలెంలో సర్పంచ్ దడారిరమేష్ పోలియోచుక్కలు కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని 33పంచాయితీ ల్లోనూ స్థానిక సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డుసభ్యులు, గ్రామపెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియోచుక్కలు వేసారు. అలాగే నల్లగొండలో ఎమ్మెల్సీ చైర్పర్సన్ జైతి రాజులమ్మ ముఖ్యఅతిథిగా పల్స్ పోలియో నిర్వహించారు. అంగన్వాడికేంద్రాల్లోనూ, వారపుసంతల్లోనూ, జనసంచారంగల బహిరంగప్రదేశాల్లో పల్స్‌పోలియో కేంద్రాలను నిర్వహించడంతో కార్యక్రమం విజయవంతమైంది. కాగా మండలంలోని శరభన్నపాలెంలో అరకుఎంపి గొడ్డేటిమాధవి తన చిన్నారికి పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలియోచుక్కల వలన కలిగే ప్రయోజనాన్ని ప్రతీఒక్కరూ తెలుసుకోవాలని ఎంపి మాధవి కోరారు.

# 'బైక్'పై నుండి పడిన మహిళకు గాయాలు..!

కొయ్యూరు, మార్చి3, ప్రభాతవార్త



మండలంలోని మర్రివాడ పంచాయితీ, దొడ్డవరం వంతెన సమీపంలో ఆదివారం జరిగిన ఒకరోడ్డుప్రమాదంలో ఒక గిరిజనమహిళ బైక్‌పైనుండి జారిపడి గాయాలపాలైంది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని బూదరాళ్ల పంచాయితీ, దూరపాలెం గ్రామానికి చెందిన లక్ష్మి అనే మహిళ ఆదివారం రాజేంద్రపాలెం వారపుసంతకు వచ్చి, తిరుగుప్రయాణంలో తనను తన స్వగ్రామం చేర్చాలని తెలిసిన బంధువు కుసుకురుకు చెందిన గెమ్మెలిరాజును కోరడంతో ఆ యువకుడు బైక్‌పై దూరపాలెం తీసుకెళ్తుండగా, దొడ్డవరం వద్ద మహిళ బైక్‌పైనుండి ప్రమాదవశాత్తూ జారిపడి పోయింది. దీనితో గాయాలపాలైన మహిళ లక్ష్మిని ఫీడర్ అంబులెన్సుపై రాజేంద్రపాలెం పిహెచ్‌సికి తరలించి చికిత్స అందించారు.

# పోలవరం నిర్వాసితులందరికీ పూర్తి న్యాయం జరుగుతుంది

## అందరికీ అండగా ఉంటాను -వాహన యాత్రలో ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్


కూనవరం, మార్చి 3, ప్రభాతవార్త



పోలవరం నిర్వాసితులందరికీ పూర్తి న్యాయం జరుగుతుందని, ఏ ఒక్క నిర్వాసితుడికి అన్యాయం జరగదని, ఆఖరి నిర్వాసితుడికి న్యాయం జరిగేంతవరకు తాను పూర్తిగా అండగా ఉంటానని ఎమ్మెల్సీ అనంత ఉదయ్ భాస్కర్ అన్నారు. ఆదివారం అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలో ఆయనతో పాటు రంపచోడవరం ఎమ్మెల్యే ఏ.నాగులపల్లి ధనలక్ష్మి వాహనయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి అపూర్వ స్వాగతం లభించింది. అనంతరం స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పోలవరం నిర్వాసితులను ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి నాలుగున్నర సంవత్సరాల పాలనలో పోలవరం ప్రాజెక్టు ఎంత ముఖ్యమో, సర్వస్వం కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయం చేయటం కూడా అంతే ముఖ్యమని అన్నారు. ఆ దిశగానే ముంపు మండలాలలోని 34 గ్రామాలను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని సర్వేలు, గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగా ఇంటి విలువలను అంచనా వేస్తూ గ్రామ సభలను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిర్వాసితులందరికీ పూర్తి స్థాయిలో ఇంటి స్థల పరిహారంతో పాటు, ఆర్అండ్ ప్యాకేజీ ఇవ్వటం, పునరావాసం కల్పించడం జరుగుతుందని అన్నారు. ముంపు మండలాల నిర్వాసితుల పట్ల తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని, మాటలు చెప్పడమే కాదు చేసి చూపెడతామని కూడా అన్నారు. సమయం కొంత ఆలస్యమైనా అన్ని సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. సీఎం జగన్ మోహనరెడ్డి నాలుగున్నర సంవత్సరాల పరిపాలనలో సంక్షేమానికి పెద్దపీట వేయటం జరిగిందని లెక్కలతో వివరించారు. ఒక్క కూనవరం మండలంలోనే 130 కోట్ల రూపాయల అభివృద్ధి, సంక్షేమానికి ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. స్థానిక పంచాయతీ పరిధిలోనే 16 కోట్లు సంక్షేమానికి, అభివృద్ధికి ఖర్చు చేయడం జరిగిందని వివరించారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా అమలు చేయని సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల అకౌంట్లకు జమ చేయడం జరుతుందని వివరించారు. అలాగే అభివృద్ధిలో భాగంగా కూనవరంలో పిహెచ్‌సి ఏర్పాటు చేయడం, మంచినీటి సమస్యను పరిష్కరించామని, గ్రామ సచివాలయం నిర్మించామని, నాడు-నేడు పనులు చేయడం జరిగిందని తదితర పనులను వివరించారు. అనంతరం వాహనయాత్ర భీమవరం, నర్సింగపేట, పోచవరం, పోచవరం కాలనీల గ్రామాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు జడ్పిటిసి గుజ్జా విజయ, మండల జేసీఎస్ కన్వీనర్ ఆవుల మరియాదాస్, వైస్సార్సీపీ కన్వీనర్ ఆలూరి కోటయ్య, ఎంపీపీ పాయం రంగమ్మ, మేదు కార్పొరేషన్ డైరెక్టర్ దీకొండ గంగాధర్, ఎంపిటిసిలు అనంతలక్ష్మి, వైఎస్సార్సీపి నాయకులు భరతమూర్తి, కొమ్మని సునీల్, ఆరవ వెంకట రామారావు, ప్రజా ప్రతినిధులు , పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అకస్మాత్తుగా గిరిజనుడు మృతి

రాజవొమ్మంగి, మార్చి 2, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం తంటికొండ పంచాయతీ గింజర్తి గ్రామానికి చెందిన కొంగర భూపతిరెడ్డి (65)సం.లు ఆదివారం గ్రామంలో జరిగిన ఆదివ రాజులబాబు పండుగకు వెళ్ళి వచ్చి ఇంటి వద్ద అకస్మాత్తుగా మరణించాడని సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి తెలిపారు.గుండెపోటు వలనే మరణం సంభవించి ఉండవచ్చునని సర్పంచ్ అన్నారు. భూపతికి భార్య నాగమణి, కుమారుడు చిన్నబాబు ఉన్నారన్నారు. తంటికొండ సచివాలయం ఎనర్జీ అసిస్టెంట్గా భూపతిరెడ్డి కుమారుడు చిన్నబాబు పనిచేస్తున్నారు. భూపతిరెడ్డి మృతి పట్ల సర్పంచ్ సుబ్బలక్ష్మి సంతాపం తెలిపారు. రాజవొమ్మంగి మండలంలో గల విద్యుత్ సిబ్బంది పరశి రవి, లోవప్రసాద్, కిరణ్, రాంబాబు, పులిమెట్ల రమణ, దొర, తమ్మయ్య, బిట్టిబాబు పలువురు భూపతిరెడ్డి పార్థీవదేహానికి నివాళులు అర్పించి కుటుంబీకులను పరామర్శించారు.

# జీడిమామిడి తోటలకు కషాయాలు పిచికారీతో అధిక దిగుబడి సాధ్యం : ఎంపిఆర్పీ కె.అప్పలరాజు

రాజవొమ్మంగి, మార్చి 3, ప్రభాతవార్త



ప్రస్తుత వ్యవసాయ పద్ధతుల్లో జీడిమామిడి తోటలకు మూడు దశల్లో కషాయాలను పిచికారీ చేయడం వలన అధిక దిగుబడిని పొందవచ్చునని అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం కొమరాపురం క్లస్టర్ యం.సి. ఆర్పీ కోసూరి అప్పలరాజు తెలిపారు. జీడిమామిడి చిగురు దశలో నీమాస్త్రంపిచికారీ చేయడం వలన టీదోమ ముద్దు దశలో నివారణ అవుతుందన్నారు. ఎకరం తోటకు 100 లీటర్లు నీమాస్త్రంను పిచికారీ చేయాలన్నారు. రెండవదశలో మజ్జిగ ద్రావణాన్ని ఎకరానికి 200 లీటర్లు వంతున పిచికారీ చేయాలన్నారు. దీని వలన ఆకుమచ్చ బూజు తెగులు నివారణతో బాటు పిందె బాగా ఎదుగుదల, కాపు బాగా కాస్తుందన్నారు. 6 లీటర్లు మజ్జిగను ఐదు రోజులు పాటు పులియబెట్టి అనంతరం నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. మూడవదశలో గింజ ఎదుగుదలకు కోసం, నిమ్మకాయ ద్రావణాన్ని పిచికారీ చేయడంతో బీడిపిందెల నివారణ అవుతుందన్నారు. రైతులు పిచికారీకి ముందు సపోలను పొందాలన్నారు. 15 రోజుల కోసారి జీవామృతం మొక్కల మొదళ్లు వెళ్ళి నీడవాగంలో పోయడం వలన చిన్నవేరులకు జీవామృతం చేరి జీడిమొక్కలకు కావల్సిన పోషకాలు అందుతాయన్నారు. కొమరాపురం క్లస్టర్లో 440 మంది రైతులకు 1,121.47 ఎకరాల జీడితోటలకు సపోలను ఇవ్వున్నట్లు అప్పలరాజు వెల్లడించారు. ఈకార్యక్రమంలో రైతులు కె.తమ్మిరెడ్డి, జె.రాంబాబు, కె.బాల్టిబాబు, కె.రాంబాబు, కె.సాయి, కె.సత్యనారాయణ, కె.వీరబాబు పాల్గొన్నారు.

# మూడు పిహెచ్‌సిల్లో పల్స్‌పోలియో విజయవంతం

## పోలియో లేని సమాజమే ప్రభుత్వ లక్ష్యం : ఎంపిపి జి.వెంకటలక్ష్మి

రాజవొమ్మంగి, మార్చి 3, ప్రభాతవార్త



అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం లో గల రాజవొమ్మంగి, లాగరాయి, జెడ్డంగి పిహెచ్‌సిల పరిధిలో ఆదివారం జరిగిన పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతం అయ్యింది. పోలియో లేని సమాజమే ప్రభుత్వ లక్ష్యమని రాజవొమ్మంగి మండలపరిషత్ అద్యక్షురాలు గోము వెంకటలక్ష్మి అన్నారు. రాజవొమ్మంగి పిహెచ్‌సి పరిధిలో 1,337 మందికి 1,320 మంది పోలియోచుక్కలు వేసినట్లు డా. సుష్మ తెలిపారు. ఈకార్యక్రమంలో డా.సుష్మ, సిహెచ్‌ఓ పద్మావతి, హెచ్‌విలు రమాబాయి, లక్ష్మమ్మ, పార్మాసిస్ట్ అప్పలరాజు, హెల్త్‌అసిస్టెంట్‌సాగిన లక్ష్మయ్య, నలుగురు యం.యల్.హెచ్.పిలు, 19 మంది ఆశవర్కర్లు, 40 మంది అంగన్‌వాడీ వర్కర్లు, ఎఎన్ఎమ్‌లు విధులను నిర్వహించారు. కింద్రలో పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని రాజవొమ్మంగి మండలపరిషత్ అద్యక్షురాలు గోము వెంకటలక్ష్మి ప్రారంబించారు. లాగరాయి పిహెచ్‌సి పరిధిలో డా.నాగార్జున పర్యవేక్షణలో 549 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాల్సి ఉండగా 545 మందికి పోలియోచుక్కలు వేయడం జరిగిందని డా. నాగార్జున అన్నారు. సిహెచ్‌ఓ దైవకృపాచార్యులు, 27 మంది ఆశవర్కర్లు, ఐదుగురు ఎఎన్ఎమ్‌లు, అంగన్వాడీలు, ఇద్దరు యం.యల్.హెచ్.పిలు విధులను నిర్వహించారు. జెడ్డంగిపిహెచ్‌సిలో పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ ప్రారంబించారు. జెడ్డంగి పిహెచ్‌సి పరిధిలో 25 బూత్‌లు, నాలుగు రూట్‌లు, మొబైల్‌తో కలిపి 1,461 మందికి చిన్నారుల్లో 1,438 మందికి పోలియో చుక్కలు వేయడం జరిగిందని డా.యామిని ప్రియ, డా.నాగార్జున తెలిపారు. ఈకార్యక్రమంలో డా.యామిని ప్రియ, డా.నాగార్జున, లక్ష్మణరావు, బి.వి.రమణ, శ్యామూల్, 37 మంది ఆశవర్కర్లు,40 మంది అంగన్‌వాడీ వర్కర్లు, ఆరుగురు యం.యల్.హెచ్.పిలు, వైద్యసిబ్బంది విధులను నిర్వహించారు. వాతంగిలో జరిగిన పోలియో చుక్కలు కార్యక్రమాన్ని సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, వైస్ యంపిపి జుర్రా రాజేశ్వరి ప్రారంబించారు. గడుఓకుర్తి పంచాయతీ దోనెలపాలెంలో పోలియోచుక్కలు కార్యక్రమాన్ని సర్పంచ్ సవిరాల చంద్రుడు ప్రారంబించారు.

# మహాశివరాత్రి పూజలకు లబ్బర్తి శివాలయం సిద్ధం

రాజవొమ్మంగి, మార్చి 3, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం లబ్బర్తి పంచాయతీ లబ్బర్తి గ్రామానికి కిలోమీటరు దూరంలో మడేరు వాగు ఒడ్డునకొలువు దీరిన మల్లిఖార్జునస్వామి ఆలయాన్ని మహాశివరాత్రి పూజలకు సిద్ధం చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. లబ్బర్తి గ్రామం నుండి అడ్డతీగల మండల కేంద్రానికి వెళ్ళే మార్గంలో కిలోమీటరు సమీపంలో రహదారి ప్రక్కనే ఆలయం ఉంది. ప్రక్కనే వినాయకుని ఆలయం ఉంది. మహాశివరాత్రి సందర్భంగా ఈఆలయం వద్ద పూజలు, అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయని లబ్బర్తి గ్రామస్థులు అంటున్నారు. ఏకాంత వాతావరణంలో ఉన్న శివాలయం వద్ద మల్లిఖార్జునస్వామిని దర్శించుకోవడానికి ప్రతీ సోమవారం భక్తులు వస్తారు.

# నేడు బడదనాంపల్లిలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం

రాజవొమ్మంగి, మార్చి 3, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి గ్రామంలో 4తేదీ సోమవారం ప్యామిలీ డాక్టరు కార్యక్రమం జరుగుతుందనిరాజవొమ్మంగి పిహెచ్‌సి వైద్యాధికారులు డా.సుష్మ, డా.నాగార్జునలు తెలిపారు. బడదనాంపల్లి పంచాయతీలో అనారోగ్య సమస్యలతో ఉన్నవారు వైద్య సేవలను పొందాలని డా.సుష్మ తెలియజేస్తున్నారు.

# 5న లోదొడ్డిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

రాజవొమ్మంగి, మార్చి 3, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం లోదొడ్డి గ్రామంలో 5తేదీ మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జెడ్డంగి పిహెచ్‌సి వైద్యాధికారులు డా.యామినిప్రియ, డా.నాగార్జున లు తెలిపారు. హెచ్‌బి. బిపి, సుగర్, ఇసిజి, మలేరియా, డెంగ్యూ అన్ని రకాలు వ్యాధులకు ఉచితంగా వైద్యపరీక్షలను చేసి మందులను ఇవ్వడం జరుగుతుందని డా.యామినిప్రియ అన్నారు. ప్రజల వద్దకే వచ్చి అన్ని రకాలవైద్యసేవలను అందిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యసేవలను వినియోగించుకోవాలని అన్నారు.

# ఘనంగా బయ్యవరం ఉరుసు చందనోత్సం

కశింకోట,మార్చి 3, ప్రభాతవార్త



మండలంలోని బయ్యవరంలోని హాజరత్ మద్‌నీ ఔలియా దర్గా చందనోత్సవం శనివారం రాత్రి ఘనంగా జరిగింది. దర్గా వద్దకు రాష్ట్ర నాలుమూలల నుండి పెద్ద ఎత్తున ముస్లీంలు చేరుకొని దర్గా వద్ద పూజలు చేసారు.అలాగే హిందువులు కూడా పాల్గొని దర్గాలో గల బాబా సమాదిని దర్శించుకున్నారు. ఈ చందనోత్సవం ప్రతీ ఏటా నిర్వహిస్తారు.అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ,వైపీపీ అభ్యర్ధి మలసాల భరత్‌కుమార్,తెలుగుదేశం నాయుకుడు దాడి రత్నాకర్ తదితరుల పాల్గొని ప్రార్ధనలు చేసారు.వీరిని ముస్లీం పెద్దలు సాదరంగా ఆహ్వానించి సత్కరించారు.రాత్రి 10 గంటలకు ఖవ్వాలీ నిర్వహించారు.ఖవ్వాలీ ప్రోగ్రాం అందరిని ఆకట్టుకుంది.

# ఘనంగా శ్రీగౌరీ పరమేశ్వరుల మహోత్సవం

కశింకోట,మార్చి 3, ప్రభాతవార్త



మండల కేంద్రమైన కశింకోటలోని వెలంపేట శ్రీగౌరీ పరమేశ్వరుల మహోత్సవం శనివారం రాత్రి ఘనంగా జరిగింది. గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీగౌరీ పరమేశ్వరుల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ, వేగి గోపి,కాండ్రేగుల సతీష్, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్, మలసాల ధనమ్మ,రమణారావు,ఎంపీపీ కలగా లక్ష్మీగున్నయ్యనాయుడు తదితరులు గౌరీ పరమేశ్వరులను దర్శించుకన్నారు.వీరిని ఉత్సవ కమిటీ సభ్యులు సాదరంగా ఆహానించి స్వాగతం పలికారు. రాత్రికి గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కశింకోట సిఐ వినోద్‌బాబు ఆద్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసారు. ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కశింకోటలో పల్స్ పోలియో కార్యక్రమం

కశింకోట,మార్చి 3, ప్రభాతవార్త



ఈరోజు పల్స్ పోలియో కార్యక్రమం కశింకోట ప్రాదజమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ ఎస్ తిరుపతి రావు, యశోద స్థానిక పంచాయతీ కార్యలయాం లో ఎంపీపీ లక్ష్మి గున్నయ్య నాయుడు సర్పంచ్ జయ రజిని వైస్ ఎంపీపీ జ్యోతి జీరో టు ఫైవ్ ఇయర్స్ పిల్లలకి పోలియో చుక్కలు వేయడం జరిగింది.డాక్టర్ ఎస్ తిరుపతి రావు మాట్లాడుతూ కశింకోట పీహెచ్‌సి పరిధిలోని 41 టీమ్ ల ద్వారా 6250 పిల్లలకి గాను 5873 పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని చెప్పారు. ఈరోజు వేయించుకోకుండా మిస్ అయిన పిల్లలు ఎవరైన ఉంటే వాళ్ళకి రేపు ఎల్లుండి కూడా ఈ టీముల ద్వారా ఇంటికి సర్వే చేసి గృహ సందర్శన ద్వారా ఊర్లో తిరిగి వేయడం జరుగుతుందని తిరుపతిరావు చెప్పారు.అలాగే మొబైల్ టీం ద్వారా ఇటుక బట్టీల్లోని 5 బట్టీలలో ఏరియాల్లో తిరిగి ఈ మొబైల్ టీం వ్యాక్సిన్ వేసిందని తిరుపతి రావు చెప్పారు.93.96 శాతం ఈ రోజే కంప్లీట్ చేసామని ఎస్ తిరుపతి రావు చెప్పారు.ఈ కార్యక్రమంలో జోనల్ మలేరియా అధికారి డాక్టర్ శాంతి ప్రభ,వైద్య విస్తరణ అధికారి సత్యనారాయణ సూపర్వైజర్ స్టాఫ్ పారామెడికల్ సిబ్బ ంది,ఎంల్ హెచ్ పి,ఆశాలు అంగన్వాడి టీచర్లు వాలంటీర్లు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల అధ్యక్షులు తట్టా కృష్ణ పోలీసుల గృహ నిర్బంధం

కశింకోట,మార్చి 3, ప్రభాతవార్త



అన్ని రాజకీయ పార్టీలు కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్,పార్ట్ టైం విధానాల రద్దు కోసం పైన స్పష్టమైన రాజకీయ వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేస్తూ విశాఖపట్నంలో ఆదివారం జరగబోవు మహా గర్జన సభకు హాజరు కాకుండా మందోస్తు అరెస్టులు చేస్తున్నారు.అనకాపల్లి జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తట్టా కృష్ణను ఇంటి దగ్గర నిర్బంచారు. కనీసం తమ న్యాయమైన డిమాండ్లపైన కూడా మాట్లాడతానికి స్వేచ్ఛ ఇవ్వకుండా చేయడం సరైన విద్యానం కాదని సమగ్ర శిక్ష ఉద్యోగుల గౌరవ అధ్యక్షులు పూడి వెంకట్రావు తెలియజేశారు.సమగ్ర శిక్ష ఉద్యోగులు 22 రోజుల సమ్మె చేస్తే మీ డిమాండ్స్ నెరవేస్తున్నామని చర్చలు జరిపి కనీసం ఒక్క డిమాండ్ కూడా నేటికి నెరవేర్చలేదని సమగ్ర శిక్ష ఉద్యోగులు అవేదన వ్యక్త చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం మేల్కొని తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారించాలని కోరుతున్నారు.మార్చ్ 3,ఛలో విఖాఖ,మహాగర్జన డిమాండ్లు.రెగ్యులర్,సమాన పనికి సమాన వేతనం,ఉద్యోగ భద్రత, గ్రాడ్యూటీ,పెన్షన్‌పై అనుకూల ప్రకటన చేయాలి.వాటి అమలు వారి పార్టీల ఎన్నికల మేనిఫెస్టోలె వివరంగా పోందుపరచాలి.

# వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేయాలి

## పార్టీ శ్రేణులకు, గిరిజన ప్రజలకు వైవి సుబ్బారెడ్డి పిలుపు -గిరిజన ప్రాంత అభివృద్దే లక్ష్యంగా సిఎం జగన్ కృషి -అత్యధిక మెజార్టీతో విశ్వేశ్వరరాజును అసెంబ్లీకి పంపండి -సిద్ధం సభలో ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి పిలుపు

పాడేరు, మార్చి3, ప్రభాతవార్త




వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కో-ఆర్డి నేటర్, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాబోయే 45 రోజుల్లో ఎన్నికలను వైసిపి ఎదుర్కోబోతున్నామన్నారు.ఈ ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి నియమించిన పాడేరు అసెంబ్లీ ఇన్‌చార్జిగా ఉన్న మత్స్యరాస విశ్వేశ్వరరాజును మీ అందరూ ఆశీర్వదించి మంచి మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని వైవి సుబ్బారెడ్డి విజ్ఞాప్తి చేసారు. అదేవిధంగా పార్లమెంట్ అభ్యర్థిని కూడా మంచి మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఎందుకంటే రాష్ట్రంలో ఏవిధంగా అభివృద్ధి చెందుతుంతో దేశ వ్యాప్తంగా ప్రజలందరూ చూస్తున్నారని ఏ రాష్ట్రంలో జరగని అబివృద్ధి మన రాష్ట్రంలో జరిగిందన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతం అరకు



పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో వైసిపి ప్రభుత్వం ఎటువంటి సంక్షేమ కార్యక్రామ లు, ఎటువంటి అభివృద్ధి చేసిందో గుర్తు చేసుకో వలసిన అవరం ఉందన్నారు.గత ప్రభుత్వాలు గిరిజనులకు మేలు చేయాలనే ఆలోచనలు కూడా చేయలేదని సుబ్బారెడ్డి విమర్శించారు.అటువంటి పరిస్థితిలో రాష్ట్రముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన సిఎం జగన్మోహన్‌రెడ్డి నాలుగు సంవత్సరాల 10 నెలలు గిరిజనులపై,గిరిజన మహిళలపై గిరిజన ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టి గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఎన్నో కార్యక్రమాలు సిఎం చేపట్టారన్నారు. గిరిజన ప్రాంతంలో గిరిజనులకు ఎటువంటి లోటురాకుండా వారికి నాణ్యమైన విద్య,వైద్య రంగాల్లో గిరిజనులకు ఎటువంటి లోటు రాకుండా వేలా రూపాయలు డబ్బులు ఖర్చు పెట్టి వారికి మెరుగైన వైద్యం,మెరుగైన విద్య తీసుకువచ్చింది వైసిపి ప్రభుత్వం,సిఎం జగన్మోహన్‌రెడ్డి అని రాజ్యసభ సభ్యులు సుబ్బారెడ్డి అన్నారు.పాడేరులో 550 కోట్లతో మెడికల్ కాలేజీ నిర్మాణం జరుగుతుందని త్వరలోనే గిరిజనులకు వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు.గిరిజన ప్రాంతంలో ఉన్న ప్రజలు వైద్యానికి, కలెక్టర్ ఆఫీసుకు వెళ్లాలన్నా వందల కిలోమీటర్ల దూరంలో వెల్లాల్సి ఉండేదన్నారు.వారి సౌలభ్యం కోసం పాడేరు జిల్లా కేంద్రంగా గిరిజనులకు నిరంతరం అందుబాటులో ఉండేలా జిల్లాకలెక్టర్,జెసి,ఎస్పీ కొత్త జిల్లా ఏర్పాటు పాలన అందుబాటులో ఉండేలా చేసారన్నారు.అల్లూరి జిల్లాలో చేపడుతున్న సంక్షేమ పధకాలు ఇంకా మెరుగ్గా మారుమూల గిరిజన గ్రామాలకు ఒకటవ తారీకునే ఫింఛన్లు వాలంటీర్ల ద్వారా ఇంటికి వెళ్లి అర్హులకు ఇస్తున్నామని ఏరాష్ట్రంలో చేయలేని గొప్పగా మన రాష్ట్రంలో అమలు చేస్తున్నామన్నారు.దూరదృష్టితోని సిఎం ఈకార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు.అమ్మఒడి,రైతు భరోసా,అసరా,చేయూత,ఇలా ఎన్నో పధకాలు నేరుగా మీ అకౌంట్‌లో పడేలా సిఎం బటన్ నొక్కి మీకు అందిస్తున్నారని ఆయన తెలిపారు.రాబోయే రోజుల్లో మెరుగ్గా ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.గిరిజన ప్రాంతాల్లో ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ జగన్ చూపిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో మరింతగా పథకాలు మెరుగ్గా అందటానికి జగన్‌కు మద్దతుగా ప్రజలునిలబడాలన్నారు.రాష్ట్రంలో ఉన్నప్రతీ కుటుంబానికి ప్రభుత్వం పాలన వలన మేలు జరిగితే తప్పకుండా ఆశీర్వదించాలని అడుగుదామంటూ జగన్మోహన్‌రెడ్డి అన్నారన్నారు.175/175 వైసిపి అభ్యర్థులు గెలిచే విధంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు అందరూ కృషి చేయాలని వైవి సుబ్బారెడ్డి కోరారు.పాడేరు నియోజకవర్గంలో 500 కోట్లతో వివిద అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి చేపట్టాన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పధాలపై సుబ్బారెడ్డి వివరించారు.రాష్ట్ర ఐటి శాఖా మాత్యులు,విశాఖ ఉమ్మడిజిల్లా వైసిపి డిప్యూటీ రీజన్ కో ఆర్డినేటర్ గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల సంగ్రామంకు సంబం దించి ఏ విధంగా విజయం సాధించాలి ప్రజలకు ఏం చెప్పి మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించమని అడగాలనే దానిపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 70 సంవత్సరాల స్వతంత్ర్య భారతదేశంలో ఏ ప్రభుత్వంలో జరగని గిరిజనాభివృద్ధి వైసిపి ప్రభుత్వంలో చేపట్టిన ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డి కేదక్కిందన్నారు.ఉమ్మడి విశాఖ జిల్లాలో జిల్లా కలెక్టర్‌ను కలవాలన్నా,జాయింట్ కలెక్టర్‌ను కలవాలన్నా అలాగే వైద్య పరంగా అనేక ఇబ్బందులు ఉన్నా ఈ ప్రాంత గిరిజనులు విశాఖ రావలసి ఉండేదని అలాంటిది జిల్లా కలెక్టర్ మీకు అందుబాటులో ఉండేలా పాడేరులో జిల్లా కేంద్రాన్ని,శాశ్వతంగా వైద్య సమస్యలు పరిష్కరించే దిశంగా పాడేరులో మెడికల్ కాలేజీ మంజూరు చేసి దానిని శరవేగంగా అందుబాటులోకి తీసుకువస్తున్న చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.కొత్తగా అల్లూరి జిల్లాను ఏర్పాటు చేసి ప్రజలకు పరిపాలన అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత సిఎం జగన్ దేనన్నారు.గిరిజన ప్రాంతంలో జిల్లా కలెక్టర్ ఎలా ఉంటారో తెలియని స్థితిలో ఉంటే కొత్త జిల్లా ఏర్పాటు చేసి కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను నియమించి గిరిజనులకు అందుబాటులో ఉండేలా సిఎం జగన్ చేసరన్నారు.అల్లూరి జిల్లా ఏర్పాటు అయిన మొదటి సారిగా ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు మొట్టమొదటి సారిగా గిరిజన ప్రాంతంలో జెండా ఎగురవేసే అవకాశం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాకు అవకాశం ఇవ్వడం ఎంతో అదృష్టంగా బావిస్తున్నానన్నారు.గిరిజన ప్రాంతం అభివృద్ధికి సిఎం జగన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. ఎన్నో సంవత్సరాలు సమస్యగా ఉన్న మారుమూల కిల్లంకోట ప్రాంతంలో ఎమ్మెల్యే చొరవతో బ్రిడ్జి నిర్మాణానికి సిఎం జగన్ నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. సంక్షేమ కార్యక్రమాల విషయానికి వస్తే ఫెన్షన్ దగ్గర నుంచి అన్ని సంక్షేమ కార్యక్రమాలు ఇంటికే చేరుతున్నా యన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా మార్చామన్నారు.గిరిజన ప్రాంతంలో కార్పోరేట్ విద్యను గిరిజన విద్యార్థులకు అందిస్తున్నామన్నారు.పాఠశాలల్లో ఎన్నో సౌకర్యాలు వైసిపి ప్రభుత్వం కల్పించిందన్నారు.గిరిజనులంటే గిరిజన ప్రాంతాలన్నా సిఎం జగన్మోహన్‌రెడ్డికి ఎంత ఇష్టమో మీ అందరికీ తెలుసు సిఎం జన్మదినవేడుకలు కూడా చింతపల్లిలో గిరిజనుల మద్య జరుపుకున్నారంటే ఈ ప్రాంతంపై ఆయనకు ఎంత అబిమానం ఉందో అందరూ అర్ధం చేసుకోవాలన్నారు.వైసిపి ప్రభుత్వం, సిఎం జగన్ ఆలోచన విధానాలు గిరిజనాభివృద్ధికి చేస్తున్న కృషిని పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఎంత మంది కలిసినా ఎంతమంది వచ్చినా జగన్మోహన్‌రెడ్డిని టచ్ చేయలేరని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పష్టం చేసారు.రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఉంటాయని ఆ రెండు ఓట్ల సంబందించిన రెండు బటన్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ విజ్ఞాప్తి చేసారు.వైసిపిగెలుపు కోసం ప్రతీ ఒక్కరూ కష్టపడి మళ్లీ సిఎంగా జగన్మోహన్‌రెడ్డిని గెలిపి ంచాలన్నారు. రాష్ట్రంలో మొదటిగా పులివెందుల తర్వాత గెలుచుకునే సీట్లు గిరిజన ప్రాంతాల్లో ఉన్న సీట్లే అన్నారు.ఈ ఎన్నికల్లో వైసిపి గెలిపించడానికి ప్రతీ ఒక్కరూ సిఎం జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలన్నారు.ఈ సభలో పాడేరు ఎమ్మెల్యే,అరకు పార్లమెంట్ సమన్వయ కర్త కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం అభివృద్ధి,సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందించిన చేయూత మరిచిపోలేనని భాగ్యలక్ష్మి అన్నారు.పాడేరుకు మెడికల్ కాలేజీ ఇవ్వడం ఒక చరిత్ర అన్నారు.గతంలో పోల్చుకుంటే చాలా విషయాల్లో గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. ఈ సభలో అరకు ఎంపి మాధవి మాట్లాడుతూ అరకు,పాడేరులో వైసిపి జెండా ఎగరాలన్నారు. ఈ సభలో అరకు ఎమ్మెల్యే ,జిల్లా అధ్యక్షులు చెట్టి పాల్గుణ మాట్లాడుతూ పాడేరు అసెంబ్లీకి 50 వేల మెజార్టీతో ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరాజు గెలిపించాలని చెట్టిపాల్గుణ కోరారు. పాడేరు జూనియర్‌కళాశాల మైదానంలో పాడేరు వైసిపి సమన్వయ కర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సమన్వయ కర్తగా తనను నియమించిన సిఎం వైఎస్ జగన్‌కు,వైవి సుబ్బారెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ జీవితాంతం రుణపడి ఉంటానని విశ్వేశ్వరరాజు అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ పూర్తిగా నెరవేర్చిన నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సంక్షేమ పథకాలను మారుమూల గ్రామాల్లో ప్రచారం చేసి మరింతగా వైసిపిని బలోపేతం చేయాలన్నారు.175/175 స్థానాలు జగనన్నకు అందించవడానికి అందరూ కృషి చేయాలన్నారు.ఎన్నికలకు ఎన్నిపార్టీలు ఏకమైనా సింహం సింగల్‌గా వస్తుందన్నారు.ఎన్నికలకు అందరూ సిద్ధం అంటూ విశ్వేశ్వరరాజు పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర,మాజీ మంత్రులు పసుపులేటి బాలరాజు,మత్స్యరాస బాలరాజు,పాడేరు అసెంబ్లీ వైసిపి పరిశీలకులు ఫరూక్,జిసిసి చైర్‌పర్సన్ డాక్టర్ శోభా స్వాతిరాణి,ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు పాడేరు నియోజకవర్గానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు, జెడ్పీటిసిలు,ఎంపిపిలు,సర్పంచులు వివిదకార్పోరేట్ చైర్మన్లు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.అనంతరం సుబ్బారెడ్డికి,మంత్రి అమర్‌నాథ్‌లకు పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,డా.నరసింగరావు,సమన్వయకర్త విశ్వేశ్వరరాజు,జెడ్పీటిసి శివరత్నం తదితరులు శాలువాలు కప్పి బొకెలను అందజేసి ఘనంగా సత్కరించారు.

## విశాఖ స్టీల్‌ప్లాంట్ అంశాన్ని రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలో పెట్టాలి

గాజువాక, మార్చి 3, ప్రభాతవార్త



విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ విశాఖ ఉక్కు కర్మాగారం అంశాన్ని రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలో పెట్టాలని ఉక్కు కార్మికులు డిమాండ్ చేశారు. కేంద్రం ప్రకటించిన విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీ కరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కార్మిక సంఘాలు ఆదివారం మహా పాదయాత్ర చేపట్టాయి. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో కూర్మన్న పాలెం ఆర్చి నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు ఈ మహాపాదయాత్ర కొనసాగింది. ఇందులో కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, పెద్ద సంఖ్యలో మహాపాదయాత్రలో పాల్గొన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను తక్షణమే ఉపసంహరిం చుకోవాలని నినాదాలు చేస్తూ పాదయాత్ర చేశారు. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకూ ఉద్యమాన్ని కొనసాగిస్తామని కార్మికులు తేల్చి చెప్పారు. విశాఖ ఉక్కుకు తుప్పు పట్టిస్తున్న సీఎం జగన్ 1116 రోజులు నుంచి ఉద్యమిస్తున్నా కేంద్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరోనా సమయంలో దేశానికి ప్రాణవాయువు ఇచ్చిన స్టీల్ ప్లాంట్ ప్రాణం తీస్తున్నారని ఆగ్రహి స్తున్నారు. స్టీల్‌ప్లాంట్ నుంచి 7.2 మిలియన్ టన్నుల ఉత్పత్తి నుంచి 2.8 టన్నులకు పడిపోయిందని అన్నారు. ఇంకా నిర్వాసితులకు న్యాయం చేయలేదని వచ్చే ఎన్నికల్లో స్టీల్‌ప్లాంట్ కోసం ఆలోచించిన పార్టీ కోసమే విశాఖ స్టీల్ కార్మికులు ఆలోచిస్తారమని తెలిపారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా 75వేల మందికి ఉపాధి కల్పిస్తున్న విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు కేంద్రం ఒక్కో అడుగూ ముందుకెళ్తుంటే దాన్ని ఆపేందుకు సీఎం జగన్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదు. తిరిగి తెరచాటున విశాఖ ఉక్కు గొంతు కోసేందుకు ప్రయత్నిస్తోంది. ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తే ఎక్కడ కేంద్రానికి కోపం వస్తుందే మోనన్న భయంతోనే ఒక్కమాట కూడా అనడం లేదని మండి పడ్డారు. ప్రైవేటు స్టీల్ కర్మాగారాలకు అడిగిన వెంటనే ఇనుప ఖనిజం, బొగ్గు గనులు కేటాయిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ ఉక్కును మాత్రం పట్టించుకోవడం లేదు. సీఎం జగన్ ఒడిశా, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రులతో మాట్లాడిన పాపాన పోలేదు. ప్రస్తుతం ప్లాంటుకు సొంత గనుల్లేక ఎన్ఎండీసీ నుంచి ఇనుప ఖనిజం తెచ్చుకుంటోందని తెలిపారు. బీజేపీ తప్ప మిగిలిన అన్ని రాజకీయ పార్టీలు మహాపాదయాత్రలో పాల్గొన్నాయి. కూర్మన్న పాలెం నుంచి ఎన్ఏడీ కూడలి మీదుగా జీవీఎంసీ వరకు జరిగిన మహా పాదయాత్రలో కార్మికులకు మహిళలు, యువకులు పువ్వులు వేసి స్వాగతం పలికారు. పాదయాత్రలో వివిధ పార్టీ ప్రముఖులుతో పాటు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మేయర్ హరి వెంకట కుమారి, విశాఖ టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, గాజువాక వైసీపీ ఇంచార్జి ఉరకూటి చందు, మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి స్టీల్‌ప్లాంట్ కార్మిక సంఘాల నాయకులు అయోధ్య రామ్, ఆదినారాయణ, సీహెచ్ నరసింగరావు, రామచంద్ర, మస్తానప్పలు పాల్గొన్నారు.

## తగ్గేదేలే...

అనకాపల్లి, మార్చి 3, ప్రభాతవార్త

నియోజకవర్గంలోని అందరి చూపు మాజీ మంత్రులు దాడి వీరభద్రరావు, కొణతాల రామకృష్ణ వైపే ఉంది. రాజకీయ రంగ ప్రవేశానికి ముందు వీరిరువురూ గురుశిష్యులు అయినప్పటికీ తర్వాత వీరు వేర్వేరు పార్టీలకు నాయకత్వం వహించడంతో బద్ధ శత్రువులు మారిపోయారు. ఇద్దరూ కూడా తెలుగు దేశం, కాంగ్రెస్, వైసీపీలో రాష్ట్ర స్థాయిలో చక్రం తిప్పినవారే. తెలుగు దేశంలో దాడి, కాంగ్రెస్‌లో కొణతాల కీలక స్థానాల్లో ఉండేవారు. తర్వాత కొణతాల కాంగ్రెస్‌ను వీడి వైసీపీలో ప్రవేశించారు. చంద్రబాబుతో విభేదాలు వచ్చి దాడి కూడా వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఇరువురి ఆధిపత్య పోరు మళ్ళీ ఇక్కడా మొదలైంది. జగన్‌తో విభేదాల కారణంగా గత ఎన్నికల్లో ఆ పార్టీ నుంచి బయటకు వచ్చి దేశం పార్టీ కి పరోక్షంగా మద్దతు పలికారు. ఎన్నికల అనంతరం కొణతాల ఏమైపోయారో తెలియదు. ఈ ఎన్నికల్లో హఠాత్తుగా రంగ ప్రవేశం చేసి అనూహ్యంగా జనసేన పార్టీలో చేరి టిక్కెట్ తన్నుకుపోవడం సంచలనం సృష్టించింది. వైసీపీలో దాడికి ఎమ్మెల్సీ ఇస్తానని జగన్ హామీ ఇచ్చి మాట తప్పారు. సీనియర్‌గా దాడి సేవలను కూడా జగన్ వినియోగించుకోలేదు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి కూడా అలంకార ప్రాయంగా మారింది. మరోవైపు మంత్రి అమర్‌తో విభేదాలు నెలకొన్నాయి. అయినప్పటికీ ఈ ఎన్నికల్లో తన కుమారులలో ఒకరికి టిక్కెట్ దక్కుతుందని సహనంతో ఎదురు చూసారు. కాని అనూహ్యంగా మలసాల భరత్‌కు టిక్కెట్ ఖరారు చేయడంతో ఇక అందులో కొనసాగడం వలన ఉపయోగం లేదని తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. ఈ ఎన్నికల్లో దేశం పార్టీ నుంచి మాజీ ఎమ్మెల్యే పీలా కాని దాడి కాని బరిలోకి దిగుతారని అంతా భావించారు. అనూహ్యంగా కొణతాల ఉమ్మడి అభ్యర్థిగా ఖరారు కావడంతో తెలుగు దేశం పార్టీలో సంక్షోభం ఏర్పడింది. కొణతాల కు మద్దతు పలికేది లేదని పీలా వర్గీయులు రోడ్డు ఎక్కారు. దీంతో కొణతాలకు పూర్తి స్థాయిలో తెలుగుదేశం పార్టీ నుంచి ఓటు బదలాయింపు అన్నది జరగదని తేలిపోయింది. పోనీ టిక్కెట్ దక్కించుకున్న కొణతాల దేశం పార్టీ శ్రేణులను కలుపుకునే ప్రయత్నాలు చేయకపోవడం ఇరు పార్టీల మధ్య మరింత దూరం పెంచింది. జిల్లా పార్టీ అధ్యక్షుడు బుద్ద నాగజగదీష్ తానే చొరవ తీసుకుని కొణతాలను కలిశారు. రెండు రోజుల క్రితం కొణతాల పీలా క్యాంపు కార్యాలయంకు వచ్చి కలిశారు. అయితే దాడిని మాత్రం కలుపుకువెళ్లే ప్రయత్నం చేయకపోవడం దేశం పార్టీ శ్రేణులకు మింగుడు పడలేదు. వాస్తవానికి టిక్కెట్ దక్కించుకున్న కొణతాల దేశం, జనసేన నాయకుల ఇళ్లకు వెంటనే వెళ్లి మర్యాదపూర్వకంగా కలవాలి. జగదీష్, పీలాను కలిసిన కొణతాల దాడి విషయం వచ్చేసరికి పట్టనట్లుగా ఉండిపోయారు. దాడి కూడా ఈ విషయమై ఎటువంటి వ్యాఖ్యలు చేయకుండా గుంభనంగా వ్యవహరిస్తుండడంతో దేశం, జనసేన పొత్తు ఎటు దారి తీస్తుందోనని పలువురు ఆశక్తిగా తిలకిస్తున్నారు. ఇద్దరికి ఇద్దరు తగ్గేదేలే అని వ్యవహరిస్తుండటం గెలుపుపై ప్రభావం చూపుతుందని ఇరు పార్టీల శ్రేణులు భావిస్తున్నారు.

## పాడేరులో ఘనంగా సిద్ధం సభ

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో నియోజకవర్గ ఇంచార్జి శ్రీ మత్సరాస విశ్వేశ్వరరాజు ఆధ్వర్యంలో జరిగిన సిద్ధం సభలో పాల్గొని నాయకులు, కార్యకర్తలనుద్దేశించి ఉత్తరాంధ్ర ఇంచార్జి, రాజ్యసభ సభ్యులు డా.వైవీ సుబ్బారెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి గుడివాడ అమర్నాథ్, అరకు ఎంపీ మాధవి, అరకు పార్లమెంట్ ఇంఛార్జి కె.భాగ్యలక్ష్మి, జిల్లా ప్రెసిడెంట్ శెట్టి పాల్గుణ, జడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర, ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాల్లో పల్స్‌పోలియో



పీఎం పాలెం, మార్చి 3, ప్రభాతవార్త

డా.ఎ.మల్లికార్జున, ఐఏఎస్, జిల్లా కలెక్టర్, విశాఖపట్నం వారు డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారి అధ్వర్యం లో యుపిహెచ్‌సి స్వర్ణ భారతిలో పల్స్ పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని ఆరోగ్య కేంద్రములలోను, గ్రామ సచివాలయంల లోను, పల్స్ పోలియో బూత్‌లలో 0-5 సం. వయస్సు గల 2,08,163 మంది రెండు పోలియో చుక్కలు చొప్పున వేయాలని, 1002 పోలియో బూత్‌లు, 74 మొబైల్ యూనిట్‌లు పనిచేస్తున్నట్లు తెలియచేశారు. 4,220 మంది వాక్సినేటర్లు, 92 మంది పర్యవేక్షణ సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరములలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని తల్లితండ్రులను కోరారు. పోలియో చుక్కలు వేయని పిల్లలకు రేపు, ఎల్లుండి కూడా పట్టణ ప్రాంతంలో గృహ సందర్శన ద్వారా పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని అన్ని లైన్ డిపార్ట్మెంట్స్ వారి సహకారంతో పోలియో చుక్కలు అందించాలని ఆదేశించారు. డా.పి.జగదీశ్వర రావు వారు మాట్లాడుతూ పోలియో చుక్కలు 0-5 సం.లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా వేయించాలని తల్లితండ్రులు ప్రయాణంలో ఉన్నప్పటికీ ఆర్టీసి బస్ స్టాండ్స్, రైల్వే స్టేషన్, ఎయిర్ పోర్ట్ పరిసరాలలో ట్రాన్సిట్ బూత్‌లు ఏర్పాటు చేశామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డా.ఎస్.జీవన రాణి, జిల్లా ప్రోగ్రాం అధికారులు, బి.నాగేశ్వరరావు, డెమో, యుపిహెచ్‌సి వైద్యాధికారి, సయ్యద్ బేగం, హెల్త్ ఎడ్యుకేటర్, శశిభూషణ్, డిపిఓనాగభూషణం, ఎంపిహెచ్‌ఈఓ పాల్గొన్నారు.

## పిల్లా మంగమ్మ వెంకటరావు ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

పీఎం పాలెం, మార్చి 4, ప్రభాతవార్త



7వ వార్డు కార్పొరేటర్ పిల్లా మంగమ్మ వెంకటరావు ఆధ్వర్యంలో పిలకవనిపాలెంలో శంకరమం సూపర్ క్యాలెండరును ఆవిష్కరిం చారు. టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ నిర్వాహక కార్యదర్శి పిల్లా వెంకటరావు 7వ వార్డు అధ్య క్షులు పిల్లా నరసింగరావు, వార్డు సెక్రెటరీ కానూరి అచ్యుతరావు భీమిలి పార్లమెంట్రి కార్యదర్శి నాగోతి సూర్యప్రకాష్ యూనిట్ ఇంచార్జి పిల్లా రాము యువత అధ్యక్షులు మామిడి దుర్గారావు బిసి సెల్ అధ్యక్షులు పోతిన బుజ్జి మహిళ అధ్యక్షులు లోడగల భవాని బూత్ కన్వీనరలు టీడీపి శంకర్ మనిగమ్ కుమార్ సురేష్ శ్రీను మండ రమేష్ భాస్కరావు మలువలస రాము నాగేశ్వరావు టేకుపూడి నరసింగరావు ఉప్పు లక్ష్మి లక్ష్మి సత్యవతి రాంబాబు రోజా యూనిట్ ఇంచార్జిలు నాయకులు పాల్గొన్నారు.



మండలంలోని దోషాలపాడు గ్రామంలో ఆంజనేయస్వామి వార్షికోత్సవం సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న నియోజకవర్గ సమన్వయకర్త, శాసనసభ్యులు కంబాల జోగులు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణతోపాటు అయినంపూడి బంగారాజు, పాడగట్ల పాపారావు, లోడగల చంద్రావు, వెలగా ఈశ్వరరావు, అల్లాడ కొండబాబులు ఉన్న దృశ్యం...(నక్కపల్లి: ప్రభాతవార్త)

## యువతి, యువకుడు ఆత్మహత్య..



అనంతగిరి, మార్చి 3, ప్రభాతవార్త

అనంతగిరి మండలంలోని బొర్రా పంచాయితీ కటికి రహదారి కరకవలస గ్రామ సమీపంలోని ఆదివారం సాయింత్రం ఓ చెట్టుకు యువతి, యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు అటువైపుగా వెళ్లిన పశువుల కాపరులు చెట్టుకు వేలాడుతున్న యువతి, యువకుడు మృతదేహాలు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందించారు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పోలియో చుక్కలు వేయిస్తున్న సర్పంచ్ బొజ్జయ్య

రంపచోడవరం, మార్చి 3, ప్రభాతవార్త



ఆదివారం రంపచోడవరం పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ మంగా బొజ్జయ్య ఐదు సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి దగ్గరుండి పోలియో చుక్కలు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయించాలని, ఏజెన్సీనీ పోలియో రహిత గ్రామాలుగా చేసే విధంగా ప్రతి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని సర్పంచ్ మంగా బొజ్జయ్య కోరారు. ఈ కార్యక్రమం మూడు రోజుల జరుగుతుందని మరో రెండు రోజులు ఏఎన్ఎంలు ఆశలు ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## 49వ వార్డులో పోలియో కార్యక్రమం



మాధవధార, మార్చి 3, ప్రభాతవార్త

49వ వార్డులో పోలియో ఆదివారం పురష్కరించుకొని వార్డు పోలియో కేంద్రాలలో సూర్యనగర్-1 అంగనవాడి కేంద్రం, అల్లరి సీత రామరాజు నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాలను జి.వి.ఎమ్.సి. డిప్యూటీ ఫ్లోర్ లీడర్ 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకర రావు సందర్శించి, పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ అల్లు శంకరరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చినెల మొదటి ఆదివారం, పోలియో ఆదివారంగా పరిష్కరించుకొని భారతదేశం పోలియో రహిత దేశంగా పిల్లలకు పోలియో నుండి రక్షణ కలిపించే విధంగా నిండు జీవితానికి 2 చుక్కలు కార్యక్రమం ద్వారా అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5సం.ల వయస్సు గల పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని, పోలియో చుక్కలు వేయడం వలన పిల్లలకు అంగవైకల్యం దరి చేరనివ్వకుండా ఎదుర్కొనే ఎకైక మార్గమని, ప్రతి డోసు ఎంతో ముఖ్యమని, ప్రజా ఆరోగ్య దృష్ట్యా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్ర నెడ్ క్యాబ్ చైర్మన్, ఉత్తర సమన్వయ కర్త కె.కె.రాజు సూచనల మేరకు వార్డులో పోలియో కేంద్రాలు సందర్శంచడం జరుగుతుందని, అందరు అవగాహన కలిగి రాష్ట్రం నుంచి పోలియో మహమ్మారిని పారద్రోలి పిల్లల బంగారు భవిష్యత్తుకు నాందిపలుకుతూ, నేటి బాలలలే రేపటి పౌరులుగా తీర్చిద్దిదే బాధ్యత ప్రతి ఒక్క తల్లిదండ్రులపై వున్నదని అందుబాటులో లేనివారి కోరకు ప్రతి సచివాలయ పరిధిలో మాడూ రోజులు ఇంటి వద్దకు వచ్చి పోలియో చుక్కలు వేసే సదుపాయం వున్నందున సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర భట్టరాజు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.రవికుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్ ఐ.రవికుమార్, డా.కె.పి.నాయుడు, అంగనవాడి టీచర్ రేణుక, సి.హెచ్.శ్రీను, కె.కిషర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు శత శాతం పోలియో చుక్కల ప్రక్రియ పూర్తి చేయాలి

### సోషల్ మీడియా కన్వీనర్ కొంకిపూడి రామకృష్ణ -వాల్తేరు ఎంపీపీ పాఠశాలలో ఘనంగా పోలియో చుక్కల కార్యక్రమం

పాయకరావుపేట, మార్చి 3,ప్రభాతవార్త



జాతీయ పోలియో చుక్కల కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు శతశాతం పోలియో చుక్కల పూర్తికి విధిగా కృషి చేయాలని నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కొంకిపూడి రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. మండలంలోని పాల్తేరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పీహెచ్‌సీ ఆరోగ్య విస్తరణ అధికారి కృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న ఆయన చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతానికి అంతా కృషి చేయాలని సోషల్ మీడియా కన్వీనర్ రామకృష్ణ సూచించారు.వైఎస్ఆర్సిపి నాయకులు దేవవరేపు వాసు, అంగన్వాడి టీచర్ కొంకిపూడి సావిత్రి, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

అనకాపల్లి, మార్చి 3, ప్రభాతవార్త



గౌరీ ఉద్యోగుల సంక్షేమ సంఘం, తుమ్మపాల ఆధ్వర్యంలో అనకాపల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్స్ లోని 10వ తరగతి విద్యార్థులకు టావెంట్ టెస్ట్ ఆదివారం నిర్వహించారు. మండలంలోని తుమ్మపాల, మార్టూరు, మామిడిపాలెం, కొండుపాలెం, చింతనిప్పుల అగ్రహారం, కొప్పాక, టిఆర్ కోలనీ, కూండ్రం, దిబ్బపాలెం, సీతానగరం గ్రామాల నుండి 378 మంది విద్యార్థులు పరీక్షలో పాల్గొన్నారు. విద్యార్థులకు పోటీపరీక్షల స్ఫూర్తిని పెంపొందించుటకు గాను ఈ పరీక్షను నిర్వహించినట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు. పోటీ పరీక్షలలోని మెలకువలు తెలుసుకొనుటగాను ఇంగ్లీషు, తెలుగు మీడియంలు ఓఎంఆర్ షీట్లు ఉపయోగించి ప్రభుత్వ పోటీ పరీక్షలు మాదిరిగానే నిర్వహించబడినది. ఈ ప్రతిభ పరీక్షలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇప్పటికే సంఘం ద్వారా అనేక విద్యా, వైద్య, సంక్షేమ కార్య క్రమాలు, గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, గ్రామం లోని విద్యార్థులుకు గ్రామర్ క్లాసులు జికె క్లాసులు, కాంపిటేటివ్ పరీక్షలకు కోచింగ్ నిర్వహించడం ద్వారా విదాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు సంఘ అధ్యక్షుడు ఆదారి నారాయణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఆళ్ళ గోవిందరావు, ఉపాదక్షులు రాపేటి సూర్య ప్రకాష్, ప్రధాన కారదర్శి కె.జోగఅప్పారావు, కార్యక్రమ నిర్వాహకులు పీలా నారాయణ రావు, బికెవి. గోవిందరావు, కె.నరసింహారావు, ఆదారి గోవిందరావు, కోశాధికారి మళ్ళ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. బుచ్చయ్యపేట మండల విద్యాశాఖ అధికారి బికెఎస్ విశ్వేశ్వరరావు ఈ పరీక్ష నిర్వహించారు.

## పల్స్ పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే కంబాల జోగులు

నక్కపల్లి, మార్చి 3, ప్రభాతవార్త



మొదటి విడత ప్రతిష్టాత్మంగా ఏర్పాటు చేసిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసి మండలంలోని గుల్లిపాడు గ్రామంలో గుడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుకన్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాన్ని రాజం శాసనసభ్యులు పాయకరావుపేట నియోజక వర్గ వైకాపా సమన్వయకర్త కంబాల జోగులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు ఐనంపూడి మణి రాజు, పొడగట్ల పాపారావు, జిల్లా వైకాపా కార్యదర్శి లోడగల చంద్రావు, వైకాపా నాయకులు అల్లాడ కొండబాబు, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు కొప్పిశెట్టి హరిబాబు తదితరులు ఉన్నారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు చాలా అవసరం

### జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు -పెంటకోటలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం



పాయకరావుపేట మార్చి 3,ప్రభాతవార్త

సున్నా నుంచి 5 సం.లోపు చిన్నారులకు పోలియో చుక్కలు చాలా కీలకమని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామరావు అన్నారు. స్థానిక పీహెచ్‌సి వైద్య అధికారి డా.ఆర్.అప్పలనాయుడు అధ్వర్యంలో మండలంలోని పెంటకోటలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామరావు మాట్లాడుతూ సున్నా నుంచి ఐదేళ్ల లోపు చిన్న పిల్లలు పోలియో బారిన పడకుండా ఉండేందుకు వీలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోలియో చుక్కల ప్రక్రియ విజయవంతానికి చిన్నారుల తల్లిదండ్రులు సహా వైద్య సిబ్బంది తమ వంతు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏ ఒక్కరిని విడిచిపెట్టకుండా శతశాతం చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు బాధ్యత తీసుకోవాలని వైసిపి నాయకులు చిక్కాల రామారావు వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేపల నాగమణి తాతాజీ, ఏఎన్ఎం చినతల్లి, మండల వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పిల్లలకు పల్స్ పోలియో



పాడేరు, మార్చి 3, ప్రభాతవార్త

పాడేరు మండలంలో మేజర్ పంచాయతీ కొట్టగుల్లి ఉషారాణి లోచలపుట్టు అంగన్వాడి సెంటర్లో 141 పిల్లలకు ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పల్స్ పోలియో సర్పంచ్ ఉషారాణి చేతుల మీదుగా జరిగినది.తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు, హెల్త్ అసిస్టెంట్ అలీషా, ఎంఎల్‌హెచ్‌పి లీల వేణి, అంగన్వాడి టీచర్ విజయ, ఆశా వర్కర్ విజయ కుమారి, చిన్న తల్లి, అరుణ, గ్రామ ఆడపడుచులు అధిక సంఖ్యలో పిల్లలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో పట్టపగలు గిరిజన యువకుడి దారుణ హత్య

### మద్యం మత్తులో కత్తితో పొడిచి గిరిజన యువకుడ్ని హతమార్చిన సాధువు -డబ్బులు విషయంలో ఇరువురి మధ్య ఘర్షణ -మద్యం మత్తులో సహనం కోల్పోయి గిరిజన యువకుడిని హతమార్చిన సాధువు -పోలీస్ స్టేషన్‌కు కొత్తవేటు దూరంలో ఘటన -మృతుడి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు -మృతదేహాన్ని ముంచంగిపుట్టు ఆసుపత్రి మార్చురీకి తరలింపు

ముంచంగిపుట్టు, మార్చి 3, ప్రభాతవార్త





మండల కేంద్రంలో పార్కు ఎదురుగా పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో పట్టపగలు మద్యం మత్తులో ఒక సాధు సహనం కోల్పోయి గిరిజన యువకుడిని కత్తితో అతి కిరాతకంగా పొడిచి హతమార్చిన ఘటన ఆదివారం మధ్యాహ్నం 3గం.ల సమయంలో మండల కేంద్రంలో చోటుచేసుకుంది. అందుకు సంబంధించి ముంచంగిపుట్టు ఎస్సై కే.రవీంద్ర అందించిన సమాచారం మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ముంచంగిపుట్టు మండలం జార్జుల పంచాయితీ సంత వీధి గ్రామానికి చెందిన వంతల బలరాం(27) అనే యువకుడు మండల కేంద్రంలో గల వంతల జమున అనే మహిళ ఇంటికి ఆదివారం మధ్యాహ్నం రాగా ఆ ఇంట్లో అప్పటికే పూటగా మద్యం తాగి ఉన్న కర్ణాటక రాష్ట్రం ఉడిపి తాలూకా, జిల్లా అంబల్ పడి గ్రామానికి చెందిన పూజారి మోహన్(50) అనే సాధువు ఉన్నాడని అయితే వారి ఇరువురి మధ్య డబ్బుల విషయంలో ఘర్షణ జరగడంతో సహనం కోల్పోయిన పూజారి మోహన్ తన వద్ద ఉన్న కత్తితో సంత వీధి గ్రామానికి చెందిన వంతాల బలరాం అనే గిరిజన యువకుడ్ని మెడ పైన ఛాతి భాగంలో పొట్ట భాగంలో గట్టిగా పొడవడంతో కొనఊపిరితో ఇంట్లోంచి బయటకు వచ్చి ఇంటి సందులో పడి రక్తపు మడుగులో కుప్పకూలి బలరాం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా అప్పటికే బలరాం మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి మృతుని అన్న వసంతాలు. జగన్నాథం పోలీసులకు అందించిన ఫిర్యాదులో వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తన తమ్ముడైనటువంటి వంతల బలరాం పాలగుండ అమ్మేందుకు సంత వీధి గ్రామం నుండి ముంచంగిపుట్టు వెళ్ళాడని సాయంత్రం మూడు గంటల సమయంలో తన తమ్ముడిని ఎవరో హత్య చేశారని 108 సిబ్బంది ఫోన్ చేయడంతో మండల కేంద్రానికి చేరుకున్నామని అప్పటికే తన తమ్ముడి మృతదేహం ఆసుపత్రి మార్చరీకి తరలించారని సంఘటనా స్థలానికి వెళ్లి చూసేసరికి ఆ ప్రాంతమంతా రక్తపు మడుగు అయి ఉందని అయితే తన తమ్ముడిని కర్ణాటక రాష్ట్రం ఉడిపి జిల్లా అంబల్పడి గ్రామానికి చెందిన పూజారి మోహన్ అనే సాధువు కత్తితో పొడిచి హత్య చేసినట్లు తెలిసిందని అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని మృతుడి అన్న వంతాల జగన్నాథం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. విషయం తెలుసుకున్న మృతుని బంధువులు మండల కేంద్రానికి చేరుకుని సంఘటనా స్థలం వద్ద బోరున విలపించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై రవీంద్ర సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని అదేవిధంగా నిందితుడు హత్యకు ఉపయోగించిన ఆయుధం కత్తిని స్వాధీనం చేసుకున్నామని మృతదేహాన్ని ముంచంగిపుట్టు ఆసుపత్రి మార్చురీకి తరలించామని ఎస్సై రవీంద్ర తెలిపారు.

## రాజయ్యపేటలో తీవ్ర విషాదం



### -హిందూ ధర్మ ప్రచారకుడు కామేశ్వరరావు మృతి

నక్కపల్లి, మార్చి 3, ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేట మత్స్యకార గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. గ్రామ సర్పంచ్ పిక్కి అప్పలనర్స తనయుడు, హిందూ ధర్మ ప్రచారకుడిగా గుర్తింపు పొందిన పిక్కి కామేశ్వరరావు (కామేశ్) తీవ్ర అనారోగ్యంతో శనివారం రాత్రి మరణించారు. సుదీర్ఘకాలం పాటు ఎస్-ఎస్ఎఫ్ మండల ధర్మ ప్రచారకుడిగా ఎంతో సమర్థవంతంగా పనిచేశారు. సర్పంచ్‌గా తన తల్లిని సుమారు 1500 ఓట్ల మెజార్టీతో గెలిపించుకోగలిగారు. ఇటీవల అనారోగ్యానికి గురైన కామేశ్వరరావు విశాఖ, హైదరాబాద్, అగనంపూడి తదితర ఆస్పత్రుల్లో చికిత్స పొందారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో శనివారం రాత్రి కన్నుమూశారు. ఈ విషయం తెలియగానే రాజయ్యపేట గ్రామం శోక సంద్రంలో మునిగిపోయింది. ఆదివారం ఉదయం రాజయ్యపేట గ్రామంలో కామేశ్ అంత్యక్రి యలు జరుగుతాయని కుటుంబసభ్యులు చెప్పారు. విషయం తెలిసిన వెంటనే తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత, ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్, కొప్పిశెట్టి బుజ్జి, జడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు కోసూరి శ్రీను. మండల పరిషత్ అధ్యక్షులు వీసం నానాజీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మేడేటి శంకర్, జిల్లా మత్స్యకార సంఘ ప్రధాన కార్యదర్శి కొవ్విరి వెంకటేష్, మాజీ సర్పంచ్ పిక్కి శ్రీనివాసరావు, ఎంపీటీసీ పిక్కి సత్తయ్య, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు పిక్కి గంగరాజు, జనసేన నాయకులు పిక్కి కోదండరావ్ (బుజ్జి), సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు, అప్పలరాజు, శివాజీ నియోజకవర్గంలో ఉన్న మత్స్యకార నాయకులు, ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు రామకృష్ణ, చంద్రరావు, రాంబాబు, హరిబాబు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

## పోలియో చుక్కల కార్యక్రమంలో వైకాపా నేత వీసం



నక్కపల్లి, మార్చి 3, ప్రభాతవార్త

మొదటి విడత ప్రారంభమైన పోలియో చుక్కలు కార్యక్రమంలో భాగంగా మండలం కేంద్రం నక్కపల్లిలో ఆదివారం జరిగిన పోలియో చుక్కలు కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ పోలియో చుక్కలు వేసి నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటుచేసిన కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. పోలియో చుక్కలపై ప్రతి ఒక్కరికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి నూటికి నూరు శాతం పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఏఎన్ఎం కె.ఝాన్సీ, ఎమ్ఎల్ హెచ్‌పిఎస్ మౌనికల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కేంద్రంలో పల్స్ పోలియో చుక్కలను అర్హత కలిగిన సంవత్సరాల లోపల గల పిల్లలందరికీ చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు సచివాల ఏఎన్ఎంలు, ఉప సర్పంచ్ వీసం రాజు, కార్యదర్శి పివిపి రాజశేఖర్, వార్డు సభ్యులు కర్రీ బాబ్జి, గొడుగుల బంగార్రాజు కోల్నాటి నానాజీ, అల్లాడ కొండబాబు, వైకాపా నాయకులు అల్లాడ బాబ్జి, అంగన్వాడీ కార్యకర్త ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## నేడు భావనా రుషి రుషి శూలాల సంబర మహోత్సవం ఘనంగా ఏర్పాట్లు

### విద్యుత్ కాంతులతో కళకళలాడుతున్న పలివెల -తరలివస్తున్న భక్తులు

నక్కపల్లి, మార్చి3, ప్రభాతవార్త



వద్మశాలీల కుల దైవం శ్రీ భక్త మార్కెండేయ భావనా రుషి స్వామి, హూలాల సంబర మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించేందుకు మార్కెండేయ సేవాసంఘం పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని పలివెల వీధిలో ఉన్న భావనా ఋషి ఆలయాన్ని ఈ నందర్భంగా విద్యుద్దీపాలంకరణలతో అందంగా తీర్చిదిద్దారు. ఈ శూలాల సంబరం సందర్భంగా ప్రభ మహోత్స కార్యక్రమం కీలకంగా నిర్వహిస్తారు. అంగరంగ వైభవంగా శ్రీ భావానా రుషి స్వామి పత్రి తేవడం జరుగుతుంది. ప్రతీ మఘమానం నందర్భంగా భవానా ఋషి శూలాల సంబరం ప్రతిష్టాత్మకంగా వద్మశాలీలు నిర్వహిస్తారు. అదే విధంగా ఈ ఏడాది భారీఎత్తున నిర్వహించేందుకు



సిద్ధమయ్యారు. సోమ వారం ఉదయం 9 గంటల నుండి భజన కార్యక్రమం ప్రారంభమవుతాయి. ఈ శులాల సంబర మహోత్సవం జరుగుతుంది. ప్రతీ కార్యక్రమం అనంతరం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. ఈ సంద ర్భంగా భారీ అన్నసమారాధనతో పాటు పలు సంస్కృతిక కొర్యక్రమాలు చేశారు. ఇప్పటికే పెద్దఎత్తున ఉమ్మడి జిల్లాలతో కోస్తా జిల్లాల నుంచి భక్తులు కుటుంబ సమేతంగా చేరుకున్నారు. పలివెల వధి ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతులు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ శూలాల నంబర మహోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నడూ చూడని విధంగా ఈ ఏడాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయకమిటీ ఘనంగా ఏర్పాట్లు చేసింది. ఆలయ ప్రాంగణంలో చలువ పందిర్లు ఏర్పాటు చేశారు. ఈ సంబరంలో పాల్గొనేందుకు ఉత్తర కోస్తా ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి వద్మశాలీ కులనంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు రానున్నారు.

## ఈదటంలో అక్రమ సారా బట్టీలపై పోలీసుల విస్తృత దాడులు



### 500 లీటర్ల పులుపు ధ్వంసం

పాయకరావుపేట, మార్చి 3, ప్రభాతవార్త

మండలంలోని ఈదటం గ్రామంలో గల వ్యవసాయ క్షేత్రాల్లో అక్రమ నాటు సారా బట్టీలపై పాయకరావుపేట పోలీసులు ఆదివారం నిర్వహించిన ఆకస్మిక దాడుల్లో సారా తయారీకి ఉపకరించే 500 లీటర్ల పులుపు ధ్వంసం చేశారు. స్థానిక పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ జోగారావుకు ముందుగా అందిన సమా చారం మేరకు తమ పోలీస్ సిబ్బందితో కలిసి ఈదటం గ్రామ పరిసర వ్యవసాయ క్షేత్రాల్లో విస్తృత దాడులు నిర్వహించారు. ఈ విషయాన్ని ముందుగా గ్రహించిన గుర్తుతెలియని అక్రమ నాటు సారా తయారీదారులు సంఘటనా స్థలం నుంచి పరారీ కాగా,ఈ దాడుల్లో 500 లీటర్ల బెల్లం పులుపు ధ్వంసం చేసినట్లు ఎస్ఐ జోగారావు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# 'షరతులు వర్తిస్తాయి' ట్రైలర్ రిలీజ్


చైతన్యరావు, భూమిశెట్టి జంటగా నటించిన చిత్రం షరతులు వర్తిస్తాయి.. కుమారస్వామి (అక్షర) దర్శకత్వం వహించారు.. ఈచిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున సామల , శ్రీష్‌కుమార్ గుండా , డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు.. ఈసినిమా ఈనెల 15న విడుదలకానుంది.. ఈ నేపథ్యంలో ఆదివారం ట్రైలర్‌ను రిలీజ్ చేశారు.. కార్యక్రమంలో నటుడు సంతోష్ యాదవ్ మాట్లాడుతూ, తాను ఇండస్ట్రీలోకి వచ్చి 20 ఏళ్లు దాటిందని, ఇన్నేళ్లకెరీర్‌లో ఈచిత్రంతో నాకొక మంచి అవకాశం లభించిందన్నారు. ఇందులో శంకరన్న అనే పాత్రలో నటించినట్టు తెలిపారు. చిత్ర నిర్మాత డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు మాట్లాడుతూ, ఒక మంచిసినిమాతో మా సంస్థ లాంచ్ అవ్వటం హ్యాపీగా ఉందన్నారు.. మా ప్రొడక్షన్‌కు ఒక లాంగ్ రన్ ఉండాలని ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. దర్శకుడు కుమారస్వామి మాట్లాడుతూ, సినిమా



అనేది ఆర్ట్ బిజినెస్ అని, ఇందులో మంచి పాయింట్‌తో పాటు కమర్షియల్ ఎలిమెంట్స్ ఉంటాయని తెలిపారు. ఇది ఫ్యామిలీతో చూడాల్సిన సినిమా అని అన్నారు.. కార్యక్రమంలో హీరోయిన్ భూమి శెట్టి, హీరో చైతన్యరావు మాట్లాడుతూ, ట్రైలర్ అందరికీ నచ్చిందని భావిస్తున్నామన్నారు. అందరూ చూడాల్సిన సినిమా అని అన్నారు.మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వాళ్ల జీవితాల్లో ఉండే సంతోషాలు, బాధలు, అన్ని ఎమోషన్స్ ఈ కథలో ఉంటాయని, మన మధ్య జరుగుతున్న కథలా ఉంటుందన్నారు.

# విజయ్ దేవరకొండ 'ఫ్యామిలీ స్టార్' టీజర్ డేట్

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమా టీజర్ రిలీజ్ డేట్‌ను ఫిక్స్ చేశారు.. ఈసినిమా టీజర్‌ను మార్చి 4న సోమవారం సాయంత్రం విడుదల చేస్తున్నట్టు తెలిపారు. ఫ్యామిలీ స్టార్ టీజర్ రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా పోస్టర్‌ను విడుదల చేశారు.. విజయ్ దేవరకొండ సరసన మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది... ఈసినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు.. హోల్‌సమ్ ఎంటర్‌టైనింగ్ డైరెక్టర్ పరశు రామ్ పెట్ల రూపొందిస్తు న్నారు. ఈచిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఈసినిమాను ఏప్రిల్ 5న థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకు రాబోతున్నామని తెలిపారు.. మరో నెలరోజుల టైమ్‌మాత్రమే ఉండటంతో ప్రమోషన్ యాక్టివిటీస్‌ను వేగవంతం చేశారు.. ఇప్పటికే ఈసినిమా టైటిల గ్లింప్స్, పోస్టర్లు, లిరికల్ సాంగ్ ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి.. ఇవన్నీ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించిన ఫ్యామిటీ స్టార్ సినిమా సూపర్ హిట్ కానుందనే సంకేతాలు ఇస్తున్నాయి.




# విక్రమ్2 లోకి జాతీయ అవార్డు గ్రహీత



కోలీవుడ్ స్టార్ హీరో విక్రమ్ వరుస చిత్రాలతో అలరిస్తున్న సంగతి తెలిసిందే.. తన తదుపరి చిత్రంగా తంగలాల్ మూవీలోనటిస్తున్నారు. స్టార్ డైరెక్టర్ పా .రంజిత్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈక్రేజీ మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. .ఇదిలా ఉండగా, విక్రమ్ తన 62వ చిత్రాన్ని అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే., చిన్నా చిత్రానికి దర్శకత్వం వహించిన ఎస్‌యూ అరుణ్ కుమార్ ఈసినిమాకు దర్వకత్వం వహిస్తున్నారు. ఈచిత్రానికి సంబంధించి అప్‌డేట్‌ను మేకర్స్ ప్రకటించారు.. ఈచిత్రంలో నేషనల్ అవార్డు గ్రహీత సూరజ్ వెంజరమూడు కీలకపాత్రలో కన్పించనున్నారు.. ఇదే విషయాన్ని పోస్టర్‌ద్వారా వెల్లడించారు. ఎస్‌జె సూర్య ఈచిత్రంలో మరో కీలకపాత్రలో కన్పించ నున్నారు. హెచ్‌ఆర్ పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈచిత్రానికి జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు.



# అందాల వేదిక

నందమూరి కళ్యాణ్‌రామ్ మూవీ విజయదశమిలో హీరోయిన్‌గా పరిచయమైన అందాల ముద్దుగుమ్మ వేదిక. ఇండస్ట్రీలో అడుగుపెట్టి దాదాపు 20 ఏళ్లు అవుతోంది.. ఇప్పటికీ అమ్మడు జోరు కొనసాగుతూనే ఉంది అందాల ఆరబోతలో ఏ మాత్రం తగ్గేది లేదంటూ నిరూపిస్తోంది.. ఇటీవల కన్నడ, మలయాళ భాషల్లో బిజీ అయ్యింది.. అయితే సోషల్ మీడియా ద్వారా అంతకు మించి. .అన్నట్టుగా ఫోటోలను షేర్ చేసింది.. తాజాగా షేర్ చేసిన ఫొటోలు అభిమానులను చూపుతిప్పు కోవనివ్వటం లేదు.. అందాల సోయగాల వేదిక..అన్నట్టు ఫొటోలకు ఫోజులిచ్చింది.. అందంతో పాటు మతిపోగెట్టే ఫిజిక్‌తో ఫ్యాన్స్ ఫిదా అయ్యేలా చేసింది.




# అలా ఉంటే వదులుకోను

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా.. యానిమల్ చిత్రం విడుదల తర్వాత సూపర్‌హిట్ అయిన తర్వాత బాలీవుడ్‌లో కూడ మోస్ట్‌వాంటెడ్ హీరోయిన్స్ జాబితాలో చేరింది.. ప్రస్తుతం చేతి నిండా సినిమాలు ఉన్న ఈ భామ బాలీవుడ్‌కుచెందిన మీడియా సంస్థతో మాట్లాడింది... పలు ఆసక్తికరమైన విషయాలు వెల్లడించింది.. పుష్ప2లో తన పాత్ర బాధ్యత మరింత పెరిగిందని పేర్కొంది.. సినిమా ఎంపికకు సంబంధించిన విషయాలను ప్రస్తావించింది. సినిమాల ఎంపికలో రష్మిక తీసుకునే జాగ్రత్తలపై స్పందిస్తూ.. మొదట నేను స్క్రిప్టు పూర్తిగా వింటానని, స్క్రిప్టు నచ్చిన తర్వాత నాపాత్ర కచ్చితంగా ప్రాముఖ్యత ఉండాలని పేర్కొంది. స్టార్ హీరోల సినిమాల్లోఫుల్ ప్రయారిటీ కష్టమని, అయితే కథలోనా పాత్ర కచ్చితంగా ప్రాముఖ్యతను కలిగి ఉండాలని కోరుకుంటానని తెలిపింది. స్క్రిప్టు బాగుండి, నాపాత్రకు ప్రాముఖ్యత ఉండటం ద్వారా సినిమాకు ఓకే చెబుతానని పేర్కొంది కొన్ని సార్లు అయినా నేను చేసే సినిమాల ద్వారా సోషల్ మెసేజ్ ఇచ్చే విధంగా ఉండాలని కోరుకుంటానని తెలిపింది.. ఒక వేళ మూడ్ కూడ నాకు అనుకూలంగా ఉంటే కచ్చితంగా ఆసినిమాను వదులుకోను అన్నట్టు పేర్కొంది.


# జపాన్‌లో రిలీజ్ ప్లాన్‌కు సన్నాహాలు

ఈ ఏడాదిలో విడుదలకానున్న పాన్ ఇండియా మూవీల్లో పుష్ప 2 ది రూల్.. ఒకటి.. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప పాత్రలో పవర్‌ప్యాక్డ్ నటనకు జాతీయ అవార్డు అందుకున్న సంగతి తెలిసిందే.. దేశం మొత్తం ఈ క్రేజీ సీక్వెల్ కోసం వెయిట్ చేస్తోంది.. ఇందులో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించింది. ప్రస్తుతం క్రంచీ రోల్ అనిమే అవార్డుల కోసం టోక్యోలో ఉన్నారు.. ఒక బాలీవుడ్ మీడియా పోర్టల్‌తో మాట్లాడుతూ,నటి పుష్ప2 జపనీస్ విడుదల గురించి అప్‌డేట్ ఇచ్చింది.. జపాన్ నుంచి అభిమానులకు నేను ఒక విషయం చెప్పాలను కుంటున్నానని ,వానస్తవానికి మేం పుష్ప2 ను జపాన్‌లో విడుదల చేయవచ్చని తెలి పింది.. దాని ఒరిజినల్ వెర్షన్ విడుదలైన అదే రోజున ఆగస్టు 15న అందుకు సం బంధించి చర్చలు జరుపుతున్నామని తెలిపింది.. ఇది భారీగా ఉంటుందని పేర్కొం ది.. కాగా ఈచిత్రానికి సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది.



# వచ్చేస్తోంది.. వచ్చేస్తోంది...

ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ సోషల్‌మీడియాలో ఇంట్రెస్టింగ్ పోస్ట్‌ను షేర్ చేసింది.. వచ్చేత్తాంది.. వచ్చేత్తాంది.. సోమవారం ఉదయం 11 గంటలకు సంథింగ్ ఎగ్జైటింగ్ అంటూ పేర్కొంది.. అస్సలు మిస్ అవ్వద్దు అని పేర్కొంది. అసలు కొత్త చిత్రం అనౌన్స్‌మెంట్ లేదా తండేల్‌మూవీ అప్‌డేట్ అయ్యేఅకాశాలున్నాయని తెలిసింది. అక్కినేని నాగచైతన్య ప్రధాన పాత్రలో చందూ మొం డేటి దర్శకత్వంలో తెర కెక్కుతున్నచిత్రం తండేల్ ..రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈచిత్రానికి సంబం ధించిన ప్రచార చిత్రాలు రిలీజై ప్రేక్షకులను, అభి మానులను విశేషంగా ఆకట్టు కుంటున్నాయి. ఈచిత్రా నికి సంబంధించి ఫస్ట్ సింగిల్ లేదా రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్‌పై అప్‌డేట్ ఉండేఅవకాశం ఉందని తెలుస్తోంది. సోమవారం పూర్తి క్లారిటీ రానుంది.. సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.



# ఖాన్‌లతో రామ్‌చరణ్ డ్యాన్స్

గుజరాత్ జామ్‌నగర్‌లో అంబానీ ప్రీవెడ్డింగ్ వేడుకలు ఒకింత మ్యాజిక్ చేస్తున్నాయి.. ఆ వేదిక వద్ద చాలా మ్యూజికల్ మూమెంట్స్‌ను స్టార్ల అభిమానులు ఆస్వాదిస్తున్నారు. ఖాన్‌ల త్రయంలో సల్మాన్, షారూక్, అమీర్ కలసి ఆర్‌ఆర్‌ఆర్ లోని నాటు..నాటు పాటకు స్టెప్పులేసిన వీడియోలు, ఫొటోలు వైరల్ అయ్యాయి.. ఒక సౌత్ సినిమా పాటకు వీరంతా అంబానీ పెళ్లిఓల



ప్రాధాన్యత నివ్వటం చర్చనీయాంశమైంది. తాజాగా నాటు నాటు.. దరువులకు నృత్యంచేయటానికి బాలీవుడ్ దిగ్గజాలు షారూక్, సల్మాన్, అమీర్‌ఖాన్‌లతో కలిసి వేదికపైకి వచ్చిన రామ్‌చరణ్ ఫొటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి.. వీరంతా కలిసి నాటు నాటు.. పాటకు హుక్‌స్టెప్ వేసి అదరగొట్టారు. ఆహుతుల్లో జోష్ నింపారు..

# 'భీమా' అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది: గోపీచంద్

మాచో హీరో గోపీచంద్ తాజా చిత్రం భీమా... ఈసినిమాకు ఎ.హర్ష దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీసత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కెకె రాధామోహన్ నిర్మించారు. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటించారు.. టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. మార్చి 8న శివరాత్రి పండుగ సందర్భంగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈనేపథ్యం




లో హన్మకొండ వరంగల్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య అతిథులుగా హాజరయ్యారు. హీరో గోపీచంద్‌మాట్లాడుతూ, భీమా చిత్రం అవుట్‌పుట్ బాగా వచ్చిందన్నారు. నిర్మాత రాధామోహన్ గారికి ధన్యవాదాలు అనానసరు.. సినిమా ఇంత బాగా రావటానికి కారణం అయనే అని, చాలా గ్రాండ్‌గా నిర్మించారని తెలిపారు.. కార్యక్రమంలో దర్శకుడు ఏ.హర్ష, హీరోయిన్ మాళవిక శర్మ, డైలాగ్ రైటర్ అజ్జు మహంకాళి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, నిర్మాత కెకె రాధామోహన్ తదితరులు మాట్లాడారు.

# మలయాళం 'ప్రేమలు' తెలుగు ట్రైలర్

2024లో ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన మలయాళ చిత్రం ప్రేమలు.. బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది.. ప్రేక్షకులతోపాటు విమర్శకుల ప్రశంసలు పొందింది.. హృదయాన్ని హత్తుకునే ప్రేమ కథాంశంతో తెరకెక్కింది.. సినిమా స్టోరీ లైన్, దాన్ని తెరకెక్కించిన విధానాన్ని ప్రేక్షకులుఅద్భుతమని మెచ్చుకుంటున్నారు.. తెలుగు ప్రేక్షకులు సైతం ప్రేమలు..చిత్రం చూసి చాలా బావుందని అభినందిస్తున్నారు. ఈనేపథ్యంలో పాన్‌ఇండియా డైరెక్టర్ రాజమౌళి తనయుడు ఎస్‌ఎస్



కార్తికేయ డిస్ట్రిబ్యూషన్ రంగంలోని అడుగుపెట్టటమే కాకుండా ప్రేమలు..చిత్రాన్ని తెలుగులోవిడుదల చేస్తున్నారు. మార్చి 8న ఈచిత్రం తెలుగులోరిలీజ్ కానుంది.. ఈక్రమంలో మేకర్స్ ట్రైలర్‌ను ఆవిష్కరించారు.. ఫన్ రైడర్‌గా అన్పిస్తున్న ప్రేమలు. ట్రైలర్ చూస్తుంటే సినిమా మరింత వినోదా త్మకంగా మార్చిన 8న అలరిస్తోందని అన్పిస్తోంది. భావన స్టూడియోస్‌తోపాటు పహాద్ ఫాజిల్, దిలీష్ పోతన్ , శ్యామ్ పుష్కరణ్ వంటి వారుకూడా నిర్మాణంలో భాగమయ్యారు..

# రూ.50 కోట్ల క్లబ్‌లోకి...

యామి గౌతమ్, ప్రియమణి, రాజ్ అర్జున్ ప్రధాన పాత్రల్లో ఆదిత్య సుహాస్ జంభ దర్శకత్వం వహించిన చిత్రం 'ఆర్టికల్ 370'.. ఈచిత్రం ఫిబ్రవరి 23న విడుదలైంది. ఈచిత్రం తాజా గా మరో 5.25 కోట్ల వసూళ్లు రాబట్టు కుంది...దీంతో ఇప్పటివరకూ 47.19 కోట్ల వసూళ్లు రాబట్టుకుంది.. తాజాగా ఆదవారంతో రూ.50 కోట్ల క్లబ్‌లోకి చేరింది... పూల్వామా దాడి జరిగిన అన ంతరం జమ్మూకశ్మీర్‌కు స్పెషల్ స్టేటస్‌ను ల్పించే విధంగా ఆర్టికల్ 370ను రద్దుచేసే అంశంపై సినిమా తెర కెక్కింది.జియో స్టూడియోస్ , బి62 స్టూడియోస్ బ్యానర్లపై నిర్మితమైంది.. ఈచిత్రంలో స్కంద్ సంజీవ్ ఠాకూర్, వైభవ్ తత్వఆడి , అరుణ్ గోవిల్, కిరణ్ కర్మాకర్ కీలకపాత్రల్లో నటించారు.



# సీఎం జగన్ బెయిల్ రద్దు చేసి అరెస్టు చేయాలి



శృంగవరపుకోట, మార్చి 3 ప్రభాతవార్త

సిబిఐ, ఈడి, అవినీతి కేసుల్లో ముద్దాయిగా ఉన్న జగన్ బెయిల్‌ను రాష్ట్ర ప్రజలు రక్షణ కోసం రద్దు చేయాలని సౌత్‌ఇండియా కాపు అసోసియేషన్ జిల్లాల అద్యక్షుడు వబ్బిన సన్యాసినాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాపు ఉద్యమ నేత వేల్పూరి శ్రీనివాసరావు సిబిఐ డైరెక్టర్‌కు, సుప్రీంకోర్టు ప్రదాన న్యాయమూర్తికు రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారని సన్యాసినాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క వర్గానికి రక్షణ లేదని, జగన్ సోదరి షర్మిల, సునీతలు కూడా జగన్ పాలన రాక్షస పాలన అని చెప్పుకొస్తున్నారని అలాగే వివేకా హంతకుడైన వైఎస్సార్ పార్టీని ఓడించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చిన విషయాయాన్ని ఆయన గుర్తు చేశారు. జగన్‌కు బెయిల్ రద్దు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరి

రామభద్రపురం, మార్చి 3 ప్రభాతవార్త



రామభద్రపుర పరిధిలో స్కూల్‌లో పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చింతల రామకృష్ణ, పిహెచ్‌సి డాక్టర్ దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం ప్రారంభించారు. చిన్నారులకు రామకృష్ణ, దలిప్ పోలియో చుక్కలు వేశారు. తల్లిదండ్రులందరూ తప్పసరిగా తమ చిన్నారులకు పోలియో వ్యాక్సిన్ వేయించాలని విజ్ఞపి చేశారు. ఈ కార్యక్రమంలో రవ్వ ఈశ్వరరావు, రాంబాబు, ఉపాధ్యాయులు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

# వైసిపి ఎంపిటిసి టీడీపీలో చేరిక



బొబ్బిలి, మార్చి 3 ప్రభాతవార్త

మండలంలో గల ఎం.బూర్జివలస గ్రామం నుంచి ప్రస్తుతం వైసిపి ఎంపిటిసి గుణుపూరు దేవి, గుణుపూరు శ్రీనివాసరావు, వైసిపిని వీడి బొబ్బిలి కోటలోకి వచ్చి తెలుగుదేశం పార్టీలోకి మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మంనాయుడు, తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరిని లక్ష్మనాయుడు, బేబినాయన తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. వీరితో పాటు సుమారు 30 కుటుంబాలకి పైగా ఆ గ్రామం నుంచి వైసిపిని వీడి తెలుగుదేశంపార్టీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.బూర్జివలస తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అల్లాడ బాస్కరరావు, బొబ్బిలి మంల పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ, గున్న తోటవలస సర్పంచ్ సింగనపల్లి ఈశ్వరరావు, తెలుగుదేశంప ఆర్టీ ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్స్‌పోలియో కార్యక్రమం

బలిజిపేట, మార్చి 3 ప్రభాతవార్త



మండల కేంద్రంలో నేడు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడం బలిజిపేట పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర కె.క్రాంతి కిరణ్మయి ఆధ్వర్యంలో పల్స్ పోలియో నిర్వహించడం జరిగింది. సున్నా నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలు అందరూ రెండు పోలియో చుక్కలను వేసి పోలియో నుంచి విముక్తి చేయించాలని స్థానిక ఎంపిపి గుడివాడ నాగమణి, జడ్పీటీసీ అలజంగి రవికుమార , వైస్ ఎంపిపి వెలుగు సాయిరాం, బలిజిపేట గ్రామ సర్పంచ్ రాగతల, పిహెచ్‌సి వైద్య సిబ్బంది అంగన్వాడీ కార్యకర్లఉ, ఆశ వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా మలేరియా అధికారి జగన్మోహనరావు వివిధ గ్రామాలల చాకరాపల్లి, మురగడం, అజ్జాడ గ్రామాల్లో తన వైద్య సిబ్బందితో కలిసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అరసాడ గ్రామంలో డాక్టర్ ఆధ్వర్యంలో ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. వారు వైద్య సిబ్బంది కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చిరకాలవాంఛ నెరవేరింది : ఎమ్మెల్యే అలజంగి



బలిజిపేట, మార్చి 3 ప్రభాతవార్త

దశాబ్దాల కాలం నాటి మట్టి రోడ్డుకు కాలం చెల్లిస్తూ నూతన బిటి రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజలకు ఎమ్మెల్యే అలజంగి జోగారావు అంకితం ఇవ్వనున్నారు. తన సొంత మండలంలో రోడ్డును వేయించడం శక్తివంచన లేని ఎమ్మెల్యే కృషి చేస్తున్నారు. మండలంలో ఇప్పటికే 98 శాతం పై బడి రోడ్డు నిర్మాణం పనులు పూర్తయిందని ఎమ్మెల్యే అన్నారు. ఆదివారం బలిజిజిపేట మంల పర్యటనలో భాగంగా చల్లంపేట గ్రామానికి వేసిన నూతన బిటి రోడ్డు నిర్మాణం ఎమ్మెల్యే పరిశీలించారు. ఆయన వెంట ఎంపిపి గుడివాడ నాగమణి, జడ్పీటీసీ రవికుమార్, వైస్ ఎంపిపి పోలీస్ సాయిరాం, వైఎస్సార్‌సిపి మురళి, కిల్లాడ లక్ష్మణరావు, జి. శ్రీరామమూర్తి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# టీడీపీలోకి ముహూర్తం ఖరారు

శృంగవరపుకోట, మార్చి 3 ప్రభాతవార్త





ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అసమ్మతి వర్గం నాయకులు టీడీపీలో చేరేందుకు ముహూర్తం ఖరారు చేసుకున్నారు. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పార్టీ నాయకులు, కార్యర్తలను పట్టించుకోవడం లేదని కనీసం విలువ కూడా ఇవ్వడం లేదని గత కొంతకాలంగా కడుబండిపై పలువురు నాయకులు, కార్యకర్తలు గుర్రుగా ఉన్నారు. అంతేకాకుండా రానున్న ఎన్నికల్లో కడుబండికు టిక్కెట్ ఇవ్వద్దని ఆయనకు టిక్కెట్ ఇస్తే సహకరించమని మంత్రి బొత్సతో పాటు పార్టీ నేతలకు అలాగే ముఖ్యమంత్రి జగన్ దృష్టికి కూడా తీసుకెళ్ళారు. మరి పార్టీ అదిష్టానం కూడా కడుబండి వైపు మొగ్గు చూపిస్తుండటంతో ఇక విలువ లేనప్పుడు పార్టీలో కొనసాగడం ఇష్టం లేక టీడీపీలోకివెళ్ళేందుకు ఎమ్మెల్యే కడుబండి అసమ్మతి వర్గం ముహూర్తం ఖరారు చేసుకున్నారు. వైసిపి పార్టీకి చెందిన ఎస్.కోట వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాణి, ఎస్.కోట ఎంపిపి సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, నియోజకవర్గంలో పలువురు సర్పంచ్‌లు ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు పలువురు నాయకులు, కార్యకర్తలు కలిసి మొత్తం రెండు వందల మంది ప్రత్యేక బస్సులు, కార్లలో ఆదివారం విజయవాడ బయలుదేరారు. సోమవారం లోకేష్‌ను కలిసి టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నట్లు సమాచారం. మొత్తం మీద రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే కడుబండిపై అసమ్మతి వర్గం టీడీపీ కండువాతో యుద్దానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది.

# చుక్కల మందుకు చక్కని స్పందన

గరివిడి, మార్చి 3 ప్రభాతవార్త

మండలంలో బుధవారం నిర్వహించిన పల్స్ పోలియో ఇమ్యూనైజేషన్ కార్యక్రమానికి చక్కని స్పందన లభించింఇ. అన్ని గ్రామాల్లోను చుక్కల మందుకు చిన్నారి తల్లిదండ్రులు ముందుకు వచ్చి తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించుకుని వారి ఆరోగ్య పరిరక్షణలో బాగస్వాములయ్యారు. స్థానిక ఈఎస్ఐ డిస్పెన్సరీ వద్ద గరివిడి మండల జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు, కె.పాలవలసలో ఎంపిపి మీసాల విజయలక్ష్మి, కొండపాలెంలో సర్పంచ్ పి.ప్రమీల పోలియో చుక్కలు వేసి పోలియో డ్రాప్స్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

భోగాపురం, మార్చి 3 ప్రభాతవార్త



ఐదు సంవత్సరాలు లోపు పిల్లలు అందరూ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించుకోవాలని ఉప్పా అనుష రెడ్డి అన్నారు. మండలంలోని సవరవిల్లి సచివాలయం దగ్గర ఏరాప్టఉ చేసిన పోలియో చుక్కలు కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు పోలియో డ్రాప్స్‌ను వేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, ఎంపిడివో చంద్రకళ, పిహెచ్‌సి డాక్టర్ తిరుపతిస్వామి, సవరవిల్లి సర్పంచ్ ఉప్పాడ విజయబాస్కరరెడ్డి, ఎంపిటిసి పట్నా తాతయ్యలు, తదితరులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపిపి



కురుపాం, మార్చి 3 ప్రభాతవార్త

పిల్లల ఆరోగ్యాన్ని కాపాడేందుకు పోలియో చుక్కలు ఎంగానో ఉపయోగపడతాయని ప్రతీ ఒక్కరూ తమ పల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఎంపిపి శెట్టి పద్మావతి అన్నారు. ఆదివారం కురుపాం బస్టాండ్‌లో గల త్రినాద్‌స్వామి ఆలయం వద్ద రావాడ రామభద్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలోని చుక్కలను ఎంపిపి వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలో పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమయాజులు, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సదస్సులో గౌరీ నాయుడుకి సాహితీ సత్కారం

లక్కవరపుకోట, మార్చి 3 ప్రభాతవార్త



మండలంలోని కిత్తన్నపేట గ్రామానికి చెందిన యువ సాహితీవేత్త, రచయిత డాక్టర్ కిలారి గౌరీనాయుడుకి విశాఖపట్నంలో సాహితీ సత్కారం జరిగింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఆస్ట్రేలియాకు చెందిన తెలుగు మల్లి సాహితీ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మార్చి 1,2 తేదీలలో టిఎల్ఎన్ సభా మందిరంలో నిర్వహించిన అంతర్జాతీయ సాహిత్య రంగ ప్రతినిధులు సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవాస సాహిత్యం, సాహితీ సంస్థల కృషి అనే అంశంపై పత్ర సమర్పన చేసి ప్రసంగించారు. శనివారం నిర్వహించిన ముగింపు సమావేశంలో విశ్వవిద్యాలయాల ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహరావు, సదస్సు కన్వీనర్ ఆచార్య సీతారత్నం, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సహాయ ఆచార్యులు సత్యనారాయణ తదితరులు ఈ సందర్భంగా గౌరినాయుడును సత్కరించినట్లు ఆయన తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో గౌరినాయుడుకి గుర్తింపు రావడం పట్ల కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, మిత్రులు, హర్షం వ్యక్తం చేశారు.

# డీవీల్ స్కూల్‌లో ప్రశాంతంగా జరిగిన స్కాలర్‌షిప్ టెస్ట్



శృంగవరపుకోట, మార్చి 3 ప్రభాతవార్త

మండలంలోని భవాని నగర్‌లో గల డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్‌స్కూల్ యాజమాన్యం ఆదివారం నిర్వమించిన లక్ష ఇరవైఐదు వేల రూపాయలు స్కాలర్‌షిప్ టెస్ట్‌కు మంచి స్పందన లభించింది. ప్రతిభ కలిగిన విద్యార్థులకు సరైన ప్రోత్సాహకం అందాలనే ఉద్దేశ్యంతో పాఠశాల యాజమాన్యం కొలపర్తి రాజేంద్రప్రసాద్, డాక్టర్ వరలక్ష్మి, పాఠశాల ప్రిన్సిపాల్ కండిపల్లి రమేష్ ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్ టెస్ట్ నిర్వమించారు. ఐదోతరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు చదువుతున్న వివిధ ప్రాంతాల పాఠశాలల నుంచి విద్యార్లుఉ వచ్చి పరీక్షలలో పాల్గొన్నారు. మొత్తం 316 మంది విద్యార్థులు పరీక్షకు పేరు నమోదు చేసుకోగా 265 మంది విద్యార్థులు పరీక్షను రాశారు. పాఠశాల ఉపాధ్యాయ బృంద బబ్లింగ్ విధానంలో స్కాలర్‌షిప్ టెస్ట్‌ను చాలా పకడ్బందీగా నిర్వహించారు.

# మరడాంలో పారిశుద్ధ్య పనులు

దత్తిరాజేరు, మార్చి 3 ప్రభాతవార్త



మండలంలోని మరడాం గ్రామంలో పారిశుద్ధ్య పనులను ఆదివారం చేపట్టారు. వైసిపి నాయకుడు పోతల శంకరరావు కాలువలో ఉన్న చెత్తను మనుషులు పెట్టి తీయించి ట్రాక్టర్ ద్వారా బయటికి తరలించారు. గ్రామ పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. కాలువలోకి దోమలు చేరకుండా దోమలు మందును స్ప్రేచేయించారు. ఎవరి ఇంటి ముందు వారు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మహిళలకు తెలియజేశారు.

# పల్స్‌పోలియో కేంద్రాన్ని పరిశీలించిన డిఎంఅండ్‌హెచ్ఒ



గరుగుబిల్లి, మార్చి 3 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని ఆదివారం జిల్లా వైద్య ఆరగ్యోశాఖాధికారి డాక్టర్ బగాది జగన్నాథరావు తనిఖీ చేసిన సమయంలో స్థానిక ఎఎన్ఎం లేకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి పల్స్ పోలియో కేంద్రంను పరిశీలించిన సమయంలో విధులు నిర్వహిస్తున్న స్థానిక ఎఎన్ఎం బి.శ్రీదేవి లేకపోవడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమం పట్ల స్థానిక వైద్య సిబ్బంది నిర్లక్ష్యం పట్ల అక్కడ ఉన్న వైద్య సిబ్బందిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మందలించారు. వైద్య సిబ్బంది బాధ్యతారాహిత్యంగా విధులు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్ జగన్నాథరావు హెచ్చరించారు. ఈ సందర్భంఆ పల్స్ పోలియో కేంద్రంను పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ బిడ్డక చిన్నమ్మి, అంగన్వాడీ వర్కర్ రౌతు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు వరసలో బాబుష్యూరిటీ, భవిష్యత్‌కు గ్యారంటీ

మక్కువ, మార్చి 3 ప్రభాతవార్త



మండలంలోని బంగారువలస పంచాయతీలో గ్రామ మాజీ సర్పంచ్ మత్స బాస్కరరావు ఆధ్వ ర్యంలో బాబుష్యూరిటీ, భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్ర మానికి మండల తెలుగుదేశం పార్టీ అద్యక్షుడు గుల్ల వేణుగోపాల్‌నాయుడు ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ అభ్యర్థి గుమ్మడి సంద్యారాణి నాయ కత్వంలో బంగారు వలస గ్రామంలో జాతీయ తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేపట్టడం జరిగింది. అనంరం బంగారువలస గ్రామంలో అన్ని వీధులలో గల అన్ని జల్లకు వెళ్ళి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ప్రజలకు చంద్రబాబునాయుడు అందించబోయే సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ఈ ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో జరిగిన నష్టాలను వివరించడం జరిగింది. గత తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు చంద్రబాబునాయుడు ప్రభుత్వం అందించిన దాదాపు 86 పథకాలను ఈ జగన్మోహన్‌ఎడ్డి ప్రభుత్వం ప్రజలకు లేకుండా చేసి ప్రజలను అన్యాయం చేసిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 21 పంచాయతల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి.మల్లేశ్వరరావు, బుడిపెట్ట గౌరీశంకరరావు, బొంగు వాసుదేవరావు, మిండి సింహ చలం, గొంగాడ భూషణ్‌రావు, చింతల తవిటినాయుడు, దాకేటి గౌరినాయుడు పాల్గొన్నారు.

# పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : ఎమ్మెల్యే

తెర్లాం, మార్చి 3 ప్రభాతవార్త



ప్రతి బూత్‌స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయి వరకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో వైసిపి గెలుపే లక్ష్యంగా పని చేయాలని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, ఎంపి బెల్లాన చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబాన్ని బూత్ కమిటీ సభ్యులు సంప్రదించి వైసిపి ప్రభుత్వంలో ఆ కుటుంబానికి అందిన లబ్ధిని వివరించాలని సూచించారు. ఆదివారం ఉదయం తెర్లాం మండల పరిధిలోగల బూత్ కన్వీనర్లతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే, ఎంపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల న్వహణలో ఎక్కడ లోటుపాట్లు ఉండరాదనే లక్ష్యంగా బూత్ కమిటీలను పక్కాగా నియమించామని ప్రతి ఇంటితోనూ పార్టీ క్యాడర్ మమేకం అవ్వాల ఇసన అవసరం ఉందన్నారు. ప్రతి బూత్‌స్థాయలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు సచివాలయ కన్వీనర్లు గృహ సారథులు కలిసి మేము సిద్ధం మా బూత్ సిద్ధం అనే కార్యక్రమాన్ని విజయంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నర్సుపల్లి ఉమాలక్ష్మి, జిల్లా జెసిఎస్ కన్వీనర శంబంగి శ్రీకాంత్, జడ్పీటీసీ ప్రతినిధి గర్బాపు రామారావు, వైస్ ఎంపిపి చేసిన సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు తెంటు సత్యం నాయుడు, యువజన అధ్యక్షుడు మాచన శేషగిరి వైసిపి నాయకులు బోను అప్పలనాయుడు, మర్రాపు జగన్నాథం, వివిధ గ్రామ సర్పంచ్‌లు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



రామభద్రపురం, మార్చి 3 ప్రభాతవార్త

మంలంలోని కొట్టక్కిరామం ఎరుకుల పాకల దగ్గరికి వచ్చేసరికి కారు డ్రైవర్ తాడుతూరి శ్రీను స్పీడుగా అజాగ్రత్తగా కారు నడపటం పట్ల ఎదురుగా వస్తున్న బైకును తప్పించబోయి సడన్‌గా బ్రేకులు వేయడం వల్ల కారు అదుపు తప్పి కారు తిరగబడిపోయి కాలువ అవతలవైపు పడిపోవటం వల్ల కారులో డ్రైవింగ్ చేస్తున్న తాడుతూరి శ్రీనుకు బలంగా గాయాలు కావ డంతో అక్కడికక్కడే మరణించాడు. అతనితో పాటు ఉన్నటువంటి రవి కుమార్‌కు చిన్న చిన్న గాయాలయ్యాయి. మృతుడు తల్లి ఫిర్యాదు మేరకు రామభద్రపురం ఎస్.ఐ విజ్ఞాన ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తప్పిన వాహనం.. ఐదుగురికి స్వల్పగాయాలు



పార్వతీపురం, మార్చి 3 ప్రభాతవార్త

పార్వతీపురం నుంచి కాశీ పుణ్యక్షేత్రం సందర్శన యాత్రకు వెళుతున్న ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి పొలంలోకి వెళ్ళి పోయింది. స్థానికులు అందించిన వివరాలిలా ఉన్నాయి. ఆదివారం ఉదయం వేకువజామున 3 గంటల సమయంలో పార్వతీపురం నుంచి కాశీ ఈర్థ యాత్రకు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో 22 మంది యాత్రికులతో తొలుత శ్రీకాకుళం జిల్లాలోని అరసవిల్లి పుణ్యక్షేత్రాన్ని దర్శించుకునేందుకు వెళుతున్నారు. ప్రయాణం ప్రారంభమైన కొద్ది సేపటికి మండలంలో చిలకాం మలుపువద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి ప్రమాదవశాత్తూ బస్సు అదుపు తప్పి పొలాల్లోకి వెళ్ళి పోయింది ఈ ప్రమాదంలో ఐదుగురు యాత్రికులు స్వల్ప గాయాలకు గుర య్యారు. ఈ మేరకు గాయాలపాలైన వారిని పార్వతీపురంలోని ఓ ప్రైవేటు ఆసుత్రిలో చికిత్సలకు నిర్వ హించారు. ఈ సంఘటనలో ఏ ఒక్కరికి ప్రమాదం చోటు చేసుకోకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# జివిన్‌పేట పిహెచ్‌సి పరిధిలో 2513 మందికి పోలియో చుక్కలు

పాచిపెంట, మార్చి 3 ప్రభాతవార్త



జాతీయ పోలియో నివారణ కార్యక్రమంలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పోలియో చుక్కలు 0 నుంచి ఐదు సంవత్సరాలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమం ఆదివారం ప్రారంభించారు. పాచిపెంట మండలంలో గురువునాయుడుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 33 పోలియో చుక్కల కేంద్రాలను ప్రారంభించారు. ఈ కేంద్రాల పరిధిలో 2513 మందికి పోలియో చుక్కలు వేసినట్లు ఆ వైద్యాధికారి సురేష్‌చంద్రదేవ్ తెలిపారు. 97.3శాతం చుక్కలు వేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంఆ మండల కేంద్రమైన పాచిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పని చేస్తున్న ఎఎన్ఎంలు ఆశలు సూపర్‌వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు పోలియో చుక్కలు పిల్లలకు బంగారు భవిష్యత్



మెంటాడ, మార్చి 3 ప్రభాతవార్త

మండలంలోని పిట్టాడ గ్రామ పంచాయతీలో ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు ఆధ్వర్యంలో పోలియో చుక్కలు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు ఉద్దేశించి మాట్లాడుతూ 0.5 సంవత్సరాలోపు పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేయాలని పోలియో నివారణు అందరూ సహకరించాల్సిందిగా తల్దింద్రులు ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు, ఆరోగ్య సిబ్బంది సచివాలయ సిబ్బంది ఆశవర్కర్ పాల్గొన్నారు.

# శ్రీ సూర్యపీఠంలో మాఘమాస హోమాలు

పార్వతీపురం, మార్చి 3 ప్రభాతవార్త



స్థానిక శ్రీ సూర్యపీఠంలో బానువార ప్రయుక్త సౌర దీక్షలో మహా సౌర హోమాలు సుదర్శన హోమం అదిత్య పంచాయతన క్షీరాబిషేకం, మిత్ర రవి సూర్యభాను ఖగ పూసహిరణ్యగర్భ షరీచి అదిత్య సవితృత ఆర్క బాస్కర దేవతలకు పూజలు జరిగాయి. సూర్య అథర్వశీర్ష, సర్పసూక్త మంత్ర పారాయణం, మహాసౌర మంత్ర హోమాలు బ్రహ్మశ్రీ వేమకోటి నరహరిశాస్త్రి ఆశీస్సులతో జరిగాయి. ఈ కార్యక్రమంలో వేమకోటి వివేకానంద్, టి.ఆర్.కృష్ణశర్మ, వైదిక సహకారం అందించారు.

# డిసిఎంఎస్ డైరెక్టర్‌కి పిరిడి రాజీనామా పక్కా



సాలూరు, మార్చి 3 ప్రభాతవార్త

వైసిపి పార్టీలో ఉంటు ఎన్నో సేవలు అందించిన పిరిడి రామకృష్ణ రాబోయే ఎన్నికల ముందు డిసిఎంఎస్ డైరెక్టర్ పదవికి రాజీనామా చేసి పార్టీకి షాక్ ఇచ్చారు. ఆయన ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ గతంలో టీడీపీలో ఉంటు ఆర్.పి.భంజ్‌దేవ్ ఎమ్మెల్యేగా గెలుపొందడానికి ఎంతో కృషి చేశానని తెలిపారు. తరువాత ఇప్పటి డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర కాంగ్రెస్‌పార్టీలో చేరి ఎమ్మెల్యేగా చేసినప్పుడు ఆయన మీద అభిమానంతో గెలవడానిఇక అహర్నిశలు పాటుపడ్డానన్నారు. అంతేకాకుండా 20 వార్డు కౌన్సిలర్ మజ్జి చిరంజీవి వంటి హేమాహేమీలు వారితో పోటీ పడి ఆ వార్డు కౌన్సింగ్‌గా గెలిచి తన సత్తా ఏమిటో చూపెట్టానన్నారు. వైసిపిలో ఉనన లేకున్నా ఓటేనని పార్టీ కార్యకపాలకు దూరంగా ఉంటూ డైరెక్టర్ పదవికి రాజీనామా చేశానని స్పష్టం చేశారు.

# మోడల్ స్కూల్ ప్రవేశాలకు ఆహ్వానం

లక్కవరపుకోట, మార్చి 3 ప్రభాతవార్త

మండలంలోని ఎల్.కోట మేజర్ పంచాయతీ పరిధిలో గల మోడల్ స్కూల్ అండ్ కాలేజీలో ఆరోతరగతి ప్రవేశాలకి గాను 2024-25 ఆర్థిక సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వోలేటి ప్రకాష్‌రావు తెలిపారు. ప్రస్తుతం ఐదోతరగతి చదువుతూ ఉన్నా ఓసి విద్యార్థులు, ఎస్.సి, ఎస్.టి, బి.సి విద్యారిత్తులు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.

# పోలియో రహిత సమాజం కోసం పోలియోడ్రాప్స్ వేసుకోవాలి

గుర్ల, మార్చి 3 ప్రభాతవార్త



పోలియో రహిత సమాజం కోసం పోలియో చుక్కలు వేసుకోవాలని రాజాం నియోజకవర్గం పరిశీలకుడు కె.వి.సూర్య నారాయణరాజు, జిల్లా వైఎస్సార్ పార్టీ కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు అన్నారు. ఆదివారం స్థానిక ఆరోగ్య ఉప కేంద్రం వద్ద పోలియో చుక్కలు కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు నమ్మకాలు విడనాడి చిన్నారులకు రెండు చుక్కలు వేయించి పోలియో రహిత సమాజం కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రసాద, అప్పల నాయుడు, గుర్ల పిహెచ్‌సి వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 15 కిలోల గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్

ఇచ్ఛాపురం, మార్చి 3 ప్రభాతవార్త



పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో బంగ్లా రోడ్డు వద్ద 15 కిలోల గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు సిఐ టి.ఇమ్మాన్యుయెల్ రాజు చెప్పారు. కేరళ రాష్ట్రం త్రివేండ్రంకు చెందిన కుట్టన్‌నాదర్ సత్యన్ మరియు శిబుదాసన్‌లు బస్సు దిగి గంజాయి తరలిస్తుండగా రూరల్ ఎస్సై, ఇన్‌చార్జ్ టౌన్ ఎస్సై అయిన లక్ష్మణరావు, సిబ్బంది ముందస్తు సమాచారం మేరకు మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ సమక్షంలో గంజాయిని సీజ్ చేసి అరెస్ట్ చేసినట్లు చెప్పారు.

## విజయవంతంగా పల్స్‌పోలియో

ఇచ్ఛాపురం, మార్చి 3 ప్రభాతవార్త



పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. రోటరీక్లబ్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ బి.త్రినాధరెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. వైద్యులు డాక్టర్ సుకన్య, అఖిల్ మనోహార్ పర్యవేక్షణలో వ్యాక్సిన్ పంపిణీ చేశారు. మొత్తం 6910 మంది చిన్నారులకు వ్యాక్సిన్ వేశారు. పురుషోత్తపురం అర్బన్ హెల్త్ సెంటర్‌లో 1624, బెల్లుపడ అర్బన్ హెల్త్ సెంటర్ పిరధిలో 994, ఈదుపురం, ఇచ్ఛాపురం రూరల్ పిహెచ్‌సి, కొళిగాం పిహెచ్‌సి పరిధిలో 4292 మొత్తం 6910 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. రోటేరియన్లు అధ్యక్షులు రోహిత్, ప్రాజెక్టు చైర్మన్ షన్ముఖరావు, డబ్బూరు మధుకుమార్, దినేష్, నవీన్, ప్రదీప్, నవీన్‌చౌదరి, ప్రపుల్ల, సురేష్, వెంకటరమణ, దాసు, శ్యాం, జోగారావు, కృష్ణారావు, రామకోటి, కృష్ణమూర్తి తదితరులు సేవలందించారు. ఈదుపురంలో జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ పోలియో చుక్కలు వేశారు. బెల్లుపడ మండపం వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి శిబిరాన్ని ప్రారంభించారు. అర్బన్‌లో 22 కేంద్రాల్లో పోలియో చుక్కలు వేసినట్లు కమిషనర్ ఎన్.రమేష్ చెప్పారు. మండపల్లిలో సర్పంచ్ పిట్ట శశిరేఖ పోలియో వ్యాక్సిన్ పంపిణీ చేశారు.

## లొద్దపుట్టి అభివృద్ధికి ప్రాధాన్యత

ఇచ్ఛాపురం, మార్చి 3 ప్రభాతవార్త



లొద్దపుట్టి పంచాయతీ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ఆమె లొద్దపుట్టిలో పర్యటించి మహిళలతో సమావేశమయ్యారు. జానకిమాత స్వయంశక్తి సంఘం, పండి సీతమ్మ, అంబటి బుద్ధమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో 4వ విడత ఆసరా డబ్బులు 11,500 రూపాయలు చొప్పున నామినీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, ఎంపీటీసీలు పిట్ట హేమలత, ఆశి మందాకిని, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ విప్ అప్పిరెడ్డిని కలిసిన వైసీపీ విద్యార్థి విభాగం జోనల్ ఇన్‌చార్జ్

రణస్థలం, మార్చి 3 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనమండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డిని తన నివాసంలో ఆదివారం వైసీపీ విద్యార్థి విభాగం శ్రీకాకుళం, మన్యం అల్లూరి సీతారామరాజు జిల్లాల జోనల్ ఇన్‌చార్జ్ వడ్డాది పాణీకుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్యను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈయన వెంట మాజీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యయ కమిటీ సభ్యుడు సోమి కమల్ తదితరులు ఉన్నారు.

## మోడల్ స్కూల్ 6వ తరగతి ప్రవేశాల కొరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు ఆహ్వానం

రణస్థలం, మార్చి 3 ప్రభాతవార్త

2024-25 విద్యా సంవత్సరానికి గాను కొండములగాం ఏపీ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశాల కొరకు అన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ పొట్నూరు శ్రీధర్ తెలిపారు. ఈనెల 31వ తేదిలోగా అన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## వన్డే క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన డాక్టర్ కృష్ణచైతన్య

నరసన్నపేట, మార్చి 3 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో దుర్గ మెమోరియల్ క్రికెట్ వన్డే టోర్నమెంట్ రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని క్రికెట్ ఆడి యువతను అలరించారు. తనతో పాటు సుడా చైర్మన్ కోరాడ చంద్రభూషణ గుప్తా, నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బురెల్ల శంకర్, పట్టణ పార్టీ అధ్యక్షులు పొట్నూరు సాయిప్రసాద్, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు బుదాల రాజశేఖర్, ఎంటీసీ నేతింటి రాజేశ్వరరావు, డేవిడ్, పెద్దిరెడ్ల రాము తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ కుంచాల నూకరాజుని పరామర్శించిన ఎంజీఆర్

కొత్తూరు, మార్చి 3 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం పారాపురం గ్రామానికి చెందిన పిఎసిఎస్ డైరెక్టర్, మాజీ ఎంఈటీసీ కుంచాల నూకరాజు గత కొద్ది రోజుల క్రితం మండల పరిధిలోని మెట్టూరు-కుంచాలపేట మధ్యలో పారాపురం వైపు స్కార్పియోలో వస్తుండగా వాహనం అదుపు తప్పి ప్రధాన రహదారి నుంచి పక్కకు వచ్చి చిన్న తోటలోకి వెళ్లిపోయి బలంగా చెట్టును ఢీకొట్టి ఘోర ప్రమాదం తప్పిన విషయం అందరకీ తెల్సిందే. ఇదిలా ఉండగా ప్రమాద విషయాన్ని తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు ఆదివారం కుంచాల నూకరాజు నివా సాన్ని తన అనుచర వర్గంతో సందర్శించి పరామర్శించారు. అలాగే ఆయన ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. పరామర్శలో ఎంజీఆర్ వెంట మండల నాయకులు, ఎంజీఆర్ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రజలకు మేలు చేసేలా సూపర్‌సిక్స్ పథకాలు

### రానున్నది టీడీపీ-జనసేన ఉమ్మడి ప్రభుత్వమే : మాజీ శాసనసభ్యులు, నరసన్నపేట ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి

నరసన్నపేట, మార్చి 3 ప్రభాతవార్త

బాబు షురిటీ భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ కార్యక్రమానికి ఆదివారం 11వ వార్డు లచ్చుమన్నపేట, తమ్మయ్యపేటలో మాజీ శాసనసభ్యులు, ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి వచ్చారు. స్థానికులు ఈయనకు పూలమాలలు వేసి మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వార్డు పరిధిలో గల వీధుల్లో పర్యటించి టీడీపీ-జనసేన పార్టీ ఉమ్మడి మేనిఫెస్టో క్యాలెండర్‌ను ఇంటింటికి పంపిణీ చేస్తూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం వ్యవరిస్తున్న ప్రజావ్యతిరేక కార్యక్రమాలను గుర్తు పెట్టుకుని ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలందరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ గొద్దు చిట్టిబాబు, వార్డు మెంబర్, బోయిన సతీష్, పట్టణ అధ్యక్షులు కింజరాపు రామారావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు తలభక్తులు గోవిందరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి బేవర రాము, జిల్లా టిఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షులు బలగ ప్రహర్ష, బెవర శివకుమార్, కూన రమేష్, పల్లి సీతాపతి, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పని చేసే ముఖ్యమంత్రికి పట్టం కట్టాలి... రానున్నది వైసీపీ సర్కారే

### -కృష్ణాపురానికి చెందిన 15 టీడీపీ కుటుంబాలు వైసీపీలో చేరిక

ఆముదాలవలస, మార్చి 3 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైసీపీ సర్కార్ ప్రజా రంజక పాలన కొనసాగిస్తుందని ఇందు కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని బలపర్చేందుకు ప్రజా సంక్షేమం కోసం ఆకాంక్షించే ప్రతి ఒక్కరూ వైసీపీలో చేరాలని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పిలుపునిచ్చారు. ఆదివారం ఆముదాలవలస మున్సిపాలిటీ పదరిధిలోని కృష్ణాపురానికి చెందిన 15 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి సభాపతి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజానీకం సుఖ సంతోషాలతో ఉన్నాయన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశ్యంతో పార్టీలకు అతీతంగా పాలన సాగించిన గొప్ప మనసున్న నేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఇటువంటి ముఖ్యమంత్రి మరో 30 ఏళ్ల అధికారంలో ఉంటే రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజానీకం సుఖ సంతోషాలతో జీవనం సాగించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు తమ్మినేని చిరంజీవినాగ్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, వైస్ ఫ్లోర్ లీడర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, పొన్నాడ చిన్నారావు, జెకె.వెంకబాబు, సాదు కామేశ్వరరావు, సాదు చిరంజీవి పాల్గొన్నారు. అంతకు ముందు కృష్ణాపురం గ్రామానికి చెందిన రోణంకి రాజేశ్వరరావు (రాజు)తో పాటు 15 కుటుంబాలు శాసనసభాపతి వైకాపా కండువా వేసిపార్టీలోకి ఆహ్వానించారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణానికి పాటుపడాలి

### శాసనసభాపతి తమ్మినేని సీతారాం

ఆముదాలవలస, మార్చి 3 ప్రభాతవార్త



ఐదేళ్ల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించడం ద్వారా ఆరోగ్యవంతమైన బంగారు జీవితానికి బాటలు వేయాలని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఆదివారం ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని మోనింగివారివీధిలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్‌లో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆయన చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఉదయం 7 గంటలకు మొదలైన కార్యక్రమం సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే రైల్వేస్టేషన్లు, బస్టాండ్‌లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బూత్‌లలో ప్రజలు తప్పకుండా తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. హైరిస్క్ ప్రాంతాల్లో ఉన్న చిన్నారుల్లో ఏ ఒక్కరూ మిగిలిపోకుండా పోలియో చుక్కలు వేయాలని అన్నారు. ఇంటింటికి తిరిగి మిగిలిపోయిన చిన్నారులకు కూడా చుక్కల మందు వేయాలని, చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ముఖ్యంగా పల్స్ పోలియో వ్యాక్సిన్ వలన కలిగే ప్రయోజనాలను పిల్లల మాతృమూర్తులకు వివరిం చాల్సిన బాధ్యత వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులపై, సచివాలయ సిబ్బందిపై ఉందన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కలమట సమక్షంలో వైకాపాను వీడి తెదేపాలో చేరిక

కొత్తూరు, మార్చి 3 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం గొట్టిపల్లి పంచాయతీలో గల చిన్నరాజపురం గిరిజన గ్రామానికి చెందిన పంచాయతీ వార్డు సభ్యులు సవర దుర్గారావు, సవర చిరంజీవిలతో సహా సవర అప్పారావు, సవర ముఖలింగం, సవర శంకర్, సవర రాజయ్య, సవర శ్రీను, సవర చందు, సవర కురమయ్య సవర నగేష్, సవర మోజేష్‌తో పాటు 15 కుటుంబాలు వైకాపా పార్టీని వీడి పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి సమక్షంలో మాతల పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయన చేతుల మీదుగా తెదేపా కండువాలను వేసుకుని చేరారు. పార్టీలోకి వచ్చిన వారందరికీ మాజీ ఎమ్మెల్యే కలమట సాదరంగా ఆహ్వానం పలికారు. రాష్ట్రంలో రానున్నది తెదేపా ప్రభుత్వమేనని గిరిజానాభివృద్ధికి తెదేపా ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా సార్వత్రిక ఎన్నికలకు సమయమున్నప్పటికీ మండలంలో పాలకపక్షం, ప్రతిపక్షాల ఇరువైపుల నుంచి పార్టీ ఫిరాయింపులు ఊపందుకోవడం విశేషం. కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షులు పొత్రకొండ మోహనరావు, సవర సురేష్, సవర జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ శశిభాస్కర్ మృతి

కంచిలి, మార్చి 3 ప్రభాతవార్త



కంచిలి మండలంలో సీనియర్ జర్నలిస్ట్ శశిభాస్కర్ అనారోగ్యంతో మృతి చెందారు. జర్నలిజంలో 30 సంవత్సరాలు పాటు వివిధ పత్రికల్లో పని చేశారు. ఈయన మృతి చెందిన విషయం తెలుసుకున్న కంచిలి మండలంలోని నాయకులు, ప్రజలు, అభిమానులు వందలాదిగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.

## రోటరీ సహకారంలో పల్స్‌పోలియో విజయవంతం

కంచిలి, మార్చి 3 ప్రభాతవార్త



సోంపేట, కంచిలి మండలాల్లో ఆదివారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోంపేట రోటరీక్లబ్ సహకారంతో విజయవంతం అయినట్లు రోటరీ అధ్యక్షులు దుద్ది శ్రీనివాసరావు తెలిపారు. ఆయన మీడియాతో ఆదివారం మాట్లాడుతూ గత రెండు రోజుల నుంచి సోంపేట, కంచిలి మండలాల్లో పల్స్ పోలియో 5ఏళ్ల లోపు చిన్నారులు సద్వినియోగం చేసుకునేలా ఆటో ప్రచారం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమం రెండు మండలాల్లో 80 కేంద్రాల్లో నిర్వహించినట్లు పేర్కొన్నారు. సుమారు 90 శాతం మంది చిన్నారులకు చుక్కల మందు వేయడం జరిగిందని అన్నారు. మిగతా చిన్నారులకు మ్యాపింగ్ అప్ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ద్వారా పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. రెండు మండలాల్లో సిబ్బందికి అల్పాహారం, భోజనాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. చిన్నారులకు చాక్లెట్లు, బిస్కెట్లు అందించినట్లు చెప్పారు. రోటరీ ఇంటర్నేషనల్ సహకారంతో ప్రపంచ వ్యాప్తంగా పోలియో నివారణ ఒక పైలెట్ ప్రాజెక్టుగా నిర్వహించడం మనందరికీ గర్వకారహని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవలందించిన ప్రతి ఒక్కరినీ శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ, రోటేరియన్ డాక్టర్ నిమ్మన దాసు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రం నిర్మాణంకు కార్మికుల ఫౌండేషన్ దాతృత్వం

కంచిలి, మార్చి 3 ప్రభాతవార్త



సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమం ప్రాంగణంలో నిర్మితమవుతున్న దివ్యాంగుల పునరావాస కేంద్రం నిర్మాణంకు పేద ప్రజల సేవార్ధం నిరంతరం సేవా మార్గం వైపు అడుగులు వేస్తూ యువతను ముందుకు ప్రోత్సహిస్తున్న సేవా సంస్థ కార్మికుల ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ మిత్రులు ఆదివారం 13వేల రూపాయల విరాళంను నిర్వాహకులు గుల్ల రమేష్, మోహనరావులకు అందజేశారు. దివ్యాంగుల చిన్నారుల సేవా కే ంద్రం నిర్మాణంలో భాగస్వామ్యం పంచుకున్న కార్మికుల ఫౌండేషన్ సభ్యుల దాతృత్వానికి సీతయ్య ఫౌండేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



మండలంలోని చిన్నహరిశ్చంద్రపురం గ్రామ శ్రీపంచదామ క్షేత్రంలో మహాశివరాత్రి రోజు ప్రతిష్టకు సిద్ధంగా ఉన్న నర్మదా లింగాలు. ప్రభాతవార్త-కోటబొమ్మాళి



శ్రీకాకుళం వార్త 25 Glorious years

## రెండు చుక్కలు చాలు నిండు జీవితానికి: ఎంపీపీ

కంచిలి, మార్చి 3 ప్రభాతవార్త



చిన్నారులకు పోలియో చుక్కలు రెండు వేస్తే నిండు జీవితం హాయిగా సాఫీగా సాగుతుందని కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి అన్నారు. ఆదివారం ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా మఠం కంచిలి ఎస్సీ కమ్యూనిటీ హాలులో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల్లో పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పకుండా వేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు టి.హరిబాబు, ఎస్.నాగేంద్ర పాల్గొన్నారు.

## కళింగ కోమటి కోలాటం మహిళలకు ధృవపత్రాలు అందజేత

కంచిలి, మార్చి 3 ప్రభాతవార్త



కంచిలి కళింగకోమటి కోలాటం మహిళలకు ధృవపత్రాలను కళింగకోమటి సంఘ పెద్దలు చేతుల మీదుగా అందజేశారు. ఇటీవల శ్రీకాకుళంలో ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో జరిగిన సహస్ర కోటాలం కార్యక్రమంలో కంచిలి కళింగ కోమటి మహిళలు కోలాటం నృత్యం ప్రదర్శించడంతో వారికి ఇంటర్నేషలన్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ మంజూరు చేసిన ధృవపత్రాలను కంచిలి కళింగ కోమటి పెద్దలు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మహిళలకు కళింగకోమటి పెద్దలు, సభ్యులు అభినందించారు.

## నేడు కంచిలి మండలంలో ఎంపీ పర్యటన

కంచిలి, మార్చి 3 ప్రభాతవార్త

కంచిలి మండలంలో ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు పర్యటన జరుగుతుందని కంచిలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఎంపీతో పాటు ఎమ్మెల్యే అశోక్‌బాబు కూడా పర్యటిస్తారని మండలంలో ప్రారభోత్సవాలు, శంకుస్థాపనలతో పాటు కొంత మంది పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కంచిలి మండలంలో గల తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొనవల్సిందిగా కోరారు.

## విక్రమపురంలో రూ.11.20 లక్షలతో అభివృద్ధి పనులు

వీరఘట్టం, మార్చి 3 ప్రభాతవార్త



మండలంలోని విక్రమంపురం గ్రామ పంచాయతీలో 11 లక్షలు 20వేల రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు గ్రామ సర్పంచ్ మాచర్ల మహేష్ అధ్యక్షతన ఆదివారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ మహేష్ ఆదేవాలతో గ్రామంలో త్వరలో పలు పనులను చేపట్టనున్నట్లు పంచాయతీ కార్యదర్శి డి.మణికంఠ విలేకర్లుకు తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.1,70,000తో తనూజరావు ఇంటి నుంచి మెయిన్‌రోడ్డు కల్వర్టు వరకు సిసి డ్రైన్లును నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే లక్షా 20 వేల రూపాయలతో ఎం.శ్రీకాంత్ ఇంటి నుంచి స్మశాన వాటిక వరకు గ్రావెల్ రోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ పనులను త్వరలో ప్రారంభిస్తామన్నారు. అలాగే మూడు లక్షల 55వేల రూపాయల వ్యయంతో మెయిన్‌రోడ్డు నుంచి చింత చెట్టు మహేష్ ఇంటి వరకు సిసి డ్రైన్లను నిర్మిస్తామన్నారు. అదే విధంగా లక్షా 50వేలతో మంతిని సీతారాం ఇంటి నుంచి ఎం.రవి ఇంటి వరకు సీసీ డ్రైన్లను నిర్మిస్తామని అన్నారు. అలాగే మూడు లక్షల 25వేల రూపాయలు వ్యయంతో పొదిలాపు శంకరరావు ఇంటి నుంచి మెయిన్‌రోడ్డు కల్వర్టు వరకు సిసి డ్రైన్లను నిర్మాణాన్ని చేపట్టేందుకు తీర్మానం చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉపసర్పంచ్, మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించండి

వీరఘట్టం, మార్చి 3 ప్రభాతవార్త



బాబు ష్యూరిటీ... భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించాలని పట్టణశాఖ అధ్యక్షులు జామి లక్ష్మీ నారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు బల్ల హరిబాబులు కోరారు. ఆదివారం జామి కాంప్లెక్స్ లో వారు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. వీరఘట్టం పట్టణంలో 13 మంది బిఎల్‌ఏల ఆధ్వర్యంలో 180 మంది కుటుంబ సాధికారిక సారధులు పని చేస్తారని వీరంతా ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ సూపర్‌సిక్స్ పథకాలు వివరాలను ఆయా కుటుంబాల వారికి వివరిస్తారని వారు తెలిపారు. వీరంతా ఎన్నికల్లో చురుగ్గా పాల్గొనడమే కాకుండా తెలుగుదేశం పార్టీ విధి విధానాలను కూడా వివరిస్తారని వారు తెలిపారు. వీరంతా సైనికుల్లా పని చేసి పాలకొండ టీడీపీ ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తూముల రమేష్, రాయపల్లి రత్నాకరరావు, జామి సింహాచలం, జలుమూరు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పల్స్‌పోలియో

సంతకవిటి, మార్చి 3 ప్రభాతవార్త



మండలంలో ఆదివారం ప్రతి గ్రామంలోను పోలియో చుక్కలు 0 నుంచి 5 సంవత్సరాల్లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. పోలియో రాకుండా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెలలో పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది. ఆదివారం చేసిపేట గ్రామంలో పోలియో కేంద్రాన్ని తనిఖీ చేయడానికి మెడికల్ ఆఫీసర్ రావడం జరిగింది. విధుల్లో ఎఎన్‌ఎం, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు ఉన్నారు. పోలియో కార్యక్రమం సక్రమంగా జరిగింది.

## శుభకార్యక్రమానికి హాజరైన 'పేరాడ'

కోటబొమ్మాళి, మార్చి 3 ప్రభాతవార్త

మండలంలోని చీపుర్లుపాడు గ్రామంలో మండల విప్ బొడ్డు అప్పన్న ఇంట శనివారం జరిగిన శుభకార్యక్రమానికి వైసీపీ శ్రీకాకుళం పార్లమెంట్ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్ హాజరయ్యారు. ఈయన వెంట నందిగాం ఎంపీపీ ఎస్.శ్రీరామ్మూర్తి, సర్పంచ్ కనికి నారాయణమూర్తి, చల్ల సూర్యనారాయణ, తదితరులు ఉన్నారు.



4-3pg10exHMNWJQE.qxd:4-3pg10exHMNWJQE.qxd 1/1/02 5:54 AM Page 1



## రోడ్డుప్రమాదంలో రాబిన్‌మింజ్‌కు గాయాలు!



**అమ్మాదాబాద్:** ఐపిఎల్ మినీ వేలంలో రూ.3.60 కోట్లతో గుజరాత్ జట్టులోకి వచ్చిన ఆటగాడు రాబిన్‌మింజ్ రోడ్డుప్రమా దానికి గురయ్యాడు. ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మరో వాహనం ఢీకొనడంతో ఆతడికి గాయాలయ్యాయని తండ్రిఫ్రాన్సిస్ మింజ్ తెలిపారు. గాయం మరీ తీవ్రమైందికాదని, ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నాడని ఆయన చెప్పారు. ఈప్రమాదంలో ఆతడి వాహనం ధ్వంసంకాగా మోకాలికి గాయాలయ్యాయి. జార్ఖండ్‌లోని గుమ్లాజిల్లాకు చెందిన రాబిన్ మింజ్ ఐపిఎల్‌లో ఆడనున్న తొలిగిరిజన క్రికెటర్‌గా నిలతిచాడు. ఎటమచేతి వాటం కలిగినీ వికెట్‌కీపర్ బ్యాటర్ దేశవాళీ టోర్నీల్లో దైకుడైన ఆటతో వెలుగులోకి వచ్చాడు. మాజీ కెప్టెన్ ధోనీకి కెరీర్ మొదట్లో శిక్షణ ఇచ్చిన చంచల్‌భట్టా చార్యదగ్గరే మింజ్ శిక్షణ పొందుతున్నాడు. 2023లో ఐపిఎల్ వేలంలో రాబిన్‌ను ఏజట్టుకూడా కొనుగోలుచేయలేదు. ఈ సీజన్‌లో ముంబయి, లక్నో, ఢిల్లీ, కోల్‌కత్తా జట్లు పోటీపడగా గుజరాత్‌జట్టు భారీ ధరకు దక్కించుకుంది. మాజీక్రికెటర్ రాబిన్ ఉతప్ప ఆతడిని ఎడమచేతివాటం పోలార్డ్ అని కొనియాడాడు.

ఆట




## డబ్ల్యుటిసి పట్టికలో భారత్ టాప్!

**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25 సైకిల్‌లో టీమిండియా మళ్లీ టాప్‌లోకి చేరింది. టీమిండియాఇంగ్లండ్‌తోజరిగే నాలుగో టెస్టు ఫలితంతో సంబంధం లేకుండా నంబర్‌వన్ ప్లేస్‌కు వచ్చింది. న్యూజిలాండ్ వేదికగా ఆసీస్‌కివీస్ జట్లమధ్య జరిగిన తొలిటెస్టు ఇందుకు కీలకంఅయింది. ఆసీస్‌తో జరిగిన తొలిటెస్టులు ఆతిథ్య కివీస్ చిత్తుగా ఓడింది. ఆసీస్ చేతిలో 172 పరుగులతేడాతో ఓటమిపాలయింది. దీనితో డబ్ల్యుటిసి సైకిల్‌లో ఈమ్యాచ్‌ముందువరకూ అగ్రస్థానంలో ఉన్న న్యూజిలాండ్ తన స్థానం కోల్పోయింది. మూడోస్థానంలో ఉన్న రోహిత్‌సేన మళ్లీ టాప్‌లోకి చేరింది. పాయింట్ల పట్టికలో టీమిండియా 64.58 విజయాలశాతంతో టాప్‌లో ఉంది. న్యూజిలాండ్ 60శాతం, ఆస్ట్రేలియా 59.09శాతంతో రెండుమూడుస్థానాల్లో ఉన్నాయి. బంగ్లాదేశ్ 50శాతంతో నాలుగోస్థానం, పాకిస్థాన్ 36.66శాతంతో ఐదో స్థానంలో నిలిచాయి.ధర్మశాల టెస్టులో గెలిస్తే టాప్ స్థానం ఔజీచీ2తితాాళ;ుంప్లపదిలంగా ఉంటుంది. ఓడితే స్థానం మళ్లీమారుతుంది. గడచిన రెండు పర్యాయాల్లో 2021లో న్యూజిలాండ్, 2023లో ఆస్ట్రేలియాలు భారత్‌ను ఓడించి టెస్టు గదను తన్నుకుపోయాయి. ఈనేపథ్యంలో ఈసారి ఎలాగైనా గదను సాధించాలనే కసితో టీమిండియా ఆడుతోంది.

## చాహల్‌ను భుజాలపై గిరగిరా తిప్పేసిన మహిళా రెజ్లర్

**న్యూఢిల్లీ:** టీమిండియా సీనియర్ క్రికెటర్ స్పిన్నర్ యుజ్వేంద్రచాహల్‌క్రికెట్‌లోనే కాకఉండా ఇతరత్రాకూడా చురుగ్గా ఉంటాడు. భార్య ధనశ్రీవర్మతో కలిసి రీల్స్‌చేస్తూ అందరిని ఎంటర్‌టైన్‌చేస్తాడు. తాజాగా ఆతడికి చెందిన ఒక విడియో నెట్టింట వైరల్ అవుతోంది. స్టార్ రెజ్లర్ సంగీత ఫోగట్ బక్కపల్చగా కాస్త ఎత్తు తక్కువగా ఉండే చాహల్‌ను అమాంతం ఎ త్తింది. సంగీత ఫోగట్ ఎవరోకాదు ప్రముఖ రెజ్లర్ భజరంగ్‌పూనియా భార్య.చాహల్ ఫోగట్‌లు ఇటీవల ఒక పార్టీలో కలుసుకున్నారు. ఝలక్



దిక్‌లాజా డ్యాన్స్‌షోరలో వీరిద్దరూ భేటీ అయ్యారు. ఏంజరిగిందో తెలీదుకానీ సంగీత మాత్రం చాహల్‌ను తనభుజాలపైకి ఎత్తుకుని గిరగిరా రెండుమూడురౌండ్లు గాలిలో తిప్పేసింది. అందులో నన్ను వదిలేయ్ తల్లీ నాకు తలతిరుగుతోంది అనిచాహల్ సంగీతను సరదాగా అభ్యర్థించాడు.ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు వైరల్ అయింది. కాగా చాహల్ భార్య ధనశ్రీ వర్మ మంచి డ్యాన్సర్ ధనశ్రీ ఈ డ్యాన్స్‌షోలో 11వ ఎడిషన్ ఫైనల్‌కు చేరింది.టైటిల్‌పోరుకు ఆమెతో కలిపి మొత్తం ఐదుగురు అర్హత సాధించారు. దీనితో షోకి వచ్చిన చాహల్ తన సతీమణి ధనశ్రీకి ఓటువేయాలని ప్రేక్షకులను కోరాడు.

## టోర్నీలో క్రికెటర్ తలకు తగిలిన బంతి!

**సిడ్నీ:** ఆస్ట్రేలియా క్రికెట్ మరోసారి ఉలిక్కిపడింది. బంతి తలకు తగిలి 26 ఏళ్ల విల్ పుకోస్కీ అనేక్రికెటర్ గాయపడ్డాడు. అదృష్టవశాత్తూ ఎలాంటి హాని జరగనప్పటికీ ఈఉదంతం దివంగత ఫిల్‌హ్యూస్ విషాదాన్ని గుర్తుచేసింది. 2014లో హ్యూస్‌షఫీల్డ్ షీల్డ్‌టోర్నీలో బంతి తలకు తగిలి ప్రాణాలు కోల్పోయాడు. ఇపుడు అదే షెఫీల్డ్ షీల్డ్‌లో ఇంచుమించు అలాంటి ఘటనే జరగడంతోక్రికెట్ ఆసీస్



ఉలిక్కిపడింది. పుకోస్కీఇ తగిలిన గాయం తీవ్రమైంది కానప్పటికీ ఆతడు మ్యాచ్ మధ్యలోనే రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. రిలే మెరిడిత్ వేసిన బంతి పుకోస్కీ హెల్మెట్‌ను బలంగా తాకడంతో కొద్దిసేపు ఆతడు నొప్పితో విలవిల్లాడిపోయాడు. పుకోస్కీ ఆస్ట్రేలియా తరపున ఓ టెస్టుమ్యాచ్ ఆడాడు. ఆ మ్యాచ్‌లో ఆతడు రెండు ఇన్నింగ్స్ ఆడి 72 పరుగులుచేసాడు. ఇందులో ఒక అర్థశతకం కూడా ఉంది. మ్యాచ్ విషయానికొస్తే షెఫీల్డ్ షీల్డ్‌టోర్నీలోభాగంగా టస్మానియా టైగర్స్ విక్టోరియా జట్లమధ్య మ్యాచ్‌జరుగుతోంది. పుకోస్కీ విక్టోరియాకు, మెరిడిత్ టస్మానియాకు ఆడుతున్నారు. ఈమ్యాచ్‌లో విక్టోరియా విజయానికి చేరువగా ఉంది. మరో 69 పరుగులుచేస్తే జట్టు విజయం సాధిస్తుంది. చేతిలో మరో రెండు వికెట్లు మాత్రమే ఉండటంతో కొంత కలవరపడుతోంది.

## ఐపిఎల్‌స్టార్ ప్రోమో హాల్‌చల్!



**ముంబయి:** మరో మూడు వారాల్లో ప్రారంభం కానున్న ఐపిఎల్17వ సీజన్ హంగామా మొదలయిపోయింది. కొద్దిరోజుల క్రితమే బిసిసిఐ ఐపిఎల్ 2024 తొలివిడత షెడ్యూలు విడుదలచేయగా తాజాగా ఈ లీగ్ అఫీషియల్ టెలివిజన్ పార్టనర్ స్టార్ ఐపిఎల్‌ప్రోమో విడుదలచేసింది. రిషబ్‌పంత్, శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్, హార్దిక్ పాండ్యాలు నటించిన ఈ ప్రమో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. 90 సెకన్ల నిడివి ఉన్న ఈ యాడ్‌తోస్టార్ ఐపిఎల్‌ప్రారంభంపై మరింత ఆసక్తినిపెంచింది. యాడ్‌లో పంత్ సిక్కువేషధారణలో కనిపించాడు. ఒకపంజాబీ దాబాలోకి వచ్చి గతేడాది ఐపిఎల్ ఫైనల్‌లో గుజరాత్‌టైటాన్స్‌పై సిక్సర్‌కొట్టి గెలిపించినజడేజాను ధోనీ హత్తుకోవడం చూసి కన్నీరు కారుస్తాడు.కెకెఆర్‌కెప్టెన్‌శ్రేయస్ అయ్యర్ యాడ్‌లో ప్యూర్ బెంగాలి అబ్బాయిగా కనిపించాడు. కండ్లకు పాతకాలం నాటి అద్దాలుపెట్టుకుని గత ఏడాది గుజరాత్‌పై రింకూసింగ్ చివరి ఓవర్‌లో ఐదుబంతుల్లో ఐదు సిక్సర్లు కొట్టిన విడియోను ఫ్యామిలీతోచూస్తూఎంజాయ్‌చేసినట్లు కనిపించాడు. లక్నో కెప్టెన్ రాహుల్ ఒక స్టడీ హాల్‌లో చదువుకుంటున్న విద్యార్థిగా కనిపించాడు. చివరిలో హార్దిక్ పాండ్యా కంపెనీ సిఇఒగా నటించాడు.

## రేప్‌కేసులో ఎన్బీయే ఆటగాడికి 90 యేళ్ల జైలు



**లాస్‌ఏంజెల్స్:** ప్రముఖ నటుడు అమెరికాలో నేషనల్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ (ఎన్బీయే)లో ఆడిన మాజీ ఆటగాడు రషీత్ బైర్డ్‌కు లాస్ ఏంజెల్స్‌కోర్టు షాకిచ్చింది. సెలబ్రిటీ ముసుగులో పలువురిపై అత్యాచారానికి పాల్పడిన కేసుల్లో ఆతడబికి 90 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. మూడున్నరేళ్లుగా పోలీసుల కస్టడీలోనే ఉన్న రషీద్‌కు తాజాగడా జైలుశిక్ష ఖరారయింది. ఎన్బీయేలో లాస్‌ఏంజెల్స్ డిఫెండర్స్ తరపున 2008-09 సీజన్‌లో ఆడిన ఈ 39 ఏళ్ల మాజీ ఆటగాడు విల్‌ఫరెల్ నటించిన బాస్కెట్‌బాల్ కామెడీ చిత్రం సెమీప్రోలో కూడా నటించాడు. లాస్‌ఏంజెల్స్ తరపున 22 మ్యాచ్‌లు ఆడినరషీద్ ఓ మహిళతో సెలబ్రిటీ ముసుగులో ముందు నమ్మకస్తుడిగా నటించి తర్వాత తనను లైంగికంగా వేధించి పలుమార్లు అత్యాచారంచేసాడని ఫిర్యాదులో వెల్లడించింది. 2005లో వాషింగ్టన్ లో రషీద్‌తనపై లైంగిక దాడికిపాల్పడినట్లు బాధితురాలు ఫిర్యాదుచేసింది. 2010లో ఒకసారి అరెస్టు అయ్యాడు. తర్వాత 2019లో మరోమహిళను వేధించినట్లు ఫిర్యాదురావడంతో లాస్‌ఏంజెల్స్ పోలీసులు 2020లో కస్టడీలోకి తీసుకుని విచారణతర్వాత ఈకేసులో 90 ఏళ్ల జీవితఖైదు ఖరారుచేసింది.

## ‘టైటాన్’కు ఆపిల్ టాటా!


**ముంబై, మార్చి 3:** ఎలక్ట్రిక్ కార్ల పరిశ్రమ గ్లోబల్ వైడ్‌గా వేగంగా విస్తరిస్తోంది. ఆటో మొబైల్ రూపురేఖలను మార్చేస్తోంది. ముఖ్యంగా చైనా, యుఎస్ఎ వంటి దేశాల్లో జెట్ స్పీడ్‌తో ఎలక్ట్రిక్ వాహనాల శ్రేణి దూసుకెళ్తోంది. ఈ క్రమంలో దిగ్గజ ఆటో మొబైల్ కంపెనీలతో పాటు పలు స్టార్టప్‌లు, వేరే రంగాల్లో టాప్ బ్రాండ్లుగా పేరొందిన సంస్థలు ఎలక్ట్రిక్ కార్లు, బైక్‌లు, స్కూటర్ల ఉత్పత్తికి ముందడుగు వేశాయి. అలాంటి



వాటిల్లో ప్రధానంగా చెప్పుకోవాల్సినవి రెండు ఉన్నాయి. అవి ప్రముఖ సెల్‌ఫోన్ కంపెనీలు అయిన జియోమీ, ఆపిల్. ఈ రెండు కంపెనీలు సెల్ఫ్ డ్రైవ్ కార్లను ఉత్పత్తి చేస్తున్నట్లు ప్రకటించాయి. అందులో భాగంగానే ఇటీవల జియోమీ తన కొత్త ఎలక్ట్రిక్ సెడాన్‌ను లాంచ్ చేసింది. కాగా ఆపిల్ మాత్రం అందుకు విరుద్ధంగా వెళ్తోంది. తన ఎలక్ట్రిక్ కార్ల ప్రాజెక్టును పూర్తిగా అటకెక్కించేసింది. కొంతకాలం క్రితం అట్టహాసంగా ప్రకటించిన ఆపిల్ ఎలక్ట్రిక్ కారు ప్రాజెక్టుకు ఆదిలోనే అడ్డంకులు వచ్చాయి. ఉత్పత్తి ప్రారంభం కాక ముందే ప్రాజెక్టుకు స్టాప్‌బోర్డు పడింది. సెల్ఫ్ డ్రైవింగ్ సామర్థ్యంతో తీసుకొస్తున్న ఆపిల్ టైటాన్‌కారు ఇక రోడ్డెక్కే పరిస్థితి లేదు. దాదాపు దశాబ్దకాలం దానిపై పనిచేస్తున్న ఆపిల్, ఏకంగా ప్రాజెక్టు మొత్తాన్నే నిలిపివేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సంస్థ అంతర్గత సమావేశంలో ఉద్యోగులకు కంపెనీ సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. అయితే ఆపిల్ అధికారికంగా దీనికి సంబంధించి ఎలాంటి ప్రకటనా చేయలేదు. ఆపిల్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌పై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు టైటాన్ కోసం పనిచేస్తున్న సిబ్బందిని కూడా ఏఐ వింగ్‌కు బదిలీ చేసినట్లు కూడా తెలిసింది. వాస్తవానికి 2014లోనే ఆపిల్ ఎలక్ట్రిక్ కారు ప్రాజెక్టును ప్రారంభించింది. 2020లో ఓ కీలక ప్రకటన చేసింది. 2024కల్లా సెల్ఫ్ డ్రైవింగ్ కారును తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. అయితే ఇప్పుడు ఏకంగా కారు తయారీనే నిలిపివేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. దీనిపై టెక్ వర్గాల్లో విపరీతమైన చర్చ నడుస్తోంది. ఆపిల్ ఇప్పటి వరకూ ఈ కారు ఎలా ఉంటుందో వెల్లడించలేదు. కానీ సెలికాన్ వ్యాలీ రోడ్లపై దాన్ని పరీక్షించి నట్లు పలుమార్లు కథనాలు వెలువడ్డాయి.

## విప్రో సిబ్బందికి జీతాల పెంపు


**ముంబై, మార్చి 3:** అంతర్జాతీయ ఆర్థిక మందగమనం కారణంగా విదేశీ క్లయింట్స్ ఐటిపై వెచ్చించే మొత్తాన్ని తగ్గించుకుంటూ వచ్చారు. దీంతో ఇండియాన్ ఐటి రంగం కొంత మేర కుదేలైంది. ఇదికాస్తా ఉద్యోగుల వేరియబుల్ పే, హైక్‌లపై తీవ్ర ప్రభావం చూపించింది. ఇప్పుడిప్పుడే పరిస్థితులు చక్కబడుతున్న వేళ, ఇండియన్ సాఫ్ట్‌వేర్ దిగ్గజం విప్రో తన సిబ్బందికి గుడ్‌న్యూస్ అందించింది. గత రెండు త్రైమాసికాల్లో సగటున 80శాతం చొప్పున విప్రో తన ఉద్యోగులకు వేరియబుల్ పే విడుదల చేసింది. కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో ఆ మొత్తాన్ని మరో 5శాతం పెంచినట్లు నివేదికలు చెబుతున్నాయి. అయితే కంపెనీ ఆదాయంలో మూడింట ఒక వంతు వాటా కలిగి ఉన్న ఫుల్‌స్ట్రైడ్ క్లౌడ్ బిజినెస్ శ్రేణికి సెప్టెంబర్ త్రైమాసికంలో 100 శాతం చెల్లించగా, డిసెంబర్‌లో 89.74 శాతం ఫిక్స్ చేయనున్నట్లు తెలుస్తోంది. వేరియబుల్ చెల్లింపు మూడు అంశాలకు లింక్ చేయబడుతుందని విప్రో తన ఉద్యోగులకు ఇటీవల పంపించిన మెయిల్‌లో పేర్కొంది. రాబడి 40శాతం, స్థూల మార్జిన్ 30శాతం, మొత్తం కాంట్రాక్ట్ విలువ 30శాతం ఆధారంగా పేమెంట్ చేయనున్నట్లు తెలిపింది. మార్జిన్లను పెంచడానికి కంపెనీ తన ఉద్యోగులకు జీతాల పెంపును రెండు నుంచి మూడవ త్రైమాసికానికి వాయిదా వేసింది. గత త్రైమాసికాలను పరిగణలోకి తీసుకుంటే విప్రో 22,205 కోట్ల ఆదాయంతో మార్కెట్ అంచనాలను అధిగమించింది. బలహీనమైనడిమాండ్, సీజనల్ కారణాలు, ఉద్యోగులకు జీతాల పెంపు వంటి గట్టి సవాళ్లు ఉన్నప్పటికీ, కంపెనీ మార్జిన్‌లు స్థిరంగా ఉన్నాయి.




## 91వేల కోట్లతో ధోలేరాలో చిప్ తయారీ యూనిట్

### టాటా తైవాన్ పిఎస్ఎంసి జాయింట్ వెంచర్‌లో ఏర్పాటు

**ముంబై, మార్చి 3:** దేశంలోని సెమికండక్టర్ పరిశ్రమరంగంలో మొట్టమొదటి చిప్ తయారీ ఫ్యాక్టరీ రాబోతోంది. టాటా, తైవాన్‌కు చెందిన పిఎస్ఎంసి భారత్‌లో మొట్టమొదటి చిప్‌ఫ్యాబ్ యూనిట్‌ను గుజరాత్‌లోని ధోలేరాలో ఏర్పాటు చేస్తోంది. మొత్తం రూ.91 వేల కోట్ల పెట్టుబడులతో ఈ చిప్ తయారీ యూనిట్ ఏర్పాటవుతోంది. అంతేకాకుండా నెలకు 50 వేల చిప్ వేఫర్స్ తయారీ సామర్థ్యంతో ఈ యూనిట్ ఏర్పాటవుతోంది. తైవాన్‌లో ఈ రంగానికి చెందిన పవర్‌చిప్ సెమి కండక్టర్ మాన్యుఫ్యాక్చరింగ్‌కార్ప్ (పిఎస్ఎంసి) కంపెనీ గుజరాత్‌లో తమ యూనిట్ ఏర్పాటుకు ముందుకువచ్చింది. రానున్న వందరోజుల్లో పనులు ప్రారంభిస్తుందని కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్ వెల్లడించారు. ప్రతి వేఫర్‌లోను ఐదువేలకుపైగా చిప్‌లుంటాయి. ఈ లెక్కన చూస్తే వార్షిక సామర్థ్యం 300 కోట్ల చిప్‌ల తయారీతో ఉంటుందని మంత్రి వివరించారు. దేశంలో మరో రెండు సెమికండక్టర్ యూనిట్లు ఏర్పాటుకు ఆనుమతులు ఇచ్చారు. టాటా సెమికండక్టర్ అసెంబ్లీ, టెస్ట్ యూనిట్‌ను అస్సోంలోనూ, సిజిపవర్ రెనెసాస్ ఎలక్ట్రానిక్స్ స్టార్స్ మైక్రో ఎలక్ట్రానిక్స్ జాయింట్ వెంచర్‌ను గుజరాత్‌లోని సనంద్‌లోను ఏర్పాటు చేస్తుంది. వీటి సమిష్టి పెట్టుబడులు 1.26 లక్షల కోట్లుగా ఉన్నాయని అశ్విని వైష్ణవ్ వివరించారు. గత యేడాది జూన్ లోనే గుజరాత్ వెంచర్‌కు అనుమతులు లభించాయి. మొత్తం మూడు యూనిట్లకుగాను 59వేల కోట్ల తొలి విడత పెట్టుబడులు ఉంటాయని, ఇందుకు కేంద్రం కూడా అనుమతించిందన్నారు. ప్రభుత్వ పరిధిలోని ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం పిఎల్ఐను ఈ చిప్స్ ఫ్యాక్టరీలకు వర్తింపచేస్తున్నట్లు తెలిపింది. ఈ రంగానికి పిఎల్ఐ స్కీం కింద 76 వేల కోట్లుగా నిర్ణయించారు. ఇక మూడు నుంచి నాలుగేళ్ల లోపు సెమికండక్టర్ యూనిట్ నిర్మాణాలు పూర్తవుతాయి. మైక్రాన్‌యూనిట్ నుంచి మొట్టమొదటి చిప్‌ను 2024 డిసెంబరులోనే ఎగుమతులుచేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేసారు.



వాణిజ్యం

## పాతమోడళ్లపై మారుతి ఆఫర్లు

**ముంబై, మార్చి 3:** ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం అయిన మారుతి సుజుకీ తన పాపులర్ మోడల్ కార్లపై అదిరే ఆఫర్లను ప్రకటించింది. క్లియరెన్స్ సేల్ కింద ఈ ప్రత్యేక తగ్గింపులను అందిస్తున్నట్లు పేర్కొంది. 2023లో తయారైన మోడళ్లు, ఇంకా అమ్ముడుపోకుండా ఉన్న వాటిపై భారీ తగ్గింపు ధరలను ఇస్తోంది. స్టాక్ ఉన్నంత వరకూ ఈ ఆఫర్లు ఉంటాయని కంపెనీ ప్రకటించింది. వాస్తవానికి ఫ్యాక్టరీ ఇన్వెంటరీని క్లియర్ చేయడానికి డీలర్లు 2023 చివరి నాటికి అధిక మొత్తంలో స్టాక్‌లను పెట్టారు. అయినప్పటికీ విక్రయాల సంఖ్య తక్కువగా ఉంది. ఈ క్రమంలో 2023 మోడళ్లను క్లియర్ చేసేందుకు ఆఫర్లు కొనసాగుతున్నాయి. మారుతి సుజుకీ గ్రాండ్ విటారా, ఇగ్నిస్, సియాజ్, జిమ్నీ వంటి మోడళ్లపై తగ్గింపు లభిస్తోంది. మారుతి సుజుకీ గ్రాండ్ విటారా హైబ్రిడ్, ఫ్రాంక్స్ టర్బో-పెట్రోల్ వేరియంట్‌లపై వరుసగా రూ.79వేలు, రూ.83 వేలు తగ్గింపు లభిస్తోంది. అదనంగా చాలా మంది మారుతి డీలర్లు అమ్మకాలను మరింత పెంచడానికి అన్ని మోడళ్లపై రూ.50వేలు అదనపు నగదు తగ్గింపును అందిస్తున్నారు. మొత్తం మీద 2023 గ్రాండ్ విటారా, ఫ్రాంక్స్ వేరియంట్‌లపై మొత్తం ప్రయోజనాలు రూ.1.30 లక్షల వరకూ ఉంటుంది. మారుతి సుజుకీ ఇగ్నిస్, సియాజ్ 2023 మోడళ్లపై వరుసగా రూ.61వేలు, రూ.48 వేలు అధికారిక తగ్గింపులువస్తాయి. అయితే చాలా డీలర్‌షిప్‌లలో రెండు మోడళ్లకు రూ.లక్షకుపైగా తగ్గింపుతో అందిస్తున్నట్లు చెబుతున్నారు. మారుతి సుజుకీ జిమ్నీ కారుపై అధికారికంగా రూ.1.50 లక్షల తగ్గింపుతో పాటు, విక్రయాలను పెంచడానికి మారుతి సుజుకి థండర్ ఎడిషన్‌పై తాత్కాలికంగా ధరలను తగ్గించింది. థండర్ ఎడిషన్ ఆఫర్‌లు ప్రస్తుతం అందుబాటులో లేనప్పటికీ, డీలర్లు అధికారిక ఆఫర్‌పై అదనంగా రూ.50వేలు తగ్గింపును అందచేస్తున్నారు. అయితే దీని స్టాక్ చాలా తక్కువగానే ఉంది. ఇప్పటికే చాలా డిస్కౌంట్ యూనిట్లు అమ్ముడయ్యాయి. ఈ తగ్గింపులు ప్రాథమికంగా క్లియరెన్స్ ప్రయోజనాల కోసం ఉద్దేశించినవి అని గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం. తగ్గిన ధర ఆకర్షణీయంగా ఉన్నప్పటికీ, సంభావ్య కొనుగోలు దారులు, ముఖ్యంగా రాబోయే 3-5 సంవత్సరాలలో తమ కారును విక్రయించాలని ప్లాన్ చేస్తున్న వారు, పునఃవిక్రయం విలువపై ప్రభావాన్ని పరిగణించాలి. కారు ఒక సంవత్సరం పాతది కాబట్టి, కొత్త 2024 మోడల్‌తో పోలిస్తే ఇది తక్కువ ధరకు పొందవచ్చు.




## బ్యాంకులకు దీటుగా పోస్టాఫీసులు..

**ముంబై, మార్చి 3:** చిన్న మొత్తాల్లో డబ్బు దాచుకునేందుకు పోస్టాఫీసు పథకాలు చాలా అనువుగా ఉంటాయి. స్థిరమైన ఆదాయంతో పాటు పన్ను మినహాయింపులు కూడా కలిగి ఉండడం వీటికి అదనపు హంగు అని చెప్పవచ్చు. పెట్టుబడిదారులకు అందుబాటులో ఉన్న వివిధ పోస్టాఫీసు పథకాలు ఇలా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ హామీతో కూడిన రాబడి ఇచ్చే సంస్థ కావడంతో పోస్టాఫీసు పథకాలపై ఈ మధ్య జనం మక్కువ చూపిస్తున్నారు. అందుకే స్టాక్ మార్కెట్, బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్‌ల కంటే ఎక్కువగా నమ్ముతున్నారు. ఎఫ్‌డిలపై వచ్చే వడ్డీ పన్ను పరిధిలోకి వస్తుండడం కూడా పోస్టాఫీసు పథకాల వైపు ప్రజలను మళ్లిస్తున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ఇండియా పోస్ట్ 5 సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతాను అందిస్తుంది. పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్ ఖాతా లేదా నేషనల్ సేవింగ్స్ టైమ్ డిపాజిట్ అకౌంట్ స్కీమ్‌గా దీనిని పేర్కొంటారు. వరుసగా 1, 2, 3, 5 సంవత్సరాల పాటు సౌకర్యవంతమైన డిపాజిట్ కాలాన్ని ఆఫర్ చేస్తోంది. ఇది ఇఇఇ కేటరిగీ కిందకు వస్తుంది. తద్వారా పెట్టుబడి పెట్టేటప్పుడు, విత్‌డ్రా సమయంలోనూ టాక్స్ మినహాయింపు లభిస్తుంది. కనీస పెట్టుబడి కూడా కేవలం వెయ్యి రూపాయలే. పన్ను ఆదా చేయాలనుకునే వారి కోసం ఈ పోస్టాఫీస్ టాక్స్ సేవింగ్ ఎఫ్‌డిని పోస్టల్ విభాగం అమలు చేస్తోంది. దీని ద్వారా 7.5శాతం మేర వడ్డీ పొందవచ్చు. అన్ని ఇతర పోస్టాఫీసు ఎఫ్‌డిలలో ఇదే అత్యధిక వడ్డీరేటు కావడం విశేషం. ఇందులో 5యేళ్ల పాటు 10 లక్షలు పెట్టుబడి పెడితే, 4,49,948 మొత్తం వడ్డీ రూపంలో అదనంగా అందుతుంది. ఫలితంగా మెచ్యూరిటీ విలువ దాదాపు 15 లక్షల వరకు ఉంటుంది. ఆకట్టుకునే రాబడితో పాటు ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సి కింద పన్ను ప్రయోజనాలను కూడా ఈ అయిదేళ్ల ఎఫ్‌డి అందిస్తుంది. కాబట్టి 1.50 లక్షల వరకు మినహాయింపును క్లెయిమ్ చేయవచ్చు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.